శ్రీ స్కాందపురాణాంతర్గత

నాగర ఖండము

నవమ దశమాశ్వాసములు.

గుంటూరుజిల్లా పల్నాడుతాలూకా జానపాడు
నామకగ్రామ నివాసియు, అభినవసరస్వతీ
పత్రికాధిపతియు, బహుగ్రంథకర్తయునగు

జానపాటి పట్టాభిరామశాస్త్రిచే

ఆంధ్రీకృతము.

ప్రథమ ముద్రణము
అభినవసరస్వతినుండి యుద్ధృతము.

గుంటూరు
చంద్రికాముద్రాక్షరశాలయందు
ముద్రితము

1934

 [వెల రు. ౧-౮-౦.

విషయసూచిక

—:o:—

నవమాశ్వాసము

ద శ మా శ్వా స ము



గ్రంథకర్త,

జానపాటి పట్టాభిరామశాస్త్రి,

అష్టావధాని,

జానపాడు, పల్నాడు తాలూకా.

Presented In Memory Of
Late Vangapalli Neelakantam.

పీఠిక

ఈగ్రంథమున కిది నాల్గవసంపుటము. గ్రంథమంతయుఁ బదియాశ్వాసములలో ముగింప నెంచి యేత దుపక్రమం బొనరించుచుఁ బండ్రెండువేల మూలగ్రంథమునకు భాషాంతరీకరణము పదివేలపద్యములు కావచ్చుననియు నెల కెనిమిదిపుటలచొప్పున నభినవసరస్వతిలోఁ బ్రచురించిన సం॥న కొకయాశ్వాసము సుమారు వేయిపద్యములతో ముగియవచ్చుననియు నెస్టిమేటును జేసికొంటినిగాని మధ్యసంప్రాప్తము లైన మత్ప్రథమకళత్రమరణారోగ్యాభావాదికములవలన మతిమూడు (పుంత్రము మీఁద ౧౩) సం॥లకుఁ దొమ్మిదివేల యిరువదియొక్క గద్యపద్యములతోఁ బదియాశ్వాసములు నాంధ్రీకరించి ప్రకటింపఁగలిగితిని. ప్రథమద్వితీయసంపుటములలోఁ బీఠిక యను పేరుతో నేదో వ్రాసియుంటినిగావున దీన వ్రాయవలసినయంశ మేమియుం నాబుద్ధికిఁ బొడకట్టదు. కాని ధారాపాతములైన యస్మత్కృవితాదోషములు కొన్ని శుద్ధాశుద్ధపత్రము సిద్ధముచేయు నాఁటికిని స్ఫురింపమి నందుఁ జేర్పఁబడక యుండవచ్చును. వానినన్నిటిని విద్వత్కవులు క్షమించుటకు వేడుకొనుచు ననేక పురాణములు ననేకఖండములు నుండియుండ నీఖండమునే తెనిఁగించుటకుండు ముఖ్యకారణమును దెలుపుచున్నవాఁడను. విశ్వబ్రాహ్మణులకును వారికిని (బ్రాహ్మణులకును) బ్రాహ్మణ్యవిషయమై కలిగిన వివాదములోఁ బ్రథములు స్వకులౌత్కృష్ట్యమును ఋజువుపఱచుటకై నాగరఖండమను తాటియాకులప్రత్తమొకటి కోర్టులో దాఖలుచేసి తత్రత్యములగు తప్పుశ్లోకములఁ గనఁబఱచుచుఁ దద్గ్రంథము స్కాంద పురాణాంతర్గతమని నుడువఁగడఁగుటయు నయ్యాథార్థ్య మరయుటకై బొంబైనుండి మాచేఁ దెప్పింపఁబడిన తత్పురాణమును ధర్మాధికారులు పరిశీలించి ప్రతివాదులు కనఁబఱచు పద్యము లందుఁ గనఁబడమిని వారి నాగరఖండమును దూరీకరించిరి. ఆయావిషయము లన్నియు స్వర్ణకారవ్యవహారమను పేరఁ జలుపఁబడిన చరిత్రమున స్పష్టగించుచు

తే. అట్టి తడకలలోనిదే యరసిచూడ
వీరి నాగరఖండ మోవిజ్ఞులార!
కల్లగానట్టి నాగరఖండ మిపుడు
వేఱ నాగరలిపి నచ్చువేయఁబడియె.

శా. దానన్ వీరలుచూపుశ్లోక మొకటున్ బైవాఱ దాగ్రంథమే
మానంబయ్యెడిఁగాని వీరి తడకల్ మానంబుగా వింతయున్.
నే నప్డేనియుఁ దెన్గుచేసి మృదువాణిం దత్పురాణస్థితా
ఖ్యానంబుం బ్రకటింతు వీరి నుడువుల్ కల్లగ నెంచన్ జనుల్.

అని వ్రాసియుంటిని. ఆవ్రాసినదాని నన్వర్థముచేయుటకును గవితావ్యాసంగమునఁగల కాంక్ష తీఱమి నే యేతన్నాగరఖండాంధ్రీకరణమునకుఁ బ్రారంభించినను బ్రారబ్ధము సాగినకొలఁది బయలువెడలు పరమేశ్వరావిర్భావములు తీర్థక్షేత్రమహాత్మ్యములు పుణ్యోపాఖ్యానములు ధర్మరహస్యములు నపూర్వగాథలు మొదలైనవి మదీయోత్సాహమును మఱింత వృద్ధిఁజేయుటయుఁ బలుకష్టములకు లోనైనను బట్టిన పట్టు వీడక పరిపూర్తిఁ జేయఁగలిగితిని. కలిగినకష్టము లన్నియుఁ దొలఁగించుకొని యిలాతలమునం దే నింతవఱకు నిలువఁగలుగుటకును నేతద్గ్రంథమహిమయే కారణమని నానమ్మకము. కష్టసాగరమునుండి గడ్డను బడ్డవారి కథలే కడుబహుళముగాఁ గల గ్రంథంపు టాంధ్రీకరణమువలన బంధవినిర్ముక్తుండనైతినని పరమానందభరితుండనగుచు జగత్ప్రసిద్ధపండితులగు స్వల్పసంఖ్యాకుల యభిప్రాయములమాత్ర మిందుఁ బొందుపఱచుచున్నవాఁడను. ఎట్లైననేమి? ఏతాదృక్సద్గ్రంథాంధ్రీకరణంబునకు నిదానభూతులగుటచే విశ్వబ్రాహ్మణమన్యసోదరుల కెంతయుం గృతజ్ఞుఁడను.

ఇట్లు
విద్వద్విధేయుఁడు
జానపాటి పట్టాభిరామశాస్త్రి,
ఎడిటరు
'అభినవసరస్వతి'

పండితాభిప్రాయములు.

శ్రీశ్రీ జగద్గురు పుష్పగిరిసంస్థానపండితులును బండితప్రవర
వ్యాఖ్యానవాచస్పతి బిరుదాంకితులును నగు
బ్రహ్మశ్రీ మల్లాది రామకృష్ణచయనులుగారు.

విద్వత్కవులగు బ్రహ్మశ్రీ జానపాటి పట్టాభిరామశాస్త్రులుగారు రచించిన యాంధ్రనాగరఖండమును స్థాలీపులాకన్యాయముచేఁ బరికించితిని. ఇందలి భాష శుద్ధము. శైలి మృదుమధురము. మూలమున కన్యూనాతిరిక్తమగు నాంధ్రీకరణము. ఈఖండము రథకారుల పూర్వచరిత్రముఁ జెప్పునని బహుజనులకు భ్రాంతికలదు. దానిఁ దొలఁగించుటకై వీర లీఖండమును దెలిఁగించిరని నే నూహించెద. ఇపుడు గూర్జరదేశమందు వడనగరమను ఖ్యాతిగాంచిన నగరమను పుణ్యక్షేత్రమందలి యనేకవిశేషము లీగ్రంథమున వర్ణింపఁబడినవి. నాగరులని పిలువఁబడెడి ఘూర్జర బ్రాహ్మణులలోని యొకతెగవారి మహత్త్వ మీగ్రంథమున వర్ణింపఁబడినది. వారు రథకారులు కారు. ఇంతియకాక యనేకధర్మరహస్యము లీగ్రంథమున నుపాఖ్యానములతో వర్ణింపఁబడినవి. ధర్మశాస్త్రమని చెప్పఁదగిన యిట్టి మహాగ్రంథము నిర్దుష్టమగు భాషతో నాంధ్రీకరించి యిమ్మహనీయుఁ డాంధ్రలోకమునకుఁ జేసిన యుపకారము వర్ణనీయము. పల్నాటిసీమలో నప్పకవి యనంతర మీకవి యొన్నఁదగి

యున్నవాఁడు. కేవల శ్రవణానందకరములగుచు నీతిబోధరహితములగు నవలలవలెను శృంగారగ్రంథములవలెను గాక సకలసనాతనధర్మబోధకమగుచు సహృదయమనో రంజకమగు నీగ్రంథము శ్రీనాథుని కాశీఖండ భీమఖండములంబోలె నాచంద్రార్క స్థాయియై కవికి యశంబొనఁగూర్పఁగాక.

కింకవీంద్రఘటాపంచానన బాలసరస్వతి కళానిధి బిరుదాంచితులును
శతావధానులును తిరుపతివెంకటేశ్వరకవులలో నొకరును నగు
బ్రహ్మశ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రులుగారు

ఎప్పటి కప్పుడే పత్రికలో నాగరఖండము చదువుచునే యున్నాను. దీని రచన మొదలిడునాఁటికే మీధార సాఫుదేలినది. పిదప దీనిని రచించుకొలఁది నుత్తరోత్తరాభివృద్ధిగా సానఁబట్టిన వజ్రమువలెఁ బ్రకాశింపఁజొచ్చినది. పురాణముల ననువదించిన ప్రాచీనకవుల భారతోపాటియ్యది విద్వత్కవుల సమ్మానమునకుఁ బాత్రమగుటకు సందియము లేదని నా ముఖ్యాభిప్రాయము. తక్కిన వ్యాకరణాది స్ఖాలిత్యములు లోనగువానినిగూర్చి యారురుత్తుల కవనముల కభిప్రాయ మిడునప్పు డెత్తుకొనవలెనేమో కాని యార్యాంధ్రుల కవనముల విషయమున నది యప్రస్తుతమే. ఎటులని యింతగ్రంథము వ్రాయునప్పు డట్టి స్ఖాలిత్యమున్నను నయ్యది ప్రమాదకృతము కావలెనే కాని యజ్ఞతాప్రయుక్తము కాదని ప్రాజ్ఞు లెఱుఁగనిది కాదు.

కవిరాజ కవిసార్వభౌమ బిరుదాంచితులును శతావధానులును
కవిత్రయము తరువాత మరల మహాభారత రామాయణాగ్రము మూలానుసారము
తెనిఁగించిన మహాపురుషులును నగు
బ్రహ్మశ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రులుగారు

బ్రహ్మశ్రీ జానపాటి పట్టాభిరామశాస్త్రిగారు రచించిన నాగరఖండమను నాంధ్రగ్రంథము వారి యభినవసరస్వతీపత్రికలోఁ బ్రచురించుచున్నప్పుడు పెక్కుభాగముల నేఁ జదివితిని. పట్టాభిరామశాస్త్రిగారి నెఱుంగని యాంధ్రపండితులుండరు. వారికవిత్వము మృదుమధురమై విన నింపుగా నుండును. వారు సంస్కృతాంధ్రపండితులుగాన వారికవిత్వమందు దోషములు గానరావు. శైలి నిర్దుష్టమై యుండును. ఈనాగరఖండములో నక్కడక్కడ విచిత్రప్రయోగము లున్నవి. అవి పాఠకుల కింపు సంపాదింపఁగలవు. అనేకములైన మనోహరకథాంశములు గలవు. ఆయాస్థలముల మన శాస్త్రిగారు మిక్కిలి చక్కగాఁ దెలుఁగు గావించినారు. ఈతెలుఁగు నాగరఖండము కొంచెము మించుమించుగాఁ బూర్వకవిప్రణీతములవలెం గానవచ్చు ననుటకు సందియంపడ నక్కఱలేదు. శాస్త్రిగారిట్లే మఱికొన్ని పురాణములు రచించి లోకోపకార మొనర్తురుగాకయని కోరుచున్నాను.

శతావధానులును నవద్వానిశిరోమణిబిరుదాంచితులును
సంగీతసాహిత్యాది బహుకలాకోవిదులును స్వమతసిద్ధాంతనిపుణులును నగు
మధ్వశ్రీ శాశీ కృష్ణాచార్యులుగారు

బ్రహ్మశ్రీ జానపాటి పట్టాభిరామవిద్వత్కవిమహాశయా !

కం. శ్రీగిరినిలయునికృపచే
నాగరఖండమ్ముఁ దెలుఁగునను వ్రాసితి. నీ
నాగరఖండము వెలసెను
నాగరఖండ మయి కైతనాతికిఁ దలపై.

సంస్కృతాంధ్రాంగ్లేయభాషాకోవిదులును ఆంధ్రసాహిత్యపరిషదాధార
భూతులును బహుశాసనపరిశోధకులును బెసిడెన్సీమేజస్ట్రేటు, అసిస్టాంటుకలెక్టరు
పదవు లలంకరించి ప్రకృతము విశ్రాంతివేతనము గైకొనుచు
ధర్మదేశభాషాసేవ సేయుసంపన్నగృహస్థులును నైన
బ్రహ్మశ్రీ జయంతి రామయ్యపంతులు బియేబియల్ గారు

బ్రహ్మశ్రీ జానపాటి పట్టాభిరామశాస్త్రిలుగారు రచించిన యాంధ్రనాగరఖండ మక్కడక్కడఁ జదివినాఁడను. స్కాందపురాణాంతర్గతమగు నొకస్థలమాహాత్మ్యమున కిది తెలుఁగు. స్థలపురాణమను మాటమాత్రమే కాని యిందు లోకము తెలిసికొనవలసిన విషయము లనేకము లున్నవి. ఇతరపురాణములలోని కొన్నికొన్ని విషయము లిందును దగినరీతిగా వివరింపఁబడినవి. కవిత్వ మనర్గళధారాశుద్ధిగలిగి హృద్యముగా నున్నది. శైలి ప్రాచీనశైలి ననుకరించుచున్నది.

భాష్యాంతవ్యాకరణవేత్తలును శతావధానులును జెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిలు
గారి భాగినేయాభక్తలును గీర్తిశేషులైన శ్రీ చెలికాని లచ్చారావుబహాదరు
జమీందారుగారి యాస్థానపండితులును నగు
బ్రహ్మశ్రీ ద్వివేది నారాయణశాస్త్రిలుగారు

తే. ఆంధ్రదేశగురూత్తములైన సుకవి
వరులు తిరుపతి వేంకటేశ్వరులె మీదు
కైత నగ్గింప నాకొనఁగా వలయునె
రమ్యకవితాస్త్రి ! పట్టాభిరామశాస్త్రి !

తొలిపలుకు

జ్ఞానోదయమును గాంచినమానవులు బుద్బుదప్రాయము లగునీతుచ్ఛశరీరసౌఖ్యములను దగులుకొని కాలము వృథఁబుచ్చరాదనియో స్థిరమై ప్రకాశించు బ్రహ్మజ్ఞానమును భక్తిమార్గమునఁ గనుగొని ముక్తిమార్గ మెఱుంగుటయే మానవజాతికిఁ బ్రధాన లక్షణం బనియో,

" జగతిఁ బుట్టి పుట్టి చచ్చి చచ్చి
పొరల నేల మనకుఁ బుట్టని చావని
త్రోవ వెదకికొనుట దొడ్డబుద్ధి "

యను పోతనార్యుని వాగ్లీలలయం దుదయించిన గాఢమగు నమ్మకముచేతనో, సరస్వతీకరుణాకటాక్షముచే లభించిన కవిత్వము భగవంతుని వినోదంబులం జూపు సత్కృతులు రచించి సార్థకముచేసిన నుత్తమజన్మము లభించుననియో స్కాందపురాణాంతర్గత నాగరఖండమును శ్రీ జానపాటి పట్టాభిరామశాస్త్రిగారు తెనిఁగించిరి. ఏతద్గ్రంథప్రాశస్త్యమును గుఱించి చెప్పుటకు ముందు వీరిశాస్త్రిగారి పావనచరిత్రాంశములఁ గొన్ని లోకమునకుఁ జెప్పవలసియున్నది. వీరు జ్ఞానము లవడినదాది నేఁటివఱకు (రమారమి నలువది సంవత్సరములనుండి) భాషాసేవకై తను వర్పించి విశేషసుకృతము నార్జించుచున్నవారు. అభినవసరస్వతీ పత్రికాధిపతులై రమారమి ముప్పదిసంవత్సరములనుంచి పత్రిక నెన్నిచిక్కులలోఁ జిక్కుకొన్నను మానక నడపించుచుండుటయే వీరికిఁగల పట్టుదల గొప్పదిగ సామర్థ్యమును జెప్పక చెప్పెడిని. బాల్యమునందే యష్టావధాన శతావధానములను జేసి పేర్వడ్డవారు.

" కాలుఁ జేయియు నాడునంతవఱకు కీరకల్యాణిఁ బోషించెదఁ "

అని పత్రికావిషయమునఁ బ్రతిజ్ఞఁ బట్టిననాఁడే వీరి యశఃకుసుమసౌరభ మాంధ్రదేశోద్యానవనవాటికల వ్యాపించి యున్నది. కవితాలోకమున వీరిపే రెఱుంగనివారు లేరు. కవులై శతావధానులై బహుగ్రంథకర్తలై పత్రికాధిపతులై సర్వవిధముల సమర్థులై యుండుట యట్లుండ నిరాఘాటపాండిత్యముతోపాటు నిరర్గళ వాక్సిద్ధికూడ కలవారని వీరి "ఆరోగ్యభాస్కరము" సాక్ష్యమిచ్చుచున్నది. వీరు లోకమున నాదర్శప్రాయులు. కవుల కనాదినుండి వచ్చుచున్న దారిద్ర్య బాధ వీరికిని దప్పదయ్యె. దీనికిఁదోడు సంసారబాధలు - ఇన్నిటికి లోనైనను గవితాసేవయే పరమావధిగా నెంచుటంజేసి కాఁబోలు నీతి కాలవాలమై ధర్మముల

మనికిపట్టై సన్మతప్రబోధకంబై జ్ఞానప్రదమై యిహపరసాధకమై విలసిల్లు గ్రంథ
రాజ మొకండు వ్రాయ సంకల్పించి,

మ. ఒనరన్ నన్నయతిక్కనాదికవు లీయుర్విం బురాణావళుల్
తెనుఁగుంజేయుచు మత్పురాకృత శుభాధిక్యంబు దా నెట్టిదో
తెనుఁగుంజేయరు మున్ను భాగవతమున్. దీనిన్ దెనింగించి నా
జననంబున్ సఫలంబుఁజేసెదఁ బునర్జన్మంబు లేకుండఁగన్.

అని పోతనార్యుఁడు హరికరుణావిశేషమున భాగవతమును వ్రాసి కృతార్థుం
డైన చందంబున శ్రీశాస్త్రిగారు నేటివఱ కెవ్వరును దెనిఁగింపని వేదవ్యాసప్రోక్తం
బగు నాగరఖండంబును దదేకదీక్షతోఁ బట్టినపట్టు విడక మూలానుసారముగఁ దెని
గించి కృతకృత్యులైరి. ఆంధ్రకవితాలోకమున కొక్క యుత్కృష్టగ్రంథ మందఁజేసి
యాంధ్రభాషావధూటి కొక్క నూతనాలంకారము సమర్పించి రనుటలో సందేహము
లేదు. జాహ్నవీనదివలె నీగ్రంథము పవిత్రమైనది. ఇందుఁ గానఁబడని ధర్మములు
నీతులు నితిహాసములు లేవు. తక్కినపురాణములకంటె నీనాగరఖండమందు సమస్త
ధర్మములు నిమిడియున్నవి. ప్రారంభమునుండి తుదవఱ కీగ్రంథ మొకసారి చదివిన
సంశయములన్నియుఁ దొలఁగిపోవుననుమాట యటుండ మఱి యేగ్రంథమును జూడ
నక్కఱలేదనుట నిశ్చయము. ఎన్నియితిహాసములు చదివినను నెన్నిపురాణములు
చదివినను తుదకు మానవులు గ్రహింపవలసినది నీతి. ఈగ్రంథమంతయును నీతులకుఁ
బుట్టి. అం దీనాల్గవభాగమునందు ధర్మరహస్యములన్నియు విస్తృతముగఁ జెప్పఁబడి
నవి. ఈవిషయంబు లన్నియు గుర్తించియే శాస్త్రిగా రీగ్రంథమును సృష్టించి
యాంధ్రులకుఁ బరమోపకారముఁ జేసినారనుట యథార్థము. రత్నములన్నియు
నొకచోటికిఁజేర్చిన ట్లీగ్రంథమునందలి నీతిరత్నములన్నియు నేకరించి బాలబాలికలకు
బోధించుట కవకాశముండునటులఁ జిన్న గ్రంథముగ నొనర్చి పాఠశాలలయం దుంచినఁ
జిఱుతప్రాయమునుండియుఁ బిల్లలు నీతిగలవారగుదురని మా నమ్మకము. ఈగ్రంథము
శ్రుతిస్మృతులయందుండు ధర్మసారసంగ్రహ మనవొప్పు. వేదవేదాంతశ్రవణంబు
చేతను భగవద్గీతాపఠనంబుచేతను నేపుణ్యము లభించునో యాపుణ్య మీపురాణ
పఠనశ్రవణాదులచేత లభ్యము. రమారమి పదివేలపద్యముల రసవంతముగ ధారాళమైన
కవితాధారతో రచించి లోకమున వ్యాపింపఁజేసిన యీగ్రంథకర్త కెట్టి సుకృతంబు
లభించునో చదువరు లూహింతురు గాక. ఈగ్రంథము మూలము ననుసరించి తెనిఁ
గింపఁబడినది. మూలముననుసరించి తెనిఁగింపక కథాభాగము ననుసరించి స్వేచ్ఛగ

ప్రాయంబూనినచో ఋషిప్రోక్త సంస్కృతగ్రంథంబులయందలి విశేషములన్నియుఁ దెలిసికొనుటకు నవకాశ మంతగా నుండదని కాఁబోలు సర్వజనాదరణీయముగ శాస్త్రి గారు మూలము విడువక తమ గ్రంథము నడపించియుండవచ్చును. రామాయణ భారతాదిగ్రంథములు మూలమునను సరించి తెనిఁగింపఁబడకపోయినను రసవత్కావ్యములై నీతిబోధకంబులై యొప్పుచున్న వనుట కేమాత్రమును సందేహములేదు కాని సంస్కృతగ్రంథమందున్న విశేషధర్మములన్నియు నెఱుంగుటకు నవకాశములు లేవు. మూలము ననుసరించి తెనిఁగించినను "మక్కికిమక్కి" యనునట్లు గాక వలయుచోట్లఁ గుదించుచుఁ బెంచుచు రచనాసామర్థ్యమును వెల్లడించుచు వ్రాసిన కావ్యము శ్రావ్యముగ నుండును.

ఉ. "ఒక్కఁడె జక్కనౌ పదము నొక్కటఁ జేర్చిన మెచ్చరో మఱిం
కొక్కడ నున్న దున్నయటు లుంచి రచించిన మెచ్చరో మఱిం
కొక్కడ నున్నదాని సగ ముంచి రచించిన మెచ్చరౌనుగా.
మక్కికిమక్కియన్నటుల మార్చిన కావ్యము శ్రావ్య మెట్లగున్"

(తిరుపతి వేంకటేశ్వరకృతము)

ఈగ్రంథ మట్టి యేయంశములను దాపియక స్వకల్పితగ్రంథమా యను భ్రమను గలిగించుచున్నది. విశేషలోకానుభవము గాంచినవెనుక రచింపఁబడిన గ్రంథమగుటంజేసి యిందుఁ గల కవిత్వము ద్రాక్షాపాకమై సులభార్థప్రతిపాదకంబై మృదుపదఘటితంబై శబ్దాలంకారభాసమానంబై ప్రసాదమాధుర్యాది కావ్యగుణంబుల కాకరంబై యమృతప్రవాహమువలె నాహ్లాదజనకంబై పండితపామరజన మనోరంజకంబై విలసిల్లుచున్నదనుట నిర్వివాదాంశము. ఏసమయమం దేరసము గురిపింపవలయునో యాసమయమున నారసము గురిపించుచు నేరసమును వర్ణించినను భక్తిరసము తొలుకునట్లు రచించిరని చెప్పుట చర్వితచర్వణమగును. ఈగ్రంథ మనేక పండితకవులచేఁ గొనియాడఁబడినది.

జగమెఱిఁగిన బ్రాహ్మణునకు జందెమేల ? వీరి యవధానపాటవముగుఱించియుఁ గవితానైపుణ్యము గుఱించియు మేధాసంపత్తిగుఱించియుఁ బాండితీప్రభావముగుఱించియు విశేషించి వీరి సౌశీల్య సౌజన్యాది గుణగణముల గుఱించియు జ్ఞానవైరాగ్యముల గుఱించియు నాంధ్రలోకమునకు నూతనముగఁ జెప్పం బనిలేదు. పరమేశ్వరానుగ్రహమువలన నేనాఁటి కెంతలభించునో యంతతోఁ బరితృప్తిఁబొంది యానందముగఁ గాలము గడపువారలలో వీరొకరని చెప్పవచ్చు. శ్రీ జటప్రోలం

గద్వాలాది సంస్థానములయందు రాజమర్యాదలను గాంచిన యిట్టిమహనీయుని గ్రంథమునకుఁ దొలిపలుకు వ్రాయుభాగ్యము లభించినందులకు మే మెంతయు శ్రీ శాస్త్రిగారియెడఁ గృతజ్ఞులము. శ్రీ శాస్త్రిగారి శతాధికగ్రంథరచనాసామర్థ్య మిచ్చి భగవానుఁడు చిరాయుర్భాగ్యోన్నతులచే సంరక్షించుఁగాత.

ఉ. నాగరఖండముం దెనుఁగునన్ రచియించి కరంబు మించుటల్
వాగనుశాసనాది కవివర్యులవోలె యశంబు గాంచుటల్
శ్రీగలవారలైతి రిలఁ జెప్పెడి దెయ్యది? దేహదార్ఢ్యముల్
నాఁగల దింక సత్కృతిని రంజిలఁజేసిన కారణమ్మునన్.

ఇట్టి యుద్గ్రంథము,

గీ. సప్తసంతానములలోఁ బ్రశస్తిఁ గాంచి
ఖిలము గాకుండునది ధాత్రిఁ గృతియకాన
కృతి రచింపుము మాకు శిరీషకుసుమ
పేశలసుధామయోక్తులఁ బెద్దనార్య!

యని కృష్ణదేవరాయలు పెద్దనార్యునింబలె యాదవరము జమీందారులగు శ్రీబాకరాజు పరాంకుశరావుగారు తమ కంకితంబుగ నిమ్మటం బ్రార్థించిరని తెలియుచున్నది. రాజులకును గవిరాజులకును గలబాంధవ్య మీనాఁటిది కాదు, రాజధర్మములలో నిది ప్రధానమని గ్రహించి దేశముఖుగా రిందులకుఁ దొడంగుట సంస్లాఘ్యము. గ్రంథప్రాశస్త్యమునకుఁ గృతికర్తయుఁ గృతిభర్తయు నిరువురును బ్రధానులే. ఇట్టియుత్తమగ్రంథమునకు లోకోత్తరగుణుం డగు దేశముఖుగారు నాయకుఁడగుట ప్రశంసార్హము. ఇప్పట్లు శాస్త్రిగారిపుణ్యము గొప్పది. ఇట్టిమహనీయులచే రచింపఁబడిన గ్రంథమును జేపట్టి గ్రంథరూపమున నాశీర్వాదములను బడసిన కృతిభర్త సుకృత మింతింతయని చెప్ప శక్యముకాదు. ఇందు నందు శాశ్వతకీర్తిఁ దేఁజాలు సత్కృతులను బట్టి పోషించుచున్నవారని చెప్పినచోఁ దన్కుంగల దేశముఖుగారి యౌదార్యాతిశయంబును బరోపకారపారీణత్వమును విద్యాభిమానమును గవిజనపక్షపాతమును నిరంతరదైవతారాధన తత్పరతను విశేషించి చెప్పనేటికి? శ్రీ దేశముఖుగారికి వారికుటుంబమునకు గుణధాముం డగుపట్టాభిరాముండు చిరసౌభాగ్యసంపత్తిని జిరాయురున్నతుల నిచ్చి సంరక్షించుఁగాత.

ఇట్లు బుధజనవిధేయులు,

వాజపేయయాజుల రామసుబ్బారాయఁడు, బి. యే.,

వెంకటనారాయణ.

సోదరకవులు,

స్నేహలతాకవితాసంఘాధ్యక్షులు,

కొల్లాపురము.

నాగరఖండము.

నవమాశ్వాసము.

కం॥ శ్రీకార్తికమాసాంతఃప్రాకటరుద్రాభిషేక బాడబజనతా
స్తోకాన్నదానయుత ! నాకౌకోరత ! శ్రీపరాంకుశావనినేతా ! ౧

ఆ॥ అవధరింపు. శౌనకాదిమునుల్పురాణార్థవేదియగుచు నవనిలోన
యశముగాంచినట్టి యా రౌమహర్షణి చక్కి మరలి మరల సవినయముగ. ౨

తే॥ " విజ్ఞ ! యేద్రవ్యసమితి నేవేళలోన నెట్టివిప్రులఁ గూర్చుండఁబెట్టి శ్రాద్ధ
మాచరింపంగవలయునో యావిధానమెల్ల వాక్రువ్వు " నాతఁ డిట్టులనియె.

వ॥ దీనిఁ దొల్లి హరిశ్చంద్రు నాత్మజుండగు రోహితాశ్వుండు మార్కండేయు నడిగియుండె. హరిశ్చంద్రుండు స్వర్గతుండగుటయు రోహితాశ్వుఁడు రాజ్యంబు చేయునెడఁ దీర్థయాత్రాప్రసంగంబున మార్కండేయుండు సరయూసాగరసంగమంబునకుఁ జని స్నాతుండై పితృదేవతలకు విధిపూర్వకంబుగాఁ దర్పణంబువిడిచి సార్థకనామంబగు నయోధ్యం బ్రవేశింపఁ దదాగమనంబు విని రోహితాశ్వుండు పాదచారియై సమ్ముఖంబుగాఁ జాలదూరగ మరిగి సాష్టాంగ నమస్కారంబు సలిపి. ౪

— శ్రాద్ధకల్పము —

కం॥ " స్వాగతమునీకు. మఱియును స్వాగతము. త్వదంఘ్రిరేణు సంస్పర్శముచే
బాగుగ సమృద్ధజతతి తా గడియించెం బవిత్రితను-ధన్యుఁడ నేఁ. " ౫

వ॥ అని చేయిపట్టి పేరోలగంబునకుఁ దోడుకొనిపోయి పెద్దగద్దియం గూరుచుండఁబెట్టి తాను వినయావనతుండై దోయిలిఘటించి క్రిందఁగూర్చుండి. ౬

ఆ॥ " నిరభిలాషుఁడైన నీవిందు రాఁ గతంబేమొ నిజముచెప్పు మోమహాత్మ !
యీయరానివస్తువేనియు నిచ్చెద మద్గృహాగతునకు మాటనిలుప. " ౭

వ॥ అని మధురంబుగా మనవి సేయుటయు మార్కండేయుం డిట్లనియె. ౮

తే॥ " తీర్థయాత్రాప్రసక్తి నేతెంచినార మిచ్చటికి. రేపుప్రొద్దున నేఁగఁగలము
మరల సరయూనదీసంగమమునకేము. నిరభిలాషులమును దర్శనీయ ముండు. ౯

తే॥ ఉత్తమబ్రాహ్మణుని స్వయముద్భవమగు లింగమును సాగరముఁగూర్చి లీలనేగు
నదిని గన నొక్కదినపుటేనస్సుతోలఁగునంచుఁ జెప్పిరి శాస్త్రజ్ఞులైనవారు " ౧౦

వ॥ అని యిట్లు వాక్రుచ్చి సవినయంబుగా నెదుట నిలువఁబడియున్న యన్నర
నాయకుం బొడగాంచి ౧౧

తే॥ " నీవు చదివిన వేదముల్ నీదుశ్రుతము నగ్నిసాక్షికముగను బెండ్లాడఁబడిన
నీ కళత్రంబులును మతి నీదుధనము సఫలమయ్యెనె మానవసార్వభౌమ ! " ౧౨

వ॥ అని ప్రశ్నించుటయు రోహితాశ్వుం డిట్లనియె. ౧౩

తే॥ " నా పఠించినవేదముల్ నాదుశ్రుతము నగ్నిసాక్షికముగను బెండ్లాడఁబడిన
నా కళత్రంబులును మతి నాదుధనము సఫలమగుటన నెట్లు వాచంయమేంద్ర ! "

వ॥ అని యిట్లడుగుటయు వెండియు మార్కండేయుండు ౧౪

సీ॥ " అగ్నిహోత్రఫలంబు లవనీతలాధ్యక్ష ! యజురాదికములైన యాగములు.
శీలవృత్తఫలంబు చిత్రభానుకులీన ! కడువిమర్శించినయెడల శ్రుతము.
రతిపుత్రఫల లహోరాజన్యమూర్ధన్య ! యగ్నిసాక్షిగఁ బెండ్లియైన స్త్రీలు.
దత్తపుత్రఫలంబు ధర్మాధ్వసంచార ! యార్జింపఁబడినట్టి యఖిలధనము.
నీవిధంబెఱింగి యీ వస్యవిధమును మానవలయు నెపుడు మానవేంద్ర !
యస్మదుక్తవిధి నిహాముత్రఫలకాంక్షు లందఱికిని గార్యసుగును రేఁడ ! " ౧౬

వ॥ అని వక్కాణించి పురాణరాజర్షులయు విశేషించి దేవర్షులయుఁ జిత్రకథ
లం జెప్పుకొనుచుఁ గూర్చుండుటయు నందొక్కకథ యవసానంబున రోహితాశ్వ
మహీపతి యమ్మునిశ్రేష్ఠుదిక్కు మొగంబై ౧౭

కం॥ " భగవానుఁడ ! ద్విజతతికిం దగుగతి శ్రాద్ధాచరణము తప్పనిపనియౌగా
నుగదా ! బహుభేదము లం దగుపడుఁ. దత్కల్పమును దయం జెప్పఁగదే " ౧౮

వ॥ అని యడుగుటయు వెండియు మార్కండేయుం డిట్లనియె. ౧౯

కం॥ " నిజమే యడిగినవాఁడవు భుజభవ ! శాఖావిభేదములచే శ్రాద్ధ
వ్రజమందును భేదంబులు ద్విజతతి కేర్పడియె. దానిఁదెల్పెద నీకుఁ. ౨౦

తే॥ కాన నానర్తవసుమతీజానికి మును భర్తృయజ్ఞునిచేఁ జెప్పఁబడినయట్టి
శ్రాద్ధలక్షణమును సకృచ్ఛ్రియుగనీకుఁ జక్కవచియింతు రోహితాశ్వ! వినుమయ్యె.

ఆ॥ సొంతయాశ్రమమున సుఖముగాఁ గూర్చున్న భర్తృయజ్ఞుకడకుఁ బరమభక్తి
నరిగి కేలుమోడ్చి యానర్తభూపాలుఁ డెంతయునుమృదూక్తి నిట్టులనియె. ౨౨

ఆ॥ పితృభీష్టమైన పృథుశ్రాద్ధకల్పముం జెప్పుమోమహాత్మ ! యిప్పుడీవు.
నాదుపితరులెల్ల నాచేత శ్రాద్ధమం దర్చితులయి తృప్తినందునటుల. ౨౩

సీ॥ శ్రాద్ధకర్మమునకు సముచితంబైనట్టి కాలంబదెద్ది త్రికాలవేది !
యాకార్యమందు సమర్హంబులైనట్టి ద్రవ్యంబులెయ్యవి తాపసాగ్ర్య !

అటు భోక్తలుగనుండ నెటువంటిద్విజులకు యోగ్యతకలదయ్య యోగివర్య !
యెటువంటివారల నేతి యందుఁబరిత్యజింపంగవలయును క్షితిసురేంద్ర !
మఱియుఁ దచ్ఛ్రాద్ధమందున మంచివనుచు వేని నుపయోగపఱుపనౌ వానిచంద్ర!
యంతయునునాకు నగ్గలంబైనకరుణ నానతీయంగదయ్య యోయమివరేణ్య ! ”

కం॥ అని యిట్లు వచించుటయును ననఘుతముండైన భర్తృయజ్ఞుఁడు కృప న
జ్జననాథుదిక్కు మొగమై మనమునధ్యానించుచభవు మఱియిట్లనియెన్. ౨౫

ఆ॥ “ ఎద్దివినుటవలన నిమ్మహి మానవుల్ శ్రాద్ధఫలముఁ బడయఁజాలియుందొ
యత్యపేక్షణమైన యాశ్రాద్ధకల్పంబు నుడువువాఁడ వినుము పుడమిఱేఁడ ! ౨౬

— ♦ అమావాస్యాశ్రాద్ధావశ్యకత ♦ —

తే॥ శ్రాద్ధ మమవసనాఁ డవశ్యంబుగాను బెట్టవలయును సతము కోవిదజనంబు.
దాన స్వర్లోకసౌఖ్యంబు తప్పకబ్బు. నటుల సంతానమునుగల్గు నవనిపాల ! ౨౭

సీ॥ శీతబాధార్దితుల్ వీతిహోత్రప్రావరణములకై యాతురపడునట్లు
దారిద్ర్యపీడితు ల్ధనసంచయంబును హృదయంబునం దిచ్ఛయించుభంగిఁ
గర్షకు ల్సస్యంబు కడుఁబెరుంగుటకుఁగా వృష్టి ప్రతీక్షించువిధముగాను
జకవాకము లుష స్సమయంబునం బొద్దుపొడుపునకై యాసపడుపడుపున
నాఁకటంగుంది పితరులు నమను గోరుచుంద్రు. రటుగాన నయ్యెడ నుదకమునవో
శాకముననో యొనర్పనౌ శ్రాద్ధకర్మ. మంతఁ బితరులకగుఁ దృప్తి. యాసుముదొలఁగు.

ఉ॥ ఆఁకలి పెల్లునం బితరులందఱు మారుతరూపులై యమన్
వాకిలిఁగాచియుండెదరు. వారికి శ్రాద్ధము వెట్టి భక్తిమై
లోకులు తృప్తిసేయనగు. లోప మొనర్చినఁ బొద్దుగ్రుంకునం
దాఁక వసించి దుఃఖమునఁ దర్లుదు రుస్సురటంచుఁ దిట్టుచున్ ” ౨౯

తే॥ అనుడు నానర్తజనపతి “ మునివరేణ్య ! శ్రాద్ధ మమవసనాఁ డేలసలుపవలయుం ?
మృతులు కర్మానుకూలమౌగతికిఁజనక సుతునిసదనము నేటికిఁ జొత్తురయ్య. ౩౦

కం॥ ఈ సంశయంబు నామది నో సంయమివర్య ! కలిగె. నున్నదియున్న
ట్లీసర్వం బెఱిఁగింపుము ” నా సంతసపడుచు నతఁడు నగుమొగమొప్పన్. ౩౧

తే॥ సత్యమిద్ది మహాభాగ ! జనులు స్వస్వకర్మముల కనుగుణమైనగతిని గంద్రు.
రింక నిజవంశజునియింటి కెటులవత్తు రనెడివిచికిత్సఁ దీర్చెద నవధరింపు. ౩౨

తే॥ చచ్చిపోయినవా ర్స్వవంశంబు పుడమి నుండునందాఁకఁ గర్మిష్ఠు నుదయమందఁ.
రందుఁ బుణ్యాత్మకు ల్దివి నక్షతపుణ్యు లంతకునిలోకమునను వసింతు రధిప ! ౩౩

చం॥ మత్రిమొక్క వేసవిపూని యట మంచిదియొ చెడ్డదియొ కర్మఫలం
బరమగ లేకయుండ్చి త్రిదశాలయవాసులకుం గృతాంత నం
దిరమునసుండువారికిని నిచ్చలు నాఁకలియుం బిపాస యు
మ్మొరగుచుం ద్రిప్పుటసలసుట్టుకయ నుండు మహోగ్రసంపదా! ౩౪

ఆ॥ తండ్రివైపు మూఁడుతరములవారును దల్లివైపు మూఁడుతరములవారు
కాఁకలియును దప్పి యలజడిఁగుడిచెడిం గాని యవలనుండ దోస్వపాం! ౩౫

తే॥ శుభమును యశుభమును తనకర్మ మనుభయము లనుభవించి తలఁ సంతరించిన పెనుకఁగల
వచ్చిపడుదురు పుడమిపై వసుమతీశ! త్రాసునుడియయూడిపడ కుండ జాదదోఁప.

తే॥ అట్లుగాన విచక్షణు లన్వయంబు నిలుపుకొనుటకు యత్నంబు సలిపిరుట్లో
యాగసునిదొట్టి పుత్రులం దేరిసేని గాంచవలయును నిఁక నేమిగలదు చెప్ప. ౩౭

కం॥ ద్వాదశవిధసుతసంతతి పేదేశ దుగద్భ్రష్టసశత సేర్పడమున్నన్
భూదయితా! పితృస్తృప్తిఁగాఁ దత్పిప్పలమునాటి కరము సాంకసపనే. ౩౮

ఆ॥ జమ్మితోడఁ బెండ్లిసల్పంగఁబడినట్టి గావి సెంతదాఁక సస భరింపు
నంతదాఁకఁగూడ నన్వారిపంశంబు క్రమముగాను బెంపుగాంచు భూప! ౩౯

ఆ॥ రావిచెట్టు వేసి గహిఁ బెంచినటువంటి పంచజనులు పుడమిఁ బడి యమునమున
విడువఁబడి శుభంబు పడయుచత్యుత్తమలోకనియందుఁ గుట్టు పొందుచుండులరు ౪౦

కం॥ కావునఁ బ్రతిదివసంబును జ్యాపర! పితృగణముగూర్చి యన్నము సుదకం
బీవలయుఁ, దత్స్వరూపులఁగా వారలఁ బేరుకొందు ద్విగదఘర్మజ్ఞుల్. ౪౧

కం॥ పితృతర్పణముం జేయక యతిసాహసులగుచు మున్నె యన్నముతిన్నన్
మతిమాలి జలము ద్రావిన ఖలుని బితృద్రోహులగుచు సమనుసువారల్. ౪౨

కం॥ క్షుత్తృష్ణాపీడితులై నిత్యముఁ గృశియింత్రు వారు నిశ్శంకముగా.
నుత్తమలోకమునందే యుత్తపదరదు దన్న మనిక మిదవా గ్రీమిన్. ౪౩

చ॥ అనుదినముం బరాన్నముల నంశుకచందనకుంకుమాదులన్
ఘనపితృమేధముఖ్యములఁ గాంక్షఁ బ్రితర్పితులై పితాళ్లు కో
రిన సకలార్థము ల్కరుణ రెక్కొన నిచ్చెద. నేల పెక్కు. లో
యనఘ! త్రివర్గముం గలుగు నాపితృపాదుల పూజనంబునన్. ౪౪

కం॥ ప్రతిదినమును శ్రద్ధాయుతఁ బితృతర్పణమాచరింప బిట్టలసెడి దు
ష్కృతులెల్లరును ద్విపాత్తులు సుతశృంగులు నైసయట్టి దున్నలు తలఁపన్." ౪౫

కం॥ అనియిటు వక్కాణించుడు జననాథునిమది మరల సక్కసందేహము గ
ల్గిన భర్తృయజ్ఞనామక మునివరునకుఁ గేలుమోడ్చి మొగి నిట్లనియున్. ౪౬

కం॥ "ఇకఁగొన్ని పుణ్యకాలము లకలంకా! బహువిధముల నలరెడిఁగాదే.
యొక యమవసనాఁడే తప్పక శ్రాద్ధం బేలపెట్టవలసెను జెప్పుమా. ౪౭

—♦ శ్రాద్ధము లేర్పడినవిధము. ♦—

ఆ॥ అనుడు భర్తృయజ్ఞుఁ డానర్తభూభర్తఁ జూచి "సత్యమిద్ది క్షోణినాథ!
కలవు శ్రాద్ధయోగ్యకాలము ల్పితృతృప్తికరము లింక నెన్ని గణనచేయ. ౪౭

సీ॥ మన్వాదులందొట్టి యంచికాలములను సంక్రాంతియున్నగు సమయములను
నయ్యుగాదులు మొదలైన పక్షతులను రవ్యోడుపతీశుల గ్రహణములను
నల్ల గజచ్ఛాయయందును దద్వ్యతీపాతంబునందును భక్తిమెయిని
బిత్రుదేవతలఁ దృప్తిపెట్టుటకై శ్రాద్ధ మొనరింపవలయును మనుజనాథ!
యర్హులైనయట్టి బ్రాహ్మణుల్ పితృతృప్తిదంబులైనయట్టి ద్రవ్యములును
బ్రాప్తమైనయపు డపర్వంబునంగూడ శ్రాద్ధ ముచితభంగి సలుపవలయు. ౪౮

—♦ అమావాస్యాశ్రాద్ధము. ♦—

ఆ॥ తీర్థములఁ బ్రసిద్ధదేవాలయంబులం బెట్టవలయు శ్రాద్ధ మట్టు మఱియు
నందులో విశేష మమవసనాఁటి శ్రాద్ధంబునందుఁ గలదు. దాని వినుము. ౫౦

క॥ అమయను రశ్మిసహస్రప్రముఖము. తత్తేజమునను భానుఁడు త్రైలో
క్యమునకు దీపకుఁ. డచ్చట హిమదీధితిఁగూడి యాతఁ డెసఁగెడి నొకటన్. ౫౧

క॥ ఇద్దఱుఁగూడివసించుట నద్దియమావాస్యనాఁగ నభిహితమయ్యెన్.
దద్దినము ధర్మకృతికిం బెద్దది-పితృకృతికిఁ దద్ద పెద్దది యరయన్. ౫౨

సీ॥ అధిప! యగ్నిష్వాత్తు లాజ్యపు లోమపుల్ బర్హిషదులు రశ్మిపాయులు నుప
హూతు లాయంతునుల్ ఖ్యాత నాందీముఖుల్ శ్రాద్ధభుక్కులునాఁగ సమభిహితులు
క్రతుభుక్త్వసంయుక్తపితృగణంబులు తొమ్మి-దజునిచే నిర్దిష్టమయ్యె నిటుల.
నాందీముఖులవీడి యందఱు వసురుద్రు లాదిత్యు లాశ్వినులగ్గలముగఁ
దృప్తిపెట్టుదు-రవ్వారిఁ దృప్తిపెట్టియే యజుండును దా సృష్టిసేయుఁబూనె.
వీరలే కాక మఱియుఁ ద్రివిష్టపమున మనుజులపితాళ్ళు సహితము మనినవారు. ౫౩

తే॥ క్షమ స్వవంశజకృత పృథుశ్రాద్ధసమితి నమరులుం బోలె సంతృప్తు లందుఁ గొంద
ఱుద్ధరణి నీరమేనియు నోసఁగునట్టి కొడుకులే కేడ్చువారలు కొంద ఱధిప! ౫౪

క॥ పితృలోకము కడుదొడ్డది క్షితిపా! వేల్పులకుఁగూడఁ జేరఁగరాదం
దతిభక్తి నాపితాళ్ళకుఁ గ్రతుభుజు లందఱును బూజ గావింపరొకో. ౫౫

క॥ ఒకపరి యగ్నిష్వాత్తాదిక పితృదేవతలు ప్రీతి దేవేశుని యం
తికమున కరుగం బయనము ప్రకటించుడుఁ దద్విధంబు పరికించి యటన్. ౫౬

ఆ॥ మనుజులౌపితాళ్ళు చనుదెంచి యాఁకలిదప్పికలను మిగుల దైన్యపడుచు
వేదచోదితములు పితృవల్లభములైన సూక్తములను జాల స్తుతియొనర్ప ౫౭

కం॥ పితృదేవతలు మనుష్యులపితరులకుఁ బ్రసన్నులగుచుఁ బ్రీతి “భవత్స
మ్మతమేదో వ్యాప్తవ్యంబు సుప్రభులారా! యిత్తు” మనుచు నాదర మెటులన్.

తే॥ “మేము మనుజులపితరుల మోమహాత్ములార! సుకృతంబుకలిమిచేఁ జేరి స్వర్గ
మమరులంగూడి తిరుగుచుంటిమి విమానములఁ బొందుచుంటిమి పలుదినములు.

ఆ॥ ఆడ నప్సరసలు పాడ గంధర్వులు పొగడ సుహృత్కోటులు నియతిఁ బొగడఁ
గూడి యుండుచుంటి మీదుజోడుగఁ గాని యొకకలిమిని దప్పి పోఁగలేము. ౬౦

ఆ॥ వానికాఁగలేక వహ్నిమధ్యంబునం దున్నయట్లు తలఁచుచుంటి ఖగములఁ
గొట్టి తినఁగ లేక పట్టి యచ్చరపింపు గుణమునఁ దురాహారపరులు మేము. ౬౧

ఉ॥ నాకములోని పక్షులను నాశనముం జేయ లేనిచోటఁ జే
నాఁకలిపట్టలేక తినునాస రహస్యముగా నొకండు జం
తేకడ నేని పట్టుకొని హింసయొనర్పఁగఁబోవఁ బాప మిం
కేకరణిం భరింపనగు వీక్షణ? యెట్లు తినంగ నొప్పునే. ౬౨

తే॥ అట్లు నందనమున మనోహరములైన చెట్లు ఫలసహితములుగ వీక్షింపఁబడెడిఁ.
దత్ఫలంబుల నేని తిందమని పోయి పట్టి లాగినను వెగిపడ వచ్చేము. ౬౩

కం॥ ఈ సురసరిదుదకంబు పిపాసార్తులమగుచు మేము పొంగము సేయం
గా సమకట్టినఁ జుక్కయు దోసిటిలోఁ బడిక రాదు. దోష మిటేమో. ౬౪

కం॥ తినువాఁడు త్రావువాఁడును గనఁబడఁ డొకఁడేని యిచటఁ గావున స్వర్గం
బున నునికి మాకుఁ జూడఁగ ఘనకష్టం బయ్యె. నేమికలదిఁకఁ జెప్పన్. ౬౫

మత్తకోకిల॥ ఈ యమర్త్యులు సుహ్యకాదులు నెక్కి తాము విమానముల్
పోయి గాఁ జరియించుచుండిరి యొకటం దగఁ గుందక
ట్లేమొడం దమి మేమునుందుము యీ తృష్ణాంతికిఁ గారణం
బేయదో వివరించి మాకు మెల్లఁ జెప్పుఁడు విప్రులే! ౬౬

తే॥ మీరు వేల్పులపితరులు. మేము నరులకుం బితాళ్ళము. కావునఁ గోరి మిమ్ము
శరణమంటిమి. మాకిఁక శాశ్వతంపు టెలమి నొదవఁగూర్పుఁ డమరులకొల్ల యట్లు.” ౬౭

కం॥ అనియిట్లు నరులపితరులు మనవియొనర్పంగ వారు “మాకును ఘనవా
హనుఁదొట్టి సురలు శ్రాద్ధములొనరింపనియపుడు కష్ట మున్నదె యిటులన్. ౬౮

తే॥ అందువలనను వచ్చి యియ్యమరవరుల నాశ్రయించుచునుండెద మన్వహంబుఁ
దత్కృతశ్రాద్ధములనుండి తద్దఁదృప్తి నెనయుచుండుము లోపం బొకింతలేక. ౬౯

కం॥ భవదన్వయసంజాతులు పవిత్రులయి దర్భముఖ్యపర్వంబుల శ్రా
ద్ధవిధు ల్దీర్చినయెడలఁ దనిసి యెవ్వీధిఁ గలుగకుండు నిష్ఫల మిలన్. ౭౦

॥ ఎప్పుడు ప్రథమ స్తోత్రం గొంటూ తండులతర్పణమోని చేయరో
యప్పుడు ధూమం బిపాసఁ గడు నార్తులయ్యెడ రీర లందఱుఁ.
దపసజనప్రణతుల గిరి ... బోధి యపూర్వ యవస్థ సే
లం పితరులార ! మీరు పవమానము దొందు కతం బిచేచుడీ. ౨౧

॥ నాప్రన మీరుచెప్పినగతి తప్పను మాటను బంచియిచ్చెదో
నీవడి నేగి బ్రహ్మ సనసిలయాఁ బ్రోత్సనసేని మీరల
గ్గావిధ మానసం ... నని యనుపుల కొప్పుడు వారిఁగొంచుఁ ద
ద్దేవపితృప్రజాపతు ... ఫుత బంటు పెద్ద పాలికిఁ. ౨౨

॥ చని వినయాన్వితంబుగను సాగిలి మ్రొక్కి నుతుల్ ప్రవర్చుచున్
వనజభవుండను " మీర లిటు వచ్చుట యొండన హేతు వెయ్యదో
మును పచియించె ... బ్రాహ్మణులు ! నేన సురాళిఁ గూడి మి
మ్మున్ ... గొల్చుటకే ! యిచ్చట వచ్చుట చిత్ర మారయన్. ౨౩

॥ మహాత్మా ... నమస్కరించి మిమ్ము ననుసరించి
యున్న వారము ... పితృదేవతా శ్రేష్ఠులార !" ౨౪

॥ అనుడుఁ ... యా పితృదేవత " లార్య ! మీర ల
న్నమున ... నించువను లొప్పనరించుటన్ దివిన్
మనఁగలవార ... భానం బరియించుచుండిరై
నను ... సంగరుండుటన్. ౨౫

॥ ఘనముగ ... గార్హ్యమును వీరికిఁ దప్పదయ్యెఁ గా
వున "నను ... నసుగ్రహింపుఁడీ"
యని ... ! యిప్పుడంత టెట్టి మాట తే
ముని ... వేదయన్. ౨౬

॥ ఎప్పుడు ... గలదో యప్పుడ యీదురవస్థ మాకందఱకిని
దారసిల్లును ... ర్షణములఁ గాక మా కెట్లు కలుగుఁ దృప్తి. ౨౭

॥ కాన ... గరుణింపు దేవ ! స్వీయ
వంశ్యులిచ్చెడి ... నిచ్చెదరు. గాన వచ్చితి మిటు కిట మేము. ౨౮

॥ దేవతలిచ్చు ... దేవసన్
దేవ ! ... గ్రియ లేదు. " స్వాతులై
పావన ... వచ్చు హవ్యమే
దేవపితృప్రజంబులకుఁ దృప్తిదు" మంచు బ్రీతు ల్వచించెడిన్. ౨౯

కం॥ లే దధి కారము సురలకు ఙ్మోద్దై వతములకుఁబోలె స్నానము సేయుణ్.
గాదంటున మాకిష్టద మాదేవతలిచ్చు సుధయును నంభోజభవా! ౮౦
ఆ॥ కాన మనుజదత్త కవ్యంబులవలన నే నాకమునవసించు మాకు వారి
కధికతృప్తిగలుగున ట్లొనరింపుమీ కరుణనుంచి "హేమగర్భ! నీవు" ౮౧
చం॥ అనవినిధాత కొంతవడి యాత్మను ధ్యానమునూని యిట్లనుణ్-
"జనులు క్రమక్రమంబుగను సత్క్రియలం ద్యజియించి దుష్టులై
మనుదురు.హవ్యకవ్యములమాట దలంపరు-కాన నింక నీ
ఘనపితృసంచయంబునకుఁ గష్టముగల్గుటు నిక్క మారయుణ్. ౮౨
కం॥ త్రేతాయుగమిది.యపుడే యీతీ రారబ్ధమయ్యె.నీక ద్వాపరమం
దా తెన్ను కుదురుకొనుఁ.గలి యే తేరం జెప్పవలసియే యుండ దహో! ౮౩
కం॥ కాన సుఖోపాయంబొక డేను కచించెదను వినుఁ డహీనగుణాఢ్యుల్!
మానవులిచ్చెడికవ్యముచే నగ్గలముగను దృప్తిపొందఁగ మీరల్. ౮౪
తే॥ పితృపితామహ తత్పితృప్రీతికొఱకుఁగా మహీసురదత్తమౌ కవ్యమునన
యగును సంతృప్తి నాదుపర్యంత మందఱకును గూడను బితరులారా! ధ్రువముగ.
తే॥ అట్లు మాతామహులపక్షమందుఁగూడ ముగురకుం దృప్తిసేయుచోఁ దగువిధమున
నగును సంతృప్తి నాదాఁక నందఱికిని వినుఁడు భవదీయసంతృప్తివిధము నీకను.
చం॥ పితరులపేళ్ళుచెప్పుచును బృథ్వ్యమరాళికి భిక్ష పెట్టినణ్
దితమగుతృప్తియౌవిధము తత్పితృనామము లుచ్చరించు చ
వ్వితమున భక్తిఁ బిండములు పెట్టిన మీకగుఁ దృప్తి గాన నో
పితరులు! మానివాసములఁ ప్రీతిమనుండు-చనుండు మీరికణ్" ౮౭
కం॥ అనవుడు వేల్పులపితరులు మనుజులపితరులును ఘస్రమణితుల్యములౌ
ఘనదేవయానములపైఁ జనిరి నిజస్థానములకు ఙ్మాపాలమణీ! ౮౮
ఆ॥ అపుడు జాలకాల మరుగఁ ద్రిపూరుషశ్రాద్ధములును బెట్టఁజాలరైరి.
నరులు పెక్కురును బితరుల నుద్దేశించి కవ్యముల నొసంగఁ గడఁగరైరి. ౮౯
తే॥ తిరిగి మునుపటివలెనె యా నరులపితరులకును దన్నిర్గతపితరులకును గూడ
క్షుత్పిపాసోద్భవంబౌ ప్రసూతిజంబు మిక్కుటంబగుటయును సమేతులగుచు. ౯౦
తే॥ అందఱును బ్రహ్మసన్నిధి కరిగి మొరఁగి యుచ్చరవమున నిట్లని. "రోమహాత్మ!
యస్మదన్వయసంజాతు లధికదౌష్ట్యమూని మముఁగూర్చి శ్రాద్ధంబు లొనరుపమిని.
తే॥ కష్టపడుచున్నవారము-కడుదరిద్రులును మముం దృప్తిపెట్టనొ నను వెఱంగి
మఱి యథాపూర్వముగ మేము మనువిధంబుఁ జూడవే"యని యీరీతి వేడుటయును

గీ॥ దయగలఁడై విధాత పితృతండము గూర్చి యిట్లనుజ్ఞ. "నిజం
బయినది. మహాయుగాల్వెనుకఁబడ్డ కాలంబు దినక్రమంబుగా
నయభయదూరులై జనులు న్యాయము దప్పి చరించుచున్నవా
రయినను మీరు తృప్తులగునట్లు లుపాయ మొకండు చేసెదన్. ౯౩

కం॥ అమవసనాఁ డెవ్వారలు తమ పితృవర్గము గూర్చి తత్పరతను శ్రా
ద్ధము పెట్టుదు రవ్వారు ధనము ధాన్యము గలిగి రిపుజనంబుల నెల్లన్ ౯౪

కం॥ గెలిచి యపమృత్యువెనయక యిల సుస్థితులగుదు" రనుచు నిట్లనుటయు వి
శ్రీలమింజెంది స్వకీయస్థలములకుం జనిరి వారు ధరణీకాంతా! ౯౫

చం॥ అమవసనాఁడు వంశభవు లాదట శ్రాద్ధముఁ బెట్టఁజొచ్చుడున్
దమి నటఁ గవ్యముల్గుడిచి తత్పితృదేవతలెల్ల రొక్కమా
సము సుఖముండుచుండిరి రసాధర! యంతటఁ గొన్నినాళ్ళ కా
యమవసనాటి శ్రాద్ధమె మహాశ్రమమయ్యెను భూజనాళికిన్. ౯౬

ఆ॥ మనుజు లవ్విధం బమావాస్యనాఁడు శ్రాద్ధములు తలఁచి పెట్టక మసలుటయు
సమరులును మనుష్యులా పితృగణములు క్షుత్పిపాసలకుఁ బ్రశోష మొంది ౯౭

కం॥ కడుదీనవదనులగుచును బడఁ జతురాస్యులనుండి బాష్పకణము లొం
డొడఁ గూడుకొని ప్రజాపతి కడ కరిగి నమస్కరించి ఘనవినయమునన్ ౯౮

కం॥ "దేవా! మేమొక నెలవఱ కేవిధమగు కొఱఁతలేక యెంతయుఁ దృప్తిన్
దైవారి జనులు దర్పం గావింతురు శ్రాద్ధమనుచుఁ గరమనుకంపన్ ౯౯

శా॥ వీక్షించితిమి, కాని దౌష్ట్యయుతులై వారద్దియుం జేయరై
రీక్షాలంబున. క్షుత్పిపాసలకు మేమెట్లోర్తు. మేదోవిధిన్
జక్కం జేయుము ననుగ్రహించి మముడన్ నా నేమిసేయంగనా
నాక్షయ్యం బటఁ జింతసేసి మదిలో యోజించితా సత్కృపన్ ౧౦౦

ఆ॥ "యుష్మదద్దమ్మె మగ్గకొక్క చిన్నయుపాయము మెడదఁ దోఁచెఁ బిత్రధీశులార!
యకృతమగును గాక యమవస శ్రాద్ధంబు-లోకక్రియేడు తృప్తి యొనరు మీకు.

— పితృపక్ష శ్రాద్ధము. —

కం॥ రవి కన్యాగతుఁడగు నెడఁ దవిలి పితృప్రీతాహమందుఁ దత్పరతను శ్రా
ద్ధవిధి కృతమైనచో మీ కవు సాప్యాయనము లెస్స యబ్దము దాఁకన్. ౧౦౨

ఆ॥ ఇత్తెఱంగు తెలిసి యిల శ్రాద్ధములు ప్రజల్ ప్రేతపక్షమందుఁ బెట్టఁగలరు.
ఒకరిచేతనట్టు లొనరింపఁబడినను నబ్దమెల్లఁ దృప్తియగును మీకు. ౧౦౩

క౦॥ ఆ పితృపక్షమునందున నోపిక మిముఁగూర్చి శ్రాద్ధ మొనరుపకున్నన్
శాపపుఁ జండాలత్వము ప్రాపించును బితరులార ! ప్రజలకుఁ గానన్ ౧౦౪
తే॥ కూరయో కాయయో యింత కూరుచుకొని సవిత కన్యాగతుండైన సమయమందు
సలుపవలయు దరిద్రుఁడున్ శ్రాద్ధకర్మ. మింతకంటెను వాక్రువ్వ నేమిగలదు. ౧౦౫
సీ॥ తత్పితృపక్షశ్రాద్ధంబుఁ బెట్టనిచెట్టఁ గూడి యొక్కరుగున్నైఁ గూరుచున్నఁ
దత్పితృపక్షశ్రాద్ధంబుఁ బెట్టనిచెట్టదండ నొక్కవేళయ్యెఁ బండుకొన్నఁ
దత్పితృపక్షశ్రాద్ధంబుఁ బెట్టనిచెట్టు పంక్తిఁ గూర్చుండి యుప్పుములుతిన్నఁ
దత్పితృపక్షశ్రాద్ధంబుఁ బెట్టనియట్టి కట్టిడిఁ జేసేత ముట్టుకొన్నఁ
జాలనుడు లేల. యకృతశ్రాద్ధుతోడ నొక్కచోఁ గూడి మాటాడియున్నఁ గాని
ధనము ధాన్యము సుఖము సంతతియు లేక ఘోరనరకంబునం గూలుఁ గొనసు నరుఁడు.
తే॥ అట్లుగావున నవ్యగ్రులగుచుఁ జనుఁడు ప్రీతి స్వస్థానములకు నోపితరులార !
యతిభయంకర కలికాలమందు సేని పెట్టు, ఈ యొక్క శ్రాద్ధంబు బీసగూడ "
క॥౦ అనవిని పితరులు స్వనికేతనములకుం జనిరి ప్రీతిఁ, దచ్ఛ్రాద్ధంబున్
జనులు కలిమోహమునఁబడి పౌనరుపంబోర్రి దుష్టబుద్ధిని భూపా ! ౧౦౮
క౦॥ అకృతశ్రాద్ధుల పితరులు సకలామరపితృసమూహ సమూపేతముగా
నకటాయని వడివడి నజు సకాశమున కరిగి యెరఁగి శరణని మతియున్ ౧౦౯
శా॥ " దేవా ! యేటికి నొక్కమాఱయిన నాదిత్యుండు కన్యాగతుం
డై వతిల్లెడివేళఁగూడ ఖలులౌ నస్మత్కులస్థాళిచేఁ
గావింపంబడవయ్యె శ్రాద్ధములు. తృత్కార్శ్యంబు ప్రాప్తించె మా.
కీవేదిక్కిఁక. మున్నటట్లు చెపుమీ యేదో ప్రతీకారమున్. ౧౧౦
తే॥ ఏటికొకపరి మా కన్నమిడనివంశ్యు లున్ననొక్కటె. పేర్మాసి చన్ననొకటె.
వీఁక వంశక్షయంబైనఁ గాకపోయెఁ. బుడమిఁబడియుండుచుంటిమి పోయి నగుడ"
క౦॥ అనవిని వనజాసనుఁ డాత్మను యోజనచేసి తడవు తద్దయుఁగృప ని
ట్లను. " మీర లెప్పటికి ముదమెనయఁగనగు చిన్నియనువు నెఱిఁగితి వినుఁడీ ౧౧౨

—• గయాశ్రాద్ధము. •—

ఆ॥ ఒక్కసారియేని మిక్కిలి శ్రద్ధమై గయను మిమ్ముఁగూర్చి కవ్యమిడినఁ
దత్ప్రభావమునను దప్పక దివ్యత్వ మెనయఁగలరుమీర. లింత నిజము. ౧౧౩
సీ॥ బ్రహ్మహత్యందొట్టి బహుపాతకంబులం గావించినటువంటి కటికయేని
రౌరవంబునఁగూలి రోరూయమాణుఁడై యుండినయటువంటి మొండియేని
పెద్దకాలమునుండి తద్దఁ గుంభీపాక మనుభవించు కృతఘ్నుఁ డనుజుఁడేని
దయ్యమైపట్టి తర్జనంబులచేతఁ జెప్పుదెబ్బలుతిను చెనటియేని

స్వీయవంశజుఁ డేల గయాశీర్షమునకుఁ బోయి శ్రాద్ధంబుఁ బెట్టినఁ బూర్వకృతము
లైన దుష్కర్మముల ఫల మవలఁ ద్రోసి మోక్షసామ్రాజ్యపదవిని బొందఁగలుగు.

ఆ॥ ఈ సదుక్తము శ్రవణించి యింక మనుజు లధనులయ్యు గయాశిరమందు మీకుఁ
బెట్టుదురు శ్రాద్ధ మొక టేని పితరులార! ముక్తి నిచ్చు నయ్యది వ్యక్తమగును"

కం॥ అని యిట్లు చెప్పి వారల కనుజ్ఞ యిచ్చుటయుఁ జొచ్చి రాత్మపదము. లా
దినము మొదలుగాని యొప్పిదియెను శ్రాద్ధము లా త్రిపురుష మిల భూపాలా! ౧౧౬

ఆ॥ బ్రహ్మ మొదలుచేసి పరలోకగతులైన స్వకులజులఁ గుతించి శక్తికొలఁది
నంతె నుండి ద్విజుల కటిగిన దినము నుండి రంతికం బెబూర్వము నవనినాథ! ౧౧౭

ఆ॥ ధారుణీశ్వరా! యటు పైక తర్పి మియుని. యొట్టి పేదయేని పెట్టఁగలుగు.
మనుష్యులం బితాళ్ళ సుస్థిరులు గూడ నిక్కార్యమందుఁ దృప్తిఁ గాంచఁగలరు. ౧౧౮

ఆ॥ కాన నంచి తెలివికలవాఁడు శ్రాద్ధంబు సలుపవలయు నిట్టిసమయములను.
నిహముఁ బరముఁ గోరెనేని విశేషించి గయను బిండమీయఁ గడఁగవలయు. ౧౧౯

కం॥ పితరులు తమ కమనస నీక్షితి నెవరును శ్రాద్ధవిధిని జేయకయున్నన్
పిత్రుపరుష గజమునరుం బ్రతిమణాను నేయుచుంద్రు పవలును రేయున్. ౧౨౦

కం॥ జలదాగమనంబునకై యిలఁ గర్షకజనులవోలె నెంతయు శోకా
కులులై యుండు పడియుండుచు నల పిత్రుపతులుంబు గూడ నరిగినపిదపన్ ౧౨౧

శా॥ కన్యారాశిని సూర్యుఁడుండువఱకింకన్ వంశజుండైన యే
ధన్యుండో యిడుఁ బిండమంచు మని యాతర్వాతఁ గూడం గడున్
దైన్యంబూని యమాస్యయందు తల మన్ దాఁకన్ నిరీక్షింతు రో
మాన్యా! వారల హైన్య మింత వచియిష్పన్ నోరులా. దేమనన్. ౧౨౨

ఆ॥ ఎదురుచూచి చూచి యినుఁడు వృశ్చికరాశియందుఁ జొచ్చుటయు నిరాశులగుచు
నెవరి స్థానములకు నేగుదురవ్వార లబ్ధిమేఖలాసహస్రనయన! ౧౨౩

ఆ॥ వారలు భూతకులగుచు వాకిటం బడియుంద్రు రెండు నెలలు గూడ నిండువలువ
నగులపితరు లట్లు తరణి కన్యం దులఁ గ్రాలునెడను దర్శఁ గాళ్ళపీళ! ౧౨౪

తే॥ కానఁ బిత్రుతృప్తిఁ బాంఛించు మానవాళి యాచరింపంగవలె శ్రాద్ధ మధికనిష్ఠ.
నజుఁడనుడిని వవమువున నన్వహమును నువ్వులును నీళ్ళు విడువనౌను జననాథ!

ఉ॥ విత్తసమృద్ధి లేదనుచు విజ్ఞుఁ డమాతిథి శ్రాద్ధకర్మమున్
బొత్తిగ మానఁగూడదు. దటిపోవిడిసన్ రవి కన్యనుండున
హైతెలఁగని చేయవలె. నిద్దియుమాన గయన్ విధింపనౌ.
విత్తముఁ బెట్టు శ్రాద్ధమున నిండుఫలంబు ఘటిల్లుఁ గావునన్. ౧౨౬

చం॥ ఎదిననుబ్రశ్న సేసితివొ యింతయుఁ బోవిడ కద్ది యంతయున్
గదితమునీకు. దీననీకఁ గర్మములెల్ల రమాభిధానమా
సుదినమునందునన్ మఱియు సూర్యుఁడు కన్యవసించునప్పుడున్
బ్రథితగయాశిరంబునను శ్రాద్ధముఁబెట్టి కృతార్థులౌనటుల్. ౧౨౭

కం॥ ఎవఁడీశ్రాద్ధోత్పత్తిని సవధానతమైఁ బఠించు శ్రవణించును వాఁ
డు విముక్తసకలదోషుం డవు శ్రాద్ధఫలంబుగూడ నతనికిఁ గలుగున్. ౧౨౮

కం॥ శ్రాద్ధముఁబెట్టెడిచుపు డీశ్రాద్ధోత్పత్తి కడుశ్రద్ధఁజదువంబడఁ ద
చ్ఛ్రాద్ధం బక్షయఫలమగు. సద్ధాత్రీరమణ! ఛిద్రసంచయ మెడలున్. ౧౨౯

సీ॥ శాస్త్రనిషిద్ధ దుష్టద్రవ్యములు పెక్కు పాకంబునం జేర్పఁబడును గాక
తృప్తాస్మయననైనఁ దెలియని బ్రాహ్మణుల్ విధిదూరముగ సంభవింత్రు గాక
భోక్తలు తుష్టిగా భుజియింపనొల్లని సుఖవాసులగుచుఁ బొల్పుదురు గాక
మంత్రంబు లపశబ్దమహితంబులై విద్వదుపరిక్షతములు కాకుండుఁగాక
యీ నృదేవపితృనిదానశ్రాద్ధోత్పత్తి శ్రవణపఠనముల ససంశయముగ
షణ్మబిడౌజ! యగును సర్వముసంపూర్ణ"మనుచు నాతఁ డిట్టులనియె మఱియు

— ♦ శ్రాద్ధవిధి. ♦ —

కం॥ "ఏవిధిచే శ్రాద్ధంబును గావింపఁగవలెనొ చెపుమ కార్త్స్న్యంబుగ నా
కో వాచంయమనాయక! యేవిషయమునందు శ్రద్ధ యధికంబయ్యెన్"

కం॥ అనియిటు వాక్రుచ్చుటయును మునివర్యుం డతనిదిక్కు మొగమై "విను మో
జనపాలక! వచియింతును ననయముఁ బితృతృప్తిహేతువగు శ్రాద్ధవిధిన్. ౧౩౨

సీ॥ పుణ్యకార్యములెవో పొనరింతుమను నెపంబున గడించిన యర్థమునను గాక
యెఱుఁగని పెనుదోవ మెదొ మీఁదవైచి లంచముతీసికొన్న విత్తమునఁ గాక
యత్యర్థములు సెప్పి యధికమారోపాయముల సంతరించిన కలిమిఁ గాక
తస్కరత్వమున నింతయు నేని కృప యాత్మ లేక యార్జించిన లబ్ధిఁ గాక
సత్ప్రతిగ్రహ లోకరక్షావిధాన పణ్య కృషికర్మములనుండి ప్రాప్తమైన
ద్రవ్యమున విప్ర బాహుజోరవ్య శూద్రు లాచరింపంగవలె శ్రాద్ధ మవనినాథ!

తే॥ అట్టి సకలపదార్థంబు లాహరించి పూర్వదివసంబు మునిమాపె పూతుఁడగుచు
బ్రాహ్మణులయిండ్లకేగి సభక్తికముగ వారి నామంత్రణము సేయవలెను భూప!

తే॥ యతుల నామంత్రణముచేయనగును. వారు సంభవింపకయున్నచో స్నాతకులను
వారలుంగూడ దొరకని పక్షమున గృహస్థులం బిల్వవలయును నైదుగురిని. ౧౩౪

—* శ్రద్ధార్హులగు బ్రాహ్మణులు. *—

సీ॥ బహుకుటుంబికులు పావనతమ లాహారనియమంబుగావింప నేర్చువారు
అపరవయోన్వితు లధ్యానపేతులు షట్కర్మములు శ్రద్ధ జరుపువారు
ఆరోగ్యసంయుక్తు లఖిలసద్గుణయుక్తు లంగలోపములేక యలరువారు
ఆత్మవేత్తలు నిరతాగ్నిహోత్రులు వేదశాస్త్రంబులం జక్కఁ జదువువారు
అవని శ్రాద్ధకృతుల నామంత్రణముసేయఁ దగినయట్టివారు ధరణిపాల!
తగనివార లెవరొ తద్బ్రాహ్మణబ్రువుల్ కీర్త్యమాను లాలకింపు మికను. ౧౩౬
సీ॥ అధికాంగయుతులు హీనాంగులు సర్వభక్షకు లపాంక్తేయులు శౌచహీను
లామయగ్రస్తులు నన్నృతవాదులు వ్యర్థదంతులు వేదశాస్త్రవిరహితులు
వేదవిక్రియకులు వేదవిప్లవకారు లాచారవర్జితు లతికృశాంగు
లతిదీర్ఘు లతికాయు లపవాదసంయుతు ల్గురుతల్పగులు నాస్తికులు ప్రమత్తు
లన్నకన్న మున్న యాచరితోద్వాహు లట్టు పూర్వమైన యాహితాగ్ను
లధ్వరములొనర్చ నవ్వారుగూడ శ్రాద్ధములఁ బనికిరారు ధరణినాథ! ౧౩౭
సీ॥ వడ్డివ్యాపారంబువలన జీవించువా రంగళ్ళ సరకులనమ్మువారు
శిల్పంబు వృత్తిగా స్వీకరించినవారు చౌర్యంబె మనుగడసలుపువారు
క్ష్మాపతికడఁజేరి చాడీలు చెప్పువా రత్యంతదాంభికులైనవారు
పుంస్త్వహీనులు రోమఘ్నులు నిర్లోము లన్యహింసకులు కృతాయుధులును
గోతివన్నె పండ్లు కునఖము ల్గలవారు మంచిపెండ్లమును ద్యజించువారు
తల్లి దండ్రి వీడి దవ్వులమనువారు కారు శ్రాద్ధయోగ్యు లోరసేశ! ౧౩౮
సీ॥ నిజగోత్రమునను జన్మించినవానిని బ్రవరలో నైక్యమేర్పడినవానిఁ
జేసినమే ల్మఱచినయట్టివానిని స్వయముగా సేద్యంబుసలుపువాని
గోచియు మొలత్రాడు గూడ లేనటువంటివాని వికర్మస్థుఁడైనవానిఁ
బరకాంతతోడఁ గాఁపురముసేసెడివాని నజ్ఞాతకులుఁడైనయట్టివాని
వంధ్యకును నష్టసంతానవతికిఁ బెండ్లికాకమున్నె రజస్వలయౌ కలికికి
భర్తయగువాని వర్జింపవలయు శ్రాద్ధములను బిత్రుగౌరవం బాత్మఁ గలిగనేని.
ఆ॥ ఇంక మొదటినుండి యెవ్వరు పంక్తిపావనులటంచు ఖ్యాతివడసినారొ
యెవరు శ్రాద్ధకృతుల కెంతయు శస్తులో వారలను వచింతు ధీర! వినుము. ౧౩౯
సీ॥ ఇలను త్రిణాచికేతులు త్రిసుపర్ణులు త్రిమధువు లంగషట్కమహితులును
విద్యావ్రతస్నాత వివిధపురాణజ్ఞ ధర్మశాస్త్రాధ్యేతృ తత్త్వవిదులు

జ్యేష్ఠసామాథర్వశిరముల నెఱుఁగువా ర్క్రితుగాములు పరోపకారరతులు
మృష్టాన్నభోక్తలు మృష్టవాక్యులును సద్యఃక్షాళకులును సత్కర్మకరులు
ప్రియత దౌహిత్ర జామాతృ భాగినేయ జాపకులు పంక్తిపావను ల్మానుమహేంద్ర!
తన్మిళిత నింద్యులేని శ్రాద్ధములఁ గుడిచి పితరులను దన్పుచురు కులయుతు లెన్నైన.

ఉ॥ కాన బహుప్రయత్నములఁ గన్గొననౌను గులంబు పూర్వ. మా
హైని తదీయ శీలమును బ్రాయ మెఱుంగఁగనౌను. గన్యకా
దానము శ్రాద్ధకర్మమును దత్పరతం బొనరించువేళలం
దీనియమంబు పూనవలె నెల్లద్విజాతులు మానవేశ్వరా! ౧౪౨

చం॥ కులమును శీలముం గలుగు కూళిలనైనను శ్రాద్ధభుక్తికిన్
బిలువఁగవచ్చుఁ. గన్యనిడి పెండిలిసేయఁగవచ్చుఁ. గాని యా
కులమును శీలముం జెడిన కోవిదవర్యునకైనఁ గూడ. దా
లలినొనరింప భస్మమున లాజలు వేల్చినయట్టు లయ్యెడిన్. ౧౪౩

ఆ॥ కాన నల్పవిద్యునేని కులాచారసహితుఁ బిలువవలయు శ్రాద్ధమునకు
నూఁకదంపినట్టు లూషరక్షేత్రంబునందు విత్తినట్టు లన్యుఁబిలువ. ౧౪౪

కం॥ ఈవిధ మటువంటి మహీదైవతముల గుర్తెఱింగి తత్పదయుగమున్
బావనముఁ బాణియుగి సద్భావనఁ బట్టుకొని మ్రొక్కి పదపడి భక్తిన్. ౧౪౫

శ్లో॥ "ఆగచ్ఛంతు మహాభాగా విశ్వేదేవా మహాబలాః
యే అత్ర విహితా శ్రాద్ధే సావధానా భవంతు తే"

కం॥ అని కుడిమోకా ల్ధరనిడి వినయంబున విన్నవించి విశ్వేదేవా
యనమం దిరువురువిప్రుల మును పామంత్రింపవలయు భూవరతిలకా! ౧౪౬

తే॥ అంత నపసవ్యముగఁదొడ్డి యజ్ఞసూత్ర మొగిని బిత్రగ్రముగ నొక్కరొక్కరికిని
మువురుమువ్వురుద్విజులనో మువ్వురికిని మువురనో యొక్కరునో పిల్వనగు మహీశ!

ఆ॥ మాతృపక్షమునను నీతీరెవిధిగాన నవలఁ దన్మహీసురాంఘ్రులను బ
రిస్పృశించి ప్రియతమ్మాదయతఁ బితృభక్తి వత్ష్యమాణముక్తి వలుకవలయు.

కం॥ "నాతండ్రియుఁ దాతయు ముత్తాతయు నీదేహమందుఁ దారుందురుగా
కాతతనియమముదాలిచి ప్రీతిని నీవుందుగాక పృథ్వ్యక్షమరేంద్రా!" ౧౫౦

కం॥ అని పితరుల మాతామహులను బిలువఁగవలయుఁజూ యిలారమణా! యు
ల్లన యజమానుఁడు ద్విజులును మనవలయును బ్రహ్మచర్యమహితముగాఁగన్॥

కం॥ శాంతమనస్కత నారేయంతయు వెళ్లించి పిదప నరుణోదయమౌ
నంతకె మేల్కొని తదహ మొకింతయుఁ గోపంబులేక యొసఁగఁగవలయున్॥

సీ॥ స్వాధ్యాయపాఠంబు సల్పంగాఁజనదుచూ యానర్త్రభూపాల ! యాదినమునఁ
గుత్సితంబగుచేఁతకుం దిగఁదగదుచూ యవనీతలాధ్యక్ష ! యాదినమున
నభ్యంగనము సేయ నర్హంబుగాదుచూ యంభోధిగంభీర ! యాదినమున
దూరప్రయాణంబు దూషితంబగునుజూ యాశ్రితావనదీక్ష ! యాదినమున
యానమును శ్రమంబు నానాఁడు నింద్యంబు లట్టులుండి సూర్యుఁ డభ్రమధ్య
గతుఁడుగాఁగఁ గుతపకాలంబునం దాడి ధవళవస్త్రములను దాల్చి యంత

కం॥ పితృతర్పణముం బొనరిచి గతదినమునఁబిల్వఁబడిన ఘనవిప్రులఁ గు
త్సితజనులు చూడకుండఁ బ్రియతగృహమధ్యమునఁజేర్చి యర్చింపవలెన్. ౧౫౪

సీ॥ శ్వ వరాహ ఋతుమతీ వర్ణచ్యుతుల్చూచు శ్రాద్ధంబు వ్యర్థంబు క్ష్మాబిడౌజ !
తైలాక్త పర్యుషిత సకేశ భక్తమౌ శ్రాద్ధంబు వ్యర్థంబు సాధుచరిత !
దక్షిణా మాన శబ్దస్వచ్ఛతల్లేని శ్రాద్ధంబు వ్యర్థంబు సత్యవచన !
ప్రస్ఫోటన ఘురట్ట భవశబ్దసహితమౌ శ్రాద్ధంబు వ్యర్థంబు క్షత్రవర్య !
కలహ పంక్తిభేద కలితమౌ శ్రాద్ధంబు బట్టబయటఁబెట్టఁబడెడి శ్రాద్ధ
మర్ధభుక్త ఘృతపయస్సులు గలశ్రాద్ధ మగును వ్యర్థ మోయహార్యధైర్య ! ౧౫౫

తే॥ సంధ్యలను రాత్రిఁ బూర్వాహ్ణసమయమునను బెట్టుశ్రాద్ధంబునందుండ దెట్టిఫలము
పొట్టుగింజలు నుచ్ఛిష్టమును గలసిన శ్రాద్ధమును వ్యర్థమగు రాజచంద్ర ! వినుము.

తే॥ బ్రహ్మచర్యంబు వహియింపవలసియుండుఁ గర్తయునుభోక్తలును శ్రాద్ధకాలమందు
అట్లుగాకున్నఁ దచ్ఛ్రాద్ధ మగును వ్యర్థ మోమహీపాల ! చెప్ప నింకేమిగలదు.

—♦ శ్రాద్ధార్హకాలములు. ♦—

తే॥ ఎట్టికాలంబులం దెవ్వి యీయఁబడిన శ్రాద్ధ మక్షయఫలమగు నిర్ధరిత్రి
నట్టికాలంబులును వాని నవనిపాల! చెప్పెదనువిను సవధానచిత్తమునను. ౧౫౬

శా॥ శ్రద్ధాపూతమనస్కృతం దిలలతో సంమిశ్రితంబైన యా
శుద్ధాంభఃకణమేన్ బితాళ్ళకొఱ కిచ్చో నీయఁగాఁబడ్డదై
యిద్ధాత్రిస్థలి నక్షయంబగునొ యా యేనోహరంబుల్ మహీ
భృద్ధీరా ! వచియించెదన్ విను పితృప్రీత్యర్థ మన్వాదులన్. ౧౫౭

సీ॥ మాఘశుక్లతృతీయ మఱి సప్తమీతిథి భాద్రతృతీయయు ఫాల్గునామ.
యిషశుద్ధనవమి పౌషైకాదశీతిథి యాషాఢమాసంపు టాద్యదశమి
బాహుళద్వాదశి బహుళనభోష్టమి శుచి కార్తికిక చైత్ర శుక్ర ఫాల్గు

నికపూర్ణిమలు ధరణీపాల! మన్వాదు-లవ్వానియందుఁ గృతావగాహుఁ
డగుచుఁ దిలదర్భసమ్మిశ్రితాచ్ఛజలము నేని పితృదేవతలఁగూర్చి యిచ్చువాఁడు
పొందు నిందును నందును బూర్ణసౌఖ్య మన్నవస్త్రాదిదాతల నడుగనేల. ౧౬౦

ఆ॥ వేనికీర్తనమున నానాఁటి యేనస్సు రూపుమాయఁగలదొ రూఢముగను
వితరులకుఁ గరంబు ప్రీతిపాత్రంబైన యాయుగాదు లధిప యాలకింపు॥ ౧౬౧

సీ॥ వైశాఖసితపక్షవర్తియైనతృతీయ కృత్తదుష్టవ్రాత! కృతయుగాది.
కార్తికమాసాగ్రవర్తియౌనవమి సంస్థాపితసుపథ! త్రేతాయుగాది.
భాద్రపదాసితపక్షత్రయోదశి పాలితశిష్ట! ద్వాపరయుగాది.
మాఘమాసీయమహా మహితామవాస్య ప్రాకటమానవాధీశ! కలియుగాది.
స్నానదానహోమజపపైతృకంబులం దాచరించుపుణ్య మక్షయంబుఁ
జేయు నయ్యుగాదు లోయిలారమణ! మహాఫలంబులవ్వి యగనిచాడ. ౧౬౨

ఆ॥ మేషతులలలోనఁ బూష ప్రవేశించు దినము విషువసంజ్ఞ నెనయుం. నలేఁడు
మకరకర్కటముల మనఁజను దిన మయనాఖ్య. మందు విషువ మగును మిన్న.

కం॥ రవి రాశి సంక్రమించెడిదివసము సంక్రాంతి. శ్రాద్ధదేవార్చనలం
దవి క్రమముగా మహాఫల మవనిజనావళి కొసంగు నానర్తవిభూ! ౧౬౪

తే॥ శ్రద్ధలేకుండనైనను నెద్ది దత్త మేమ యసత్పాత్రములయందొ యొద్దిదత్త
మద్ది యప్పుడె యక్షయమగును భూమిపాల! సంక్రాంతిమున్నగు కాలములను.

—— ✳ శ్రాద్ధనిర్ణయము. ✳ ——

కం॥ శ్రాద్ధము శ్రద్ధామూలము. శ్రాద్ధాఖ్య యదేకతముగ సంసిద్ధం బో
యిద్ధమహీనాయక! యది శ్రద్ధంగావింపఁబడిన సఫలంబగుఁ జూ.

తే॥ ఉర్విఁ బైఁబడు విప్రపాదోదకమున మున్న పుత్రకులై మృతింగన్నయట్టి
గోత్రజాతులు సుధనుండి యాత్రివిష్టపమున సురలట్లు సంతృప్తి పడయఁగలరు.

తే॥ విప్రపాదోదకంబున విపుల తడిసి యెంతవఱ కాలుకుండునో యంతవఱకుఁ
దామ రాకులదొప్పలతో మహీశ! త్రావుదురుతజ్జలము పితృదైవతములు. ౧౬౫

తే॥ శ్రాద్ధముం బెట్టునటువంటి సమయములను నుర్విపైఁబడు పుష్పగంధోదకమును
నన్నమునుదిను గ్రిమికీటకాహిముఖ్య జన్మములఁ బొందినటువంటి స్వపితృగణము.

తే॥ వడిగ నపమృత్యువెనసిన వంశజులకుఁ బ్రేతలైయున్న స్వకులసంజాతులకును
బాత్రలనుగడ్గమీఁద నీగోత్రఁబడినయట్టి యుచ్ఛిష్టమునఁ దృప్తియగునుభూప!

ఆ॥ సంస్కరింపఁబడక చచ్చినవారలుం ద్యాగ మొనరిచిన కులాంగనలును
స్వకులజుం డొసంగు వికిరాన్నమునఁ దృప్తిఁగాంచఁగలరుచుమ్ము కాశ్యపీశ!

—♦ శ్రాద్ధకర్తృభోక్తృ నియమములు. ♦—

తే॥ మంత్రమున లోపమున్నను మఱి సవిధిగఁ బెట్టకున్నను యుక్తమైనట్టివేళ
సలుపకున్నను శ్రాద్ధ మత్యల్పమునదక్షిణాయుతంబైన సంపూర్ణమై యొసంగు.
తే॥ కానఁ బితరులకుం దన కోనృపాల ! నిత్యతృప్తినిగోరు మనీషులెల్ల
దక్షిణాహీనముగఁ బెట్టఁదగదు శ్రాద్ధ. మింతకన్నను వచియింప నేమిగలదు ?
తే॥ చవిటినేలను గురియు వర్షంబుపగిది బధిరునెదుటను బాడెడి పాటభంగి
నంధకారంబునందాడు నాటవోలె దక్షిణాహీనమైన శ్రాద్ధము వృథయగు. ౧౭౪
తే॥ శ్రాద్ధకర్తయు భోక్తయుం దద్దినంబునందు నిష్కాములై యుండవలయు మహీశ !
యాచరింపంగఁదగదు స్వాధ్యాయపఠన. మితరసంవసథంబున కేగఁదగదు.
తే॥ శ్రాద్ధదినమున భామినీశయ్యమీఁది కేగు కర్తల భోక్తల యింద్రియంబుఁ
దినును దన్మాసమెల్ల బితృవ్రజంబు. రతియొనర్చిన నొకవత్సరంబు గుడుచు.
తే॥ శ్రాద్ధముం బెట్టి తినియును శ్రద్ధతోడ నయ్యహమునందు స్వాధ్యాయ మధ్యయనము
సల్పునటువంటివారు వత్సరముపఱకు వ్యర్థతచ్ఛ్రాద్ధఫలులయి వ్యథపడుదురు.
తే॥ శ్రాద్ధముం బెట్టియేనియు శ్రాద్ధమున నిమంత్రితుండయియేని యేమానవాధ
ముండు గ్రామాంతరమునకుం బోవువాఁడు శ్రాద్ధమంతయు వ్యర్థముం జలుపు భూప !
తే॥ శ్రాద్ధనియమితుఁ డరుదెంచి సవిధమందె యుండఁ దచ్ఛ్రాద్ధభోజన మొరుఁడొనర్ప
గూడ. దట్లు లొనర్చినవాఁడె కాక కర్తయును దుర్గతిం గూలఁగలఁడు దాన.
కం॥ శ్రాద్ధముఁ బెట్టినవాఁడును శ్రాద్ధాన్నముఁ దిన్నవాఁడు శ్రాద్ధదినమునఁ
గ్రుద్ధత నితరులతోఁ గలహోద్ధతులై రేని వ్యర్థ లోనృప ! వారల్. ౧౮౦
ఆ॥ కాన యత్నపూర్వకముగ నీకార్యము ల్సల్పఁదగదు వారు శ్రాద్ధదినము.
కర్తకోర్కెఁదీర్పఁగలుగు కామ్యశ్రాద్ధముల వచింతు వినుము భూప ! యిఁకను.

—§ కామ్యశ్రాద్ధములు. §—

సీ॥ గుణరూపములఁగల్గు కోమలిం గోరుచో భాద్రశుక్ల ప్రతిపద్దినమున
ఘనరూపసంయుక్త కన్యకం గోరుచో నదియుపక్షపు ద్వితీయాదినమున
ననిలవేగములైన యశ్వములఁ గోరుచో నావలిదగు తృతీయాదినమునఁ
బహుపంచలోహము ల్బడయంగఁ గోరుచో మీఁదటిదగు చతుర్థి దినమున
పంచికోడుకులఁ గోరుచోఁ బంచమిని స్వవంశజులవల్లఁ బరలోకవర్తియగుచు
శ్రాద్ధముం బొందఁగోరుచో షష్ఠినాఁడు పెట్టవలె శ్రాద్ధముం బితృప్రీతిపొంద.

సీ॥ సప్తమి శ్రాద్ధంబు జరిపినవారికి గ్రైష్మశారదకృషిం గలుగు సిద్ధి.
యష్టమి శ్రాద్ధంబు నాచరించినవాఁడు క్రయవిక్రయక్రియ ఘనతఁగాంచు.
నవమీతిథిం గృతాన్నశ్రాద్ధుఁడగువాఁడు సౌభాగ్య రోగనాశనములొందు.
దశమీదినమున శ్రాద్ధముఁబెట్టువానికి సర్వకార్యములును సఫలమగును.
నవల నేకాదశిని శ్రాద్ధ మట్లు చేయ ధనము ధాన్యంబు రాట్ప్రసాదంబు నొనరు
ద్వాదశిశ్రాద్ధదాత దాఁ బ్రవరులైన పుత్రకుల నిష్టపశువులం బొందు నధిప! ౧౮౩
కం॥ తనకుం బితరులకును ముక్తినిగోరు నెవండు సంతతిం బొందకయే
మనియెడి నెవఁ డవ్వానికిఁ జనును త్రయోదశిని శ్రద్ధ శ్రాద్ధము జరుపన్. ౧౮౪
తే॥ సంతతింగోరువాఁడు తచ్ఛ్రాద్ధకర్మ మాచరించిన వంశక్షయంబయగును.
దత్త్రయోదశియందు సంతానవృద్ధి యనభిహితమయ్యె వేదంబునందదేమొ.
తే॥ భాద్రబహుళత్రయోదశి భక్తితోడ శ్రాద్ధముంబెట్టు పుత్రవర్జనము మాకు
లమున లేకుండుఁగాకని లలిని బితరు లాత్మ వాంఛించుచుండెద రన్వహంబు.
కం॥ హరిహయుఁడు మున్ త్రయోదశి విరివిగ శ్రాద్ధంబుజరుప వెన్వెంటనె తా
మరణించెను దత్పూనుఁడు. ధరణీశ! సపుత్రకుండు తగ దది పెట్టన్. ౧౮౭
ఆ॥ జ్వలన జల విషాహి శస్త్రాదికముచేత నీల్గి నరకబాధ లెనయు వంశ
జు లుద్ధరింపఁగలరు క్షోణీశ్వరా! చతుర్దశిని బెట్టునట్టి శ్రాద్ధమునను.
కం॥ ఇఁక దర్శశ్రాద్ధక్రియ ప్రకటింతే. యది యొనర్పఁ బడయును దత్ప్ర
త్యేకలశ్రాద్ధంబుల ఫల, మకలంకా! యేల పెక్కువ్యాహారంబుల్. ౧౮౯
కం॥ ఇవి కామ్యశ్రాద్ధంబులు. వివరంబుగ వీనివిధము వినుజనులును న
య్యవి చేసినవారొందెడి యవితథఫల మొందఁగల రిలాధిప! రూఢిన్. ౧౯౦

—* శ్రాద్ధార్హద్రవ్యసృష్టి *—

ఆ॥ సస్యముల సృజించు స్రష్టచే నిర్మింపఁబడియెఁ దిలలు భూప! ప్రథమమందు.
అందువలన నవ్వి యతిపవిత్రంబులై పైతృకముల వాడఁబడుచు నుండె. ౧౯౧
ఆ॥ పుష్పజాతులందుఁ బూర్వము శతపత్రి సృజనసేయఁబడియె నజునిచేత.
నదియె హేతువునను నాన్నభూపాల! ముఖ్యమయ్యె శ్రాద్ధములను నదియు.
కం॥ ధాతువులను సృజియించుచు నాతం డల రూప్యజాతి నాదిని జేసెన్.
ప్రీతులఁగావించెడి నదె హేతువుచే దక్షిణలను నిద్ది పితాళ్ళన్. ౧౯౩
ఆ॥ రజతపాత్రలందు ద్విజహస్తములఁ బితృప్రీతికొఱకె దేని పెట్టఁబడినఁ
గలుగ దయ్యు గాంతకాలంబునందేని యంత మాపితాళ్ళ కవనినాథ! ౧౯౪

తే॥ వెండిగిన్నెలులేని యుర్వీసురుండు వాని పేరేని కీర్తింపవలసియుండుఁ.
గీర్తనంబునఁగూడ నానర్తభూప! సంతసింతురు పితరులు శ్రాద్ధమందు. ౧౯౫

సీ॥ రసములలోపల నధిపా! వెస మధువును దా సృజించె విధి ప్రథమమునం.
దసమానమగుచు నటు తద్రసము పితాళ్ళను గరంబు తనిపెడి జగతిన్. ౧౯౬

సీ॥ మృష్టాన్నవిశిష్టంబై యిష్టంబగు నితరరసము లెల్లఁ గలిగియున్
దుష్టియిడ దప్పితాళ్లకు స్పష్టంబుగ మధువులేని శ్రాద్ధము భూపా! ౧౯౭

ఆ॥ అంతో యింతో శ్రాద్ధమందున స్వచ్ఛమౌ మధువులేనియెడల "మధువుమధ్ను" వ
టని తదాఖ్యయేని ఘనతఁ గీర్తింపనౌఁ బితృగణంబు తృప్తిఁబెట్టఁబోంటె. ౧౯౮

కం॥ శాకముల వరుసలోపల నా కమలాసనుఁడు తా నిలాధిపే! కరివే
పాకును సృజియించినవాఁ. డాకారణమునఁ బితాళ్ల కది తృప్తియిడున్. ౧౯౯

ఆ॥ కాలసృష్టిఁ గుతపకాలంబు మొదలయ్యె. నట్లుగాన దానియందె పెట్ట
నగును శ్రాద్ధకర్మ మాత్మకుం బితరుల కెపుడు సౌఖ్య మిచ్ఛయించు బుధుఁడు.

కం॥ వీరుతృసృష్టిని దర్భలు ప్రారంభమునందుఁ జేయఁబడి యుండుటచే
నోరాజవర్య! యయ్యవి యీరస శ్రాద్ధార్హమయ్యె నేమనవలయున్. ౨౦౧

ఆ॥ శ్రాద్ధయోగ్య భూసురవ్రజసృష్టి దౌహిత్రు లాద్యు. లంగహీన సమధి
కాంగ శౌచహీనులైనను యోజ్యులు శ్రాద్ధములఁ బితాళ్ళ సంతసింప. ౨౦౨

ఆ॥ పంకజాసనుండు పశువుల సృజియింప నావు లాదిఁ బుట్టె. నందువలన
వాని పాలు నెయ్యి యానర్తభూపాల! శ్రాద్ధములను గడుఁ బ్రశస్తమయ్యె. ౨౦౩

కం॥ అజుని ప్రజాసృజనక్రియ ద్విజులును నస్వప్నసృష్టి విశ్వేదేవుల్
భుజభవ! మొదలేర్పడి రెల్లజనులు శ్రాద్ధముల వారలను మును గొలువన్. ౨౦౪

కం॥ ఆవిశ్వేదేవతలు యథావ త్ప్రథమార్చితులయి తగు రక్షణమున్
గావింతురు శ్రాద్ధంబుల. నేవిధమగు ఛిద్రములును నిఁక నుండ వటన్. ౨౦౫

తే॥ యిట్టి ముఖ్యపదార్థంబు లేరుపఱచి స్రష్ట సృష్టించెఁ బూర్వంబు శ్రాద్ధకర్మ.
మంత వేల్పులు నిర్మితులైరి. కాన వార లత్యంతవిఖ్యాతు లైరి మున్ను. ౨౦౬

కం॥ పితరులకిచ్చినదానికి క్షతిలేనటుచేయు శ్రాద్ధసర్వస్వము నే
నతిగుహ్యము నీకుం జెప్పితి నానర్తావనీశ! పృథుతరకోశా! ౨౦౭

కం॥ శ్రాద్ధము పెట్టంబడునెడ బద్ధశ్రద్ధను భుజించు బ్రాహ్మణుల కడన్
శుద్ధత నిది చదివినఁ దచ్ఛ్రాద్ధం బగు నక్షయంబు క్ష్మాపాలమణీ! ౨౦౮

ఆ॥ చాలశ్రద్ధ దీని శ్రవణించునవ్వాఁడు విహితమైన శ్రాద్ధవిధి నొనర్చు
వాఁడు వడయు ఫలము వడసెడి నానర్తమనుజనాథ! శ్రుతిసమస్తగాధ! ౨౦౯

—♦ శస్త్రాదులవలనఁ జచ్చువారికిఁ బెట్టు శ్రాద్ధము ♦—

సీ॥ శస్త్రంబువలనను జచ్చినవానికి నపమృత్యువశుఁడైన యట్టివాని
కుపసర్గమున మృతినొందినవానికి విషమునఁ బ్రాణము ల్విడుచువాని
కాశుశుక్షణి దగ్ధుఁడైనట్టివానికి జలములలోఁబడి సమయువాని
కాశివిషవ్యాఘ్రహతుఁడైనవానికి నుద్బంధనంబున నొరగువాని
కల్ల భాద్రచతుర్దశియందు శ్రాద్ధమాచరించినఁ దృప్తియగు నవనిపాల! ”
యనుడు నానర్తధరణీశుఁ డమ్మునీంద్రు నీక్షణముచేసి భక్తిమై నిట్టులనియె.
ఆ॥ “ఏల శస్త్రహతుల కీ భాద్రపద చతుర్దశి విధింపఁబడియె శ్రాద్ధకర్మ?
మన్యులకు మ తేల యానాఁ డనుక్తంబు? సంశయాస్పదంబు చాల నిద్ది. ౨౧౧
క॥ ఏకోద్దిష్టంబు సపిండీకరణంబును బ్రశంసనీయంబులు గా.
వేకారణమున నానాఁ డాక్రియ లర్హంబులయ్యె ననఘా! చెపుమా. ౨౧౨
తే॥ శ్రాద్ధమంతయుఁ బెట్టుచు సంయమీంద్ర! యట విశేషించి పితృపక్షమందుఁగూడఁ
బార్వణముసేయ వచ్చెడి పాపమేమి? తెలుపు మెందుల కది నిషేధింపఁబడియె?”
క॥అనియిటు వాక్రుచ్చుడు ముని“యనఘ! హిరణ్యాక్షుఁడనెడి యసురుఁడు పూర్వం
బునను బృహత్కల్పంబున ఘనసురలకు భయదుఁడగుచుఁ గడు ఘోరుండై ౨౧౪
తే॥ బ్రహ్మగూరిచి తపముండి బహువిధముల నట విశేషించి భాద్రపదాఖ్యమాస
బహుళపక్షచతుర్దశిం బ్రస్తుతింప నంతయును మెచ్చి యతఁడప్పు డిట్టులనియె.
శా॥ “సంతోషించితిఁ. జెప్పు వాంఛితము. వత్సా! యద్ది యీరాని కొం
డంతైనన్ బదులాడ కిచ్చెదను” నా నయ్యాతుధానుండు “వా
క్కాంతా! ప్రేతపిశాచభూతతతి రక్షస్శ్రేణి క్షుత్క్షాములై
చింతన్ నిత్యము భక్ష్యసంచయము యాచింపం దదర్థంబుగన్ ౨౧౫
ఆ॥ తపము సేయుచుంటిఁ. దరణి కన్యారాశి నధివసింప నొక్కయహముని మ్ముఁ.
తద్దినమునఁ గుడిచి తత్ప్రేతభూతంబు లబ్దమెల్లఁ దృప్తులై వసింప” ౨౧౬
చ॥ అని వచియించుడు న్నలువ “య ప్పితృపక్ష చతుర్దశీతిథిన్
జనుఁ డెవఁడేని యాత్మపితృసంఘముగూరిచి శ్రాద్ధముం బొన
ర్చిన నది ప్రేతభూతతతిఁ జెందు మదుక్తి నసంశయంబుగా.
దనుజవరేణ్య! నీవనిన తక్కిన దుర్మృతులున్ సమిద్ధతుల్ ౨౧౭
క॥ తనుజకృతైకోద్దిష్టంబునఁ దృప్తిం గాంచఁగలరు పొ”మ్మని యపు డా
వనజజుఁ డదృశ్యుఁడగుటయు మనుజాశనుఁ డరిగెఁ దనదు మందిరమునకున్.

ఆదినమున శస్త్రహతుల కేకోద్దిష్టముం బొనర్పుటకును [illegible]
వును వచించువాఁడ మనుజాధిపవరేణ్య ! వినుము సావధానమున [illegible] [illegible]
శస్త్రనిహతు లాజిఁ జంచలస్వాంతులు గాక పోరి రని [illegible] !
మర్త్యలోకమందు మరల జన్మింపక స్వర్గమందె యుండ్రు సంతసమున. [illegible]

॥ వెన్నిచ్చి పాఱి శస్త్రముల న్నఱకంబడినవా రిలాపరిపాల !
కలిన్నఁ బ్రేతలగుదురని యన్నలువ వచింపఁ [illegible] [illegible]

॥ సమ్ముఖులయ్యు యుద్ధమున శస్త్రముల చేతను [illegible] దీనవా
క్యమ్ములు వల్కుచున్ మతియు "[illegible]" [illegible]
చుమ్మలికంబుఁ జెందుచును [illegible]
ర్థమ్ముగఁ బ్రేతలౌదురని తన్మను వెట్టనియుండె నుమాప్రభూ ! [illegible]

०॥ ఒకయెడ వారలకైనను వికలంబగుచుండు మనము విస్మృతి [illegible]
రికిఁగాను పదినంబునఁ బ్రియమునఁ జేయవలయును శ్రాద్ధము తనయుల్. [illegible]

॥ అధిప ! యమావాస్యయందు [illegible] ప్రేతలగుదురు [illegible]
యట్లుగాన [illegible] శ్రాద్ధ [illegible].

०॥ మున్ను సపిండీకరణం బెన్నఁగఁ గావించి పిదప [illegible]
బన్నది చేయఁగవలయుట యిన్నకతంబున వచింతు నో నృప ! వినుమా. [illegible]

తే॥ జనకుఁ డొకవేళఁ బ్రేతత్వ మొసఁగియున్నఁ దనయుఁడు [illegible]
గుడిచి సంతృప్తినదయును [illegible] ! తాతముత్తాతలునుఁ [illegible].

ఆ॥ పెట్టు నెడలఁ దన్కు పిత్రులు [illegible]
యపహరించి చనుదు రా శ్రాద్ధమందిచ్చు [illegible]. [illegible]

తే॥ తాతముత్తాత [illegible] శ్రాద్ధ [illegible]
కానఁ దచ్ఛ్రాద్ధ మగు వృథా [illegible] ! [illegible].

కం॥ కావునఁ బిత్రుసమక్షంబై [illegible]
కావలయుఁగాని [illegible]. [illegible] ! [illegible]

కం॥ నాగరులు శ్రాద్ధకర్మము నాగ[illegible] [illegible].
"నేగోత్రన" మనువారికి బాగుగఁ బెట్టినను లేదు ఫలమది [illegible] ! [illegible]

తే॥ వేదవేదాంతవిదులైన విప్రులేని యేల యున్న ? [illegible]
రందు శ్రాద్ధ[illegible] యున్న [illegible].

—* కలియుగమునకుఁ దగిన పుత్త్రులు *—

ఆ॥ అర్హులైనయట్టి యచలామరులఁ బిల్చి యచట సపార్వణముగ నవనినాథ!
శ్రాద్ధమును ద్విజుండు సల్పంగనౌ విపరీతమైన నద్ది వృథయె యగును. ౨౩౩

కం॥ జారజముఖ్యద్విజులను జేరిచి యేశ్రైత్యకంబు చేయంబడునో
యోరాజవర్య! యదియును నీరహి నిష్ఫలము. సంశయింపకు"మనుడున్ ౨౩౪

కం॥ ఆనత్తక్ష్మాపాలుఁడు "మౌనీంద్రా! జారజాదిమహితశ్రాద్ధం
బేని యతఫలము నిడదను నీ వడివిన భయముగలిగె నిజముగ నాకున్. ౨౩౫

సీ॥ కన్నియం బెండ్లాడి కాఁపురమునకు రా నావెయందునఁ గన్న యర్భకుఁడును
దాఁ బెండ్లియాడిన తన్వంగి తనయాజ్ఞఁ బరువల్లఁగన్నట్టి బాలకుఁడును
నడిగినవిత్తంబు నిడి యన్యునొద్దనుండి గ్రహించినటువంటి డింభకుఁడును
శరణమెవ్వరులేక చనుదెంచి తనచేతఁ బోషింపఁబడినట్టి బొట్టెయుఁ బ్రతి
పన్నుఁడు సహోఢ కానీనులు న్నరేంద్ర! కుండగోళులు ముఖ్యశిష్యుండు మిత్త్రి
బారివలనను రక్షింపఁబడినవాఁడు స్వవనసంస్థాపితాశ్వద్థపాదపమును ౨౩౬

కం॥ ఈపన్నిద్దరు సుతులని మా పూర్వికుఁడైనయట్టి మనువు వచించెన్.
బాపులఁగా గణియించుచు నీపగిదిం జెప్పెదీ విదేమి మహాత్మా!" ౨౩౭

ఆ॥ అనుడు భర్తృయజ్ఞుఁ "డయ్యది సత్యంబె. సుతులె వారు ధర్మస్మృతిని జూడ,
మూఁడుయుగములందు ముఖ్యులే యవ్వారు. కలినిమాత్ర మట్లు కారుతలఁప. ౨౩౮

తే॥ అట్టిసంతతి సత్పాత్రులైనయట్టి తద్యుగంబులవారికిం దగునుగాని
తగునె యత్యల్పమేధసులగుచునుండునట్టి కలికాలజనముల కధమములిడక. ౨౩౯

కం॥ ఏతద్వ్యవహారంబు ప్రపాతద మౌఁ గలియుగమున. బహ్వల్పబలం
బై తోఁచు తద్యుగప్రజ కీతీరు విధింపఁబడిరె ఋషితతిచేతన్. ౨౪౦

తే॥ కలిని నసవర్ణవుం బెండ్లి సలుపఁదగమి నప్పు డవివాహితలతోడ వ్యభిచరించి
యోనిసంకర మొనరింప నొదవునట్టి సుతుల వితమును వచియింతు క్షితిప! వినుము.

సీ॥ బ్రాహ్మణస్త్రీయందు బ్రాహ్మణునకుఁబుట్టు నధమాధముఁడు చారుఁడనఁగఁబడెడు
బ్రాహ్మణస్త్రీయందు బాహుజునకుఁబుట్టు నాతండు సూతుఁడం చనఁదగియెడు.
బ్రాహ్మణస్త్రీయందు వైశ్యునకుం బుట్టువాఁడు మాగధుఁడునాఁ బలుకఁబడెడు.
బ్రాహ్మణస్త్రీయందుఁ బదజునకుంబుట్టు చెట్టి యంత్యజుఁడునాఁ జెప్పఁబడెడు.
కాన నిట్టిసుతులు కలిలోనవర్జితుల్. ద్వాదశప్రకార తనయులందు
నేడుగురు సుపుత్రు లేన్గురు కులహంత. లుర్విఁ ద్రోయుదురు స్వపూర్వికులను.

సీ॥ కన్నెరికంబునం గడుఁ బ్రీతిఁ బెండ్లాడు నాతియం దొదవు స్తనంధయుఁడును
దల్లిదండ్రులచేతఁ ద్రయ్యుక్తవిధముగా వార్షించి దత్తుఁడౌ నాత్మజుఁడును

క్రయధనంబు నొసంగి కైకొనంబడినట్టి ఘాతాత్మగోత్రజ పుత్రకుండును
దిక్కులేక కల్లాడఁ దెచ్చి పెంచ్చిన ప్రేమఁ బోషింపఁబడినట్టి పౌత్రికేయుండును
ప్రాణసంశయదశను గాపాడఁబడిన పిల్లఁడును దనసన్నిధి విద్యనేర్చి
నట్టి దిట్టఁడు స్వారామమునందు వేయఁబడి పెరిఁగిన పుష్పసౌందర్యమును ౧౫౪

ఆ॥ భూప! ఘోరమైన పున్నామనరకంబునందుఁ గూలు పితరుల నవల నీడ్చి
రిల్లుగాన వీరలెల్లరు సత్పుత్రులై కలియుగంబునందుఁ గూడ. ౧౫౫

ఉ॥ మగతనంబె లేకొ మఱియిల్లొ తనభాగ్య మో యటంచు నేస్తమైన నాఁడు
మృతభర్తృకయొ విసర్జితభర్తృకయొ గాన యున్నఁ బెండ్లికొండ్రు కన్యవారలు
పెండ్లాడుటయు నొక్క పితృగృహంబున స్వీయకాంతఁ గన్నయంతఁ గలుగువారలు
తా బ్రదికియె యుండఁ దనయాజ్ఞ లేకుండఁ బెన్న బాధనిచ్చఁ గలుగువారలు
వచ్చిన పదంపడి బోఁటుంగు సంగమమునఁ బుట్టువాండును స్వర్గమున కేఁగుచుండ్రు
వాని నేనియు మహోగ్రయోగ్య గాన బారబారము నామంత్రితమున నీవు బదనుఁ దెలిసి.

— ♦ శ్రాద్ధమందలి మంత్రప్రాశస్త్యము. ♦ —

చం॥ అన నెకిమీఁదను "శ్రాద్ధమున కర్హులనర్హులునైన విప్రులన్
వినిచినవాఁడ వార్య! వినుమెంతయు నాదు బహుప్రశంసితా
తనయుల నేర్పరించితివి. తత్పితృతృప్తికి నర్హశ్రాద్ధము
దొనరుచు మంత్రభూర్వవిధి యుండుట నే చెప్పఁగదయ్య ప్రాజ్ఞుఁడా!" ౧౫౬

కం॥ అన భర్తృయజ్ఞమునిఁ యిట్లనియెను. "శ్రాద్ధమునకుఁ గాఁ బ్రోవ మంత్రితులన్
ఘనవిప్రులఁ దన యింటికిఁ గొనివచ్చి నగరమునఁ గుతలమునగుదొడరన్" ౧౫౭

శ్లో॥ ఆగచ్ఛంతు మహాభాగా విశ్వేదేవా మహాబలాః
యే అత్రవిహితా శ్రాద్ధే సావధానా భవంతుతే. ౧౫౮

మ॥ అని ప్రార్థించి యుపాంశు చుట్టును దర్భగర్భముల నిత్యమంత్ర
త్రి నియుక్తికిన్ ప్రాఙ్ముఖులనాసీనులఁ జేసి ధాత్రికిన్ బాగుగ నర్ఘ్యము లొసఁగి
దనపుష్పాక్షతలును ద్రిమార్గమునఁ గ్రియాసక్తిన్ సమర్పించవ
త్తన! యానర్త! ప్రకట్యమౌనయగు మంత్రంబు నిట్లు వచ్చింపుమంచు. ౧౫౯

శ్లో॥ అర్ఘ్యమేనం పరిగృహ్ణంతు మహాదత్తం మయార్చితమ్
పాదప్రక్షాళనార్థాయ ప్రతిగృహ్ణంతు నమోస్తుతే. ౧౬౦

కం॥ అంతట విశ్వేదేవుల నెంతయుఁ గీర్తించు నీటు నిల నొసఁగి తుద
న్వింతత నక్షతలుం దిల లంతటను బెట్టి బదులు నవసర్గముగన్ ౧౬౧

తే॥ తొడిగి పితరులఁ గూర్చి యప్పుడము మిాఁద విలసితుఁ బితృదేవతల కొసఁగు గుణము గు
నై చునది. యిట్లు సకలదైవత్తీర్థములను సర్వమునఁ జేయఁదలఁచుము వర్ణనీయ!

కం॥ నాందీముఖాన్యమగు పితృబృందంపుం గ్రియలనెల్లఁ బృథివీరమణా!
జందెం బపసవ్యము దొడుగం దగు శ్రాద్ధములయందుఁ గర్తల కెపుడున్. ౨౫౩
కం॥ చేతనయినంతమంది ద్విజాతులఁ గూర్చుండఁబెట్టఁజను సాధుజన
త్రాతా! విశ్వేదేవుల ఖ్యాతస్థానమునఁ బ్రాఙ్ముఖంబుగ నుండన్. ౨౫౪
కం॥ పితరులస్థానమున ద్విజత్రితయత్రితయంబొ లేక త్రితయమొ యొకరో
సుతుచే నుత్తరముఖముగ క్షితిపాలకవర్య! యదియొకిర్యి సంస్థాప్యుల్. ౨౫౫
శా॥ "దేవానామిద మాసనమ్మనుచు" నాదేవళ్ళకుం దద్విధం
బావెన్వింటఁ బితృత్రియంబునకు సవ్యంతప్రయోగంబుతో
వైవంగావలె నాసనంబు నృపతీ! వా రందుఁ గూర్చుండి య
వ్వై వాక్రువ్వ "సుఖాసనం"బనుచు నెంతేనిం బ్రమోదంబునన్. ౨౫౬
తే॥ అపుడు ఋజుదర్భజలసంయుతాక్షతలును విషమదర్భలు జలతిల ల్వేయవలయు
వారి కుడియెడమలయందు వరుసగాను. జేతులం బెట్టఁదగదవ్వి ధూతమతిని.
కం॥ ఆతీరున జలదర్భలు చేతులనే పెట్టఁబడినఁ జీయని పితరుల్
వీత తదాసనులయి సంప్రీతిని నటఁ గూరుచుండ మేకొన రాత్మన్. ౨౫౭
తే॥ పితరులను దేవతలను వేర్వేఱఁ జేయనగును నావాహనము ద్వితీయావిభక్తి.
మఱియొకవిభక్తిఁ జేసిన నరుగుదేర రాఁకటం గుందుచుంగూడ నవాహ! వారు.
కం॥ విశ్వేదేవాహూతిని "విశ్వేదేవాస" యనఁగ వెలసెడి మనువున్
విశ్వేశ! యుచ్చరించుచు వే శ్వేతాక్షలఁ దలల వేయఁగవలయున్. ౨౬౦
కం॥ అంత "నుశంతస్త్వా "నామంత్రించి పితాళ్ళ వారి మస్తములు తిలా
క్రాంతములు సేయునది. "ఆయంతున "యను మంతరంబున నటు జప్యంబౌ.
మంత్రము॥ శంనో దేవీ రభిష్టయ. ఆపోభంతు పీతయే. శంయోరభిస్రవంతునః. ౨౬౧
ఆ॥ క్షత్రియాగ్రగణ్య! స్వాహాయుతముగ నీమంతరమును జదువు చంత దేవ
తార్ఘపాత్రలెల్ల నర్ణఃపరిపూర్ణముల్ సల్పవలయుఁ జుమ్ము శ్రద్ధతోడ. ౧౬౩
ఆ॥ అందులో"యవోసి యవయా"యనెడి మంత్రమును బఠించుకొనుచుఁ బుష్పచంద
నాక్షతలను వైచి యర్ఘంబొసంగనౌ వారి సహపవిత్రపాణులందు. ౨౬౪
కం॥ సస్వాహాకారం బట జ్యాస్వామిచయాగ్రగణ్య! "యాదివ్యా" యన్
సస్వరమనువున నుదకము భాస్వరపితృదేవతార్ఘ పాత్రల నిడనౌ. ౨౬౫
మంత్రము॥ తిలోసిసోమదేవత్యో గోసవో దేవనిర్మితః
ప్రత్నవద్భిః పృక్త స్స్వధయా పితౄ నిమాన్ లోకాన్ ప్రీణాహి నస్స్వధా.
కం॥ ఈ వైమంత్రముఁ జదువుచు నాపాత్రలఁ దిలల వైచి "యాదివ్యా" యం
చావైఁజెప్పిన మనువున భూపాలా! యర్ఘమీయఁబోలును బిదపన్. ౨౬౬

—* అగ్న్యాహ్వానాంతర సమంత్రక శ్రాద్ధము. * —

ఆ॥ అంత నర్ఘ్యపాత్రలన్నియుఁ బిత్రుపాత్రకడను సంప్రతిబోర్లగా బోర్ల
వేయవలయు. నట్టివేళ నాయుష్మాన్‌మి గజాలంబు చూడఁదగదు గేఁడ!

కం॥ ఆపైఁ జందనమాదిగ దీపాంతంబును నొసంగి దేవతలను న
ల్లే పితరులకును బూజనమాపై నానీతమాంసంబడ్డి కదంబ [illegible]

ఆ॥ యజ్ఞసూత్రములను నపసవ్యముగ దొడ్డి "యగ్నియందు నేను హవనకర్మ
మాచరించువాఁడ నాజ్ఞయిం డో పితృదేవతాగుణ్య లవని ద్విపతిసులు!"

కం॥ అనియాగతి సంప్రార్థించినవాఁడై శ్రాద్ధకర్త కతిథులగణితిన
బ్బునను "కురుష్వ" యటంచని యనుమతియిచ్చుటయును జరిగి యనలమునఁ దేసిలా
మంత్రము॥ అగ్నయే కవ్యవాహనాయ స్వాహా. సోమాయ పితృమతే స్వధా. [illegible]

కం॥ అని వేలిచి శేషము శ్రాద్ధనిమంత్రితపాత్ర నునిచి తదభిపింతాన్న
బును వ్యంజనములు వడ్డనమొనరింపంబడదాదఁ బాత్ర నుంచి [illegible]

కం॥ పృథివీసురు నంగుష్ఠం బధిపా! పట్టించి స్పర్శి యన్న [illegible]
"పృథివీ తేపాత్ర" మన్నను మను [illegible] [illegible]

శా॥ ప్రత్యక్షంబుగ నాత్మహస్తమునఁ దత్పాత్రంబులం [illegible]
చిత్యంబెన్నక వేసినట్టి నగము [illegible]
ప్రాంత్యంబున్నయి [illegible] నన [illegible] ! [illegible]
కృత్యంబంతయు వ్యర్థమయ్యెడిని. [illegible]

తే॥ [illegible] నర్హ పదార్థములను [illegible]
యగ్రభాగంబునం గొంతియన్న [illegible]

శ్లో॥ అగ్నిదగ్ధాశ్చ యే జీవా యేప్యదగ్ధాః [illegible]
[illegible]

కం॥ [illegible]
[illegible]

తే॥ చెప్పి "తృప్తాస్థ" యని ప్రశ్న [illegible]
[illegible]

ఆ॥ దక్షిణ [illegible] [illegible]
జలములంచి పిండములు [illegible] పిత్రు [illegible]

ఆ॥ పిండపిండమందు వేర్వేఱుంగా దారములను బెట్టి యంత భూమిసురులఁ
బోలెఁ బూచితములఁ బొనరించి యాచమనంబు సేయవలయు నరబిడౌజ! ౨౮౧

కం॥ ప్రక్షాళితకరచరణత నాక్షణమ పితాళ్ళ కెరఁగి యటుతరువాతఁ
బ్రోక్షించి సవ్యముగ క్ష్మాధ్యక్షా! యాచింపవలయు నగ్న్యాశిస్సుల్. ౨౮౨

ఆ॥ అటుపయిం బితాళ్ళ కక్షయ్యసలిలం బొసఁగి పవిత్రములను సరిగ మీఁది
కగుపఱచి 'స్వధా' యటంచుఁ గీర్తించి 'యస్తుస్వధా'యటంచు క్షోణిసురులు ౨౮౩

కం॥ అనుటయుఁ బిండంబులపై నునిచి మధువు పాయసము తిలోదకమును నొ
య్యన 'నూర్జస్వ' యనంజనుమనువునఁ బిత్పపిండములను మఱియుంచఁగనొ. ౨౮౪

ఆ॥ అర్ఘ్యపాత్రములను నటుపయి వెలికిలఁద్రిప్పి స్వర్ణమయము దేవతలకు
వెండి పితరులకును విధ్యుక్తదక్షిణ యిచ్చునది వసుంధరేశ భక్తి! ౨౮౫

కం॥ తరువాత జందెమును గుడికరమునకుం దొడిగి శ్రాద్ధకర్త మహీశా!
గరిమఁ బిత్పత్రయమునకును వరుసగ స్వస్త్యుదకములను వదలఁగవలయున్. ౨౮౬

కం॥ ఆమీఁద శ్రాద్ధనియమితభూమిసురోచ్ఛిష్టపాత్రముల నెత్తవలెన్.
స్త్రీమాణవకప్రముఖులు తా మాపాత్రలను దీయఁదగ దెన్నటికిన్. ౨౮౭

ఆ॥ ఈప్రకారముగను నెంగిలివిస్తళ్ళ స్వయముగా నెతీసి శ్రాద్ధకర్త
క్షాళితస్వపాదశయయుగళుండయి భూసురులకు భక్తి నోసిలొగ్గి ౨౮౮

శ్లో॥ అఘోరాః పితరస్సంతు. అస్మద్గోత్రం వివర్ధతాం.
దాతారో నోభివర్ధంతాం. వేదా స్సంతతి రేవ నః. ౨౮౯
శ్రద్ధా చ నోమా వ్యగమ. ద్బహుధేయంచ నో స్త్వితి.
అన్నంచ నో బహుభవే. దతిథీంశ్చ లభేమహి.
యాచితారశ్చ నస్సంత్వు. మాచ యాచిష్మ కంచన. ౨౯౦

కం॥ అనిప్రార్థించి యివే దీవనలవుఁగాకనుచుఁ గర్త వచియించుటయున్
వినివిప్రులు సంప్రీతిని ననవలయుఁ దథాస్తటంచు నవనీనాథా! ౨౯౧

ఆ॥ స్వస్తికొఱకు ధరణి సవ్యంబుగం బిత్పపూర్వ ముదకములను బోయవలయు.
వసుమతీకళత్ర! వాజేయనెడిబుక్కు నని పవిత్ర మవల నునుపవలయు. ౨౯౨

కం॥ ఆమావాజస్యయనన్ క్ష్మామండలి ఖ్యాతమైన సన్మంత్రముచే
నామహీసురులకు వలగొని ప్రేముడి నటఁ గూరుచుండఁబెట్టి తపంగ్రముల్ ౨౯౩

ఆ॥ అదిమిపట్టిపిసికి యనిపి యాసీమాంత మన్న బలిని వైచి యధికనిష్ఠ
మానమూని గగనమణి యుండఁగానె భోజనము సేయవలయు మనుజనాథ! ౨౯౪

ఆ॥ ప్రోద్గ్రుగుంకుపిదప భుజియించుచో వ్యగ్రుసుగును శ్రాద్ధకర్మ మవనిపాల!"
యనిపచించుటయును నానగ్రభూపాలుఁ డేడఁదలోన మతియు నెఱుఁగఁగోరి

—* ఏకోద్దిష్ట సపిండీకరణవిధి *—

క॥ "ఏకోద్దిష్టశ్రాద్ధం బెకరణిం జేయవలెనో యెఱిఁగింపఁగదే
యోకారుణ్యనిధీ!"యని వాకొనుటయు న తాపస్వివరుఁ డిట్లనియెన్. ౨౯౬

క॥ సంచయనమునకుమును గావించెడి శ్రాద్ధముఖ్యమోఁడు. విను. మరణంబున్
గాంచినయెడ నడుమను శవముంచినయెడ దహనకర్మ మొనరిచినయెడన్ ౨౯౭

ఆ॥ అప్విగాక మృతున కాద్యతృతీయపంచమదినంబులందు సప్తమమున
నవమదశమములను నవనీశ! కలవు శ్రాద్ధంబు లాఱు పెట్టఁదగిన వీఁకను. ౨౯౮

తే॥ అన్నియుంగూడి శ్రాద్ధంబు లగును దొమ్మి. దందు వైతరణీశ్రాద్ధ మంతియమునఁ
బెట్టఁదగినది. యయ్యది పెట్టుపిదపఁ బ్రేత సంతృప్తిఁబొందుఁ బృథ్వీకళత్ర! ౨౯౯

క॥ ఆవాహనంబు పూజ్యము దైవం బంతకునుసున్న తచ్ఛ్రాద్ధమునన్.
గావింత్రేకపవిత్రత నీవివరం బెఱిఁగి విబుధు లేకాగ్రమ్యముగన్. ౩౦౦

క॥ ఒనరిచి తృప్తిప్రశ్న మ్మనంతరము కోలఁదిస్వదిత మటువలెఁ గావిం
చునది. యక్షిగమ్యతానము మనుపున వదలునది యల్లసహాసు సంతన్. ౩౦౧

ఆ॥ చీలిపోకయుండ ఛిన్నంబుగానుండఁ దనరుచున్న రెండుదర్భపోఁచ
లవనినాథవర్య! యవిగదు దేహోద్దిష్టములఁ బవిత్రమనుచు ననఁదగును. ౩౦౨

వ॥ సర్వత్ర పితః, గోత్ర, శర్మన్, అనియు, తర్పణమున, పితా, గోత్రః,
శర్మా, అనియు, సంకల్పమున, పిత్రే, గోత్రాయ, శర్మణే, అనియు, అక్షయ్యసలిల
దానంబున, పితుః, గోత్రస్య, శర్మణః, అనియు, ఆసనమున మాతః, అనియు సంకల్ప
మున మాత్రే, అనియు, అక్షయ్యసలిలదానంబున మాతుః, అనియు ౩౦౩

క॥ గోత్రేయనియును మాతకును గోత్రాన్తముననియు నటులె గోత్రాయాయం
చోత్రిణయనసత్కృతుల మాత్రె! ప్రసవము దిగా విభక్తు లెఱుఁగుము. ౩౦౪

తే॥ దేవి దేవ్యై యటంచుఁ గ్రహింపవలయు. మాతయు దేవ్యాయటంచును మాతసనప్రు!
ప్రథమయుఁ జతుర్థి షష్ఠి యావిధము గాను శ్రాద్ధసంసిద్ధికై ప్రయోజ్యములుసుమ్ము. ౩౦౫

క॥ గహితవిభక్తికముగనో యాపిండంబగు నవ్విభక్తి వాడియు కృపణా
సమితశ్రాద్ధంబైనను సహీం నకృతము. వందదప్పి యుండె పలుయుతున్. ౩౦౬

ఆ॥ కాన యుత్కృష్టలౌక్యముగ సుగసుద్ధరామయుందు యుక్తి కృపా విభక్తు
లను నిరంతరంబుఁ బొసరింపఁదగు శ్రాద్ధకర్మమందు విగని గాళ్యపీఠ! ౩౦౭

తే॥ అట సపిండీకరణము సమాంతమందు జరుపవలయును నాన న్ధరణిపాల!
వృద్ధి యొక్క వేళ నేతెంచెనేని యరసి పూర్వమేనియుఁ గావింపఁ బోలియుండు.
ఆ॥ పార్వణోక్త విధిని సర్విఁ ద్రిదైవత్యముగ నదైవికముగ మొనసి ప్రేతఁ
గూర్చి చేయవలయు గురుత నేకోద్దిష్ట మేకపాకమున మహీంబుభుతు! ౩౦౯
ఆ॥ ప్రేతకొఱకుఁగాను ప్రీతిఁ గల్పించిన యర్ఘ్యపాత్రదీసి యవనిపాల!
త్రిపితృపాత్రలందుఁ ద్రివిధంబుగం జించి యుంచవలయు శ్రద్ధ యుట్టిపడఁగ.
తే॥ అట్లు పిండంబు త్రివిధంబు లాచరించి 'యే సమాన' యనం గర మెసఁగుమంత్ర
ములను రెండును బఠియించి యొలయు శ్రద్ధఁ ద్రిపితృపిండంబులం గల్ప నపుడు మృతుఁడు
కం॥ ప్రేతత్వవిముక్తుండై ప్రీతిం జెందును మహీశ! పితృపూర్వముగా
నాతర్వాత యథాక్రమ మేతత్పిండములమీఁద నించుక జలముల్ ౩౧౨
కం॥ ప్రోక్షించి గంధమునఁ బుష్పాక్షతలను ముగుర శ్రద్ధనర్చించి యిలా
ధ్యక్షు! పితృత్రయి పేళ్ళను స్పష్టరముగ నుచ్చరించి యట్లు చతుర్థ౯
తే॥ విడువవలెఁగాని కొందఱువిడువకట్లు ప్రేతశబ్దముతోడనే పితకు ముందు
పెట్టుచుండిరి యిల శ్రాద్ధ. మట్టిచేఁత నానతముగాదు మేదినీనాయకాగ్ర్య! ౩౧౪
కం॥ క్షయతిథి భాద్రచతుర్దశిఁ బ్రియతమ! యీరెంటివిడి సపిండీకరణం
బయినతరువాత నొప్పదు త్రయి యేకోద్దిష్టమనెడి శ్రాద్ధముజరుపన్ ౩౧౫
కం॥ ఎవఁడు సపిండీకృతుఁడై పావణించెడి ప్రేత భిన్నమగు పిండమునం
దవిధిగ యోజనసేయునో యపునాతఁడు పితృహుఁడద్ది యకృతంబ యగున్.
ఆ॥ తండ్రిచచ్చిపోయి తాతజీవించుచోఁ దండ్రిపేరుచెప్పి తాతతండ్రిఁ
జేర్చి నంగవలయుఁ బృథ్వీశ! తాత ప్రత్యక్షముగనె యచట నారగించు. ౩౧౭
ఆ॥ తాత క్షయదినమున ధరణీశ పార్వణశ్రాద్ధ మాచరింపఁ జనునుజుమ్ము.
తనదుజనకువిడిచి తాత కెల్లనియుఁ బెట్టఁదగదు పితకు భీతుఁడగుచు. ౩౧౮
కం॥ సకలామావాస్యలఁ దప్పక పార్వణమాచరింపవలె మృతపితకుం.
డకలంక! ప్రేతపక్షమునకు నడుమనుగూడఁ బార్వణము చేయఁగనౌ. ౩౧౯
తే॥ ఎంతవఱకు సపిండత యేరుపడదొ యంతవఱకును బితృపక్షమందుఁ బితకుఁ
దగదు శ్రాద్ధంబుపెట్టఁ బితామహాదులకు నొనర్పఁగవచ్చు నిలాతలేశ! ౩౨౦
కం॥ పితృపిండంబులతోడం గృతసాపిండ్యుండుగాక కృతసుకృతుండో
పితయును ప్రేతగనుండెడు. క్షితిపా! సాపిండ్య మందుచే నేర్పడియున్. ౩౨౧

ఆ॥ ఎవఁడుచేసికొన్న యేన స్సుకృతముల వార లన్యయోనిఁ బడియు నచట
వంశభవులొసంగు వారిప్రభృతులచేఁ దృప్తిఁబొందుచుంద్రు ధీర" యనుడు ౩౨౨
కం॥ "పుత్రుల పౌత్రుల కలలం బిత్రాదులువచ్చి యేమొ పెట్టునటంచున్
రాత్రులఁ గోరుచునుందురు. ధాత్రీసుర! యేమగునిది? దయ నుడువఁగదే" ౩౨౩
కం॥ అని యానత్తుండడుగుడు మునివర్యుఁడు "గతులులేక పొక్కుచుఁ బ్రేత
త్వనియుక్తినుండువారలు జననాథా! వచ్చుచుంద్రు స్వప్నంబులలోన్" ౩౨౪
కం॥ అని వక్కాణించుటయును "ననుఁగుం బుత్రకులులేని యవ్వారల కో
మునివర! సాపిండ్యం బె? ట్లనవుడు నృపుతోఁడ దపసి యపు డిట్లనియెన్. ౩౨౫
తే॥ "ఎవరి కొరకు సతను జాతుఁ డేరుపడఁడో యతఁడు నాలవవాఁ డెట్టులగును దలఁప
నొగిఁ బ్రకర్షంబుగాఁ బొందుచుండఁగానఁ బ్రేతయనిచెప్పఁబడియెడుఁబృథివి మృతుఁడు.
తే॥ సుతుఁడో తోఁబుట్టువో లేక సతియొ మృతున కొనరుపఁగావలె సాపిండ్య మోనృపాల!
కానిచో క్షేత్రజాది కైకాదశాత్మజుల సుతప్రతినిధులఁగాఁ దెలియవలయు. ౩౨౬
కం॥ కాలమున నుత్తరక్రియ మేలుగఁ గాకుండిన నపమృత్యువశులకుం
బోలెను నారాయణబలి వాలాయంబుగను జేయవలెఁ బ్రేతతవోన్. ౩౨౭
ఆ॥ ఆత్మహంతలకును నవనీసుపర్వుచే మరణమొందినట్టి మనుజులకును
నాచరింపవలయు నదియె నారాయణబలి" యటంచు నిట్లు పలుక నతఁడు ౩౨౮
ఆ॥ "ఎట్లు మృత్యువైనయు నిలఁ బురుషుండుదా? నేసుకర్మమునను నేగు దివికి?
ముక్తియెట్లువడయు మునినాథ! నిరయసం దేలకూలు?" ననుడు ఋషివర్యుండు

—* నరకములు తన్నివారణోపాయములు *—

ఆ॥ పుణ్యపాపములను బూర్ణమౌ జ్ఞానముఁ గలవు ప్రజలు మూఁడుగతులు. వానఁ
బుణ్యమునను స్వర్గమును బాపమున నరకమును జ్ఞానమునను నమృతి నొందుదురు.
శా॥ ఈయర్థంబు శుభవిమర్శ భీష్ముల వల శ్రీకృష్ణుండు తోడ్పాటుగా
దాయం బోయి యుధిష్ఠిరుండు "యమపీఠం బాపకృత్ప్రాప్యముల్
శ్రేయంబు ల్గలవంటు నారకము లవ్వెన్ని? కిమే [illegible]
జేయం బ్రాప్తము లౌనో. నిందుకృపతోఁ జెప్పంగదే" నావుడున్ ౩౩౨
తే॥ ఆతఁడట్లను. యమములోకమందు వత్స! యేకవింశతినరకంబు లెసఁగుచుండు.
జంతువులు స్వస్వకర్మానుసారముగను నచటికింజని కృషింపబు లనుభవించు. ౩౩౩
తే॥ చిత్రుఁడు విచిత్రుఁడను పేళ్లఁ జెలఁగుచుండు రచటఁగాయస్థులిరువు. రందఱుములను వి
చిత్రుఁడుం జిత్రుఁడాకాల శ్రేయములను వ్రాయుచుందురు యత్నపూర్వకముగాను.

సీ॥ మఱియుఁ గరాళుండనఁ బరఁగెడివాఁడును వికరాళుఁడనుసంజ్ఞ వెలయువాఁడు
వక్రనాసుండన వర్తిల్లువాఁడు మహోదరుండను పేర నున్నవాఁడు
సౌమ్యాహ్వయంబుతో సంయుక్తుఁడగువాఁడు శాంతుండనాఁబడు శాంతియుతుఁడు
నందుఁడన్ సంశ్రావ్యనామంబుగలవాఁడు నటు సువాక్యుండను పటుమతియును
యముని దూతలు. వారియం దాద్యులైన భయదరూపులు నలువురం బాతకులను
మంచిరూపంబుగల కడను నలుగురును సుకృతులను యమపురికిఁ జేర్చుదురు సతతము.
తే॥ వారివశమున లెక్కింపవలనుగానియంతనుంది భటుల్గల రనఘ ! వారు
చిత్రుఁడు విచిత్రుఁడును వ్రాయుపత్రములను గొంచుఁ జని యందుఁగలరీతిఁగొంక కడఁచు
తే॥ అప్సరోగణసేవిత మగు విమానములను నెక్కించి ధర్మంబు సలుపువారిఁ
గట్టియుం గొట్టియుం గ్రూరకర్మరతులఁ బట్టుకొనిపోవుదురు యము పట్నమునకు.
తే॥ వారలకు బాసటగనుండ జ్వరముఁదొట్టి వ్యాధులును నూటరెనిమిది యమునిచేతఁ
గల్పితము. లవ్విచని మును కైవసంబుచేసికొనుచుండుఁ బ్రజ యుధిష్ఠిర ! బలిమిని.
తే॥ అంతటం గింకరులుపోయి యచటనుండు నరుల కగుపడకుండఁ దన్నాభిమూల
సంస్థితప్రాణవాయువు సంగ్రహించి తనువు నటుడించి యమమార్గమునఁ జనుదురు.
తే॥ ఎనుబదియు నాలుగు వేలయోజనములపయి నున్న దంత్యాసపురి మన నున్నచోటి
కచట వైతరణీసమాఖ్య నదియొకటి రెండుపాయలఁ బ్రవహించుచుండు నెప్పుడు.
కం॥ ఒకపాయను జలములు వేఱొకపాయను నెత్రు నడుమ నరుకశస్త్రిములున్
బ్రకటముగఁ గలిగి యది పాండుకుమారా ! ప్రాణులకుఁ గడు భయదంబౌ. ౨౪౦
ఆ॥ మేనుదొఱఁగువేళ వేదినీసురునకు ధేనువిచ్చువాఁడు దానిత్రోఁకఁ
బట్టుకొని తరించు భరతర్షభా ! తాను జలములున్నపాయ శ్రమము నాక. ౨౪౧
కం॥ ఇతరుఁడు తనచేతులతో నతికష్టముమీఁద నీఁది యలసినవాఁడై
శతయోజనవిస్తృత శోణితతత్స్రోతస్సు దాఁటు నేర్వఁగవలయున్. ౨౪౨
ఆ॥ కాన మనుజు లంత్యకాలంబునందు గోదాన మాచరింపవలయును. దాని
కవల ధర్మస్మృతిని నరుగు ధర్మిష్ఠుండు. పాపమార్గమునను బాపు డేగు. ౨౪౩
కం॥ వైతరణి యపరతటమున భీతిద మసిపత్రవనము బిట్టలరెడు. దు
ర్నీతిఁ బరభార్యఁ బరధన మేతులువ హరించు నాతఁ డిటఁ గోయఁబడున్. ౨౪౪
ఆ॥ అట్టి కాలిగూడ నాత్మజకృత నవశ్రాద్ధములను జేసి సరవి నచటి
కలుకలుంపములను గలకల తలఁగంగఁబడక ముక్తుఁడగును బాండవేయ ! ౨౪౫
ఆ॥ అవల నొక్కభూరుహము కూటశాల్మలియనఁగ వాఁడిముండ్లు నలరుచుండు.
వ్రేలుచుండ్రు క్రింద విశ్వాసఘాతకుల్ తల్లక్రిందుగాఁగ దగ్ధులగుచు. ౨౪౬

క॥ కూటశాల్మలిద్రు గురుశాఖలం దలక్రిందుగాఁగ వ్రేల నుంద్రుగాక.
తద్విముక్తి ధర్మతనయ ! యేకాదశశ్రాద్ధమునను జేసి సంఘటించు. 3౪౭

క॥ అవలినరకమనఘ ! యంత్రాత్మకంబు. బ్రహ్మఘ్ను లనుభవింపనది తగినది.
వంశజుండొనర్చు ద్వాదశశ్రాద్ధంబు ద్వారమునను నగును దద్విముక్తి. 3౪౮

వం॥ పదపడి యయఃకంబములు ప్రజ్వలమానములౌచునుండు. దు
ర్మద మొగఁ[illegible]ట్టి యన్యతనుమధ్యలఁ బొందెడివాఁడు వోయి యా
పెదపెదయయఃకంబముల బిగ్గఁ గవుంగిటఁ జేర్చ్వనౌను. న
య్యాదియును దప్పు మాసికసమాచరణంబున వానికిన్ సుతా ! 3౫౦

క॥ ఇనుపపండ్లమొక్క లింకఁ బృష్ఠమాంసాశులను భుజించుచుండు బలిమి నవల.
దానివలన ముక్తుఁడౌను త్రైపక్షికశ్రాద్ధమునను జేసి సత్యముగను. 3౫౧

క॥ ఇనుపముక్కు కాకు లింకఁ గొంచెమావల. స్త్రీ సరాగముగను జేరిచూచు
వాని గ్రుడ్లపొడుచు వడిఁ బట్టుకొని యవ్వి. మాను నది ద్వితీయమాసికమున. 3౫౨

తే॥ ఆపయిం గూటశాల్మలి. యట్టు లోహమయపు ముండ్లను గలవు. తన్మధ్యమమునఁ
గొండెకాండ్రు బలాత్కృతి గుంజఁబడుదు. రదియుఁ నుద్వితీయ మాసికంబైనదొలఁగుఁ

ఉ॥ రౌరవనారకంబు కడురౌద్ర మనంతరమందు. దానిలో
ఘోరతరాయుధంబులను గొట్టియు నెట్టియు బ్రహ్మహంతలన్
దూఱుదు రగ్గలంబు యమదూతలు. నాలవమాసికంబునన్
వారు విముక్తులౌదు రటువంటిమహాపదనుండి ధర్మజా ! 3౫౪

తే॥ అవలినరకము క్షారోద. మటఁ గృతఘ్ను లడుగు లూర్ధ్వంబునం దుత్తమాంగ మవనిఁ
గాఁగ వ్రేలాడుచుందు రిక్కరణి. నేనవదగు మాసికమున ముక్తి వారి కొలయు.

శా॥ కుంభీపాక మనంతరం. బది మహాఘోరంబు. తద్దుర్గతిన్
దైంభప్రాణములన్ హరించు కటికన్ దండాభిసంధిం బ్రవి
ష్టాంభోరాశినిసుతప్తతైలమున నుం. త్రౌబాధ షణ్మాసికా
రంభంబైన యనుత్తుణంబ తొలఁగున్ రాజేంద్ర ! యింకేమనన్. 3౫౬

కం॥ సాములుఁ దేస్యుం గలదై యామీఁద నిఁకొక్క నరక. మట హాంభికులన్
పేసులు శిక్షిం. త్రేడవదౌ మాసికమునను జేసి యయ్యది వాయున్. 3౫౭

మ॥ అట సంవర్తకనామదుర్గతియొకం. డామ్నాయ విప్లావకుల్
పటువాక్యంబుల సానులం దెగడు కూళల్ వహ్నితప్తంబులౌ
పటుకాఱు ల్దమ కొండెనాలుకలకుం బట్టించి లాగన్ భటుల్
త్రుటితస్వాంతములందుఁ బ్రాకృతములన్ దూషించుచుం ద్రచ్చుటన్. 3౫౮

ఆ॥ అస్పృశ్యవాదిజనుల యంగంబుఁ గుక్కలు కొఱికి తినుచునుండు మఱియునచట.
నవ్విమోక్షఁ బెస్ప కష్టమమాసికశ్రాద్ధదానమునఁ బ్రశాంతి వొందు. 3౫౯

ఆ॥ అగ్నికూటనరక. మతిదారుణం. బందుఁ గూటసాక్ష్యమిడిన క్రూరజనులు
యాతనను సహింతు. రవ్వార్ణవమమాసిక ప్రదానమునను గాంత్రో ముక్తి. ౩౬౦
ఉ॥ అంతటనంతటన్ శిశిరములై వెలుగొందెడి యిన్పవేశులన్
గ్రాంత మిఁకొక్క నారకము కానఁగవచ్చెడి. నందులోన స్త్రీ
హంతలు గేహదాహకులు నంకకకింకరతాడ్యమానులై
భ్రాంతిఁజరింత్రువో. దశమమాసికమానరకార్తి మాన్పెడిన్. ౩౬౧
ఆ॥ అంత నిప్పుకుప్ప లంతట వ్యాపించి క్రాలు నేలయొకటి కానఁబడెడి.
నందు నెందుఁ దిరుగుచుంద్రు స్వామిద్రోహు. లదియుఁ బదునొకండవది హారంబు.
ఉ॥ ఆదటఁ దప్తమైన యిసు మంతట గల్గిన దుర్గతిన్ ధరి
త్రీదయితుండు వచ్చెనని దిక్పథంబునఁ బాఱిపోవు సో
న్మాదులు పచ్యమానులయి ప్రస్థలి వ్రాలుచునుందు రెంతయున్
ద్వాదశమాసికంబునను దానికిఁ గల్గు విముక్తి ధర్మజా! ౩౬౨
తే॥ అన్యాయజాలిదు నేకొంచె మన్నరసమొ లేక యుదకంబొ కోర్కెలుదీర నీకగలేని
హాయనము పూర్తియగుదాఁక నధ్వమందె మృతులు వసియించుచుందురు మేదినీంద్ర!
ఆ॥ అబ్దపూర్తియగుడు నాత్మశుభాశుభకర్మములకుఁ దగిన ఘనఫలముల
ననుభవించుకొంచు నల ధర్మరాజు నంతికమునను వసింతు రకుటిలాత్మ! ౩౬౩
తే॥ అట్లు పదియైదునిరయంబు లనుభవించి మరల జన్మించెదరు వారు నరులు
నితరదేశంబునంబుట్టు హేతువాది. నిత్యతర్పణమున నతని కగుఁ దృప్తి. ౩౬౪
కం॥ స్వామిద్రోహరతపరిజ భూమీశ! కురాజ్యమందుఁ బుట్టను. హాంతృ
గ్రాహ్యమున కిడినదానం బామును సంతృప్తిగాంతుర్ తత్ప్రంచజనుల్. ౩౬౫
కం॥ పితృదేవద్విజుల కనభిభక్తుండగుచుఁ దిన్న పిసిని జనించున్
పతదుర్భిక్షంబగుభువి. మృతదివసశ్రాద్ధమునను దృప్తుం డతఁడో. ౩౬౬
ఉ॥ ఒండొరు సానురాగులయి యుండెడి దంపతులన్ దురూహమైఁ
గొండెముల న్వచించి విడఁగొట్టెడి దుర్మతి భార్య చండియై
యొండనినం బదంచు సత మూరఁ జరించుచు గర్హ్యమానయౌఁ
బాండవ! కన్నెధార సుఖభాక్కులఁ జేసెడి వారి వెండియున్. ౩౬౭
శా॥ కన్యావిక్రయకారి కన్యనిడ విఘ్నంబొంచువాఁడున్ సదా
కన్యాసంతతితోనె యుంద్రు. సుతుఁ డొక్కండేని గల్గండు, త
త్కన్యల్ భాగ్యవిహీనలున్ విధవలై కావింత్రు జారత్వ. మం
కన్యాదానమె వారి కందతికి సౌఖ్యంబీ సమగ్రంబగున్. ౩౬౮
తే॥ గ్రంథచోరుఁడు రత్నతస్కరుఁడుగూడ నధముఁడుం గుంటి గ్రుడ్డియుఁ నగుచునుండు.
గ్రంథదానంబువలనఁ దత్కల్మషంబు నీఁగి సుఖముండఁగలడు. వా రిరువురు నరనాథ!
కం॥ ఇవి మర్త్యలోకనరకము. లవగతముం జేయుఁజూ శుభాశుభముల ని
య్యవి. తీర్థసేవనంబున నవు వీనికి శుద్ధి ధర్మజా!" యని యనుకను ౩౬౯

—* నరకయాతనా నిరసనోపాయము *—

సీ॥ నోములునోమిరేని గోమంగళంబొదివినొ కలుద్రావియును నరకమునఁ బడక
నేమముల్జరిపిరే నిరయసంస్థుండు కాఁడొ బంగారుదొంగిలియుం గరంబు
హోమంబుసేసిరే యుత్తమోత్తముఁడౌనొ గురుతల్పగమనంబొనర్చిన పాపియయ్యుఁ
దీర్ఘసేవనె దుర్గతిం గూలకుండునొ కలుకలి ద్విజు గ్రీవ దునిగిరుండు
నారకంబునుండి నరుఁ డెవ్విధంబున ముక్తుఁడగునొ యానావు పోవుటయును
నాకు భయముగలిగె నరకస్వరూపంబు నాలకింప మదిని నాయయ్య" యనుచును ౩౨౩

ఆ॥ పాండవాగ్రజుండు ప్రశ్నించుటయును భీష్ముఁ డిట్లులనియె. "ధాత్రి నిచటనిమ్ము
లభ్రతటిని గలయు నవ్వాని కుండదు నరకబాధ. వినుము ధరణినాథ! ౩౨౪

ఆ॥ విష్ణుపదిని శ్రాద్ధవిధి యొరిపేరునఁ జేయఁబడున సుతులచేత దేవ
యానముల వసించి యనుపురిని నోడుగాఁ జనఁగలారు వారు స్వర్గమునకు. ౩౨౫

తే॥ పాపమునకు యథోక్తమౌ ప్రాయశ్చిత్తంబు జరుపుకొనువారలును మరి స్వర్గదాన
మొనరించినవారలును దుర్గతిని బొరయరు. తక్కు వారలకయ్యది తప్ప దధిప!

క॥ ఏలికముందట నుండుచు నాలంబున మరణమొందిన ట్టిగొప్పవాఁడౌ
గాఁ బౌనిపురికేగి దవ్వుగ వెలుగు స్థానంబునందు మెలఁగెడు గనఘా! ౩౨౬

సీ॥ విశ్వేశ్వరుండుండు విపులనివేశమౌ కాశీపురీమధ్యదేశమునను
బాండవకౌరవ ప్రకటితఖ్యాతమై చెలువొందు నీ కురుక్షేత్రమునను
శౌనకాదిమహర్షి సందోహమునకు శరణ్యమౌ నైమిశారణ్యమునను
హాటకేశ్వరదేవు నాశ్రయబలముచే విగతమైనటువంటి నగరమునను
గంగ యమున సరస్వతి గలయునెడను నల ప్రభాసంబునను సప్తగోదావరుల
నెట్టిపాపంబుచేసిన చెట్టయేని నరకమునుబొందఁ డో యుధిష్ఠిరనృపాల!

ఆ॥ వెయ్యునండతోడఁ దండిలి గావించి మైలకోడ పుణ్యమొందు పేరఁ
గొడుకుచేత విడువఁబడు వాఁడు బ్రహ్మఘ్నుఁడయ్యు నరకబాధ నందఁ డధిప!

తే॥ శ్రీశు వదినుంచి ప్రాయోపవేశమునను బ్రాణములఁ బాయునట్టివానికి మరణమున
భూప! చిత్రేశ్వరమునఁ బ్రాయోపవేశ మొనరించినవానికి నరకంబు గనఁడు గనఁడు.

సీ॥ కడుపునిండం గ్రోల గంజిమ్రుననను లేక తిరుగాడు దుర్గతిని దీనులకును
బరుల సాయము లేక పడి మీని యుడ్డగాల్పోవుచుండెడి యంధులకును
గడు దూరగమనంబు గావించి యరుదెంచి బడలికనుండెడు పాంథులకును
గంగాదిజలపూర్ణ ఘటభాగవాహులై యరుగుదెంచెడి దీర్ఘయాత్రికులకుఁ
గాలమునకుఁగాని లేక యకాలమునఁగాని బహుశక్తియుతముగాఁ గడుపునిండ
నన్నముం బెట్టినవాఁడు యెందు కేని నరకమునకునడుమెట్టఁడు యొకయెడను.

క॥ జలజాప్తుఁడు వృషభంబున మెలఁగఁగ జలధేను వటులె మృగశీర్షమునన్
జెలఁగఁగఁ దిలధేనువు విప్రుల కొసఁగఁడివాఁడు కనఁడుపో నిరయంబున్. ౩౮౫

క॥ సోమమున సోమనాథుని సోమగ్రహపర్వమునను జూచినవాఁడై
నేమమున నబ్ధిఁగ్రుంకిన యామనుజుఁడు నిరయబాధ నందఁడు తనయా!

క॥ రవి రాహుగ్రస్తుఁడుగా రవివాసరమందుఁ బోయి రహి సన్నిహితీ
భవద కురుక్షేత్రములం దవగాహనసేయఁ దొలఁగు నటు నరకంబుల్.

తే॥ కృత్తికాబుతుయుత కార్తికికి నెవండు కలితవహానతఁ జని త్రిపుష్కరమునకును
దాఁ బ్రదక్షిణ మొనరించు తన్మనుష్యు నయనములలోనఁ బడదుపో నారకంబు.

సీ॥ బురదలో దిగఁబడి యఱచుచుండినయట్టి యావు నీవలకీడ్చు నలఘుమతులు
నతిదైన్యవశత బ్రాహ్మణికిఁ దటస్థమా దాస్యంబుదొలఁగించు ధర్మరతులు
దొంగలచేం జిక్కి యంగలార్చుచునుండు నార్యుల విడిపించు శౌర్యధనులు
హంతకుఁజేతియం దర్పితప్రాణుఁడౌ భూసురుం గాపాడు పుణ్యతములు
నరకగాములగుచు నవయ" రంచని యిట్లు పలికె భీష్ముఁడనుచు భర్త్రుయజ్ఞుఁ
డానతిచ్చె నట్టు లానర్తభూపాలమణికి రోహితాశ్వమనుజనాథ! ౩౮౬

—* జలశాయి యుపాఖ్యానము *—

వ॥ అని మార్కండేయమహాముని శ్రాద్ధకల్ప మంతయు వక్కాణించె. నట్లు నాగబిలద్వారంబున జనార్దనుండు జలశాయియై వర్తించెడిఁ. పావనంబగు తద్బిలద్వారంబునం గ్రుంకి శేషపర్యంకశయను సేవించు జనుం డాజన్మమరణపాతకంబునుండి ముక్తుండగు. వార్షికంబులగు చతుర్మాసంబులును సరీసృపశయానుఁడగు జనార్దను సభక్తికంబుగా సమర్చించిన జన్మరాహిత్యంబగు. మును పచట మునీశ్వరులు ముచికుందుఁ బూజించి తత్స్థలస్థ మృత్తికాగ్రహణంబున వైకుంఠంబునకుఁ జనిరి. చాతుర్మాస్యాకృత జలశాయిసేవనంబున సకలతీర్థస్నానఫలంబును సకలయజ్ఞాచరణఫలంబును సంప్రాప్తగోగ్రహమృత్యుఫలంబును బడసెదరు. మఱియును ౩౮౭

సీ॥ ఎపుడుఁజూచిన నొడ్లయిల్లాండ్ర కౌఁగిళ్ళ మనుచుండు పరమదుర్మార్గుఁడేని
యెట్టిబ్రాహ్మణుఁగూడఁ దిట్టి సహింపమిం గట్టి కొట్టి వధించు కటికవాని
యేనాఁడుఁ గల్లుత్రావి మేనెఱుంగక వీథిఁ బొరలాడుచుండు దుష్పురుషుఁడేని
యేయింతియైనను నిష్ఠురాల్గానిచోఁ గుతికరొత్తిడి మహాక్రూరుఁడేని
నాల్గునెలలు జీవన శయాను సేవింప నార్యులార! ముక్తులై రహింతు"
రనుచుఁ జెప్పుటయును నా శౌనకాదిమునీంద్రు లంద ఱతని కిట్టులనిరి. ౩౮౮

ఆ॥ "పాలకడలిఁ బాపపాన్పుపైఁగద హరి యోగనిద్రవశత నుండుననుదు
రెట్టు లమ్మహాత్ముఁ డీబిలద్వారమం దయ్యె నుదకశయనుఁ డార్య! మరల?"

క౦॥ అని మనమున సంశయపడి తను నడిగెడి యమ్మునీంద్రతతిఁ గనుఁగొని వే
ల్లన రోమహర్షణాహ్వాయతనయుండగు సూతుఁ డపుడు తా నిట్లనియెన్. ౩౯౧

వ॥ మహాభాగులారా! యయ్యది సత్యంబ. యాదేవుండు బిలద్వారంబున జలశాయియై చతుర్మాసంబులును సంపూజితుండై జనుల ననఘులం జేయుం దెఱంగుఁ జెప్పెద సావధానులరై యాలకింపుఁడు. తచ్చతుర్మాసంబులును ముఖ్యంబులగు యజ్ఞోద్వాహాదికార్యంబు లొనర్ప ననర్హంబులు. దేవాదిదేవుండును నిర్గుణుండును గుణాత్ముఁడును నవ్యక్తుండును నప్రమేయుండును సర్వదేవమయుండును సర్వజ్ఞుండును గవీశుండును సర్వభూతాత్మకుండును నగు మహానుభావున కంజలిసేసి యయ్యది కీర్తించెద. తొల్లి నరసింహావతారమెత్తి విష్ణుండు వేని వధించె నామహాసురుండు హిరణ్యకశిపుండునా భయంకరుండై యుండ వానికి వీర్యమందప్రతిములును సర్వలక్షణలక్షితులును నై ప్రహ్లాదుఁడనియు నంధకుఁడనియు నిరువురు సుతు లుదయించి రంతఁ గొంతకాలంబున కారాక్షసుండు పరలోకగతుండుకా దేవతలు తద్రాజ్యంబునఁ బ్రహ్లాదుఁ బట్టభద్రుఁ జేయ నుంకించుటయుఁ బిత్రుపైతామహంబైసమాగతంబగు నారాజ్యంబుఁ జేయుట కతఁ డియ్యకొనఁడయ్యెఁ దత్కారణంబు వచింతు వినుండు. రక్కసుల కందఱకుం జక్రితో సదా విరోధంబు. ప్రహ్లాదుఁడట్లు ద్వేషింపక దానవులం ద్యజించి స్వరాజ్యంబు సహితము సల్పనొల్లక విష్ణునాశ్రయించె. నంత విష్ణుద్వేషపరాయణులగు నాక్షుద్రగతుస్సులు పిత్రుపైతామహమగు రాజ్యమం దంధకు నభిషేకించిరి. వాఁడును వనజాసను నారాధించి యాచంద్రార్కస్థాయి యగు నమరత్వంబు నార్జించె. వరబలంబున వాసవు విరోధించి సమరంబున జయించి యజ్ఞభాగంబు లపహరించె. నాత్మీయసహితంబుగా నమరావతికిం జని హరిహయుం బాఱఁదోలి యమరాలయం బగ్గంబుసేసికొనియె. సర్వదేవసహితంబుగం జని శక్రుండు శంకరు సంసేవించి పెద్దకాలంబున కప్పినాకి ప్రీతుండై యేమి కావలయునని ప్రశ్నించుటయు ౩౯౨

ఆ॥ "అస్మదీయరాజ్య మధ్వరాంశములతో నంధకుఁడు హరించె నతిశయించి.
వానివలన మగుడ దానినిహరియించి కరుణసేసి నన్నుఁ గావుదేవ!" ౩౯౩

వ॥ అని దీనంబుగాఁ బలుకుటయు భగవంతుఁడగు ప్రమథాధిపుఁడు త్రైలోక్యరాజ్యంబు భవదధీనంబుసేతు నుండుమని యూఱడించి ౩౯౪

ఆ॥ "నాదు మొదలయయ్యె. నాకంబువిడిచి నీ పిత్రీయమైన రాజ్యపీఠ మెక్కు.
మధ్వరాంశములను నాశింప కవనికిం జనుము. చనకయున్నఁ జచ్చెదీవు" ౩౯౫

— *అంధకాసురుఁడు శంకరునాజ్ఞ యుల్లంఘించుట. *—

వ॥ అని గణనాథుఁడగు వీరభద్రుముఖంబున నంధకునకుం జెప్పిపంపుటయు నమ్మహాబలుండు నవ్వి ౩౯౬

తే॥ "దూత వధియింపఁదగమిని దుష్ట! నిన్ను విడిచితిని బ్రాణములతోడ నడువుమింకఁ దప్పుదెలియక యీరీతిఁ జెప్పిపంప నెవ్వఁడాశంకరుండు? నన్నెఱుఁగఁడొక్కొ?

క॥ ఎఱిఁగియుఁ జాదలఁచి యిటుల్ మొఱఁగుచునున్నాఁడొ? తెలిసెఁబో మనమున నా మొఱకుఁడు నిజజీవితమున నిరాశుఁడయి యున్నవాఁడు నిశ్చయముగఁ దాఁ.

సీ॥ ఎవ్వానిముఖమున నెపుడు దరిద్రదేవత తాండవంబాడుఁ గుతుకమునను
నెవ్వానిచేతను నేభోగమేనియు ననుభూతంబు రవంతయేని
యెవఁడు జగత్త్రయి నెటఁజోటుదొరకక యల శ్మశానంబునం దాటలాడు
నెవఁడు సుగంధవద్భవవస్తువులులేక వెలిబూది మెయినిండ నలదుకొనును
నెవఁడు కరచరణాదులౌ నవయవములఁ బాములం జుట్టుకొని దిగంబరతఁ దిరుగు
వాని కిఁక జీవితముతోడిపని యదేమి? యందునను నన్నుఁగూర్చి యిట్లన్నవాఁడు.

ఆ॥ కాన వేగనేగి కైలాసమును వీడి కాశిఁదపముసేయఁ గడఁగుమనుము.
విభవసహితముగను వృషభ కాకైలాసధరము నా సుతునకు దత్తమనుము. ౪౦౦

ఆ॥ ఏతదస్మదుక్తి యెంతయుం బాటించి సరవి నవ్విధంబు జరుపుమనుము.
జరుపకున్నఁ దన్ను శత్రుని వధియింతుననుము. బుద్ధిగలిగి మనుము. చనుము."

వ॥ అని వాక్రుచ్చుటయు వీరభద్రుండు పదింబదిగ భర్త్సించి కడుంగడు కోపంబునఁ గైలాసంబునకుఁ బరువెత్తి క్రతుధ్వంసి కా కాఱులు వినిపింప నతండు క్రుద్ధుండై యఖిలగణంబులతోడను హరిహరాద్యఖిలామరులతోడను వృషభారూఢుండై వెడలి యమరావతి కరిగె. నదిగని యంధకుం డానందంబున నర్జునాశ్వయుతంబగు నరదంబు నధిష్ఠించి యనీకినీసహిత మభిముఖుండై నిలిచె. నంత నాహవం బారబ్ధమై కొయియేండ్లు నడచుటయు దినక్రమంబుగా దేవతాసైన్యంబె క్షీణించెఁ గాని రక్కసులు చెక్కుచెదరరైరి. కఱకంఠుఁ డంతఁ గనులెఱ్ఱఁజేసి త్రిశూలంబుచే వ్రేసినను బ్రహ్మవరప్రభావంబునఁ బ్రాణంబులం బాయక యంధకుండు మగుడ నాయోధంబునకుం గడంగి యనేకగణంబుల నలయించి గదాఘాతంబుల ఖండపరశువుం బలువారంబులు నొప్పించుటయు నది యఖిలలోకభయావహంబై కనుపట్టె. నంత నంబుజాసనవరప్రభావంబున నంధకునకు మృత్యువులేకుంట యెఱింగి యష్టమూర్తిశూలాగ్రంబునఁ బొడిచి గగనంబునకు లేవనెత్తి ఛత్రంబుం బోలె ధరించుటయు నధోముఖంబుగా వ్రేలాడు నాత్మాంగంబునుండి యవనిపైఁబడు నఖండరక్తధారలం బ్రజ్ఞప్తధాతుచతుష్టయుండును జరామృత్యుస్నాయుశ్లేష్ముండును నై యాప్తియుండు

అంధకుఁడు భృంగిరిటియనుపేరి శివభక్తుఁడగుట

శా॥ “ఈదృగ్వైర్యసమన్వితుండవని నిన్నే గుర్తెఱుంగక్ విభూ!
ప్రాదుర్భూతమదాంధతం దఱచు దుర్భాష ల్ప్రసంగించితిన్.
నా దౌరాత్మ్యవివేకహీనతలకున్ న్యాయ్యంపు శిక్షాక్రమం
బో దేవేశ్వర! నీ యొనర్చ్చపని. యెంతో శ్లాఘ్యమై యొప్పెడిన్. ౪౦౩

తే॥ నీకరహితున కొదవు విద్యాతిశయము సిరియుఁ జిరకాల ముండవు. సిద్ధమిద్ది.
అతిమదాంధుఁడనగు నాదు నలఘుబలపరాక్రమైశ్వర్యరాజ్యసర్వస్వమట్లు. ౪౦౪

తే॥ పాపకర్ముఁడఁ. బాపుఁడం. బాపభవుఁడ. మఱియుఁ బాపాత్ముఁడను నేను గరళకంఠ!
అఖిలపాపహరుండవై యభవ! నీవు నన్ను రక్షింపుమయ్య. నిన్ సన్నుతింతు ౪౦౫

సీ॥ కూలంపు బ్రేట్లకుం దూలిపోయి కరంబు శోకాకులిత మానసుండనైతి.
నధమాధముండనై ప్రధనంబునను నీదు చేతిలోపల వచ్చి చిక్కుపడితి.
నధికతరైశ్వర్య మంతయుం గోల్పోయి దీనత్వమున నీవె దిక్కటంటి.
భాషించుటకుఁగూడ బలములే కెంతయుం బార్శ్వభాగంబుల వ్రాలుచుంటి.
నిట్టి యాపన్ను రక్షింపవే మహేశ! శరణుచొచ్చితి. మనసు నీచాయతిరిగె.
సర్వపాపక్షయంబైన సమయమందె భవునిమీఁదికిఁ జిత్తంబు పరువులెత్తు.

తే॥ శివుని బూజింపనటువంటి చెనటిప్రజకు వచ్చిపోయెడిదినములే చచ్చిపోవు
వారలకుఁగూడఁ గ్రమముగా వచ్చిపోవు బ్రదికియుండిన యటువంటి ప్రజకె కాక.

సీ॥ చెడు కుష్ఠగదమునం జేసి యత్యంతంబు మేనెల్లఁ జెడిపోవువానికేని
తెగులుగొంటయి సదా తీఱని వ్యథతోడ వర్తించునటువంటివానికేని
యంఘ్రిలోపమున నొక్కడుగిడుటకునైన వశముగా కల్లాడువానికేని
సవిధంబునందగు శంఖధ్వనుల్గూడ వీనులంబడనట్టివానికేని
యెవనిచేతఁ బరమశివుఁడు దైవతబుద్ధిఁ గొలువఁబడఁడో వానికులమునందుఁ
గలుగకుండుఁగాక కటకటా! జన్మంబు పార్వతీశ! సకలపాపనాశ! ౪౦౭

సీ॥ విడిచినాఁడను నేను వివిధాఘములకును నాదికారణమైన యసురభావ.
ముజ్జగించినవాఁడ నొకమాఱె త్రైలోక్యరాజ్యంబుగూడ విరాగినగుచు.
వదలిపెట్టినవాఁడ వాస్తవంబుగ నాదు పుత్రపౌత్రుల బుద్ధిపూర్వకముగ
నవలఁద్రోసినవాఁడ నష్టవిధైశ్వర్య మగ్నిసాక్షిగఁ బెండ్లియైన స్త్రీల.
ముట్టుకొని నీదు పదపద్మములను సరిగ మూఁడుపరులు వచించుచున్నాఁడ రూఢిఁ.
గాన నను విశిపించి సత్కారణతోడ స్వాగతంబొనరింపుమీ సాంబ! యింక,”

వ॥ అనినవిని గతకల్మషుంగా నెత్తింగి శూలంబునుండి మెల్లనదించి వినయవినమితగాత్రుండగు నాతనికి భృంగిరిటియని స్వయంబుగం బేరుపెట్టి ౪౧౦

తే॥ "నందికంటెను మతి గజాననునికంటె నమ్మహాకాళుకంటెను నగ్గలంబు
వల్లభుండవైతి నాకు. నీవారిఁ దలఁచుకొనక సుఖముండు నాతోడఁ గూడుక! నీవు"

వ॥ అని వక్కాణించుటయు వాఁడు వల్లెయని నమస్కరించి గణంబులంజేరి శంకరు నాశ్రయించి యుండె. నంతఁ దత్తనయుండగు వృకుండు నిరుత్సాహుండై మహాభయంబున హతశేషులం గూడుకొని యంభోధిం బ్రవేశించె. సంక్రందనుండు సంతోషంబున శంభునకు జోత వెట్టి తదాజ్ఞం గైకొని యమరావతి కరిగి ముజ్జగంబు లేలుచు హవిర్భాగంబు లనుభవించుచుండె. వృకుండు సాగరంబు వెలువడి జంబూద్వీపంబున కేగి తండ్రి తపముండిన హాటకేశ్వర క్షేత్రంబు సిద్ధిప్రదంబని తలంచి యొరులెవ్వరను నెఱుంగకుండ బ్రహ్మను ధ్యానించుచు వాయుభక్షకుండై కొన్ని యేండ్లును జలాహారుండై కొన్నియేండ్లును జితేంద్రియత్వంబునఁ బుడమిపయిఁ బొట్టన వ్రేలు మోపి తపంబొనరించుటయుఁ గమలాసనుండు సంతుష్టుండై తపంబునకు మెచ్చి గర్తామధ్యగతుండగు వాని డగ్గఱి ౪౧౨

—◆ వృకుండిం ద్రపదవిం బొందుట. ◆—

క॥ "ఓహోహో వృక! యిఁక నతిసాహసపదమైన తపము చాలింపుము. నీ
యాహితమైన వరంబెదో వ్యాహరింపు. మిడిపోవ వచ్చినవాఁడన్" ౪౧౩

వ॥ అని పలుకుటయు వాఁడిట్లనియె. ౪౧౪

క॥ "తుష్టింజెందితివేని మదిష్టంబగు వర మొసంగ నేతెంచితివేన్
గష్టంబని భావింపక నష్టజరామరణుఁగాఁగ ననుఁ జేయు విధీ!" ౪౧౫

వ॥ అనియిట్లు కోరుటయు విధాత ౪౧౬

ఆ॥ మత్ప్రసాదమునను మరణంబు జరయును నీకు సంభవింప వో కుమార!
యేమొ యనియెననుచు నీవిషయంబున సంశయింపఁబోకు. సత్యమిద్ది." ౪౧౭

వ॥ అనివాక్రుచ్చి యదృశ్యుఁడగుటయు వృకుండు కృతకృత్యుండై సర్వార్థకుసుమోజ్జ్వలంబగు రైవతగిరికిఁ జని నిజామాత్యులతో యోజించి త్వరితంబుగా దైవతేశుపైకి దండెత్త నతండు వాని బ్రహ్మవరంబున జరామరణవర్జితుంగా నెఱింగి సర్వసుపర్వసహితంబుగా సత్యలోకంబునకుం జనియె. మహాబలుండగు వృకుండు సంతసించుచు ససైన్యపరివారంబుగా స్వర్గంబుం బ్రవేశించి దేవరాజ్యపదంబున ఋషులచేఁ బుష్పోదకంబుల నభిషిక్తుండై హవిర్భాగంబులఁగొనఁగా వసురుద్రాదిత్య

మరుత్ప్రముఖదేవతాస్థానంబుల నసురుల నెలకొల్పి యథేచ్ఛ జగంబుల శాసింప మొద
లిడిరి. బలవీర్యధైర్యామర్షంబుల వాఁ డంధకునకు వేయిరెట్లధికుండై లోకంబుల
క్షోభింపఁజేయ నదియెఱింగి జనులెవ్వరును యజ్ఞయాగాదులు చేయమానుకొనిరి. యెవ
రేని చేసిన నమరసంతృప్తికిఁగా నతిగుప్తస్థలంబునం జేరి యాచరించెడివారు. స్వర్గ
తులగు రాక్షసులు భూలోకంబునం దమ్ముఁగూర్చి హవిస్సులిచ్చువారు లేకునికికి
సందేహించి. రంత వృకుండు కుపితుండై ౪౧౮

—* ఏకాదశీవ్రతమాహాత్మ్యము *—

క॥ “ఎవడేని వేల్పులకుఁగా నవనీస్థలి దానహోమయజనంబులఁ దా
సవిధి నొనరింపఁ గడఁగిన నవలీలం జని వధింపుఁ డస్మదనుజ్ఞన్”

వ॥ అని యానతిచ్చుటయు బలవంతులగు పలలాశను లిలాతలంబునకు దిగి
గుప్తంబుగా సర్వత్రి సంచరించుచు జపహోమస్వాధ్యాయ పరాయణుఁ డెవఁడేని
కనఁబడినఁ గఱకుకత్తులం దత్రిగిపైచుచుండి. రట్టియెడ సాంకృతియను మునివరుండు
తొల్లి వృకుండు తపించిన బిలంబున ఘన్నవిగ్రహుండై గుప్తంబుగం దపంబుసేయఁ
బరుపాకురంబుల భర్జించుచు సమీపించి తదగ్రంబున గంధపుష్పాక్షతలం బూజితమై
హస్తచతుష్టయంబుచే నలరారు హరివిగ్రహంబు నవలోకించి యాయుధంబుల యమి
వరేణ్యుఁ బ్రహరించుటయుఁ దళతళమను తదాయుధంబులు మొక్కవోయి చంప
సమర్థంబులుగాకునికిని వారు వైలక్షణ్యంబునొంది వృకునికడ కేగి ౪౨౦

తే॥ “ఒక్కబాపఁడు తొల్లి దివౌకసులకు జడిసి నీవు తపంబున్న స్థలమునందు
హాటకేశ్వరమున విష్ణునర్చ తనదు నగ్రిమున నిల్పి యొంటిమై నధికనిష్ఠ ౪౨౧

తే॥ తపము సేయంగఁ గనుగొని యపుడు మేము మొత్త మొత్తంగఁ గత్తులే మొక్కవోయెఁ
గాని యాతని మెయి కసుగందదయ్యె. నెద్ది యుచితమొ యదిచేయు మింక నీవు”

వ॥ అనినవిని వృకుం డాగ్రహంబున రయంబ తత్స్థలంబున కరిగి కృష్ణవిగ్ర
హంబును గుహాయవలికిం జిమ్మివైచి పదింబదిగ నదలించుచు నీకాల నాకాలం దన్ని

క॥ “నాకుం బగవాఁడగు నల వైకుంఠు భజించువాఁడు వధ్యుఁడు నాచేఁ
గైకొందు దొంగతనముగ నా కేశవుఁ గొలుచు నీదు నసువుల నింకన్” ౪౨౪

వ॥ అనిపలికి ఖడ్గంబున వ్రేయుటయు నది పదనుగలదయ్యుఁ దద్గాత్రంబు
నకుఁ దగిలి నూఱుముక్కలయ్యె. నంతతో విడువక యత్యాగ్రహంబునఁ దత్సాంకృతి
నామక భూసురశ్రేష్ఠుండు ౪౨౫

ఆ॥ " కాళ్ళు రెంటితోడఁ గడు దౌష్ట్యమున నీవు నన్నుఁ దన్నెదవుర యున్నపోత!
మరలఁ దన్నకుండ విఱుగఁబో నీకాళ్ళు లీక్షణంబ పారసాతిశు కరుణ " ౪౨౬

వ॥ అని యనునంతమాత్రింబునఁ బంచశీర్షంబులగు పన్నగంబులుంబోలె వాని కాళ్ళు రెండును విఱిగి ధరం బడుడుఁ దశైన్యంబులును విశేషించి తగుసజనంబులును రుదితంబు లొనరించిరి. త్రిదశాలయము లదివిని పదింబదిగ సేవించి తదనీకిని పయిం బ్రిదరంబులు గురియుటయు హాతశేషు లఘోలోకం బాళ్రియించిరి. వృషుండు కుంటియై వెలందులుం దానును వెక్కి వెక్కి యేడ్చి వెండియు విరించినిగుఱించి తపింపమొదలిడియెఁ. బాకశాసనుండు ప్రాప్తరాజ్యుండై ప్రణష్టకంటకంబుగం బరిపాలించె. ధరాతలంబున నరుల ధర్మకార్యంబులు ప్రవృత్తంబులయ్యెఁ. బిద్ధకాలంబునకుఁ బితామహుండు ప్రీతుండై వివరమధ్యగతుండగు వృషు సమీపించి ౪౨౭

క॥ " వృక! మెచ్చితి నీతపమున. కేఁకఁ దడయక యిష్టవరము లిచ్చెద. శంకం
పక దుర్లభార్థమేనియుఁ బ్రకటింపుము హృదయగతము భయపరతుండెదక్ " ౪౨౮

వ॥ అని వక్కాణించుటయు వాఁడు ౪౨౯

క॥ " తుష్టుండవైతివేని యభీష్టము నెఱవేర్చెదేని యిప్పుడ యస్మ
న్నష్టాంఘ్రులు దయసేయుము. కష్టించుచునుంటిఁ గుంటికాళ్ళఁ గదంబక్ "

వ॥ అనినవిని వనజాసనుండు వానిం దోడ్కొని సాంకృతి సవిధంబునకుం జని సాంత్వపూర్వంబుగా నిట్లనియె. ౪౩౦

క॥ " నావాక్యము పాటించుచు నీవృషు పంగుత్వ ముపనయింపఁగ వలయుక్.
గావలెఁడె యగును గాక మహీవిబుధ! యనుగ్రహింపవె యిటులైనక్ " ౪౩౨

వ॥ అనవుడు సాంకృతి ౪౩౩

తే॥ " ఇష్టగోష్ఠులయందేని యెపుడు నేను బలికరుణుంగ నబద్ధ మోఘాగతీశ!
యట్టినియతవ్రతంబు నేఁ డెట్లు మరల విడిచి పెట్టంగవలయునో నుడువు మీవ "

వ॥ నావుడు దేవజ్యేష్ఠుండు వెండియు నిట్లనియు. ౪౩౪

ఆ॥ " భర్తఁ డీవృషుండు పౌత్రుండవీవు నా. కగ్గలంబు ప్రియుండు. వట్టిగాన
ననఘ! యుష్మదుక్త మనృతంబుఁజేయ లే కిట్లు వేడుచుంటి నేను నిన్ను " ౪౩౬

వ॥ అనియిట్లు వాక్ప్రచ్చుటయు నమ్మునీశ్వరుండు ౪౩౭

తే॥ " వీఁడు దుర్మార్గుఁ డెంతయు. వేల్పులయు విశేషముగ నాదుగురుఁడైన శ్రీధరునియు
నహితమున నుండువాఁడు. కుంటయివసింప నర్హుఁడగు. ద్విజద్రోహుఁడు. దధిరపాటు.

తే॥ జరయు మరణంబు లేకుండ నల్పతీవ. యట్టి బలవంతునకుఁ గాళ్ళు నమరనైనల
నరసురాసురసహితమైన జగమెల్లఁ బాడుసేయంగఁగడ గడు వీఁడు నేఁడు. ౪౩౯

ఆ॥ కాన నుండనిమ్ము కార్శ్యలేకుండనే జరుపకుము వికల్ప మరసి మరల.
ముజ్జగములు సౌఖ్యముగనుండఁ జింతింపవలయు నీవుగూడఁ దలఁపునందు ”

వ॥ అనివచించుటయుఁ దమ్మిచూలి మఱియునిట్లనియె. ౪౪౧

ఆ॥ “ వానకాలమునం బ్రియాణంబు దుర్ఘటంబు. బందు మొదలె కుదుర దాహవమున.
కెండకాలమునను హేమంతమునసె నిరంతరాయమునను నది పొసంగు. ౪౪౨

తే॥ అట్లుగావున వార్షికంబైన నాల్గునెలలు వృకునకుఁ బాదము ల్గలుగునెవల
నప్పు డఖిలజగంబుల కరుగలేక తగుపను ల్సేసికొనుచు స్వస్థలి వసించు. ౪౪౩

ఆ॥ కాన దానవేంద్రుఁడైన యీవృకుఁడు దాఁ గార్శ్యగలిగియుండుఁగాక యపుడు.
దేవతలకు భూమిదేవతలకు దీన నొలయు బాధలెవియు నుండఁబోవు. ౪౪౪

క॥ ఏవంవిధముగ నగుచోఁ దావకమైనట్టివా క్కృతథ్యంబునుగా.
దీవృకుఁడు నన్నుఁగూరిచి కావించిన తపమును వితగాక ఫలించున్ ” ౪౪౫

వ॥ అని యిట్లుపలికి మహాత్ముఁడగు తత్సాంకృతుచేఁ దథాస్తనిపించుటయు వృకునకు వెండియుఁ జరణంబులువచ్చె. శీతాతపసమయంబులఁ జెలియాలుం దానును దక్కుంగల బంధుగులును బర్హిర్ముఖులతోడి బలువిరోధంబునం బలవరించుచుఁ బడి యుండినను జలదాగమంబుగల చతుర్మాసంబులును భయంకరుండై ౪౪౬

సీ॥ వేధించు నీర్ష్యమై వృద్ధశ్రవోముఖ్యబృందారకులను దత్సుందరులను.
బాధించు నలుకమై బ్రాహ్మణప్రముఖాఖిలావనీజనముల ననఘుతముల.
శోధించు బలిమిమైఁ జోణిఁ గూలంద్రోసి పట్టణంబుల నెల్ల పల్లియలను.
ఛేదించు వీఁకమైఁ జెట్లొక్కటియువిడ కుద్యానవనముల నుటజములను.
నిర్విఘ్నమునఁబెట్టు నిడుములు పడలేక క్షీరవారినిధిని శేషశయ్యఁ
బవ్వళించియుండు పద్మాక్షుచెండ నానెలలునాల్గు గడపి నిద్దరాళి ౪౪౭

వ॥ వెండియు వృకాసురుండు విగతపాదుండగుటయు నష్టమాసంబులును హర్షాన్వితులై యమరావతి నలంకరించుచుండి. ర ట్లనేకాబ్దంబు లరుగుడు నాషాఢ మాసాంతంబున హరిహరయుం డాచార్యు నాలోకించి ౪౪౮

పృథ్వి॥ “ గురూ! మరల వర్షముల్ గురుయునెళ వచ్చెన్. వృకా
సురుండు ధృతపాదుఁడై సురలపై. బడున్ రౌద్రతన్.
సరీసృపశయానుఁ డౌ సరసిజాక్షునొద్దం బయ
స్సరిత్పతి వసింపఁగం జనఁగనా నికన్ వేలుపుల్.

సీ॥ గగనభాగస్థ ప్రాకారావృతములైన చంద్రకాంతోపలసౌధములను
హంసతూలికలపై నమరుపంబడిన హొంబట్టుదిండ్లంగ్రాలు నుంచములను
రతనముల్తాపి స్వర్ణమున నిర్మితములై శయనీయమైన యాస్తరణములను
గలధౌతఘంటికాకలితంబులౌ గజవాజిముఖ్యవిచిత్రవాహనముల
నతిహితములైన యితరపదార్థములను విడిచి కడుదీనతం బురి వెడలిపోయి
సతతముఁ బరాశ్రయంబున వెతలఁబడుట మన కభావ్యంబగుంజుమీ మంత్రివర్య!
తే॥ కాన మౌనీంద్ర! మామీఁదఁగరుణయుంచి వ్రతమొ హోమమొ నేమమో మతినిలెస్స
యోజనముచేసి వాత్రువ్వు మొకయుపాయ. మనుభవింపంగఁజాల మీయలజడులను.
తే॥ దేన స్వకళత్రశూన్యంబుగాని శయ్య స్వగృహముం బాసిపోవమి సంఘటిలునో
దాని వాత్రువ్వుమయ్య స్వస్థానచలనమునను నిర్విణ్ణమయ్యె నామనసు మిగుల.
కం॥ ఏడాదికి నాలుగునెల లేడకొ భయపడుచుఁబోయి యల నిజభార్యన్
వీడి యొకండఁ బరుండుచు నూడిగపుంబ్రహ్మచర్య మొనరుపవలసెన్."
వ॥ అనినవిని బృహస్పతి తడవుధ్యానించి శతక్రతువున కిట్లనియె. ౪౫౪
తే॥ "విష్ణునారాధనముపొంటె విబుధనాథ ! కల దశూన్యశయననామకవ్రతంబు.
దానిఁజేయుము క్షీరయాదఃపతిస్థుఁడైన యాహరి తీర్చు నీయభిమతంబు
ఆ॥ పట్టుపటుపులందుఁ బవళించుచును నీదునిలయమందె యుండఁగలవు నీవు
సర్వశత్రువులును సమసెద రాజలశాయికరుణవలన సత్వరముగ" ౪౫౬
వ॥ అనియిట్లు వక్కాణించి యాయనచే నశూన్యశయనవ్రతం బాచరింపఁజేయుం
టయు భగవంతుండగు విష్ణుండు సంతుష్టుండై ౪౫౭
కం॥ "ప్రీతుండనైతిఁ ద్వత్కృతచాతుర్మాస్యవ్రతమున శతమన్యూ! నీ
చేతస్సునఁగలకోరిక నాతోఁజెప్పుకొను మిత్తు నాతోడింకన్" ౪౫౮
వ॥ అనుటయు నింద్రుండిట్లనియె. ౪౫౯
తే॥ "విష్ణుదేవ ! దురాత్ముఁడౌ వృకునివలన నేనుబొందుపరాభవం బెఱుఁగుదీవు
నే నొకెన్మిదినెలలేల నేలు నాల్గునెలలు తానును ముజ్జగంబులను వాఁడు. ౪౬౧
ఆ॥ ఇట్లు తెలిసికొనుచు నెంతయు నామీఁదఁ గరుణయుంచి యెల్లకాలములును
నాకు రాజ్యముండునీక విధింపుమీ యిందిరేశ ! యసురబృందనాశ !" ౪౬౨
వ॥ అని యిట్లు వాకుృచ్చుటయు విష్ణుదేవుండు [యుండ
తే॥ "జరయు మృతియును లేకుండ నల్పియుండె బ్రహ్మ వాని నిఁ కవ్వాఁడు బ్రిదికి
నీవు త్రైలోక్య మెబ్భంగి నేలగొను ? నైనను హితంబు నీకునై యాచరింతు.

ఉత్సాహము॥ వానకాలు నాల్గునెలలు వాసవా! రమాయుతం
జేను బాలకడలి వెడలి యేగి హాటకేశ్వర
స్థానమున శయింతు నంతఁ దద్భరంబునన్ సదా
మేను సత్తలేక వాఁడు మిడుకు చుండ యుండెడున్. ౪౬౫

మ॥ ప్రతిసంవత్సర మిట్లునీకు హితముల్ భావించు చుందుందు. సం
భృతరాజ్యుండవు కమ్ము. పొమ్ము దివికిం. బ్రీతుండనై నున్ను నీ
పతివర్షాసమయంబులందును భయంబందంగఁబో కింక. నీ
వ్రతమున్ గుండు సనుక్ గుఱించి ప్రజ నిర్వర్తింప నిష్టాప్తిగా" ౪౬౬

వ॥ అని యిట్లు పలియించి వృషాకేశుండు స్వరాజ్యపరిప్రాప్తిఁ బొంది నిశ్శేష
భయుండగు నిర్జరేశుం బంపించి యేటేట నాషాఢశుద్ధైకాదశీదినంబున హాటకేశ్వర
క్షేత్రంబున కరిగి ప్రయత్నభాగ్యలక్షంబుగా వృకాసురుస్థైఁ బవళించుచుండుటయుఁ
దదాకారించుండగు వాఁడు భాగీరథీరేకంబునం బ్రసిద్ధిచుండై చచ్చినట్లు పడియుం
డెడి. నాల్గు నెలలును నట్లుండి విష్ణుండు మేల్కొని యాషాఢశుక్లైకాదశీతిథిం బ్రబు
ద్ధుండై పాలసంద్రమునకుఁ బయనంబగు సేయుటయుఁ బలలాకి బ్రాహ్మణ శాపంబునఁ
బంగుస్థై పడియుండెడు. నట్లు హరి యానాల్గునెలలును మహాత్ముండగు నసుర భయం
బున హాటకేశ్వరంబునం దధివసించు. భగవంతుండగు యజ్ఞపురుషుం డచ్యుతుడు పన్నుండి
భాగంబును స్వీకరింపమి నవనీజనంబులచే నఖిలయజ్ఞక్రియలును నాచరింపఁబడ. వ
ట్లున్న పాత్రశన చూడాకర్మంబులు దప్పఁ గన్యాదానాది నిఖిలశుభకార్యంబులును
నిషిద్ధంబులు. జగన్నాథు శయనసమయంబున సలుపంబడు సకలశుభకర్మంబులును
వ్యర్థంబు. లయ్యవసరంబునం దాచరించు వ్రతనియమంబు లధికఫలంబులగుటఁ
నత్యంతయత్నంబున హరిసంతృప్తికై వ్రతస్థులగునది. శయనబోధనైకాదశీదినంబుల
జరుపంబడు యత్కించిత్కర్మంబును నక్షయఫలంబగు. నమాన్యశయనవ్రతంబె
యాచరితంబుగా నడుగవలసియే యుండు. దసుగనై శయనించు నంబుజనాభుఁ
డద్దాని కనంతఫలంబె యొసంగు. నట్లుచట శయనించిన యచ్యుతుండె యానతిచ్చెఁ.
బాపాత్ముండై యెవఁ డయ్యేకాదశి నన్నంబుదినువానికి జ్వరమేని వచ్చియుండ
వలయు. లేదేని యేదేని వేదనయేని యేర్పడియుండవలయుఁ. గావున నెన్నివిధంబులఁ
జూచినను నవ్యంబగు హరివాసరంబునఁగూడ నన్నంబు భుజింపఁజనదు. శయన
బోధనైకాదశుల నిరశ నడుగనేల. వార్షికంబులగు చతుర్మాసంబులును వాసుదేవుఁ
బూజించువాఁడు వైకుంఠంబున వసియించు. దానంబులవలనను నవ్యవ్రతంబుల

వలనను నుపవాసంబులవలనను వచ్చు విశేషంబు లేమింజేసి సుస్థిరుండగు సుదర్శన హస్తుఁ బూజించునది" యని సూతుండు నుడువుటయు శౌనకాదులు

—◊ చాతుర్మాస్యవ్రతనియమములు ◊—

సీ॥ "హరి నిదురించెడి యవసరంబున నింక నేయేవ్రతంబులం జేయవలెనో
దైత్యారి శయనించు తఱిని గింకింమంత్రజపముల నిష్ఠమై జగుపవలెనో
చక్రి నిద్రించినసమయమం దెటువంటి హోమంబులం జేయుచుండవలెనో
విష్ణుండు పన్నుండువేళ బ్రాహ్మణులకు నేమేమిదానంబు లీయవలెనో
యిదియునుంగాక నియమంబు లెట్టివపుడు పట్టవలయునో చెప్పుమనుచుఁ బ్రశ్న సేయు
టయును బౌరాణికాగ్రణిమైనసూతుఁ డెంతయును నాదరంబున నిట్టులనియె.
సీ॥ కలితస్వరాఢ్యావగాహశ్రాగ్వక మైన యజురాది వేదపారాయణంబొ
యష్టాక్షరద్వాదశాక్షరప్రభృతులౌ ముఖ్యమహామంత్రముల జపంబొ
వటపలాశాశ్వత్థవానీరధవశార్క సమిధాజ్యచర్వాదికము హవనమొ
కల్పోక్తవిధ్యుక్తక్రమముగాఁ జేయంగ సాత్వికాహారవకా సద్వ్రతంబొ
యేదొయొక్క నియమ మూఁదంగవలె మునీశానులార! శార్ఙ్గిశయనవేళ
నద్ది కొంచెమయ్యు నగ్గలంబు ఫలించు నంచు మును విరించి యనుటఁ జేసి.
సీ॥ ఈనాల్గునెలలును నేకభుక్తము సేయ ధనము సమృద్ధమౌఁ దపసులార!
యీనాల్గునెలలు రేయి భుజింప సుమతిమై సిరియు సురూపంబుఁ జెందుమనుజుఁ
డీనాల్గునెలలనొ నేకాంతరోపవాసముల వైకుంఠధామము ఘటించు.
నీనాల్గునెలలు షష్ఠానేహఆహారి రాజసూయా ద్యధ్వరఫల మొందు.
విస్తరశ్రీవుండు వృక్షపైఁ బరున్న యీనాల్గునెలలు మూఁడునాళ్ళ కొక్క
పరి భుజింప మగుడఁ బడఁడుతా సంసారసాగరమున జనుఁడు యోగులార!
సీ॥ ఒకనాఁడు పవలు వేఱొకనాఁడు నిశఁ దిన్న నబ్బు నగ్నిష్టోమయజ్ఞఫలము.
యాచితేతరమైనయది పసాపడినచో నొలయదు బంధువియోగ మెపుడు.
నెయినూనియలు వెట్టి నెత్తింటుకొనకున్న స్వర్గభోగంబులు సంభవించు.
నష్టలద్బ్రహ్మచర్యమున వర్తించుచో దేవయానముమీఁదఁ దిరుగు దివిని.
నీరదావృతి నలరు నీనెలలు నాల్గుమైని నూనియరాయుక స్నానమాచ
రించి నగుమాంసములనువర్జించువాఁడు ముక్తుఁడేయగు సంయమిముఖ్యులార! ౪౭౦
సీ॥ శాకంబునందుండు శ్రావణమున బ్రహ్మ యటుగాన సంత్యాజ్య మప్పుడద్ది.
దధిలోననుండు భాద్రపదంబునం జక్రి. యట్లౌట విడువనౌ నపుడుదానిఁ.
బాలయందుండు నా శూలి యాశ్వినమున. దాన నపేయ మత్తఱిని నదియు.
నామిషమునందుండు రమ్మవ్వరుం గార్తికమునఁ. గాబట్టి దూష్యమదియపుడు,

వానివదలువాని వత్సరకృతమైనయశము వదలిపోవుననుచుమున్న
చేయిరెత్తిచెప్పె స్వాయంభువుండైనమనువు శౌనకాదిమౌనులార ! ౪౭౧

సీ॥ కంచు విసర్జించి కనుడు వాజపేయాతిరాత్రంబుల యధికఫలము.
నష్టారలవణాళియగు మహీసురుచేత నఖిలపూర్తములు చేయఁబడినట్లె.
స్వాహాంతవైష్ణవసన్మంత్రములఁ దిలాక్షతలు వేల్చినఁ గాఁడు జాడ్యయుతుఁడు
స్నాతుఁడై వైకుంఠసన్నిధిఁ బురుషసూక్తముపఠించిన బుద్ధి తద్దపెరుఁగు.
మఱియు వార్షిక తచ్చతుర్మాసములును సఫలమాస్తత మౌనియై చక్రహస్తు
నూటయెనిమిదిసారులు నూటిగాను వలగొనినవాని కొలయ దేకొలయునేని. ౪౭౨

సీ॥ మేదినీసురులకు మృష్టాన్నమిడువాఁడు పొందు నగ్నిష్టోమపుణ్యఫలంబు
హరిమందిరాచరితామ్నాయపాఠుండు విద్వద్వరిష్ఠుఁడై వెలయఁగల్గుఁ
గణిచేల్పుగుడిఁ గృతగానన్నృత్యునిమోఁల నవిసేయుదురు దివి నప్సరసలు
అహరహశ్శ్రీరితగీతాదిపుండగువాఁడు గంధర్వభావంబు గాంచితీరు.
వార్షికంబులగుచు వఱలు నాల్నెలలందొ కడకు నొక్క కార్తికంబునందొ
పట్టఁదగు నరుండు పాగ్రుక్తనియమముల్ చేతనైన మౌనిసింహులార !

వ॥ అట్లుపట్టినను నిహపరార్థులగు విష్ణుభక్తులు కార్తికపూర్ణిమనాఁ డవి
కావించునది. ౪౭౪

సీ॥ అగ్నిసాక్షిగఁ బెండ్లియాడిన స్త్రీనేని కలియకుండుట మేలు కార్తికమున.
హుతశేషమైన యతుత్తమామిషమేని కడకుఁదోయుట మేలు కార్తికమునఁ
పరికరణాంతర ముఖ్యభావ్యముండనమేని కావించుకొనమి మే ల్కార్తికమున.
లాజాదికాత్యంతలఘుపదార్థంబేని క్రిమ్మఱఁదినమి మే ల్కార్తికమునఁ.
గంచు వాడుకొనమిమేలు కార్తికమున. క్షౌద్రరస మానవునికిమే ల్కార్తికమునఁ
గార్తికంబున వీని త్యాగంబుసేయ నబ్బుఁ బూర్వోక్త సకల నియమఫలంబు.

వ॥ కార్తికమాసంబున జలశాయిదేవు ప్రాసాదంబుమీఁది కలశంబున దీపంబు పెట్టువానికిఁ గాంస్యాది మత్పదార్థత్యాగంబునఁగలుగు ఫలంబు చేకూరెడి. శుభార్థులు సుప్రాప్యంబును నిష్టతమంబును నైన దేనికేని చాతుర్మాస్యంబున నేమంబును బూనునది. నియమసమాప్త్యనంతర మదియే యవనీసురున కర్పించునది. శక్తికొలఁది నియమంబు చరించుటయును ఫలంబు సిద్ధించు. జపమో వ్రతమో నియమమో లేక చతుర్మాసంబులు గడపిన మూర్ఖుండు జీవించియు మృతుండు. కాకయవలుం దిలారణ్యంబులుం బోలె నమ్మానవులు నామమాత్రప్రసిద్ధులుగానఁ గడంకమైఁ గార్తికంబునఁ గొలఁదిపాటిదై

నను నేదో యొక నేమంబు పట్టవలయు. సమాహితుండై నిత్యంబును దీనిఁ జదివినను
విన్నను జాతుర్మాసీకృతపాతకంబున సంత్యక్తుఁడగు." ౪౭౬

—♦ చాతుర్మాస్య మాహాత్మ్యము. ♦—

కం॥ అనియిటులన మును లాతనిఁ గని చాతుర్మాస్యవ్రతము కడవెళ్ళఁ ద్వదా
ననముననుండి వినన్ మా మనముల జనియించెఁ గోర్కి మహనీయతమా ! ౪౭౭
తే॥ కాన నగ్గలంబు కరుణించి దాని సవిస్తరముగ మాకు వినుచుమయ్య.
త్వద్వచోమృతంబు ద్రావంగ మఱియింత గలిగె శ్రద్ధ" యనుడుఁ గథకుఁడంత
వ॥ మునులారా ! చాతుర్మాస్యవ్రతమహాత్త్వంబు విస్తరించిదే మీముందఱ
వచించెద. నందఱును వినుండు. తొల్లి నారదుండు బ్రహ్మముఖంబున నానావ్రత
విధానంబు విని. ౪౭౮
ఆ॥ "దేవ ! వింటిఁ బెక్కుతీరులవ్రతములం ద్వన్ముఖమునఁ గాని తనివితీఱ.
దీక దయన్ వచింపు మిపుడు చాతుర్మాస్యవ్రతము. నాలకింప వాంఛవొడమె"
వ॥ అనియడుగుటయు బ్రహ్మదేవుం డిట్లనియె.
క॥ "విను చాతుర్మాస్యవ్రత మనఘా ! వాక్రుత్తు. దీని నధికశ్రద్ధన్.
విను భరతఖండమందలి జనులకు మోక్షంబు సులభసాధ్యం బగుఁబో. ౪౮౧
క॥ భగవంతుండగువిష్ణుం డగు మోక్షప్రదుఁడు. ఘోరమగు సంసృతి దాఁ
టఁగ నౌక. యతని స్మరణము విగతాఘులఁజేయు జనుల వేలుపుజోగి ! ౪౮౨
సీ॥ బహుపుణ్యములఁగాని బడయంగరానిది మానవజన్మంబు మహితలమున.
నందులోఁగూడ బ్రాహ్మణుఁడయిపుట్టుట యత్యంతదుర్లభం బరసిచూడ.
బ్రహ్మత్వసంసిద్ధి పడసినప్పటికిని గరుణాయుతుండౌట కష్టతమము.
సహాకరుణునకేని సత్సహవాసంబు దొరకుట మఱియును దుర్లభంబు.
అట్టిసజ్జనసహవాస మమరకున్న విష్ణుభక్తి జనింపదు. విష్ణుభక్తి
లేనివాఁడు వ్రతంబుల లెక్కసేయఁ. డవ్వి కరణీయములు సదా యాత్మజాత !
క॥ చాతుర్మాస్యంబున నో తాతా ! విష్ణువ్రతంబు తద్దయు శుభ. మీ
చాతుర్మాస్యంబున వ్రతిదై తోఁపనివాని పుణ్యమంతయు వృథయౌ. ౪౮౪
క॥ చాతుర్మాస్యంబు సమాయాతముకాఁ బుణ్యదేవతాయతనంబుల్
భూతములగు తీర్థములుం బీతాంబరు నాశ్రయించుఁ బృథుదానములున్.
క॥ చాతుర్మాస్యంబున హరి కాతతమగుభక్తి మ్రొక్క యావజ్జీవం
బాతనికిఁ బ్రీతులై సుర లోతనయా ! వరములిచ్చుచుందురు చుమ్మీ. ౪౮౬

ఆ॥ మనుజులగుచుఁబుట్టి మహిని జాతుర్మాస్యమునకు విముఖులైన మూఢతముల
కాయములను జేరఁ గలుగు సహస్రముల్. సంశయంబువలదు సంయమీంద్ర!

క౦॥ మానవతరము దుర్లభ. మా మానవతను విష్ణుభక్తి మఱిదుర్లభ. మో
హానీ! చాతుర్మాస్యములోనే యది యున్న నున్నె లోప మ్మింకహో!

క౦॥ చాతుర్మాస్యంబునఁగాఁ బ్రాతఃకాలంబునందె బహుభక్తిని సు
స్నాతుఁడగువాఁడు సకలఖ్యాతక్రతుఫలమువొంది క్రాలు దివమునన్. ౪౮౯

క౦॥ చాతుర్మాస్యంబునఁజని పూతజలంబగు తటాకముననో నదినో
ప్రీతిం గూపంబుననో స్నాతుఁడుకా నపుడ యడఁగు సకలాఘములున్. ౪౯౦

ఆ॥ పుష్కర ప్రయాగపూర్వంబులగు మహాస్థలములందు నెందొ శ్రద్ధనరిగి
హరిశయించియుండునట్టి చాతుర్మాస్యమున మునుంగఁ బుణ్యమునకు మితియె

క౦॥ రేవ తొలిసంద్రమునఁబడు తావు రవిక్షేత్ర. మచ్చటం జాతుర్మా
స్యావసరపు టొకదినమే సేవాఁడు మునుంగు వాని నెనయవు దోసఁగుల్. ౪౯౨

తే॥ నర్మదానదిలో మూఁడునాళ్లు లేగి చక్రి నిదురించునెడల సుస్నాతులైన
ప్రజల పాతకములు పటాపంచలగును. నారదమునీంద్ర! వింటె తన్మహిమ మహహా!

క౦॥ గోదావరి దిగి ప్రజ సూర్యోదయమున నొక్కపక్ష మొగి నాడెడిచో
భేదించి కర్మజంబగు నీదేహము విష్ణులోక మెనయును దనయా! ౪౯౪

క౦॥ చాతుర్మాస్యమునఁ దిలాన్వితామలకోపనీత బిల్వదళాంచ
త్పూతోదకములతోడను స్నాతుండగు జనుని దోషజాతము లడఁగున్. ౪౯౫

—♦ గంగాస్నానఫలము. ♦—

క౦॥ ఏజలములు కడకేనియుఁ దాఁజని గంగేయమనుచుఁ దలఁచినమాత్రన్
పూజంబుగ నగు నది గంగాజల మటు స్నానవిధిని గావింపనగున్. ౪౯౬

ఆ॥ గంగగూడ విష్ణు కాలిబొట్టనవేళ్ల నుండు. నద్ది కొలలఁ జెందునెపుడు.
సంసులోన మఱియు నట్లు చాతుర్మాస్యమునను బాపహంత్రి మునివరేణ్య!

క॥ స్మరియింపఁబడుచు విష్ణువు హరియించును వేలకొలల. నటుగావునఁ ద
చ్చరణోదకంబు శిరమున ధరియించుట శివ. మతండు తాఁగూర్కెడెన్

క॥ చాతుర్మాస్యంబునఁ దత్పీతాంబరుఁ డుదకమందుఁ బ్రీతిని మను. న
ట్లాతని తేజముచేసము పేతం బదితీర్థమగుచుఁ బేర్కొనఁబడెడిన్. ౪౯౯

ఆ॥ అట్టి దాన స్నానమవ్విష్ణునామపారాయణంబు నగు మహాఫలములు.
దేవు నిద్రవేళ జీవత్వమే యిచ్చు నవ్వి యాచరితములైనయెడల. ౫౦౦

ఉ॥ స్నానము సేయకుండ సెవి సల్పిన నోనవి నిష్ఫలంబు. ల
వ్వానిని రాక్షసాధములె వచ్చి గ్రహించుచునుండ్రు బల్మినై.
స్నానము సత్యదంబును. సనాతనధర్మము. దాన ముక్తుఁడై
మానవుఁ డెన్నఁడుఞ్ మరల మగ్నుఁడుగాఁడు భవాబ్ధిలోపలఞ్. ౧౦౧

మ॥ ఎవ రధ్యాత్మమెఱింగి పుణ్యతములై యిద్ధాత్రి వర్తింతురో
యెవ రామ్నాయ తదంగము ల్సదివి యెంతేఁ గీర్తి నార్జింతురో
యెవ రెవ్వా రెవి యాచ్నచేసినను న వ్వీఁజాలియుందో౯ మౌని
ప్రవరా! వారికి శుద్ధి స్నానముననే ప్రాప్తించుచుండుం జుమీ. ౧౦౨

ఆ॥ స్నాతునోడలుసోచ్చి సకలక్రియాకలాపముల ఫలదుఁడగును బద్మనాభుఁ.
డట్లుగాన స్నాన మమరసంతుష్టికిం గలుషహరణమునకుఁ గార్య మెపుడు.

తే॥ గ్రహణమువినాఁగ నని నిశాకాలమునను సంధ్యలందును గూడదు సంయమీంద్ర!
కూడ దుష్ణోదకంబునంగూడఁ గాన నోనర దటువంటిస్నానంబులను విశుద్ధి.

ఆ॥ సూర్యదర్శనమున శుద్ధి సమస్తకర్మముల విహిత. మందునుఱియు హరి శ
యించు నాల్గునెలలు నేర్పడు జలశుద్ధి యమరమునివరేణ్య! యార్యగణ్య!

క॥ సలిలస్నానాశక్తులు బలుమంత్రస్నానమున నో భస్మస్నానా
మలవిష్ణుపాదజలములవలననో శుద్ధంబుసేయవలయును దనువుఞ్. ౧౦౬

ఆ॥ క్షేత్రతీర్థనదుల శ్రీనాథుమందఱ స్నాతుఁడైనవాఁడు పూతుఁడగును.
హరి పరుండియున్నయపుడు విశేషించి శుద్ధదేహుఁడగునుజూ యతండు. ౧౦౭

—♦ చాతుర్మాస్య నియమవిధి. ♦—

శా॥ చాతుర్మాస్యమునందు స్నాతుఁడయి తత్స్నానావసానంబునఞ్
బూతాత్మం బితృతర్పణంబు సలుపం బుణ్యం బనంతంబు. ద్వి
సోత్రకస్విన్యమలాంబుసంగమమునఞ్ సుస్నాతుఁడై దేవతా
వ్రాతంబుం బితృవర్గముం దనుపు నవ్వాఁడుఞ్ మహాపుణ్యుఁడౌ. ౧౦౮

కం॥ గోవిందస్మరణంబును గావించి యొనర్పనగు సుకర్మములెల్లఞ్.
దేవ పితృమనుష్యావళి కీవిధమగు తృప్తిదం బిఁకేమనవలయుఞ్. ౧౦౯

కం॥ చాతుర్మాస్యను ధర్మాన్వితంబగు శ్రద్ధతోడ నిఖిలక్రియలఞ్
ధూతాఘములగుటకై స్మృతిపూతంబులుగాఁగఁ జేయఁబోలును దనయా! ౧౧౦

సీ॥ అవనీసురులయెడ నతిభక్తినునికియు సత్పురుషులతోడి సంగమంబు
గురుజనంబులుగోరు కోర్కె తీర్చుటయును దైవతనివహ సంతర్పణంబు
గోవులపై భక్తి గోప్రదానంబును పీతిహోత్రమునందు వేల్చుటయును
సన్నుతంబులాడమి యామ్నాయపాఠంబు దాతృత్వమందలి తత్పరతయు
సంతతమును ధర్మసాధనసత్కార్యములు తలంపనందు మురవిరోధి
నిదురవోవుపట్ల నియమబద్ధంబుగా వీనిఁ జేయు టెంతయేని లెస్స” ౧౧౧

వ॥ అని [illegible]

క౦॥ "నియమంబున [illegible] ? [illegible] ?
నియమము [illegible] ? [illegible] ! [illegible]"

వ॥ అని [illegible]

ఆ॥ "[illegible]
[illegible] ! ౫౧౯

క౦॥ అది [illegible]
[illegible]

ఆ॥ అది వివేక [illegible]
మది [illegible] !

క౦॥ అది [illegible]
[illegible]

ఆ॥ [illegible]
[illegible]

క౦॥ [illegible]
[illegible] . ౫౨౦

ఆ॥ ఎల్ల [illegible]
[illegible] ! ౫౨౧

క॥ [illegible] .
[illegible] ! [illegible] . ౫౨౨

ఆ॥ [illegible]
[illegible] ! ౫౨౩

క॥ [illegible] .
[illegible] . ౫౨౪

తే॥ [illegible]
[illegible] ! [illegible].

క॥ [illegible] ! [illegible].
[illegible].

పృథ్వీ॥ [illegible] ! [illegible] .
[illegible]
[illegible]
[illegible] . ౫౨౫

ఆ॥ విష్ణుఁ బ్రీతుఁ జేయ విద్యను గోవును భూమి నిచ్చునట్టి పురుషవరుఁడు
తనదు పూర్వికులను దరియింపఁజేసెడు. యతఁ డింద్రలోక మందఁగలఁడు.

ఆ॥ అనలమందు హోమ మవనీసురాళికి దాన మర్చనంబు ధేనువులకు
ననయముం బొనర్పనగును. జాతుర్మాస్యమున విశేషముగను బొనరుచునది.

సీ॥ మంచిపాకములోన దించఁగఁబడినదై యెంతయుం దివ్యమౌ నెట్టిదెల్ల
మపగతమాలిన్యమగుచు స్థలమును దనరారునట్టి సంద్రంపుటుప్పు
పాకంబునకుఁ గడుం బాకివచ్చెడికేతి నూత్నసంసిద్ధమౌ నువులనూనె
అత్యంతమధురంబు సద్యతనంబునై పాలుపొందునటువంటి పుట్టతేనె
వగరుగలిగిన రుచ్యంపు వస్తువులు తిలాన్నమే దేవతంగూర్చి యర్పితంబు
లగునో యా దేవతాలోకము గుఱియించి చనును దద్దాత కలశాంభోజమునీంద్ర!

ఆ॥ దానపాత్రమగుచుఁ దనరు చాతుర్మాస్య నచ్చువెళ్ళిపోవునట్టుకుఁగూడ
వసుమతీసురునకు వాగ్దత్త మీకున్నఁ దొంటిసుకృతమెల్ల మంటఁగలయు.

ఆ॥ వద్ది పెరుఁగుచుండు వాగ్దత్తమైన ద్రవ్యమున కహరహంబు. నట్లుగాన
నించుకేని శీఘ్రమీనున్నదాని వాగ్దత్తమాచరింపఁ దగదు తగదు. ౧౫౯

ఆ॥ మోహసహితుఁడగుచు ముం దిత్తునన్ననాఁ డాదిగాఁగ నిచ్చునంతవఱకుఁ
బెరుఁగుఁ గోటిరెట్లు సరిగఁ. జాతుర్మాస్య మంతకంటె దశగుణాధికమగు.

తే॥ అట్టిదాతలు పదునల్గురైన యింద్రులరుగువఱకును నరకంబు నందుఁబడుదు.
రట్లుగావున వాగ్దత్తమర్పణీయ మాలసింపక నరులచే యమివరేణ్య! ౧౬౦

తే॥ ఒకరికొసఁగినదాని వేఱొకరి కొసఁగరా. దొసంగియు హరియింపరాదు నగల.
దత్తమైనట్టిదియును వాగ్దత్తమైనయట్టిదియుఁ దుల్యములెఱుగు నరసిచూడ. ౧౬౧

సీ॥ స్వాధ్యాయ పఠనాదిసత్కార్యకరులకుఁ గరమిష్టమైన యాస్తరణములును
సూక్ష్మాసనంబులై చూచుట కింపయి లలివహించుచునుండు కలశములును
బలుప్రకారంబులౌ పాకము ల్గావింప బహ్వనుకూలమౌ భాండములును
సంధ్యారుణద్యుతిం జాల దీప్తంబులౌ పావనతమ తామ్రపాత్రములును
శక్తికొలఁది నీయఁజనును జాతుర్మాస్యమున మహీసురులకు మునివరేణ్య!
తన్నుఁ బూర్వజులను దద్దాత విడిపించు వృజినవితతినుండి వేగముగను. ౧౬౨

సీ॥ అవయవసౌష్ఠవం బగ్గలంబుగఁగల్గి వత్ససంయుక్తమై వఱలునావు
నుప్పపండెడి వట్టియూషరక్షేత్రంబు వంటిదిగానట్టి పంటవలఁతి
నూనె మిక్కిలివెళ్ళు నువుధాన్యములచేతఁ బూరింపఁబడియున్న చారుపాత్ర
చమురును వత్తులు సంపూర్ణముగఁగల్గి బలుగంటువిధమున వెలుఁగుదివ్వె
విశ్వకర్త గోప్త విశ్వఫలప్రదుం డైన శౌరి ప్రీతుఁడగుటపొంటె
నవనిసురున కొసఁగునతఁడు ఋణత్రయమునను దప్పకుండ ముక్తుఁడగును. ౧౬౩

ఇష్టవస్తు పరిత్యాగఫలము.

ఆ॥ ఇష్టవస్తువులను నిడుచువాడు విష్టుంచును. లోక మిష్టవస్తులోల మెప్పుడు.
గాన యత్నపూర్వకముగ గాంతు రాత్మనిష్ట వదలవలయు నిష్టవస్తువులను. ౧౨౪

ఆ॥ కంచుకంచము ద్యజించుటవలనను భూమిపాలుడగుచు బుట్టగలడు.
రాగితళియు గుడుచనాడు సదాగ్ర్యహి. కండు హరి పసందె ముందె తగదు. ౧౨౫

తే॥ బ్రహ్మభూమిని స్వర్గమునందు దప్పక పలాశపత్రములలోన భుజియించు పంచజనుడు.
పొందు జిహ్వేంద్రియములయందు మొసవు పురుషుడ డుపవాసగహితమా పూజ్యపదము

తే॥ మట్టిపాత్రను దినమును గట్టిసేసి మట్టిపాత్రను శయనింప మతిమి గుర్తు!
పోలు నశ్వత్థపత్రసంభోగి మెప్పుడు. సేకవారాగ్న భుక్తి మహేశుడగును.

సీ॥ త్యక్తగోగ్రాసమాన్నం బగు జనకల్మషం. దగు లవణత్యాగి యధిక సుభగుడు.
దధ్యాప్తి తండులత్యాగికి ఘటియించు. గసపరిత్యాగికి ననువు లెదుగు.
శాకపరిత్యాగి సహితదివ్యాయము, ఫలపరిత్యాగి యగు బహుసుతుండు.
మధుపరిత్యాగికి మంచికను గ్గన. నాసవత్యాగికి నబ్బు ముక్తి.
పాలు పెరుగు వదల గోలోకవాసియగు. పండినదులు బుట్టకుండు పెండి.
కనకము ద్యజింప గలితబలుండగు. బొందసంబువదల బ్రహ్మయగును.

సీ॥ అలచందలనువీడ నగును ధనాఢ్యుండు. పెసలనువీడ నొక బీదితారి.
మిరియంబులనువీడ నరపాలుడండగు. శొంఠివీడిన నొను సుకవిపరుడు.
పంచదారనువీడ బ్రహ్మభూజితుండగు. బెల్లంబువీడిన బెరుగు సిరులు.
ఆజ్యంబువీడిన నగును పనశీకుము. నూనెవీడ సుగంధపుదేహ గగను.
బూరెలనువీడ రంభన మారుడగును. బూరణపుబూరెలనువీడ బొందు సుఖము.
భూపులనువీడ జ్ఞానసంగ్రహుడగును. దధియమునువీడ సత్యవీడ కెలమిసుండు.

సీ॥ కందులంద్యజింపగ జ్ఞానవంతుండయి బలమును వీర్యంబు గలిగి వెలయు.
మృగమాంసమునువీడ విలగి నాగనమునాడ. దగు జ్ఞాని లావక త్యాగమునను.
సౌకరసంత్యాగి సత్యలోకము నొందు. దాడిమత్యాగి యగు దతవిభూతి.
రక్తవస్త్రత్యాగి రాజవల్లభుండగు. బట్టికూలత్యాగి వదయు దివము.
త్యక్తగార్హస్థ్యుడగుచు బాహ్యప్రదేశమున ధాత్రి శయనించు వాస్నెల త్రిలోకదల
మాత్యగర్భంబునందున మగల బుట్ట. డేముగలదింక నుడువ నుపేంద్ర! వినుమ. ౧౩౦

సీ॥ చణకమాపాన్నముల్ సంత్యక్తమైనచో బ్రహ్మరాహిత్యంబు సంఘటించు.
చందనత్యాగంబు సల్పంగబడినచో గాంధర్వలోకంబు గాంచితీరు.
గుండమతోడి యుటంక్వలి మానుచో పవనలోకితమనా యమాలయంబు.

చేట నొకప్పుడుం జేత నంటకయున్న నగును యావజ్జీవ మతిధనాఢ్యుఁ.
డనృతసంత్యాగమున మోక్షమబ్బు. యక్షకర్దమత్యాగి బ్రహ్మలోకంబునొందు.
రాజవల్లభుఁడగుఁ గేసరంబువీడ హరిపరుండినసమయంబునందుఁ బుత్రి!

ఆ॥ నల్లవలువ వీడఁ జెల్లునుసత. మవశ్యమును వీడవలయు హరిపరుండ.
శ్యామలాంబరంబు సంద్పష్టమగుమీఁద సూర్యదర్శనమున శుద్ధిగలుగు. ౧౩౨

క॥ పరమర్మంబును బ్రకటముపఱచుటచేఁ దక్షణంబ పాపముకలుగుఁ.
హరిశయనావసరంబునఁ బరనింద త్యజింపవలయుఁ బ్రజ యటుగానన్.

క॥ పరదూషణంబు పాపము. పరదూషణవలనఁ గలుగు భయము పధికముగన్.
బరదూషణంబు దుఃఖము. పరదూషణకన్న నున్నె పాపము పుడమిన్. ౧౩౪

క॥ కేవలదూషణమున నే కావలసినయంత పాతకము గల్గును గా
నీ వినినయట్టివానికి నావిధమైనట్టిపాప మబ్బదు తలఁపన్. ౧౩౫

తే॥ కేశసంస్కారసంత్యాగికిం దనూజ! తొలఁగుఁ దాపత్రయంబును దూరమునను.
హరి పరుండఁగ నఖరోమధరుఁడై యైనఁ బ్రత్యహము గంగనాడినఫలమువొందు.

ఆ॥ ఎల్లవర్ణజనుల కెలమిఁ జాతుర్మాస్య యమ్యుపాస్యుఁడైన హరి ప్రసాద్యుఁ.
డగును బంధముక్త మాహరినామంబు పలికి తలఁచుకొనియుఁ బ్రజ మునీంద్ర!" ౧౩౭

వ॥ అనియిట్లు వక్కాణించుటయు నారదుండు ౧౩౯

—॥ వ్రతమహిమము. ॥—

ఆ॥ "విష్ణుదేవుమ్రోల విధినిషేధంబుల నెపుడుచేయవలెనొ కృపను జెపుమ.
త్వద్వచోమృతంబు తద్దయుఁదాృవిసం దృప్తిగా దదేమొ దేవ! నాకు" ౧౩౯

వ॥ అని వాక్రుచ్చుటయు వెండియు బ్రహ్మదేవుం డిట్లనియె. ౧౪౦

ఆ॥ "కర్కసంక్రమమునఁ గమనీయజంబూఫలములచేత హరికి యమివరేణ్య!
యర్ఘ్యమీయవలయు. నల్ల జంబూద్వీపసంజ్ఞ వానఁగాదె సంఘటించె. ౧౪౧

శ్లో॥ మణ్మాసాభ్యంతరే మృత్యు ర్యత్ర క్వాపి భవే న్మను
తన్మయా వాసుదేవాయ స్వయ మాత్మా నివేదితః.

క॥ అను నీమంత్రముచెప్పుచు ఘనచాతుర్మాస్యమందు గ్రహియింపఁగనా
తనయా! విధియు నిషేధము జనార్దనునిమ్రోల జనము శ్రద్ధాయుతమై. ౧౪౩

ఆ॥ విధియనంగ వేదవిధి. నిషేధంబన నియమ. మవ్విరెండు నీరజాక్షుఁ
డే తలంపఁ. గాన నెవ్విధమునసైన సేవ్యుఁడతఁడు మానిసింహ! భక్తి. ౧౪౪

సీ॥ సాధుజనవ్రాతసంరక్షణార్థమై కృతమైన తన్మూర్తి కీర్తనమును
నసురసంహారణార్థ మవతరించెడి యాదిపూరుషుఁడగు శౌరి పూజనమును

ధర్మసంస్థాపన దక్షమైనట్టువంటి తదవతారంబుల ధ్యానములును
సాష్టాంగసహితమై యతిభక్తిసహితమై కడుశ్లాఘ్యమౌ నమస్కారములును
సర్వమును నెవండు చక్రిసంప్రీతికై చేయువాఁడు ముక్తిఁజెందఁగలఁడు.
వాస్తవస్వరూపి వర్ణాశ్రమవిధికి మూర్తి విష్ణుమూర్తి మునివరేణ్య! ౫౪౫
ఆ॥ వ్రతమువలన హరిని వశుఁజేసికొనవలె. వ్రతము శ్రద్ధఁ జేయవలెను మేన.
మేను తపముచేత మిక్కిలి శోధ్యంబు హరిపరున్నయట్టి యవసరమున" ౫౪౬
వ॥ అనియిట్లు వచించుటయుఁ గలహభోజనుండు ౫౪౭
ఆ॥ "ఎద్ది వ్రతము? మఱియు నెద్దితపంబని వ్యవహరింపఁబడును వసుధలోన?
హరిపరుండు నెద్ది యాచరించిన మహాఫలముగలుగు? నాకుఁ దెలుపుమయ్య"
వ॥ అని యనుటయు నంబుజాసనుం డిట్లనియె. ౫౪౯
ఆ॥ వ్రతమనంగ భక్తియుతమైన విష్ణువ్రతంబయగును జుమ్ము తాపసాగ్ర్య!
తపమనంగ నగును ధర్మవర్తిత్వంబు. కృచ్ఛ్రముఖరకృచ్ఛ్రకృత్యమేని. ౫౫౦
ఆ॥ వినుమ చింతనీకు మును వ్రతమాహాత్మ్య మమరమౌనిసంచయాగ్రగణ్య!
అన్నివ్రతములకును నత్యుత్తమవ్రతంబగును బ్రహ్మచర్య. మడుగనేల. ౫౫౧
సీ॥ బ్రహ్మచర్యముకన్నఁ బరమోత్తమంబైన ధర్మసాధనమొండు ధరణిఁగలదె.
బ్రహ్మచర్య ప్రభావముచేత నేకాదె యుగ్రమైనతపంబు నుర్వి మనుట.
బ్రహ్మచర్యమకదె పనులెల్ల నిర్విఘ్నముగ సమాప్తమ్ముఁజేయఁగఁ గలయది.
బహుఫలాఢ్యంబైన బ్రహ్మచర్యమకదె సత్తపంబునకెల్ల సారభూత.
మట్టిబ్రహ్మచర్య మహిము! చాతుర్మాస్య నాచరింపఁబడిన నతివిశేష.
మది మహావ్రతంబటం చనవరతంబు నెఱుఁగుమయ్య. చెప్ప నేమిగలదు.
క॥ మున్నూటఱువది దివసము లెన్నఁగ సంవత్సరమున. కీదివసములం
దన్నాగాయణు నొకదిన మున్నతి భజియించుటన్న నుత్తమ మరయుఁ౯. ౫౫౩
తే॥ ఈసుకార్యముచేసెద నేను దేవ! యని యొకటు ల్వెయుటే వ్రతమందు. రదియు
హరిపరుండినయప్పుడైన నతివిశేష. మదియె నారాయణము. ముక్తుఁడగు నొనర్ప.
సీ॥ వీతిహోత్రమునందు వేల్చుట విప్రులయందు భక్తియు ధర్మమందు శ్రద్ధ
శుభమతి హరిభక్తి సుజనసంగమమును సత్యవాదము దయాస్వాంతతయును
ఋజుభావమును సచ్చరిత్రము దాసక్తి మధురమౌ వాణి తృణాదములు
స్వాధ్యాయపాఠంబు చౌర్యంబులేమియు హింసావిదూరత హ్రీయుతతయు
మోహకోపలోభములను మమత్వంబు నవలఁద్రోసియునికి యాగమోక్త
సత్క్రియాచరణముగు జ్ఞానంబు మఱియుఁ గృష్ణార్పితమయి వెలయు నాత్మవృత్తి

ఆ॥ ఈవ్రతంబులున్నయెడల జీవన్ముక్తుఁడగు నరుండు. వాని ననుసు లంటు
వేకవారక్ష్మతమ యెపుడును ఫలియించు. హరిపదుండఁజేయు నధికఫలము. ౧౧౭

క॥ వ్రతమెదియును లేకుండనె క్షితిఁజాతుర్మాస్య మెవరిచే నీతనుగుణ
విత వారి ధర్మమని యానతియిచ్చిరి తత్త్వవిదులు నారద! వింటే. ౧౧౭

ఆ॥ సర్వవర్ణములకు సద్వ్రతచర్య మహాఫలంబు స్వల్పమయ్యు వత్స!
యింతె కెచ్చుసుఖద మదియె చాతుర్మాస్య మింతకన్నఁజెప్ప నేమికలదు. ౧౧౮

క॥ సర్వత్ర చూడఁబడును సుపర్వమునీ! వ్రతులచేతఁ బంకజనాభుం
డుర్విం జాతుర్మాస్యను సర్వవిధంబులను వారి సాకె యుతించుఁ. ౧౧౯

సీ॥ తీర్థస్వరూపుండు ద్విజరూపుఁడును నయి జగతిఁ బవిత్రింబుసల్పు నెవఁడు
ఆగమమయుఁడును నసలమయుండునై ఘనకల్మిషాటవు గాల్చు నెవఁడు
ఎవ్వనికృపచేత నెక్కఁగూర్చుండు మోక్షమహీరుహాంబునై సజ్జనంబు
ఎవనిసేవించిన భవసూర్యమూలమౌ తాపంబు గలుగదు ధరణియందు
ఆవిరాజు విష్ణు నజు షోడశోపచారములచేతఁ బూజనము విధింపు
మదెతపంబు మత్తినము హరిపరున్నపుడు మహాతపంబటందు రార్యజనులు

—॥ తపోమహిమము. ॥—

సీ॥ పంచయజ్ఞము లాచరించుటయును నొక్కభంగితపంబయాఁ బ్రత్యహంబు
గృహికి స్వస్త్రీతోడి ఋతుకాలగమనముం దపమని చెప్పంగఁదగినదగును.
అనవరతంబును నవ్రతంబులాషమియును నొక్కతపమయా నుర్వియందు
సతత మహింసాదిసద్గుణంబుల నెల్లఁ బాలించుటయును దపంబెమురయు.
ప్రత్యహంబుఁజేయు పంచాయతనపూజయును దపంబె కాని మునివరేణ్య!
అవి మహాతపంబులగును జాతుర్మాస్య నాచరింప ఫలము నగ్గలంబు" ౧౨౧

వ॥ అని యిట్లుపలుకుటయు నసురముని ౧౨౨

కం॥ "పంచాయతనంబనుచు విరించీ! దేనికది సంజ్ఞ? కృప యధికముగా
మంచి దెటువ్యనో? యది పూజించుట యెటో? విస్తరించిచెపుమీ నాకుఁ"

వ॥ అనవ్వుడు బ్రహ్మయిట్లనియె. ౧౨౪

కం॥ "పాత్రకర్మధ్యానంబుల నోతనయా! రవిని రాత్రి యుడుపతి మధ్య
స్థాతిలఁజేసి సవ్యము లైతవరెడి పూలతోడ నర్చింపవలెఁ. ౧౨౫

ఆ॥ వహ్నికోణమందు దైవ్యమాతురుని నిల్పి రక్తచందనసుమరాజిచేతఁ
బూజసేయవలయుఁ బుత్రి! చాతుర్మాస్యమున విశేషముగను బూజ్యుఁడతఁడు.

ఆ॥ అసురదర్పహారి యగు భగవానుండు నైఋతీయదళమునం బ్రతిష్ఠి
తుండయి నేస్తు పగఱం ద్రుంచెడి సర్వదా. యట్లు గాన విష్ణు నచట నునిచి. ౫౬౭

ఆ॥ గంధపుష్పములను గమ్మని వంటకంబులను జేయవలయుఁ బూజనంబు.
వాయుకోణమందు వరుస నంబికనుంచి కొలువవలయుఁ గులము నిలుచుపొంటె.

ఆ॥ వేనిమహిమ బ్రహ్మవిష్ణ్వాదులును లిఖింపఁగఁజాల రట్టిభవుని శ్వేత
పుష్పములను సతముఁ బూజించునది యపమృత్యుముఖర దోషబృంద మెడల.

క॥ ఏతత్పంచాయతనము భూతలమున నేస్తులెల్లఁ బూజింతురు కా.
ఈతప మెపుడుం గార్యము. చాతుర్మాస్యుఁ గృతమైనఁ జాలఫలంబౌ. ౫౭౦

ఆ॥ అన్ని పర్వవేళలందును గృతమైన దానధర్మములును దపమయగును.
అది యనంతఫలదమగును. జాతుర్మాస్యసమయమందు శ్రీద్ధ సల్పఁబడిన. ౫౭౧

ఆ॥ బాహ్య మాంతరమనఁ బరగును శౌచంబు ద్విప్రకారమగుచు విప్రముఖ్య !
జలకృతంబు బాహ్యశౌచంబు. శ్రద్ధనై నాచరించుశౌచ మాంతరంబు. ౫౭౨

ఆ॥ ఇంద్రియముల నిగ్రహించుట యొకతపం. బింద్రియముల లౌల్యమెల్ల నణఁప.
నది మహాతపంబటంద్రు. చాతుర్మాస్య నింద్రియాళ్వనియమి యెనయుసుఖము.

ఆ॥ ఉత్పథమునఁజనెడి యుర్వింద్రియంబులే నరకమునను ద్రోయు నరుని. గాన
మమతయనెడి దుష్టమతియైన మొసలిని నిగ్రహించుటొప్పు నిరత మనఘ ! ౫౭౪

ఆ॥ అదియు నొక్కతపమె యగును. జాతుర్మాస్యమందదైన నసుమహాతపంబు.
కామమును జయింపఁగలవా ర్మహాత్ములు. అఖిలజగము గెలిచినట్టి వారు. ౫౭౫

క॥ కామంబును సంకల్పము నేమనుజుఁడు గెల్చు వానిదే జ్ఞానమనం
గా. మూలమదియె తపమున కోముని యది హరిపరుండ నురుతపమగుఁజూ. ౫౭౬

తే॥ లోభ మెపుడును దార్యంబు. లోభమంటుఁ గిల్బిషంబుండు. నద్దానిఁ గెల్వ తపము.
హరిపరుండిన సమయమం దట్టిగెలుపు మహితతపమనఁబడుఁ బెక్కుమాటలేల. ౫౭౭

తే॥ మోహ మవివేకమును సదా మొనసి విడుపఁదగును నారద ! వానిచేఁ ద్యక్తుఁడైన
వాఁడె యగు జ్ఞాని. యవ్వాని వదలకున్న నెన్నియున్నను నజ్ఞానియే నరుఁడు.

ఆ॥ మదము దేహమందు మను వైరి జనులకు. దాని నిగ్రహింపనౌను సతము.
హరిపరుండుసమయమం దవశ్యంభావ్య మిమ్మదంబు నిగ్రహించు టన్న. ౫౭౯

క॥ మానము భయదంబగుచును దానుండును సకలభూతతతియందును. న
ద్దానిని క్షమచే గెల్వఁగనౌ. నది హరిశయనవేళ నధికఫలంబౌ. ౫౮౦

ఆ॥ అధికపాపకారియైనట్టి మాత్సర్యమును జయింపవలయు మొనసి ప్రాజ్ఞుఁ.
డట్లు హరిపరుండునపుడు జయించువాఁ డిగజగముల సురల నోగిజయించు. ౫౮౧

కం॥ మునులు జితేంద్రియులయ్యును దనఘ ! యహంకారమునకుఁ దావలమగుచుౕ
ఘనధర్మమార్గమునువిడి యనయం బున్మార్గగాములగుదురు చూవే. ౫౪౩
ఆ॥ కాన నెప్పుడు విడువనౌను నహంకృతి. యందువలన ఫలము ననుభవించు.
ఆట్లు హరిపరుండునప్పుడు విడుచుచో నధికఫలముగలుగు నామివరేణ్య !
కం॥ మనమున నేతత్త్యాగం బనునది తపమునకు మూలమగు నారద ! వీ
నిని వదలి శుద్ధమతియై మనుమనుజుఁడు బ్రహ్మమయుఁడు మహిఁ బరికింపౕ.
ఆ॥ మొదలు కాయశుద్ధిపొందుటఁ బ్రాజాపత్య మాచరింపవలయు నవనిజనము.
హరిపరుండుసమయమందే యొనర్చుచో నది మహాతపంబటండ్రు బుధులు.
కం॥ హరిశయనవేళ నేకాంతరమైన యుపోషణము సతంబును జేయౕ
నరుఁడు యమాలయమునకిఁక నరుగఁడు నారదమునీంద్ర ! యఘవిరహితుఁడై.
ఆ॥ హరిపరుండునెడల నహరహమును నరుం డేకభక్తమును సహించెనేని
ద్వాదశాహఫలము తప్పక కలిగెడి దినదినంబు నతనికిని మునీంద్ర ! ౬౪౭
సీ॥ ఎవఁడు చాతుర్మాస్య నవుకు శాకాహారి క్రతుసహస్రఫలంబు గలుగు వాని.
కెవఁడు చాతుర్మాస్యఁ దవిలి చాంద్రాయణ మొనరించుఁ దత్పుణ్య మూర్జితంబు.
ఎవఁడు చాతుర్మాస్య నెంతయుఁ బారాక మాచరించును వాని యఘములడఁగు
ఎవఁడు చాతుర్మాస్యఁ గృచ్ఛ్రసంసేవియౌ వైకుంఠముననుండు వాఁడు ఘనత.
ఏపుమాంసుఁడో మునీశ ! చాతుర్మాస్యఁ దప్తకృచ్ఛ్రపరతఁ దావసించు
వాఁ డిహమునఁ బుత్రవంతుఁడై విష్ణుసాయుజ్యమొందుఁ గీర్తి యుర్వి వెలయ.
సీ॥ దుగ్ధపానమునఁ జాతుర్మాస్య గడపినఁ బాపసహస్రముల్ రూపుమాయు.
మితమైనయన్నంబు మెసవఁ జాతుర్మాస్యఁ గొలలం దొలంగి వైకుంఠ మొందు.
ఏకాన్నభోజన మెలమి జాతుర్మాస్యఁ జేసినఁ దెగుళులు చెందు లయము.
అక్షారలవణాశి యైనఁ జాతుర్మాస్య బ్రహ్మహత్యాదిపాపములు వాయు.
ఉదకములను ద్రావి యుండ్నఁ జాతుర్మాస్య నహరహంబుగూడ నశ్వమేధ
యాగమాచరింప నబ్బెడిఫలమబ్బు సంశయంబులేక సంయమీంద్ర ! ౬౪౯
తే॥ కందమూలాశనుండైన ఘనుఁడు తన్నుఁ దనదు పూర్వుల ఘోరపాతకమునుండి
యుద్ధరించుటయేకాక యొందుఁ బోయి విష్ణుసాలోక్యమునుదాను విద్వదగ్ర్య!
కం॥ చాతుర్మాస్యను విష్ణుప్రీతికిఁగా నెవఁడు శీతవృష్టి సహించుౕ
పీతాంబరుఁడగు శ్రీహరి యాతని కగు వశుఁడు నారదా ! వింటివొకో.
ఆ॥ మాసమంతయు నుపవాసంబులుండిన నది మహాపరాక మనఁగఁబడును.
హరిపరుండియున్న యానాల్గునెలలలో నొకటనేని దాని నొనరుపనగు.

కం॥ ఎవ్వఁడిది భక్తి నొనర్చునో యతఁడు విష్ణువు వాఁడు. తపములన్నిటిలోనన్
భువినిది మహితతపంబగు. సవనంబులకన్నఁబెద్ద చాతుర్మాస్యన్. ౫౯౩
ఆ॥ దుర్లభంబు మఱియు దుష్కరంబగు నీమహాతపంబుఁ జేయు సకలమానవుల
కు ప్రతిదినంబునందుఁ బదివేలయజ్ఞము ల్సలిపినంతఫలము గలుగఁగలదు.
సీ॥ ఈమహోపారాకమే మహాపుణ్యంబు. నీమహోపారాకమే సుఖంబు.
ఈమహోపారాకమే కడు శ్రేయంబు. నిదిసేయువానిమే నెనయు శౌరి.
జ్ఞానంబు వానికిఁ గలుగుఁ బాతకయుక్తుఁడయ్యు జీవన్ముక్తుఁడగు నతండు
మాసోపవాసియా మట్టుకేగర్జించు నఘములు. నరకంబు లంతనలుకె.
మాయలంతనలుకె. మఱియుఁ జాతుర్మాస్య నుపవసించియున్న యుర్వ్యమరుని.
నతిథిఁ జేయువాని హత్యాసహస్రసంజనితపాపములును క్షయముగాంచు. ౫౯౪
ఆ॥ ఎవ్వఁ డీపురాణ మితరులకును సుబోధముగ వినుచుఁ జదువుఁ దనయుఁడా మ.
వాఁడుగూడ గురునివంటివాఁడై ఫలం బనుభవించు సంశయంబులేక. ౫౯౬
కం॥ పరమపవిత్రంబగు నీపురాణమును మానసమునఁ బురుషోత్తము సు
స్థిరముగనుంచి పఠించిన సురలకు దుష్ప్రాప్యమైన సుధ లభియించున్." ౫౯౭

—♦ తపోధికారము. ♦—

వ॥ అని యిట్లు చెప్పుటయు నారదుఁడు. ౫౯౯
తే॥ "షోడశోపచారంబుల చొప్పదెట్లు హరిపరుండంగ నిత్యంబు నాచరింప
నుచితమైనట్టి యాషోడశోపచారములును నెయ్యవో వివరించి తెలుపుమయ్య."
వ॥ అని యడుగుటయుఁ బద్మగర్భాని మఱియు నిట్లనియె. ౬౦౦
కం॥ " శ్రుతిశాస్త్రవిధానముచే నతిస్పష్టముగ విష్ణుభక్తి యాచరణీయం
బు తనూజా! ఇదియంతయు శ్రుతిమూలం. మనాది హరియు శ్రుతి పఠికింపన్.
తే॥ బ్రాహ్మణాధారములు శ్రుతుల్. బ్రాహ్మణుండు వహ్నియారాధనముచేయువాఁడు.
[వాఁడు
యజ్ఞమున దేవునర్చించు చాశ్రిత్యాశమందుఁ బ్రాహ్మణాహుతి జితేంద్రియా!
కం॥ హరిపూజారతమగుప్రజ నిరతము ధరియింపఁజేయు నిఖిలజగంబున్. [మునీంద్ర!
స్మరణము సేయఁగఁబడిహరి హరియించు నశేషమైన దురాఖిలంబుల్.
కం॥ జలరూపంబును దాలుచు జలజాయతలోచనుండు చాతుర్మాస్యన్.
దలఁచుకొనఁబడినయెడలను విలయించు విశేషముగను వెతలు మహాత్మా!
తే॥ ఉదకమునుండి యన్నంబు లుద్భవించె. హారశరీరాంశ సంభూతమైనయన్న.
ముగును బ్రహ్మము. దానిని హరినిభిరిచి యిహ జరామరణాదు లేన్నడైన నిరాఁడు.

సీ॥ ఆకాశమునసుండి యాది ఋగ్వేద మొక్కటియె యేర్పడెఁగాని క్రమముగాను.
జగతి యజుస్సామసంజ్ఞలుగలది సహస్రశీర్షమును నారాయణమయ.
మయి షోడశార్చల నలరారుచును మహాసూక్తంబటంచుఁ దాఁ బ్రోక్తమయ్యె.
తత్పాఠమాత్ర నింతటి బ్రహ్మహత్యయు నడఁగును. బుధుఁడైన యవనిసురుఁడు
స్వీయదేహమునను స్మృత్యుక్తమున న్యసించునది మొదటఁ. బిదప శుద్ధమయిన
సురుచిరప్రతిమల మఱియు సాలగ్రామములను నొగి న్యసింపవలయు లలిని. ౬౦౬
సీ॥ వైకుంఠపురమున వర్తించునట్టియడు కౌస్తుభమణిచేఁ బ్రకాశమానుఁ
డర్యమకోటితుల్యప్రభాసహితుండు పంచశాఖస్థిత భవ్యదండుఁ
డఖిలపాపసమూహహారణుండు శిఖయును సూత్రంబు గలిగిన సుందరుండు
పచ్చనిరంగు హొంబట్టు పుట్టముగట్టి పెంపెసలారెడిభిక్షురాట్టు
నైన విష్ణురూప మావాహనముచేసి పూజసేయవలయుఁ బూర్ణభక్తి.
ఆవిధంపుఁబూజ యల్లచాతుర్మాస్యమున విశేషఫలదమని వచింతు. ౬౦౭

—♦ షోడశోపచారపూజ ♦—

ఆ॥ ధ్యానసంస్థుఁడైన తద్విష్ణుభగవాను బ్రణవముఖరమ లను బరఁగునట్టి
ఆదిఋక్కుచేత నావాహనముచేయవలయుఁ బ్రథమమందుఁ గలహాశీల! ౬౦౮
తే॥ పార్షదులతోడ సహితుఁడై పరగుచున్న హరినిగుఱియించి సౌవర్ణ మాసనము ద్వి
తీయ ఋక్కునఁ గల్పించి యీయవలయు. భూరిభక్తిని నది పరిపూర్ణమగును. ౬౦౯
తే॥ పాద్యము తృతీయఋక్కున హృద్యముగను సేవవలయును గంగను సంస్మరించి.
నాలుగవఋక్కుచే నర్ఘ్య మొలి విడుచునది సరిత్తులతోడ సప్తాంబుధులను. ౬౧౦
తే॥ మఱి జగన్నాథునకు నాచమనము చేయనగును శుద్ధోదకమున. మూఁడాచమనము
లాచరించిన బ్రాహ్మణుఁ డగును శుద్ధుఁ. డాచమనవారి ప్రకృతిస్థముగుట లెస్స.
సీ॥ ఫేనబుద్బుదముల హీనమౌ నుదకంబు హృత్ప్రాప్యంబుగా శుద్ధినొందు ద్విజుఁడు.
కంఠగతంబుగా క్షత్రియునకుఁ దాలుగతముగా విశునకుఁ గలుగుశుద్ధి.
స్త్రీయును శూద్రుండుఁ జేత జలంబుల స్పృశియించియే శుద్ధిఁజెందఁగలరు.
భక్తియుక్తంబుగం బంచమఋక్కుచే నాచరితవ్య మయ్యాచమనము.
భక్తిచేతనె గ్రాహ్యుండు పద్మనాభుఁ-డాత్మనిచ్చును భక్తిచే నతఁడు సరిగ.
ఆచమనమైనతరువాత నాఱవదగు ఋక్కుచే స్నాన మొగిని జేయింపవలయు.
సీ॥ నిఖిలౌషధీరసాన్వితము భస్మమృత్సంస్థితమును మఱి సువాసితము నైన
జలమున ఘనసుచే సముపాహృతంబైన తీర్థోదకమునను దేవునకును

స్నానంబుఁ జేయింపవలెను గరము శ్రద్ధ-నశ్రద్ధ దత్తమైనట్టి రత్న
రాశియైనను ఫలహీనమౌ. శ్రద్ధచే నర్పిత జలమే యనంతఫలద.
మట్టిశ్రద్ధతోడ నట్లు చాతుర్మాస్య నర్పితస్వచ్ఛమైన నగుఁ బవిత్రుఁ.
డంత వస్త్రదాన మాచరితవ్య మేడవదియైన బుక్కు—న విభువునకు. ౬౧౩

క॥ ఆచ్ఛాదింపఁగఁబడు జగ మాచ్ఛాదింపంగఁబడిన హరివస్త్రముచే.
ఆచ్ఛాదనదానం బోసచ్ఛీల! మహాఫలంబు చాతుర్మాస్యన్. ౬౧౪

ఆ॥ విష్ణురూపియైన భిక్షునకుం బునరాచమనము నొసఁగవలెను మునీంద్ర!
అంత యజ్ఞసూత్ర మష్టమబుక్కు—చే నీయవలయు. దానిచాయ వినుము. ౬౧౫

సీ॥ దానిసంస్పర్శంబు భానుకోటిస్పర్శమున కనురూపమై తనరు ఘనత.
అనవరతంబును నత్యధికముగ విరాజమానంబది తేజుతోడ.
అగ్రహావ్యారితుండగు విప్రునం దది సౌదామినీకోటిసమతఁ బరఁగు
బ్రహ్మవిష్ణుమహేశ్వరస్వరూపంబును వేదమయంబునై వెలయునద్ది.
సవితృచంద్రవహ్ని సంగమమున బుణత్రయము చేత సంయుతంబునద్ది.
తత్ప్రభావమునను దా ద్విజన్ముండు గాఁ జెప్పంగఁబడెనుఁ బృథివి జనుఁడు.

సీ॥ జన్మ బుచే శూద్రశబ్దవాచ్యుండును సంస్కారమున ద్విజశబ్దవాచ్యుఁ
డతఁడు. శాపానుగ్రహసమర్థుఁ డట్లు కోపంబు ప్రపన్నతి బ్రాహ్మణుని వె.
త్రైలోక్యమునయందుఁ బ్రవరుండునాఁగను బ్రాహ్మణరూపుండె పలుకఁబడెను.
బ్రాహ్మణసముఁడైన బాంధవుఁ డెఁకలేఁడు. కలుగదు తత్తుల్య గతియు వేని.
సచర మచర మైన జగతీత్రయంబునం దొకఁడు బ్రాహ్మణునకు నుద్దిగాఁడు.
హరిపరుండు నెడల యజ్ఞోపవీతి బ్రాహ్మణుఁడు చేయు నఖిల మాత్మమయము.

ఆ॥ అఖిలజగముగురుఁడు హరి యతుఁ డగ్రమతి ప్రియుఁడగుట దాన లేపనంబు
నవమబుక్కు—చేత నవనరూపున నాచరింపవలయుఁ జూ నిలింపమౌని! ౬౧౮

క॥ ఈ నిఖిలంబగులోకం బా నారాయణునిచేత నావ్యాప్యయితే. మా
శ్రీనాయకు నతీర్త్రి నెకా నారద! వాసితంబు కడు జగమెల్లన్. ౬౧౯

సుగంధి॥ తేజమునను సూర్యుఁడగుచు దేవభావ మొంది వి
భ్రాజమానమైన నట్టి బ్రహ్మముఖరపదములన్
రాజిలంగఁగలదు చందనంబు హరి కొసంగుచో
త్మ్మజనం బిఁకేమి నీకు సంయమీ! వచింపదున్. ౬౨౦

క॥ చందనలేపముచేఁ గడుసుందరుఁడగు నందసూనుఁ జూచిన భాస్వ
న్నందను మందిర మొందరు. సందియమే యందులకికఁ జాతుర్మాస్యన్. ౬౨౧

ఆ॥ దశమబునక్కచేతఁ దగఁ బుష్పపూజయు భక్తిపూజ చేయవలయు నట్లు.
పుష్పగర్భమందె పూజ్యులగు లక్ష్మి రహి వసించుఁ దా నిరంతరంబు. ౬౨౨
తే॥ సర్వమయుఁడయ్యు విష్ణు వేచాయ నోపముల స్పృశింపంగఁబడఁడొ యాలలిని లక్ష్మి
యును సతీత్వంబు లోపింపకుండ నందు సర్వమయుయయ్యు నారదసంయమీంద్ర!
ఆ॥ ఎల్లపత్రితివులందు నిలఁగల మనుజాది సర్వభూతములను సంతతంబుఁ
బూలతోడిపూజ పొసరింపఁదగినది దేవతల పితౄళ్ళ తృప్తిహెంటె. ౬౨౪
ఆ॥ ఆద్భితుఁతుతోడి హరి యొక్కఁ డెవనిచేఁ బూజసేయఁబడునొ పూలచేత
బ్రహ్మ మొదలు స్తంబపర్యంతమగు జగం బతనిచేత నగును నర్చితంబు. ౬౨౫
ఆ॥ అట్లుగాన విష్ణు నవదాతసుమములఁ బూజసేయవలయుఁ బూర్ణభక్తి
ననయ. మధికఫలదమగును జాతుర్మాస్యయందె యట్టిపూజ యాచరింప. ౬౨౬
ఆ॥ భక్తిసహితమైన పత్రిసవార్చనంబున నభిమతార్థసిద్ధి యగును సతము.
పత్రిసకశోభి హరికిఁ బ్రణతుఁడొ నొరుఁడును తుయవిహీనమైనజగము వొందు.
క॥ ఈపని చాతుర్మాస్యను నేపత్రిజ చేసినను గలుగు నెక్కువఫల మో
శాపాయుధ! యేకాదశి ధూపము యతిరూప్యఁడగు విధువునకు నిడనొ. ౬౨౭
శ్లో॥ వనస్పతిరసో దివ్యో గంధాఢ్యో గంధ ఉత్తమః
ఆఘ్రేయ స్సర్వదేవానాం ధూపోయం ప్రతిగృహ్యతాం. ౬౨౮
శా॥ ఈమంత్రింబును జెప్పి యాగుమజమై యేపారు ధూపంబు త
ద్భూమీభర్తకు నిత్య మిచ్చునది. చాతుర్మాస్య నింకఁ ఫలం
బౌ. మాంసీజటలఁ సితామధువులఁ వ్యాప్తంబు బాహ్లీకముఁ
సోమంబుం గల దైన ధూపమిడినఁ నూనూ! బలిధ్వంసికిఁ. ౬౩౦
ఆ॥ క్రితుభుజులు తనూజ! ఘ్రాణంబువలనను సంతసించుచుండ్రి సంతతంబు
ఘ్రాణహారము ధూపకర్మంబు. గావున నర్పణీయమద్ది హరికి భక్తి. ౬౩౧

—♦ దీ ప మ హి మ. ♦—

క॥ ద్వాదశబునక్కవ దీపం బొ దేయము ముక్తికాములగువారల కో
భూదేవా! తేజోవిభవొ దీపము ముఖ్యమగును నఖిలక్రియలఁ. ౬౩౨
శ్లో॥ దీప స్తమాఘనాశాయ దీపః కాంతిం ప్రయచ్ఛతి
తస్మా ద్దీపప్రదానేన ప్రీయతాం మే జనార్దనః. ౬౩౩
ఆ॥ వేదబునక్కతోడ విహితమైన పురాణమంత్రమిది కుమార! మహితదీప
దానమునఁ బ్రియుక్తమై నశింపఁగఁజేయుఁ గల్మషములు. సేమిగలదు చెప్ప.

శా॥ చాతుర్మాస్యమునందుఁ జక్రియెదుట౯ జాజ్వల్యమానంబుగా
జ్యోతి౯ నిల్పినవాని పాతకపురాసుల్ దహ్యమానంబులౌ.
శ్రీతుం గృష్ణునియాలయంబునను దివ్వెం బెట్టుపర్యంతమే
ఖ్యాతుండయ్యెడుఁ బాపి. పాపములు నిర్భీతాత్మ గర్జించెడి౯. ౬౩౫

శా॥ దీపంబు౯ దరిసించుమాత్రమున సిద్ధించు౯ సమస్తంబు. శ్రీ
గోపాలాలయమందు దీపమును నేకోర్కిం బ్రతిష్ఠించునో
ప్రాపింపంగలఁ డడ్డులేక యది పుత్రా! చక్రి నిద్రించుచో
దీపారాధనచేయునట్టిఁ డెనయుం దృప్తి౯ ఫలం బెంతయు౯. ౬౩౬

క॥ పంచాయతనస్థలముల నంచిత తత్పంచ దేవతాయతనములం
దుంచునది దివ్వె త్రిజగత్సంచారా! తప్పకుండఁ జాతుర్మాస్య౯. [నిచ్చుముక్తి

తే॥ అర్చితుఁడు ధ్యాతుఁడును స్తుతుఁడగుచు నొకయుపేంద్రుఁ డానందమొందుచో
ముక్తికోఁ కిచ్చునది విష్ణుమూర్తి యెపుడు స్వగృహమందునఁగల శుభవస్తువెల్ల.

క॥ శ్రీపతిదీపం బస్మద్దీపంబునకన్న మిన్న. శ్రీపతియే చూ
నాపాలిటి నైశ్వర్యం. బో పుత్రా! కోరకుండ నొసరిన దదియు౯." ౬౩౯

వ॥ అనియిట్లు వక్కాణించుటయు నారదమునీంద్రుండు ౬౪౦

ఆ॥ "మాధవాలయమున మంత్రపూర్వకముగా దినదినమునఁ బెట్టు దివ్వెకంటె
నధికఫలద మెట్టులగును జాతుర్మాస్యమందుఁ బెట్టుదివ్వె యబ్జయోని!" ౬౪౧

వ॥ అనవుడు సురజ్యేష్ఠుండు ౬౪౨

సీ॥ "పులుఁగుతత్తడి రౌతె యధిదైవంబు సంతతంబును నాకు సంయమీంద్ర!
చుట్టమై కదుపుజోదెమా పూజనీయుండు నిరతంబు నాకు మునిప్రకాండ!
నునుగాడ్పుదిండి పానుపుఁ బండె నెపుడేటి ధ్యానింతు సతమేను దాపసేశ!
పసిడిపుట్టముదాల్చి పఱఁగు వైకుంఠుండు నాకంటె నుత్కృష్టుఁ డోకుమార!
అట్టిహరి కభీష్టమగు దీప మనయంబుఁ బాపహారకంబు భక్తవర్య!
అది విశేషముగను నల్ల చాతుర్మాస్యఁ గామసిద్ధికరము ధీవరాగ్ర్య! ౬౪౩

క॥ వెన్నుఁడు దీపమునం బలె జన్మముల సహస్రమునను సంతుష్టుండై
తన్ను భజించినజనులకుఁ దిన్నగ వరమీఁడు తనయ! తెలియుదొ లేదో.

ఆ॥ అల్పమైనయట్టి వ్యయమున దీపంబు నిల్పవచ్చు. ఫల మనల్పవృద్ధి.
హరిపదుండఁ బెట్టు నాదీపపుంబుణ్య మింత యనిగణింప నేరితరము? ౬౪౫

తే॥ కాన సర్వాత్మభావనఁ గరము శ్రద్ధ హరికిఁ బ్రతిరూపమైనట్టి యతికి దీప
దాన మొనరింపఁ బంకహాతని స్పృశింప. దట్లు లుద్యోతితంబగు నఖిలజగము.

ఆ॥ అట్లు దీపదాన మగుడుఁ దగ్రియోదశబుక్కుచేత హరికి వ్రృష్టమగుచు
వెలయునన్నమును నివేదింపవలయుఁజా భక్తియుక్తులగుచుఁ బ్రజలు తనయ!

ఆ॥ అమృతముం ద్యజించి యా యన్నముం గోరు నమరులును గృహస్థు నంగణంబు
గాచి యుందురెప్డుఁ గానఁ జాతుర్మాస్య నన్న మొసఁగవలయు హరికి ద్విజుఁడు.

సీ॥ కమనీయాతిమములౌ తమాలంపుటాకులం బోలుపారుచుండెడి పోకపండ్లు
స్వాదువులైనట్టి జంబూఫలంబులం దద్దయు మధురమౌ దాక్షపండ్లు
తృప్తికరంబులౌ తియ్యమామిడిపండ్లఁ జాల స్థూలములైన జామపండ్లు
కోరిదముల్గానట్టి దాడిమఫలములం దత్కాలసముద్భూత పరములను
జక్రిపాణిఁ గరము సంతుష్టునొనరింప నర్ఘ్యమీయవలయు నధికభక్తి.
అంత నాచమనము నార్తిక్యమును నిచ్చుఁ దియ్యఘుంబులెల్లఁ బ్రిసలుపొంటె.

తే॥ శంఖతీర్థంబు గొంచుఁ దత్సలిలమందు ఫలములుంచి మధుద్వేషి ప్రీతికృతియగు
యతివరున కర్ఘ్యమిచ్చిన నబ్ధిసప్తకాంబుదానఫలావాప్తి యగును బ్రజకు. ౬౫౦

క॥ పదునాలవ బుక్కున యతిపదముల కేరఁగంగవలయుఁ. బదపడి భక్తిన్
పదునైదవదగుబుక్కునఁ బ్రిదక్షిణము సేయనగును బాలుఁతోడన్. ౬౫౧

తే॥ నాలుగుపర్యాయములు జగన్నాథరూపుఁడైన యతికిఁ బ్రదక్షిణమాచరింప
నద్ది జగతీత్రయంబున కగుఁ బ్రదక్షిణం. బటుల సర్వతీర్థాటనంబు నగును. ౬౫౨

— సాయుజ్యచింతనభక్తి. —

ఆ॥ యోగవేత్తయగుచు నొగిఁ బదునారవ బుక్కుచేత దేవబుధవరేణ్య!
స్వాంతమందు దేవసాయుజ్యచింతన సేయవలయు భక్తి క్షితిసురుండు. ౬౫౩

క॥ తనకును మధుసూదనునకు ననయము భావింపఁగూడ దాత్మను మూర్తిన్.
మను యోగవిదుఁడు దృశ్యంబున మూర్తామూర్తరూపుఁడగుటఁ దనూజా! ౬౫౪

ఆ॥ అతఁడు దృష్టుఁడైన యావల సదసత్స్వరూపమునను బ్రభవమై పొలిచెడి
క్రియ నివృత్తమగుఁ దనయ! తేజములలోన నాత్మ రవిగ నెంచునది సతంబు.

ఆ॥ ఏనె హరినటంచు నెద నెప్పుడును విచారించునట్టి ద్విజవరేణ్యుఁడు సుత!
హరిశరీర మొంది యగును జీవన్ముక్తుఁ. డింతకన్నఁ జెప్ప నేమిగలదు. ౬౫౬

క॥ చాతుర్మాస్యను యోగసమేతుఁడు కావలయు ద్విజుఁడు మిక్కిలి. శ్రీయో
షాతయగు విష్ణునం దిది యాతతమగు భక్తియోగ మాత్మజ! వినుమా. ౬౫౭

ఆ॥ అట్టిభక్తియోగ మాహాత్ములకె కాక క్షత్రియవైశ్యులకును సముచితంబు.
స్త్రీలుఁ శూద్రజులును ద్విజగతీసంచార! దాని నాచరింపఁ దగరు తగరు." ౬౫౮

వ॥ అని చెప్పుటయు నారదుండిట్లనియె. ౬౫౯

క॥ "స్త్రీశూద్రుల కేదిధర్మము? శ్రీశుని సేవింపకుండ నెటు లవ్వారల్
పాశిస్త్వమును వహింతురు? శ్రీశతధృతి! ముక్తియెట్టు లొగిఁ జెప్పుమయ్యా."

—♦ సచ్ఛూద్రులు. ♦—

వ॥ అనవుడు బ్రహ్మదేవుండు ౬౬౧

క॥ "సచ్ఛూద్రులుసహిత మతిస్వచ్ఛములగు వేదములను జదువందగ దో
సచ్ఛీల! నరకమునఁబడుఁ దచ్ఛ్రవణంబునన. యేల తదుపరివార్తల్. ౬౬౨

పృథ్వి॥ పురాణపఠనంబునన్ మునివరేణ్య! తచ్ఛూద్రు లా
చరింపఁదగదయ్య సంశ్రవణమున్ వినా యెంతయున్.
ధరామరముఖంబునం దవిలి యర్థ మా గ్రాహ్య. మె
త్తితిన్ స్మృతుల విన్కియుం దగ. దిఁకేమి వాక్రువ్వనా" ౬౬౩

వ॥ అని వక్కాణించుటయుఁ గలహాశనుండు వెండియు నిట్లనియె. ౬౬౪

తే॥ "ఎవరు సచ్ఛూద్రులను ఖ్యాతి నెనసినారొ వారి వివరించి చెప్పంగవలయు దేవ!
ఎవరు సచ్ఛబ్దమున వాచ్యు? లెవరు శూద్రు?లిలను సచ్ఛూద్రనామ మదెట్లువచ్చె?"

వ॥ అని ప్రశ్నించుటయుఁ బంకజాసనుండు ౬౬౫

తే॥ "తుల్యకులరూపయును దశదోషరహిత యయినకన్యక వేదోక్తమైనవిధిని
పరిణయంబైన శూద్రుండు ధరణిలోన నగును సచ్ఛబ్దపూర్వుఁ డోయనుఁగుఁదనయా!

సీ॥ అంగంబులం దెందు హైన్యంబులేక పావిత్ర్యంబువహియింపఁ జాలుదాని
కుష్ఠంబు మొదలైన గొప్పజాడ్యములచే నిందితగాకుండ నెగడుదాని
పలుకుపల్కినఁ దేనె లొలుకంగ మాటాడు చెంతయు లలితయై యొసఁగుదాని
దశదూషణములకు స్థానంబుగాకుండఁ జులుకుదనంబునం బరఁగుదాని
ఆగమోక్తవిధిం బెండ్లియాడినట్టి వాఁడు సచ్ఛూద్రుఁ. డతఁడు దేవముఖులకు వి
భాగకర్తగును. దదూఢ ప్రథమ మెల్లపుణ్యకృతులం బ్రకీర్తిత పుత్ర! వినుము.

వ॥ దానితోడం గూడి చేయు ధర్మంబు సంపూర్ణఫలప్రదంబు. ౬౬౬

సీ॥ మత్రి నమస్కారాంతమంత్రపూర్వకముగఁ బంచయజ్ఞము లాచరించుకొనుచు
ఎలమి నిష్టాపూర్తములను శ్రాద్ధాదికంబులను శుద్ధుండయి సలుపుకొనుచు
భృత్యులు మొదలైన బీదజనంబుల సంరక్షణమునందు సక్తులగుచు
ఆమ్నాయవిధిఁ బెండ్లియాడిన స్త్రీతోడి రతమాత్రమునఁ దృప్తమతులగుచును
కృష్ణు పావననామ సంకీర్తనమ్ము నేమఱక చేయు శూద్రులయెడల దేవ
తలును సంతుష్టులగుదురు తనుభవా! విశేష మతు హరి పవళింప శేషశయ్య.

తే॥ ఆడుదియుఁ జేయనగుఁ బంచయజ్ఞముల నమంత్రకంబుగ నారదమానిచంద్ర!
పితరులకు దేవతలకును బ్రీతియగును బంచయజ్ఞంబులంబోలెఁ బతిసపర్య.

క॥ పతిరత దేహంబున దేవతలెల్లరు నుందురిగాన భార్యాభర్తల్
యుతులయిరె ధర్మకృతులను సతముం గావింపవలయు సంయమిముఖ్యా!
తే॥ ఉభయులుం గొల్చి యర్థింప నొసఁగినట్టు లొకరికొసఁగరు వేలుపు లోకుమార!
కాన నెల్లప్పుడుం బుణ్యకార్యములను సహితులైయుండవలయును సతియుఁబతియు.
క॥ చాతుర్మాస్యంబున సంప్రీతి సతీపతులు గూడి విష్ణుని భక్త్య
న్వితంబుగ సేవించుట యోతనయా! భవ్య. మేల యుక్తులు పెక్కుల్. ౬౨౪
తే॥ భర్తకున్న దర్ధభాగంబె తనమేన. నపర మూర్ధమైన యాత్మకులజ.
దర్ధకార్యమునకు నధికార మాపెది యగుట సర్ధధర్మ మదె ధరించు. ౬౨౫
తే॥ ఎవతె మృతుఁడైన పతితోడ నెలమి ననుగమించు నాపె పతివ్రతయంచుఁదెలియు
ముద్ధరించును గులమంతయును గుమార! యాపె యాత్మీయమైన మహాత్త్వమునను.
ఆ॥ అన్యజాతివాఁడె యగుఁగాక తనుఁ బెండ్లియాడినట్టివాని ననుగమించి
అగ్నిఁజొచ్చునట్టి యాసాధ్వి కులమెల్ల నుద్ధరించుఁజుమ్ము యోగిచంద్ర! ౬౨౬
ఆ॥ పుణ్యపురుషు లుదకమునసుండి పాచిని దీరమునకు బలిమిఁ దీసినట్టు
లనుగమించువనిత యాత్మీయనాథు సముద్ధరింపఁగలుగు నోకుమార! ౬౨౭
క॥ ఒకజాతిపురుషుఁడును వేఱొకజాతి స్త్రీయుఁ బెండ్లి యొనరిచికొనినన్
బ్రికటంబగుధర్మక్రియ నీక వారిరువురును ద్వ్యాజ్యు. లేమనవలయున్. ౬౨౮
ఆ॥ ఎవరివర్ణమునకు నేర్పడియుండిన యాసుకర్మములు సమాచరించి
యశభమొ శుభమొ పొందనగుఁగాని సంబంధ మించుకయును నుండ దిద్దతికిని.
ఉ॥ ఎక్కువదానిఁగాని మతి హీనకులోద్భవఁగాని పత్నిఁగా
నొక్కపుడుం బొనర్పఁదగఁ డుర్విని శూద్రుఁ.డటులొనర్చి పెం
పెక్కఁడు. దానిఁగూడుకొని యేదియొనర్చినఁ గాదు తృప్తిదం.
బక్కట! తత్తనూజకృతమైనను నట్టులె వ్యర్థమయ్యెడిన్ ౬౩౧
ఆ॥ విలిచిచేసికొనిన జలజాక్షి దాసినా వాచ్యయగునుజుమ్ము వసుధలోన.
సంయమిప్రకాండ! సచ్ఛూద్రునధికారమందు మన దొకప్ప నమ్మృగాక్షి. ౬౩౨
క॥ ఏకన్నియ జనకునిచే శ్రీకరముగ నిచ్చి పెండ్లిచేయంబడునో
ఆకన్నియ పితృదేవార్చాకరణంబునకు నగును సాధక యెపుడున్. ౬౩౩
సీ॥ సల్లక్షణంబులు చాలంగఁగల్గియు వినయవిధేయతాన్వితయగుచు
పతిమీఁద నత్యంతభక్తిగల్గినదయి సచ్చరిత్రముతోడ సహితయగుచు
సద్వంశమందున జనియించినట్టిదై మతిమతి శోభాయమానయగుచు

ధర్మకార్యంబులం దత్పరయయి వివేకముదొట్టిగుణములు గలదియగుచు
వెలయుకన్య ధర్మవిధిచేత సచ్ఛూద్రిజనుఁడు పెండ్లియాడఁజనును సుత ! ప
వితి్రములనుజేయుఁ బితృమాతృవంశంబు లట్టికన్య. యేమియనుదు నీకను.

క॥ ఇదియే సచ్ఛూద్రులవిధి. యదిచెప్పితి. వారికన్న నపకృష్టులకుఁ
పదితీరుల పెండ్లిండ్లును బదివిధముల తనుభవులును బరగెడి వినుమా. ౨౭౫

ఆ॥ నాలు గుత్తమములు నారద ! యవ్వివాహములలోన. మిగిలినట్టి నాల్గి
హీనజాతివారి కేర్పాటుచేసిరి యాద్యులైన ప్రాజ్ఞు. లది వచింతు. ౨౭౬

సీ॥ తనయ ! ప్రాజాపత్యమును బ్రాహ్మమును దైవ మార్షంబు గాంధర్వ మాసురంబు
ప్రాతిభంబును మఱి పైశాచనామంబు ఘాతన రాక్షసాఖ్యములు పదియుఁ
అగునువివాహంబు. లౌరస క్షేత్రిజుల్ క్రీత కానీనులు కృత్రిముఁడును
గూఢజ దత్త సహోఢజుల్ పౌనర్భవాపవిద్ధులు పదుం డాత్మజాతు.
లౌరసునికన్న హీనులైనట్టివారు హీనులకె పుత్రులై శుభ మీయఁగలరు.
ప్రకృతులుంబోలె నీచులు పదునెనిమిదిమంది. తత్కరణీయధర్మములు వినుము.

సీ॥ విధియొండులేదుచూ వీరికిఁ బూజ్యులౌ క్షోణిదేవతల శుశ్రూషదప్ప.
క్రియ యనుక్తం బీనికృష్టుల కెదియును నంబుజనాభు ధ్యానంబుదప్ప.
స్మృతి యెది విధియింప దితరంబు వీరికిఁ జంద్రశేఖరుని యర్చనముదప్ప.
మంత్రంబులనువీరు మదినైనఁ దలఁచు టక్రమమగు దానధర్మములఁదప్ప.
శ్రద్ధనొనరించు దానధర్మముల కెపుడు నాశముండదు లోకంబునం గుమార !
శ్రద్ధలేకుండ నశుచిత సల్పెనేని యగును వైరస్యకారణ మదియె తుదకు. ౨౭౭

తే॥ హీనకులులకును నహింస ధర్మంబు. మహాఫలప్రదంబు. నందులోన
హరిపరుండ దేవతార్చకుఁడగుచు నహింసనూనఁ బున్నె మెన్నఁదరమె. ౨౭౮

క॥ అవిరోధులును సుదర్శను లవు సచ్ఛూద్రు లటు ధర్మ మనయము సేవిం
త్రివనీసురశుశ్రూషను నవితథమగు దానమునను యమిశులచంద్రా ! ౨౮౦

తే॥ వృత్తి సచ్ఛూద్రిజనులకు వృథగ నన్నృతములను బలుకక వాణిజ్యముం బొనర్చు.
టింక వడ్డిని నూటింటి కెనుబదియవ పాలు గైకొను టెంతయుం బాడియగును.

ఆ॥ క్షత్రియాదులందు సహపాదవృద్ధి గ్రహింపఁబడెడి సంయమీంద్ర ! పుడమి.
ఇటులొనర్పఁ గలుగ దించుకయును బాపబంధ మొకపుడేని ప్రజల కరయ.

తే॥ కల్యమున దేవతాపూజ క్రమముగాను ధరణిసురసేవనంబు మధ్యాహ్నమందు
స్వకృతులన్నియు నపరాహ్ణసమయమందుసల్పునటువంటిమనుజుండు సౌఖ్యమొందు

సీ॥ గేస్తులైమనుచు సత్క్రియ లాచరించుచు నాతిథ్యమిచ్చుచు హరిఁ దలఁచుచు
పంచయజ్ఞంబులు భక్తిఁ గావించుచు దీనులం బ్రోచుచు దానమిడుచు
సాధులం గొల్చుచు సదపత్యముం గంచు ఋతువహించుచు సదాచారులగుచు
షడ్ద్వాదశాక్షరజప మొనరించుచుఁ ద్యక్తసంతాపమాత్సర్యులౌచు
శక్తికొలఁది భూతసంతృప్తిసేయుచుఁ ద్రయిపఠింపనుండ ధర్మపరత
వర్తిలంగవలయు వసుధ సచ్ఛూద్రులు స్వర్గలోకసుఖము వడయుపొంటె. ౧౯౪
ఆ॥ అనయ మెవరు హరికి హరునకు భక్తులై యుంద్రొ వారు స్వర్గమందుఁ బోయి
యుండఁగలరు దేవతోత్తములుంబోలె. హరిపరుండ నంత కతిశయంబు" ౧౯౫

అష్టాదశప్రకృతులు

వ॥ అని వక్కాణించుటయుఁ గలహోశనుండు వెండియునిట్లనియె. ౧౯౬
క॥ "పదునెనిమిదిప్రకృతులటం చుదితమ్మవి యెవ్వి ? వాని నుండిన ధర్మం
బెది ? మఱియు వృత్తియెయ్యది విదితంబొనరింపుమయ్య విశ్వస్రష్టా !" ౧౯౭
వ॥ అనియిట్లు ప్రశ్నించుటయుఁ జతురాననుండు ౧౯౮
క॥ "తనకాలపుఁ బరిమితి మేల్కను శ్రీహరి బొడ్డుదమ్మిలోపల నే మున్
జనియింపఁ బెద్దకాలంబున కాఁతఁడు సృష్టిసేయఁ బూని స్మరించెన్. ౧౯౯
మ॥ చతురాస్యంబులతోడఁ బంకజమునన్ జన్మించి తర్వాత నో
సుత! తత్కుక్షిఁ బ్రవిష్టుఁడై యిటునటుం జూడంగ బ్రహ్మాండముల్
శతము ల్కానఁగనయ్యె. నబ్బిపడి మెల్లన్ వెండి నేనంత వ
చ్చితిఁబో యీవల. కంతయున్ మఱచితిన్ సృష్ట్యర్థమౌ హేతువున్. ౨౦౦
ఉ॥ క్రమ్మఱ నాభినాళమున గర్భముఁజొచ్చి ప్రజన్ సృజించి యా
పిమ్మట వచ్చి యీవలను విస్మృతిఁజెంది జడుండునా మనన్
ఖమ్మననుండి విస్ఫుటముగం "దపముండు" మటంచు నొక్క శ
బ్దమ్మగుడుం దపించితిని దద్ద నటం బదివేలయబ్దముల్. ౨౦౧
చ॥ మఱియుఁ శ్రుతి స్వరూపమగు మంచివచస్సు తపోబలంబునన్
సురసరణిన్ వినంబడియెఁ జోద్యముగన్. భగవానుఁడైన శ్రీ
హరియును "రాజసంబయినయట్టి గుణంబును బూని చేయుమీ
సరవి నకల్మషంబయిన సర్గ" మటంచిటు లాజ్ఞయిచ్చెఁ దాన్. ౨౦౨
ఉ॥ మానససృష్టి పూర్వమున మత్కృతి. మంత మరీచిముఖ్యులౌ
మౌనివరు ల్విసృష్టులయి మామకసృష్టికి బాసటైరి. త

తాపసుల వేదరక్షకయిచూ సృజియించితి బ్రాహ్మణుల్ల. నీ
వా నయకోవిదాగ్రిణులయందుఁ గనిష్ఠుఁడవోయి నారదా! ౨౦౩

సీ॥ ఉపనిషత్సారంబు నొయ్యన గ్రహియించి జ్ఞానసంపూర్ణతం బూనినావు.
అన్నివ్యాపారంబు లవలీల వర్జించి విష్ణుభక్తుండవై వెలసినావు.
అజ్ఞసంగ్రహమునకై కర్మములఁ జేయ చొంటి బ్రహ్మము చూచుచుండినావు.
అంతరంగమున నహంకారమమకారములకుఁ జోటీయక నిలిచినావు.
అస్మదాత్మభవుల యందఖిలోపలం జివరవాఁడవగుచుఁ జెలఁగినావు.
ఇటు ద్విజాతులైన యీరల నెల్లర మనసుచే సృజించి మఱియు నేను ౨౦౪

సీ॥ ముఖకంజముననుండి మొనసి బ్రాహ్మణజాతి నిర్మించితిని మున్ను నేర్పుతోడ.
బాహుయుగ్మంబున బలవంతులైనట్టి రాజన్యు లుదయించి రాజ నంత.
ఊరుద్వయంబునం దుత్పన్నమయ్యెఁబో యల వైశ్యజాతి ధనాఢ్యమగుచు.
పదములనుండి యేర్పడియెఁ దద్వర్ణత్రయేతరమగు శూద్రజాతియెల్ల.
అయ్యెఁబ్రకృతులు మచ్ఛరీరాంశములను. బ్రాహ్మణులు క్షత్రియులును విద్వరులుమువురె
అల ద్విజాతులు. వారల కర్హమైన ధర్మముల వచియించెదఁ. దనయ వినుము.

సీ॥ చదివి వేదంబులు చదివించుటయు మఱి చేయించి జన్నము ల్సేయుటయును
ఇచ్చి దానం బొరుం డీఁ బట్టుటయు హరిం గొలుచు చుగ్రతపంబు సలుపుటయును
నిర్జితక్రోధుఁడై నిర్మలత్వంబునఁ బను లలోభంబునఁ బొనరుచుటయు
అనృతంబులాడక యార్యుఁడై బ్రహ్మంబు ధ్యానించు చోరిమిం బూనుటయును
ఈగుణముల సతము నెవ్వఁడు భూషితుండగునో వాఁడు విప్రుఁడనఁగఁబడెడి.
అతనికిం బ్రతిగ్రహము వృత్తియైనను దఱచుగా గ్రహింపఁ దపము చెడును. ౨౦౫

సీ॥ ఆమ్నాయపాఠంబు నాచరించుటయును సప్తతంతువులను సల్పుటయును
దానంబులను విప్రుఁ దనుపుటయును మఱి యుగ్రంబుగం దపం బుండుటయును
బ్రాహ్మణవరులపై భక్తిఁజూపుటయును విచ్చుకత్తులనె జీవించుటయును
స్త్రీబాలగోద్విజక్షితి పీడితులకెల్ల రక్షకుండయి బిట్టు రాజిలుటయు
క్షత్రియులకు ధర్మసరణి. యార్తత్రాణపరులుగాఁగ నుండ నరసి వార
లకు విధించినాఁడ. నిఁక వైశ్యధర్మంబు విను వచింతునీకు వివరముగను. ౨౦౬

సీ॥ అర్థార్జనంబునం దాటితీరుటయును బశువులం బోషించి ప్రబలుటయును
కృషియొనరింపించి కృతకృత్యుఁడగుటయు విక్రయవ్యాపారవిదుఁడగుటయు
సురభూసురార్చనపరత వర్తిలుటయు సవనంబులం బెక్కు సల్పుటయును
దాతృతావిఖ్యాతి తా గడించుటయును సరిగఁ జతుశ్శ్రితు ల్సదువుటయును
వైశ్యధర్మంబులివి. కాఁపువార లింకఁ దగ నమంత్రకముగఁజేయ నగును నవార
మానును మద్దైవతశ్రాద్ధ మగ్నివిప్రకృతు భుగర్చనములు నమస్కారమునను.

తే॥ శూద్రుఁడును బ్రొద్దుపొడుపున శుద్ధుఁడగుచు హరిపదంబుల కెఱఁగి భక్త్యతిశయమున
వీకఁ దద్గుణవర్ణనశ్లోకములను జదువ హరిరూప మొలయును నారద! యతనికి.
తే॥ వార్షికవ్రతకృత్తనవరతము తిథివార దైవతుఁ డఖిలజీవముల కన్న
దాతయు గృహస్థుఁడగువాఁడు జాతిచేత శూద్రుఁడని చెప్పఁబడియెడిసుత! క్షితిపయి.
క॥ చాతుర్మాస్యవ్రతకృత్తై తనరెడు శూద్రజనుఁడు హరితనెనయు. సం
ప్రీతి నమంత్రకముగనే నాతఁడు కర్మములఁజేయ నఘము లడంగున్" ౨౧౧
సీ॥ శిల్పి ప్రజాపతి చిత్రకుండును నర్తకుండు వర్ధకి సూత్రకుండు రజకుఁ
డౌనామికుండును సూనిక కౌల్మికుల్ కాష్ఠకరుఁడు చర్మకారకుఁడును
గచ్ఛకుండును దంతుకార చక్రికులును ధ్వంసిక మత్స్యఘాతకులు మఱియు
చండాలుఁడునునాఁగ సరిగ నష్టాదశప్రకృతులు వీరలు. స్వర్ణకార
కాంస్యకార శిల్పి కాష్ఠుక దారుక కుంభకారు లారుగురును నుత్త
ములు. తురంగవాహి బలి ఖరవాహియు నుష్ట్రవాహకుఁడును నిష్టకలను ౨౧౨
సీ॥ కుదురుచువాఁడును గోపాలుఁడును నధమాధమపంచకం బనఁగఁబడెడు.
రజకుండు చర్మకారకుఁడును భిల్లుండు కైవర్త నటమేదక బురుడులును
నేడ్గురు నంత్యజు. లెవనికి నెవఁడు వర్ణమున హీనుఁడో వాఁడు క్రమముగాను
అష్టాదశముఁడగు. నఖిలప్రకృతుల నుత్తమమధ్యమాధమతం ద్విభేద.
మందు మణికార తాంబూలి తందులులును స్వర్ణకారక పుష్పలావకులు కంబు
కుఁడును నాపితుఁడనఁగ నేడ్గురును సిల్పు. లుత్తములు వారిలోపల నోతనూజ!
సీ॥ స్నానంబునకు నొకసమయమంచని లేదు. హోమంబు విధియింప దొక్క స్మృతియు
తప మొనరింపంగఁ దగు నర్హతయు లేదు. నియమంబుపట్టుట నింద్యమగును.
స్వాధ్యాయపఠనంబు సల్పఁగా రాదు. వషట్కారములు పల్కఁజనదు నోట.
మడిమైలయనియెడి మాటతోఁబనిలేదు. పెండ్లిపేరంటము ప్రీతికొఱకె.
ప్రకృతులకుఁ బుత్ర! గురుపూజ యొకటి యుక్త. మన్ని వర్ణంబులకు నన్నియాశ్రమముల
కన్నిప్రకృతులకును విష్ణునందు భక్తి కలిగియుండుట కడు శుభకర్మ మరయ.
ఆ॥ ప్రకృతు లెవ్విధమున భాసిలుచున్నవో శూద్రుఁ డెవ్విధమున శుద్ధుఁడగునొ
అట్టిపుణ్యగాథ యంతయుఁ జెప్పితి. వినుము సావధానమనముతోడ. ౨౧౩
క॥ పరమపవిత్రంబగు నీపురాణమును శుద్ధమైనబుద్ధిఁ జదివినన్
గురుముఖమున వినినను బాగ్దురితంబు లడంగుఁ. బొందుదురు హరిపదమున్.

—♦ పైజవనోపాఖ్యానము. ♦—

తే॥ శూద్రుఁడగు పైజవననామ సుజనవరుఁడు ధర్మమార్గమునకు విరోధంబు లేక
యుండ గార్హస్థ్యమున శుద్ధినొందియుండె. నాలకింపుము వచియింతు నది మునీంద్ర!

సీ॥ తనధర్మమునఁ దాను దత్పరుండయియుండి యార్జించె నగ్గలంబైనయశము.
న్యాయమార్గమున భూర్యర్థంబు గడియించి యర్జించె. విప్రుల నబ్జనాభు.
క్షమవోలె నెంతయు శాంతిని వహియించి హితుఁడయ్యె జనముల కెల్లరకును.
కరము వివేకంబు గలిగినవాఁడయి వాదించె నేపట్ల వాస్తవంబు.
ఓతనూజ! తొల్లి త్రేతాయుగంబునం బైజవనుఁడనంగఁ బడెడిశూద్రుఁ.
డతఁడు కాశినుండి సతినోర్తుఁ గొనితెచ్చి వైజయంతిపురి వివాహమయ్యె.
సీ॥ సమరూపధనశీలజననంబునందున జనియించినది యా బిసరుహనయన.
చక్కందనంబున శశికిని రతికిని దులఁదూఁగునది యా మృదుప్రతీక.
అనసూయ మొదలైన యన్నుమిన్నలవంటి పతిరత యా శతపత్రవదన.
దేవతలను మహీదేవతలను సదా యర్చించునది యా మదాళిచికుర.
వైష్ణవవ్రతాది వరధర్మములఁజేయ శక్తిగలది యా భుజంగవేణి.
అట్టి శోభనాంగి యామ్నాయవిధిఁ బైజవనునిచేత లలి వివాహితయయి
చ॥ పెనిమిటితోడఁగూడి కడుఁబ్రీతి రమించె వినీతయై. యతం
డును నుచితంపుఁ గాలముల నూతనయౌవనయైన యా పెతో
ననుఁగుఁదనూజ! మత్తకరి హస్తినితోడను బోలెఁ దా రమిం
చెను. మఱి పూర్వపుణ్యమున శ్రీసము పేతుఁడుగూడ నై మనెన్. ౨౨౧
ఆ॥ స్వపరదేశములను జక్కఁగం జేయించె స్వీయజనులచేత బేర మంత.
అట్లు లర్థవృద్ధి యగుటయుఁ గోటికిం బడిగెయెత్తె నతఁడు. కొడుక! వింటె.
చ॥ తనయులు మువ్వు రాతనికిఁ. దండ్రికి భక్తులు. స్వీయధర్మమున్
బొనరుచుకొంచు విత్తమదము న్వహియింపక యుండువారలున్.
జనకుఁడు వారికిం దగిన చానలఁదెచ్చి వివాహ మాచరిం
చినఁ దమ యత్తమామలకు సేవలొనర్చిరి వార లెంతయున్. ౨౨౨
చ॥ ధనమును ధాన్యమున్ సుతులు తత్సుతులుం గడుఁగల్గి యిట్టులా
తనియిలు బుద్ధిమంతమయి తద్దయు నొప్పెడు దేవతాతిథుల్
దినదిన మర్చ్యమానులయి తృప్తిని జెందిరి. తద్గృహంబునన్
జని విముఖంబుగాదు ప్రియ నారద! యేమివచింతు నీకికన్. ౨౨౩
సీ॥ శీతకాలంబునం జేతి కబ్బినయంత ధనమిచ్చి బీదలఁ దనిపినాఁడు.
ఉష్ణదినంబులం దుదకంబు పోయించి యధ్వనీనులదాహ మార్పినాఁడు.
వర్షర్తువున మంచివస్త్రంబులిచ్చి దరిద్రులఁ గర మాదరించినాఁడు.
అపుడిప్పుడన కెప్పు డన్నంబు వెట్టించి క్షుధితులయెడ దయం జూపినాఁడు.
గుళ్ళుకట్టించి త్రవ్వించి కూపములఁ జెఱువుల వేయించినాఁడు పైజవనుఁ డర్థ
వంతుఁడయ్యును సర్వదా వ్యసనములను బడక శివకేశవులపయి భక్తిగలిగి.
సీ॥ అకలంకమైన బ్రహ్మజ్ఞానసంపత్తిఁ "బరశివోహ" మటంచుఁ బలుకువాఁడు
తిట్టికొట్టినయట్టి చెట్టలతోఁగూడ సఖ్యంబుమైనుండు శాంతమూర్తి

నిరతంబునుం దపోనిష్ఠాగరిష్ఠుండై యూర్ధ్వరేతస్కుఁత నొప్పుదిట్టి
అఖిలేంద్రియంబుల నగ్గంబు గావించుకొని యున్న యటువంటి కోవిదుండు
గాలవుండు సశిష్యగణుండయి యా పైజవనుని నిలయమునకు వచ్చుటయును
ఎదురుచని యొఱంగి మృదుమధురోక్తులం బలుకు చాసనంబుఁ జఱచి యంత

ఆ॥ "ఇపుడు సఫలమయ్యె నెంతయు నాజన్మ. మెుదవె జీవితమున కుత్తమత్వ.
మిపుడు సఫలమయ్యె నెంతయు నాధర్మ. ముద్ధరించితీ వహో మహాత్మ! ౨౨౬

తే॥ నాదు పాపసహస్రముల్ నీదుదృష్టి పాటి కాలిచివైచెఁ దాపసవరేణ్య!
బహుకుటుంబికుఁడైన నాభవనమెల్లఁ జేరి నీచేఁ బవిత్రంబు సేయఁబడియె." ౨౨౭

క॥ అనిభక్తిం గనఁబఱచుచుఁ బొనరిచి యుపచారములను ముకుళితకరుఁడై
మను నా సచ్ఛూద్రునితో మునిశార్దూలంబు స్నేహమున నిట్లనియెన్. ౨౨౮

సీ॥ "కుశలమే సౌమ్య! నీకు? మది ధర్మంబున వర్తించుచున్నదే వదలకుండ?
అర్థానుబంధులై యలరుచునున్నారె దారపుత్రాదులందఱును సతము?
దాశార్హునందును దానంబునందును భక్తిగల్గివసింతె ప్రీత్యహంబు?
హరిపాదతీర్థంబు శిరమునందునఁ జల్లుకొనుచుంటివా లేద దినదినమును?
విష్ణుపాదజలము వియదాపగాజలం బగును జూవె ద్వాదశాబ్దఫలద.
మద్ది ద్విగుణఫలద మగును జాతుర్మాస్య మస్తకమునఁ దాల్చు మనుజతతికి.

సీ॥ అవ్యాజభక్తిమై నాదినారాయణమూర్తికిం బొనరించు పూజనమును
బదుగురువినునట్లు బహిరంగముగఁ జేయు కేశవ సత్కథాకీర్తనమును
నానావతారము లూని చరించు విష్వక్సేను మహిమంపు సంస్తవమును
అష్టాంగయుతముగా నాచరింపఁగఁబడు మాధవచరణ నమస్కృతియును
సచ్చరిత్ర! మోక్షమిచ్చుఁ జాతుర్మాస్య"నని వచించుటయును మునిని గూడి
ఇష్టగోష్ఠులఁబరితుష్టుఁడై కొంతసేపటికిఁ బైజవనుఁడు ప్రణతుఁడగుచు

క॥ "భవదీయకృపాదృష్టిని నవితథమయ్యెను మునీ! మదాశ్రమఫల. మ
ట్లవుఁగాక. యనామయమగు భవదుత్తమ్యవృతమును గోరిల వాంఛించె ధ్రువతో -

క॥ మిముబోటుల యాగమనము క్రమముగ సర్వార్థములను గల్పించెడి. నో
యమివర! చాతుర్మాస్యము సమీపగత. మేమికతము చనుదే నిటకున్? ౨౩౨

తే॥ తీర్థయాత్రాప్రసంగ మెద్దియయినను గలదొకో"యని వచియించుడు ముదితుఁడగుచు
ధార్మికుండును సత్యవాదరతుఁడైన పైజవననామ తచ్ఛూద్రుప్రక్కఁ దిరిగి ౨౩౩

క॥ "ఎన్నియొ నెలలే చన్నవి యన్నా! నాతీర్థయాత్రయందున. నత్యా
సన్నము చాతుర్మాస్యము. తిన్నగ మన్నిలయమునకె తిరిగెద నింకన్. ౨౩౪

క॥ తొలియేకాదశినాఁడట సలుపుదు నియమంబు నేను సచ్ఛూద్రవరా!
ఆల నారాయణుఁ బ్రీతుం జలుపుదు. సుకృతంబు నట్లు సంపాదింతున్" ౨౩౫

—♦ సాలగ్రామ మాహాత్మ్యము. ♦—

క॥ అని గాలవముని యనుటయు విని పైజవనుండు వినయవినమితగళుండై
యనను. "భూమిసురశ్రేష్ఠా ! యనుగ్రహించి చెప్పుమయ్య యడిగినదానిన్. ౨౩౬

క॥ శ్రుతులును స్మృతులుఁ బురాణము లితిహాసము లేనియుఁ బఠియించుటకై యో
గ్యత లేదు నా. కనన్వాఁడ శ్రుతిసారజపంబునకును క్షోణిసుపర్వా ! ౨౩౭

ఆ॥ కాన నాకుఁదగినకర్జంబె యొకటి మహాఫలంబుగలది యానతిమ్ము.
అదియె హరిపరుండినవు డాచరించిన ముక్తినొసఁగవలయు మునివరేణ్య! " ౨౩౮

క॥ అనవుడు గాలవముని యిట్లనుఁ. "జక్రాంకితపుటుఁడగు హరి సాలగ్రా
మనిష్ణు నెవరు నిత్యంబును గొల్తురో ముక్తి వారిముందఱ నుండున్. ౨౩౯

శా॥ సాలగ్రామముమీఁదనిల్పి మనమున్ సత్కర్మ మొక్కింతయే
నాలోచించునుగాక యక్షయఫలంబౌ నద్ది యెల్లప్పుడున్.
శ్రీలోలుండు వసుండియున్నయపు డారీతిం గృతంబైనచో
మేలౌ నంతకునెక్కు. డట్లగుటఁ బేర్మిన్ దానిఁ బూజింపుమా. ౨౪౦

క॥ సాలగ్రామశిలయు మఱి మేలగు ద్వారావతిశిల మిక్కిలి భక్తిన్
మేళన మొనరిచి యొకచోఁ బూలం బూజించుజనుఁడు పొందును ముగితిన్. ౨౪౧

కం॥ సాలగ్రామశిలం బదివేలకొల త్సేసినట్టి వెంగలియేనిన్
వాళి నెటునుంచి కొలుచునో చాలఁ బవిత్రమగుఁ జుట్టుస్థల మేన్ గ్రోసుల్. ౨౪౨

ఆ॥ బ్రహ్మరూపమది. శుభమును. దేజఃపిండ. మడఁగు దానిఁజూడ నఘము లపుడ.
తీర్థములును నదులు దేవతా త్తత్పార్శ్వమునఁ జెలంగఁ దీర్థతను భజించు. ౨౪౩

ఆ॥ తత్సమీపమునఁ గృతములైన సత్క్రియల్ సత్క్రియాత్వ మొందఁజాలు ననఘ
అంతకును విశేష మదియె చాతుర్మాస్య సంఘటించునెడల. సత్యమిద్ది. ౨౪౪

క॥ సాలగ్రామశిల యెవనియాలయమం దుంచఁబడినదయి తులసీప
త్రాళిం బూజింపఁగఁబడుఁ గాలుం డవ్వానిగృహముకడ కరుగఁ డికన్. ౨౪౫

ఆ॥ విప్రబాహుజులకు విశులకుసచ్ఛూద్రులకును బైజవన ! కల దధికార.
మెట్టిసమయమందు నేని సాలగ్రామపూజనమున లేదుశో యొరులకు" ౨౪౬

క॥ అని యిటు వాక్రుచ్చుటయును విని పైజవనుండు "వేదవిద ! స్త్రీశూద్రుల్
ఘనసాలగ్రామశిలార్చన మొనరుపఁదగరటంచు శ్రీవణింతుఁగదే. ౨౪౭

క॥ ననుబోటి శూద్రజనముల కనఘా ! యది యెవ్విధమున నయ్యెడిఁ బూజ్యం? "
బని ప్రశ్నసేయుటయు నోతనయా ! గాలవమహర్షి తగ నిట్లనియెన్. ౨౪౮

తే॥ "అనిషేధ మసచ్ఛూద్రులందె కాని కాదు సచ్ఛూద్రవిషయము. కలసు సాధ్వు
లైన స్త్రీలకుఁ దత్పూజనాధికార. మిందు సందియ మొందకు. డిందు ఫలము. ౨౪౯

క॥ సాలగ్రామార్చనపరు లోలిం దనుపారిశుద్ధ్య మొంది వివేక
శ్రీలలితులగుచుఁ జిగురుసఁ గాలునిపుటభేదనంబు గాంచరు దాసా! ౨౫౦

క॥ సాలగ్రామార్పితమగు పూలను శిరములధరించు పుణ్యాత్ముల ప్రా
క్కాలాచరితంబులయిన వేలకొలల్ తత్క్షణమున విలయముగాంచున్. ౨౫౧

క॥ సాలగ్రామాహ్వయశిలమ్రోలను దీపంబువెట్టి మ్రొక్కెడి మనుజుం
డా లేఖపురి వసించెడు. నేలోపము దానికుండ దెయ్యెడనైనన్. ౨౫౨

క॥ సాలగ్రామగ హరికిం జాలం బంచామృతమున స్నపనము సేయన్
మేలౌ చాతుర్మాస్యను బూలం బూజింపఁ బడరుపో సంసృతిలోన్. ౨౫౩

ఆ॥ అమృతహేతు వమలుఁ డగుచు సాలగ్రామమున వసించు హరిని మనములోన
నుంచి భక్తి ధ్యానమొనరించువానికి ముక్తి మూటనున్న భూరిచుమ్ము. ౨౫౪

క॥ తులసీదళమాలికచే లలి సాలగ్రామశిల కలంకృతి సేయన్
ఫలియించుఁ గోర్కులన్నియు. నల చాతుర్మాస్యమునను నతిశయ మింకన్. ౨౫౫

ఆ॥ కాదు పుష్పమాల కరము సాలగ్రామమునకుఁ బ్రియము శూద్రజనవరేణ్య!
హరికి సార్వకాల మల తులసీదేవి వల్లభయును. శుభనివాసినియును. ౨౫౬

క॥ సాలగ్రామము విష్ణుం. డాలక్ష్మీదేవి తులసి. యందున నెపుడున్
సాలగ్రామంబునకది చాలఁబ్రియం. బంతకెచ్చు చాతుర్మాస్యన్. ౨౫౭

ఆ॥ గంధమిశ్రితోదకమున సాలగ్రామశిలను గడిగి లేఁత తులసిగుత్తు
లం దదర్చనంబు లలి నాచరింప నవాప్తకాముఁడగును నవని నరుఁడు. ౨౫౮

ఆ॥ ప్రథమపత్రమందు బ్రహ్మ ద్వితీయపత్రమున శివుఁడు గుత్తిఁగమలనాభుఁ
డలరుచుంట సదళమగు గుత్తి గ్రాహ్యంబు. దేవతాత్రయంబు సేవితంబు. ౨౫౯

క॥ జనవాది త్రయక్ర త్తద్ఘనమంజరి ధూపరాశిఁ దత్సాలగ్రా
మను బూజసేయునది సతమును. జాతుర్మాస్య మతియుముఖ్యం బందున్. ౨౬౦

క॥ తులసిం బూలం బూజిత మల సాలగ్రామ మెవ్వఁ డవలోకించున్
కలుష సహస్రంబులకుం దొలఁగి విశుద్ధాత్మతం జతుర్భుజుఁ గలయున్. ౨౬౧

తే॥ గండకీజలసంభవగ్రావగు హరిఁ దమి శ్రుతిస్మృతులను బురాణములచేత
నెవఁడు స్తుతియించు వాఁడు నుపేంద్రపదముఁ జేరు సచ్ఛూద్ర! యోమని చెప్పవాఁడ.

క॥ సాలగ్రామాహ్వయశిల గ్రాలుఁ జతుర్వింశతి ప్రకారంబుల. న
వ్వీలోకంబునఁ బూజ్యము. లాలింపుము వాని పేళ్ళ నభివర్ణింతున్. ౨౬౩

—◆ చతుర్వింశతి సాలగ్రామములు. ◆—

సీ॥ కేశవసంజ్ఞచేఁ గీర్తింపఁబడు నాద్య. మగు మధుసూదనాఖ్యము ద్వితీయ.
మవలిది సంకర్షణాభిధానంబగు. నగును దామోదరాఖ్యము చతుర్థ.
మగు వాసుదేవాఖ్య మాతరువాతిది. షష్ఠంబు ప్రద్యుమ్నసంజ్ఞగలది.
విష్ణునామంబున విలసిలు సప్తమం. బష్టమంబగు మాధవాభిధాన.
మవు ననంతమూర్తిగ నవమంబు. పురుషోత్తమాహ్వయంబు దశమ. మాదటిది య
ధోక్షజాభిధాన. మవలిది యగు జనార్దనసమాఖ్య మిష్టదంబు. మఱియు ౨౬౪

సీ॥ గోవిందనామ మగుఁ ద్రయోదశము. త్రివిక్రమనామకము చతుర్దశముది యగు.
అల శ్రీధరాహ్వయ మగుఁ బంచదశముది. యగు హృషీకేశాఖ్య మవలిమూర్తి.
సప్తదశాష్టాదశములు శ్రీనరసింహ విశ్వయోన్యభిధాన విశ్రుతములు.
పందొమ్మిదవది యా వామనాఖ్యాకంబు. నారాయణాభిధానం బవలిది.
పుండరీకాక్షనామకమూర్తి యిరువదొకటవది. పైదు పేంద్రాఖ్య నొప్పునదియుఁ
హరి యిరువదిమూఁడవది. కృష్ణాభిధాన మంతిమముది. మహాశూద్ర! యాలకింపు

క॥ సాలగ్రామ విభేదము లాలిని వచియించినాఁడ నోశూద్ర! యెవం
డాలించుదీనిఁ జదువును శ్రీలోలుఁడు వానియెడలఁ జేయును గరుణన్” ౨౬౬

—◆ దేవతలు శివదర్శనార్థము మందరగిరి కరుగుట. ◆—

క॥ అనియిటు వాక్రుచ్చుటయును జనువునఁ బైజవనుఁ “డార్య! సాలగ్రామం
బును శిలయే కాన సనాతనుఁడగు హరి గండకి నెటు తా శిలయయ్యెన్? ౨౬౭

తే॥ భవదనుగ్రహమున విష్ణుభక్తి నాకు దృఢతమంబయ్యెడిని బ్రహ్మఋషివరేణ్య!
తీర్థరూపులు మీరలు. దృష్టిపథ్యఁ బడినమాత్రన పాపము ల్పరిహరింతురు. ౨౬౮

తే॥ తీర్థజలములఁ గ్రుంకి యేతీరుగాను బ్రజలు పావనులగుదు. రప్పగిది నేను
త్వద్వచోమృతపానముం దవిలి చేసి యగుదుఁ బావనుఁడను సంశయంబులేక”

క॥ అని వక్కాణించుటయును ముని యిట్లను. “హరి శిలాత్వమును లింగత్వం
బును హరుఁడుఁ బొందినట్లుగ వినఁబడు నితిహాసమొకటి. విను. వినిపింతున్.

తే॥ తొల్లి దక్షప్రజాపతి దుహిత సతిని శివుఁడు వేదోక్తవిధిఁ బెండ్లిసేసికొనియె.
అంతఁ గాలాంతరంబున నాకెతండ్రి యాగమొక్కటి తలపెట్టి యందు నల్లు ౨౭౧

చ॥ పిలువ కుపక్రమించుటయు బిడ్డ తదధ్వరశాలకేగి బి
ట్టలిగి కృశానుధారణను బ్రాణములన్ నియమించి విగ్రహం

బిలపయి విడ్చె. విడ్చుచును హృత్సరసీరుహమందుఁ బ్రీతితో
వలిమల సంస్మరించెఁ బితృభాగము వీడి స్వభాగయుక్తయై. ౨౨౨

మ॥ తమచేఁ బూర్వ మొనర్పఁగాఁబడిన సత్కర్మంబొ దుష్కర్మమో
స్వమనంబున్ మరణించుకాలమున నేస్థానంబునం జేర్చు న
శ్రిమతం బోయి జనింతు రెల్లరును దత్స్థానంబునం గాన నా
దమనోదగ్ధశరీర యద్రిపతికిం దాఁ గూఁతురై పుట్టెఁ జూ. ౨౨౩

క॥ అటు పార్వతియై యాయమ నిటలాక్షుని మనమునందు నిల్పి తపం బు
త్కటముగఁ జేయంగడఁగెను నుటుజం బేర్పఱచుకొని త దుర్వీధ్రముపైన్.

చ॥ పదపడి వేయియేండ్లకు బ్రాహ్మణుఁడై చనుదెంచి శంభుఁ డా
సుదతిని గర్మభావముల శోధనచేసి తపోవిశుద్ధగా
నెద గుఱుతించి దివ్యమగు నింకొకరూపునఁ జేయివట్టి "యో
ముదిత! భవత్తపంబునకు మోదముఁజెందితి. నేమికావలెన్ ?" ౨౨౪

చ॥ అని "గురుఁడైన నామపిత యాను బ్రమాణము నా" కటంచు న
య్యనఘ వచించుచున్ గిరిశుఁ డత్రిమహామునిఁ దొట్టి యేడ్గురన్
మునులను బంపె నచ్చటికి. మున్ సమయంబు వచించి వార లా
ఘనుని యనుజ్ఞఁదీసికొని గ్రక్కునఁబోయిరి శూలిపాలికిన్. ౨౨౫

ఆ॥ అంత లగ్నదినమునం దింద్ర హరి పద్మయోనిముఖర సురలు యోగసిద్ధు
లగ్ని దేవు నంద అగ్రిమం దిడుకొని వచ్చి శంకరుని వివాహమునకు ౨౨౬

ఆ॥ తరలిపోవుటయును దదభిముఖంబుగాఁ జని నగాధిరాజు సంతసమున
మంగళంబులైన మధుపర్కముఖ్యోపచారములను వరుని గౌరవించి ౨౨౭

క॥ కృతకృత్యంమన్యుండై శ్రుతిచోదితవిధిని దనదు సుత నర్పింపన్
క్షితిసురవృతుఁడై యతఁ డాసతి పాణిగ్రహణ మెలమి సల్పినవాఁడై ౨౨౮

క॥ చేసెఁ బ్రదక్షిణ మగ్నికి. దాసా! విను. దానవేళఁ "ద్వద్గోత్రమె?" దం
చా సర్వేశ్వరు నడుగుడుఁ దాసిగ్గున మౌనముద్ర దాలిచెఁ నమ్మా. ౨౨౯

ఆ॥ బ్రహ్మవచనమునను బరమేశ్వరుఁడు విధిశేషమును ముగించి శీఘ్రముగను
చరువుఁబుచ్చుకొనెడి సమయంబునం బంచవదనుఁడయ్యె. నేమిముద మొయదియుం. ౨౩౦

ఉ॥ తొమ్మిదికోట్లమోములను దోడనె పార్వతి తా ధరింపఁగా
"నమ్మకచెల్ల!" యంచు జన మచ్చెరువందె. నభమ్మునుండి స్థై
ర్యమ్మువహింపు మీవు శివ! యంబిక లజ్జితయయ్యెఁ. బంచజ
న్మమ్ముల నిన్నుఁ వీడదిఁక. నాథుఁడ వీవె తదంబుజాక్షికిన్. ౨౩౧

చ॥ అమరులయుఙ్ గిరీంద్రులయు నన్వయము ల్కడు సంతసించె"నం
చమలములుం ద్రయీమయము లైన నుడు ల్వినసయ్యె. నవ్వివా
హ మిటులఁ బూర్తిఁజెందుటయు హర్షముఁబొంది యుమామహేశ్వరుల్
హిమగిరి పారిబర్హ మిడి యెంతయు వేడుకఁ బంపె నల్లునిఙ్. ౨౮౩

సీ॥ ఘనసహస్రస్తంభ కమనీయతమమును మణిమయవేదికా మండితమును
సుప్రశస్తప్రభా శోభాయమానముఙ్ సకలవస్తుసమృద్ధి సంయుతమును
మాణిక్యవిద్రుమ మాలికా కలితముం బారిజాతోద్యాన భాసురమును
నవకామధేను చింతామణిసహితముఙ్ మందరభూమీధ్ర మధ్యగతము
నైనగేహ మొకటి యావిశ్వకర్మచే నిర్మితంబగుడుఁ దిగ్నేత్రులు ధృత
శూలు లాత్మరూపులై లలివహియించు గణము లంగణమునఁ గాఁపు పెట్టి

ఆ॥ హరుఁడు కామవృద్ధికరమగు తద్దివ్యభవనమధ్యమందుఁ బార్వతీస
మేతముగ వసింప మెలమెల్ల మదనుండు వాయురూపమునను వచ్చియటకు ౨౮౪

క౦॥ "దండమునీకు వృషధ్వజ! దండం బఖిలస్వరూప! త్వత్పదములకుఙ్.
దండమునీకు గణాధిప. దండం బర్పింతునాథ! దయఁబ్రోవుము నఙ్. ౨౮౫

ఆ॥ నీవు లేనిజగము నిజముగా భూదేవి శవమువలెను దాను సంస్పృశించు.
నినువినా యొకింతయును సచరాచరమైన జగతి నున్నయదె మహేశ!

తే॥ ఈవు త్రిజగంబులను సృజియింతు. మఱియు నీవు రక్షింతు.హరియింతువీవదేవ!
కరుణయుంచి యెన్నప్పుడు కాయదాన"మనీ నుతించుచుయును నీశుఁడతనిఁగాంచి

ఉ॥ "ఏగిరిమీఁద నావలన నెంతయు దగ్ధుఁడవైతో యీవు ము
న్నాగిరిపైనె వెండియును నంగముఁదాల్చు"మటంచుఁ బల్కుడుఙ్
దాఁ గమనీయదేహమును దాలిచి శూలికి శైలజాతకుఙ్
వేగ నమస్కరించి యరవిందశరుండు కడుఙ్ విధేయుఁడై ౨౮౬

ఆ॥ అభయుమామహేశ్వరుల కృపాదృష్టికిం బాత్రుఁడగుచు వారి పాలినుండి
యఱిగి త్రిజగములను దిరిగె మహాతేజుఁడైన పంచబాణుఁ డనఘ! యంత.

ఆ॥ హర్షపూరితుండు నాకుంచిత శిరోరుహుండు మోహబలయుతుండు నగుచు
ఘూర్ణితేక్షణములఁ గుసుమాస్త్రుఁ డటు చరించుచుఁ దదంగములను జొచ్చెఁద్రుదకు.

క౦॥ దివ్యములగు నాసవములు భవ్యములగు గంధమాల్య పట్టాంబరముల్
దేవ్యంతికమం దుంచిరి యవ్యయముగ సురతవేళ నంతట సకియల్. ౨౯౧

ఆ॥ ఇట్లు తమకమునను నెంతయుం గ్రీడించు రాజమౌళి కొక్క రాత్రివోలె
వర్షశతము వెళ్ళవచ్చుటయును సురల్ తారకాసురారి దాడి కోడి ౨౯౩

సుగంధి॥ తమ్మిమాలి శరణుఁజొచ్చి "తాత ! త్వద్వరప్రభా
వమ్మునన్ మదించి బిట్టు వైరమూని తారకుం
డిమ్మెయిం బరాక్రమించి యింద్రుఁ గెల్చి మూఁడులో
కమ్ము లేలుచున్నవాఁడు కంటె రౌద్రమూర్తియై. ౨౯౪

కం॥ త్రైలోక్యపూజితుండయి క్రాలెడు నవ్వాని వధకుఁగా సదుపాయం
బాలోచింపవె" యనుచుం జాలనుతించుటయు నాభిజాతుఁడు ప్రేమన్ ౨౯౫

తే॥ "నేను వరమిచ్చివానికి నేనె మరల సంహరించుట కెమ్మెయి సాహసింప.
తానుబెట్టినచెట్టును దానె మరలఁ గొట్టివేయుట తగ దెట్టివారికేని. ౨౯౬

ఆ॥ కాన వానివధకుఁ గల దొక్క సదుపాయమాలకింపుఁడీవ, లమ్మహాత్ముఁ
డగు మహేశువలన హైమవతీగర్భ మందుఁ బుట్టినట్టి యర్భకుండు ౨౯౭

తే॥ ఏడుదినములవాఁడయియే వధించుఁ దారకాసురు" ననవుడు దైవతాళి
దానవులచేత నెంతయుం దాడ్యమానమగుచు నటనుండి మందరనగముఁ జేరి

మ॥ అట నీశానుగృహంబునుందటఁ ద్రిశూలాద్యాయుధోపేతులై
భటవర్గంబగు నందిముఖ్యగణము ల్పాలించుచుం గ్రాల ను
త్కటదుఃఖావిలమానసాంబుజులు సంత్యక్తాత్మసంస్థాయులై
విటపిచ్ఛాయ సమాశ్రయించి యచటన్ వేర్వేఱ నాల్మాసముల్ ౨౯౯

—• పార్వతి యింద్రాదుల శపించుట •—

సీ॥ సకలభూతముల హృత్స్థలిఁ బార్వతిం గూడి యైదుమోములతోడ నలరువాని
అలఘు జటాజూటమావరింపఁగఁ దల బలుకిరీటము వెట్టి చెలఁగువాని
అజగవ శూల ఖట్వాంగాదికంబులం బదిచేతులం దాల్చి పరఁగువాని
కర్పూరముంబోలెఁ గడుగౌరమగు మేన వెలిబూదియులఁది భాసిలెడివాని
పాపజందెంబులం దొడ్గి పైని జింకతోలు గజచర్మముం గప్పి క్రాలువాని
ప్రతిమ నావాహనముచేసి భక్తిమై షడక్షరజపంబు సేయుచు నధికనిష్ఠ

కం॥ వ్రతచర్యఁబూని యీవిధి సుతపము గావించి" రనుడు శూద్రుఁడు మునితో
"వ్రతచర్యయనుచు నేగతిఁ గృతమగుచోఁ జెప్పఁబడునో కీర్తింపఁగదే.

తే॥ తావక వచోమృతం బెంతత్రావినను మహాత్మ! సంతృప్తిగాదయ్యె" నని యనుటయు
గాలవుఁడు పైజవనువంకఁ గరుణఁజూచి యెంతయును సంతసంబున నిట్టులనియె.

సీ॥ "మసనంపు వెలిబూది మఱి పాపజందెంబు ఖట్వాంగమును బటికంపుఁబేరు
తలకాయపుత్తిలదండ కపాలంబు నచ్చెరువొదవించు నైదునోళ్ళ
సిగమీఁదఁజుట్టిన సొగసైన నెలరేక దొడ్డయేనికతోలు దుప్పటంబు
ఫణికుండలద్వయి బలువుగంటలజంట పులితోలుగోచి ముమ్మొనలవాలు

జపముసేయుటెమా వ్రితచర్యయనఁగ. నీ సులక్షణముల లక్ష్యమే మదుక్త.
మట్లు శతరుద్రిజపమును నాచరించి యల మహావిష్ణువునుబోలె నధికభక్తి

ఆ॥ సోము వరదు షోడశోపచారంబుల నగ్నిముఖుసులైన యఖిలసురులు
వారి పరుండియున్న యానాల్గునెలలుఁ బూజించి కరము శుద్ధిఁగాంచుటయును

తే॥ సంతసించి జీవాత్ముండు సకలభూతదృక్కు నగు రుద్రుఁడిచ్చెను ధీవికాస.
మంత యోజించి తెలుగంటు లగ్నిదేవు సన్నుతించి ప్రసన్నుని సల్పుకొనిరి. ౧౦౬

మత్తకోకిల॥ కార్యసాధనతత్పరుండయి కర్మసాక్షి మహాద్యుతిన్
భార్య భర్త పరున్నచోటికిఁ బావురంబయి పోయి యా
శ్చర్యకార్యవశుంతలుంతనసర్వణాదులఁ దన్మన
శ్చార్యమును బొనరింపఁ గన్గొని చంద్రశేఖరుఁ డంతయున్ ౧౦౭

ఆ॥ హేతువెఱిఁగి యూర్ధ్వరేతస్సు దాని వక్త్రమున వదలుటయును దాల్చి దాని
ఒక్కగంతులోన నుదవసితంబు వెల్వలికి దూఁకె నార! పావురాయి. ౧౦౮

ఉ॥ పావుర మావలం బడుడుఁ బార్వతి స్వాశ్రమమెల్ల వ్యర్థమై
పోవుట కాగ్రహించి సురపుంగవులం గని "పుత్రహీనతన్
గ్రావములై వసింపుఁడికఁ గావలు" లంచు శపించె. దీనులై
యావిడ కాళ్ళమీఁదఁబడిఁ బ్రార్థనసేసిరి వార లీవిధిన్.

సీ॥ తల్లివీవు సమస్తదైవతములకును సాక్షివీవు సమస్తజగములకును
జగదుదయస్థితి సంహారకర్త్రి వపర్ణవు నిత్యరూపవు వరేణ్య
వఖిలరూపవును మంత్రారాధ్యవును సనాతనవు వసుంధరవును వరదవు
భూతధాత్రివి మహాభూతాశ్రితవును స్వాహారూపమున నధ్వరాదిఫలద
వజహరీశ్వరాదులందున మంత్రయంత్రయుతవును నిరంజనవు మహేశ్వ
రివియు మంత్రబీజమవు విశ్వబీజలయస్థితివియు నాదు వంబ! నీవు. ౧౦౯

కం॥ ఈవు మహాలక్ష్మివియును నీవు మహాకాళివియు సురేశ్వరివి మహా
దేవివియు మహారూపవు నీవు మహామాయవు జగదీశ్వరి వరయున్. ౧౧౦

ఆ॥ తపములను ధరించుదానవు దోషత్రయావృతోద్భవముల నధికశ్రేయ
మిచ్చునట్టిదాన వికను భూతప్రకృతిస్వరూపవును నుతింపఁదరమె. ౧౧౧

కం॥ మాయాబీజవరప్రదవై యిల బిల్వముల నెవ్వ రర్చింతురో యా
ధీయుతుల కిత్తు రాజ్యం.బేయిష్టము నేని యిత్తు వికసిద్ధిదవున్. ౧౧౨

శా॥ చాతుర్మాస్యను బిల్వపత్రముల నిన్ శ్రద్ధన్ సమర్చించు నే
భూతశ్రేణి మనోరథంబు లెపుడుం బూరింప సొంతంబుగా
శీతక్ష్మాధరసూతివై తి. వెదియున్ సిద్ధింపఁగంజేతు. వా
చాతుర్మాస్య మహాఫలప్రదము నీసంసేవ కాత్యాయనీ! ౧౧౩

చ॥ ఎవ రనయంబు లోకమున నీశ్వరుతోడను గూడియున్న నిన్
బ్రవిమలబిల్వపత్రముల భక్తిభజింతురొ వారలన్ వృథా
లవమును సంస్పృశింపదు, కొలల్దరిఁజేరవు. నేఁటినుండి నీ
వవుదువు జ్ఞానదాయినివి యట్లు యజించెడివారి కంబికా ! ౨౧౪

కం॥ చాతుర్మాస్య మహాఫల మేతద్బిల్వం బుమామహేశుల యలఘు
ప్రీతికి విధివర్ధ్తము. మాతా ! యక్షయముగాదె మాకే డవనిన్. ౨౧౫

మ॥ తులసీవృక్షమునందు లక్ష్మివలె నీదుశ్రీవిష్ణుసం దీవు సం
జులవహా మూర్తిన్ నభీష్టదాత్రి వగుచుం జూపట్టుచుం. దందునన్
దులసీవృక్షము బిల్వవృక్షమును జాతుర్మాస్య సేవించినన్
ఫల మత్యంత" మటంచిటు ల్సురలు సంప్రార్థించి రీశాని నాన్ ౨౧౬

ఉ॥ పైజవనుండు గాలవుని పక్కకుఁ జక్కఁగ మోము ద్రిప్పి "యే
యోజఁ దులస్యనోకహము నొంది వసించెడి లక్ష్మి? భూమిభృ
ద్రాజతనూజ బిల్వమున రాజిలనుండిన హేతువేమి ? య
వ్యాజకృపన్ వచింపు మిదియంతయు" నా విని యాతఁడిట్లనున్. ౨౧౭

మ॥ "మును దేవాసురయుద్ధమందు బలదర్ప ద్దానవు ల్వేల్పులన్
మననీకుండుడు వారు భీతిఁ జని బ్రహ్మంగూర్చి జోహారొన
ర్చి నుతుల్సేయ నతండు "మీ మొగములం జెల్వంబు లోపించె. నే
మి నిమిత్తంబు మదీయగేహమునకున్ మీరందఱుం గూడిరాన్ ?" ౨౧౮

క॥ అన "నని నద్భుతకారులు దనుజు ల్మముఁ బుందురేఁగ దంచుటవలనన్
నినువచ్చి శరణుఁజొచ్చితి. మనఘా ! రక్షింపు" నాఁగ నతఁడిట్లనియెన్. ౨౧౯

ఆ॥ "ఎవరిపక్షమందు నేనుండఁజాల మీయుభయులందు నాకవిభువులార !.
ధర్మమాశ్రయించి తగనుండు మీమొఱలఁ జెప్పెదను నుపాయ మిప్పు డొకటి.

క॥ హరిహరభక్తుల కొకపరి పరస్పరము వివాదమగుడుఁ బరమేశ్వరుఁ డ
చ్చెరువగురూపము దాలిచె హరిభక్తులతోడ నైక్యమందినవాఁడై. ౨౨౦

సీ॥ అర్ధదేహంబునం దంబుజనాభుండు శేషార్ధమున ఫణిభూషణుండు
ఏకత్రి కమలాలయేశుని చిహ్నంబు లన్యత్రి త్రిపురాభియాతిచిహ్న
లొక వైపువాహన మురగాంతకుఁడు మఱియొక వైపువాహన ముక్షరాజు
వామార్ధగాత్రంబు వారివాహాభంబు కర్పూరగౌరంబు కడమతనువు
అట్టి హరిహరాత్మమగు రూపు దాల్చెడు జగము తదుభయైక్యసమతఁబరఁగ
జగము తదుభయైక్య సమమయి యారీతి భేదమతులనెల్ల బిలుకుమార్చె. ౨౨౧

—♦ అశ్వత్థమహిమ. ♦—

సీ॥ అటు శ్రుతిస్మృత్యర్థహారులైన హైతుకు లొగిఁ బ్రపంచమున లేకుండనైరి.
పాపండులెల్ల రబ్రముఁజెంది ముక్తిమార్గముపట్టి రాత్మమార్గముల వదలి.
తన్మూర్తిఁ మందరధరమునం బ్రమథాదిపరివృతం బదిమొద. ల్ప్రస్తుతమును.
జగదుదయస్థితిసంహారకారిణి. యఖిలబీజంబు. ననంతకమును.
హరిహరాత్మకంబు. నఖిలయోగిధ్యేయ. మనయ మర్చనీయ. మఘహరంబు.
ముక్తిగోరు ప్రజయు సక్తిమై దాని ధ్యానించి పరమపదము గాంచఁగలదు. ౨౫౪
తే॥ ప్రాణికోటికి నాధారమహా గుణము లతిక్రమించిన హరిహరదేవమూర్తిఁ
హరి పరుండంగ ధ్యానించినట్టివాఁడు నరుఁడుగాఁడిఁక వాఁడు నిర్జరుఁడెకాని.
క॥ మందరగిరికిఁ బోయిన యందఱ కిష్టంబు లొసఁగు హరిహరుఁ" డని యీ
చందమున ధాత తత్సురబృందముతో నని యటనె యదృశ్యుండగుడుఁ ౨౫౫
ఉ॥ మందరపర్వతంబున కమర్త్యులు వోయి యటఁ మహేశుఁ ద
త్సుందరి బిల్వభూమిరుహసుస్థితఁ దత్తులసీద్రుమస్థయా
నిందిర నందఱుఁ వెదకి యెల్లెడలఁ భ్రమియించి. రేమనఁ.
ముందు ప్రపంచ మంతయును భూజమయంబచుమీ జఘన్యజా! ౨౫౬
శా॥ ఆవృక్షంబులు దేవతాంశములచే నావిర్భవంబంది యెం
తేవతిఁల్లెడి. వానిఁ దాఁకియె జనం బేనశ్చయత్యక్తమహా.
గోవిందుండు పరుండినప్డు మఱియుఁ ఘోరాఘము ల్వాయు. న
ట్లావేల్పు ల్శివుఁగాన కద్రి మనుచో నాకాశవా కిట్లనెఁ. ౨౫౭
ఆ॥ "ఈశ్వరుండు శౌరి యెల్లభూతంబులమీఁదికరుణఁ జెట్లమీఁదనుండు.
రందులోఁ స్వపాపులౌచుఁ జాతుర్మాస్య వదలకుండనుండు వానియందు. ౨౫౮
ఆ॥ అట్లుగాన సేవ్య మశ్వత్థవృక్షంబు. మందవారమందు నుఱియు సేవ్య.
మహరహంబుఁజేయు నశ్వత్థసంస్పర్శనమునఁ బాతకంబు నాశమొందు. ౨౫౯
ఆ॥ పాలు నూగుపిండి బాగుగాఁ గలిపి యశ్వత్థమూలమందు భక్తితోడ
పోయునట్టివాని పూర్వికుల్ తృప్తాస్మయనుదు. శౌర! తన్మహత్త్వమేమొ. ౨౬౦
సీ॥ గంధపుష్పాదులం గరమలంకృతమైన యశ్వత్థ మఘరోగహారము కరము.
మానసంబున బిట్టు ధ్యానింపఁబడినట్టి యశ్వత్థ మఘరోగహారము కరము.
ఎంతయు భక్తిమై నీక్షింపఁగంబడ్డ యశ్వత్థ మఘరోగహారము కరము.
సేచనాదులచేత సేవ్యమానంబగు నశ్వత్థ మఘరోగహారము కరము.

తవిలి యనినట్టి వినినట్టి దాని పేరె యగ్గలము జ్ఞానదము పాపహరము కరము.
హరిపరుండినయాపుడైన మతియువరము. ఇంతకంటెను వాక్రువ్వ నేరితరము.

సీ॥ అగ్గలంబగుభక్తి నర్ఘ్యపాద్యాదులం బూజ్యమానంబౌచుఁ బొల్చునదియు
పాదునం డెల్లప్డుఁ బరిపూర్ణమైయుండు కీలాలముల మున్గి తేలునదియు
అఖిలామయంబుల హరియించుచుం బ్రాణివిసరంబునకు సౌఖ్య మొసఁగునదియు
సేచనాదులఁ దన్ను సేవించుజనముల కలుషంబులన్నింటిఁ దోలఁచునదియు
నైన రావిమ్రాను నభిధానమేనియు నోట నుచ్చరింప నోచువారి
కమరవర్యులార! యమలోకభయ ముండ. దింతకన్నఁజెప్ప నేమిగలదు. ౨౩౨

తే॥ కుంకుమమునను మలయజపంకమునను రావిమ్రానికిఁబూసి యర్చనము సేయు
నట్టివానికిఁ దాపత్రియంబు తొలఁగుఁ. గలుగు వైకుంఠపురమున గణతగూడ. ౨౩౩

శ్లో॥ దుస్స్వప్నం దుష్టచింతాంచ దుష్టజ్వరపరాభవాన్
విలయం నయ పాపాని పిప్పల త్వం హరిప్రియ॥ ౨౩౪

క॥ అను నీమంత్రముచే నేజను లశ్వత్థంబుపూజ సల్పెదరో వా
రను నెల్లపనులు సేయుచు ననుకూలుండగుచునుండు యముఁ డనయంబున్. ౨౩౫

క॥ చాతుర్మాస్యంబునహరి ప్రీతిమెయిం బిప్పలమునఁ బీఠంబిడి ధా
త్రీతలసంగతనూతన శీతాంభఃపాయినాఁగ సేవించుఁజుడీ. ౨౩౬

క॥ సలిలము హరి. సలిలతిచే నల హరియె మహారసంబు. నటుగావున మ్రాఁ
కులయం దెల్లపు డుండెడి జలజాక్షుఁడు కొలలఁదొలఁచుఁ జాతుర్మాస్యన్. ౨౩౭

తే॥ సకలభూతగతుండగు చక్రపాణి జగతి కాప్యాయనంబును సల్పుచుండు.
అట్టు లశ్వత్థగతుఁడైనహరి కెరంగువారు పడ రెన్నటికిఁగూడ నారకమున. ౨౩౮

క॥ రావిం బావితతనుఁడై యేవాఁ డిల నాటు వానియేనశ్చయముల్
వేవేలైనను గానీ యావెంటనె విలయమొందు నాశ్చర్యముగన్. ౨౩౯

క॥ రావి సమస్తాగమములఁ బావనము శుభప్రదంబుఁ బరికింపంగన్.
కైవల్యంబునొసంగెడి యావృక్షము రోపితంబు ధ్యాతము నగుచున్. ౨౪౦

ఆ॥ రావిఁగాలువెట్టు కావలునకు బ్రహ్మహత్య సంఘటించు. నసవసరము
గం గుదించునట్టి కలుషాత్ముఁడుండును నిరయమందుఁగూలు నిశ్చయముగ. ౨౪౧

సీ॥ అశ్వత్థమూలంబు నాశ్రయించివసించు విష్ణుదేవుఁడు సర్వవేళలందు.
అశ్వత్థతరుగుల్మ మందేఁబాయకయుండు కేశవుండు రవిప్రకాశమునను.
అశ్వత్థశాఖలం దారూఢుఁడై మీఱు నారాయణుఁడు తానవారతమును.
అశ్వత్థపత్రంబులందుఁ గూరుకుఁజెందు భగవానుఁడగుహరి పవ్వళించి.

మఱియు నశ్వత్థఫలముల మను ఘనముగ నఖిలదేవతలంగూడి యచ్యుతుండు.
గాన నశ్వత్థసంసేవ మానవులకు నహరహంబును గరణీయ. మఘహరమును. ౨౪౨
క॥ ఏనాఁడుచేయుపాపం బానాఁడే విలయమొందు నశ్వత్థార్చన్.
గాన సదా యది కార్యమ. జ్ఞానప్రద మందు మఱియుఁ జాతుర్మాస్యన్. ౨౪౩

— ♦ పాలాశమహిమ. ♦ —

శా॥ ఆ యశ్వత్థమహీజమే హరి. పలాశానోకహంబున్ ఘన
చ్ఛాయం బాదిములైన కోవిదులచే సంసేవ్యమానంబు. త
చ్ఛ్రీయశ్శాఖి బహూపచారములచే సేవించినం బ్రీతి దీ
ర్ఘాయుర్మఖ్యసమీప్సితంబు లిడు. ఘోరాంహస్సులం గూల్చున్. ౨౪౪
క॥ మూఁడాకులుండు దానికి. నేడుక నడుమన్వసించు విష్ణుఁడు. వలగా
నూడును వేలుపుఁబెద్దయు జోడుగఁ గుడియెడమలందు సుఖముండుఁ సదా. ౨౪౫
క॥ మోదుగునాకులవిస్తరిలో దినదినమును భుజించులోకము పరమా
హ్లాదముతోడను వెయి హయమేధములం జేసిపడయు మేలును బడయున్. ౨౪౬
కం॥ చాతుర్మాస్యము సాంతము పూతమగు పలాశపాత్రమునఁ దిను మనుజ
వ్రాతము ముక్తికిఁ బాత్రంబై తీరును. లేదు సంశయం బిద్దానన్. ౨౪౭
ఆ॥ క్షీరముననొ లేక నీరమ్మునవొ ప్రీతిభానువారముననుభక్తిఁ గడిగి
యా పలాశభూరుహమును జాతుర్మాస్యమున యజించుప్రజయు ముక్తమగును.
తే॥ పొద్దుటను లేచి కింశుకభూమిరుహముదరిసెనముచేసికొనియెడినరుఁడుగూడ
పాపములనుండి ముక్తుఁడై పరమపదము పడయు. నేమిటికిఁక బహుభాషితములు.
ఆ॥ కింశుకంబు సర్వగీర్వాణులకును నాధారభూత. మిఁకను ధర్మసాధ
నమును. దాని కేస్థలమున లోభంబుండు నాస్థలమునఁబూజ్య మా ద్రుమంబు. ౨౫౦
తే॥ ఎవ్విధంబున బ్రాహ్మణుఁ డెల్లవర్ణములను ముఖ్యతముండయి పొలుచువాఁడొ
అవ్విధంబున బ్రహ్మద్రు వఖిలవృక్షముల మహోత్తమమయి ధాత్రి నలరుచుండు.
సీ॥ అద్దానిమూలమం దనయ ముండును హరం. డద్దాని స్కంధమం దలరు శౌరి.
అద్దానిశాఖలం దధివసించును రుద్రుఁ. డద్దాని పర్ణము లద్దె శివున
కద్దానిపూలలో నిద్దురించుఁ బురారి. యద్దానిపం డ్లాశ్రియము గణపతి.
కద్దానితోట యిల్లిల్ల గంగాపతి. కద్దాని మజ్జ దిగ్గాడు భవుఁడు.
తత్ప్రిశాఖల నీశుండు తాండవించు. నప్పలాశము సర్వంబు హరహితంబు.
హరుఁడు కర్పూరధవళుఁడైనట్లుబ్రహ్మరూపమగు నది సితవర్ణమై పరంగు. ౨౫౧

ఆ॥ అరివినాశనార్థ మఘపరిహారార్థ మభిమతాఖిలార్థ మది విచింత్య.
మెల్లపాపములను నీఁగుఁ జాతుర్మాస్య దానిపూజ వినుతి ధ్యానమునను. ౮౫౩
శా॥ దేవస్తుత్యము దేవబీజమును నై దీపించుచుఁ మూర్తమై
తా వెల్గొందెడి బ్రహ్మ మైనయది యేతద్బ్రహ్మవృక్షంబు. సం
సేవింపందగు స్థాణురూపమగు నీచెట్టుఁ సదాశ్రిద్ధ. స
ద్యో విచ్ఛిన్నములౌను బాపములు చాతుర్మాస్య సేవించినఁ. ౮౫౪

—• తులసీమాహాత్మ్యము. •—

ఆ॥ అలఘుఫలదమైన తులసి యద్గృహమున వేసి నీరుపోసి పెంచఁబడునొ
తద్గృహంబునందు దారిద్ర్య మేమాత్రి ముండ దెన్నటికిని ఖండితముగ. ౮౫౫
క॥ తులసీదర్శనమునసే కలుషంబులు తొలఁగు. హరికిఁ గడువల్లభయౌ
తులసి సుధాబిందువుచేఁ గలిగెను సంపద్వివృద్ధికరమగుపొంటెఁ. ౮౫౬
క॥ తులసీదళములతోడం గలితంబైనట్టి నీటికణ మెక్కటియే
బలుభక్తిఁ ద్రావువారల కలుషంబులఁ దొలఁచుశక్తి గలదయి యుండుఁ. ౮౫౭
సీ॥ ఎద్దానిమూలమం దెపుడు నుండును లక్ష్మి యత్స్కంధసంస్థిత యబ్ధిజాత
ఎద్దానియాకులం దెల్లప్డు మనును శ్రీ యొద్దాని కొమ్మలం దెసఁగుఁ గమల
ఎద్దానిపువులయం దిందిర నివసించు యత్ఫలవసతి దుగ్ధాబ్ధిజనిత
ఎద్దాని పైబెర డిరవు హరిప్రియ కబ్జవాస చెలంగు యత్సుమజ్జ
దేనిశుష్కకాష్ట మౌను జగద్వ్యాపినికి స్వరూప మట్టి నిఖిలరూప
మైన తులసి యుత్కటానందదాత్రి. తత్ప్రశకుండు చనఁడు యమునిపురికి. ౮౫౮
సీ॥ తల తులసీదళకలితముం బొనరింప యమయాతనంబడ దవనిజనము.
వదనంబు తులసికిం బదముగావించిన నిర్వాణసుఖమబ్బు నిశ్చయముగ.
కరయుగి తులసిచేఁ గర మలంకృతముగాఁ దాపత్రయంబును దలఁగుదూర.
మెడఁ దులసీమాల పదిలమ్ముచేసినఁ గోరినకోరుకు లొక్కనలువాటు.
అంసమందుఁ దులసి యారోపితంబైనఁ గలుషలిప్తతనులు కారు నరులు.
మెడను దులసిపేరు లిడిన జీవన్ముక్తుఁడగును జనుఁడు సంశయంబులేక. ౮౫౯
తే॥ అఖిలకార్యార్థసాధనియైనతులసిఁ బాపవారిణి నెవ్వాఁడు ప్రత్యహంబు
తద్దయును నీళ్లువోసితాఁ దడుపుచుండు వాఁడు యమపురి కరిగెడివాఁడు కాఁడు.
కం॥ చాతుర్మాస్యమునందున నేతత్తులసీపలాశి కెక్కువభక్తిఁ
చేతులుమోడ్చినమాత్రిన పీ్రితిం గైవల్యమొసఁగుఁ బృథ్వీపప్రిజకుఁ. ౮౬౦

శా॥ నైతేమారి పయస్తరుస్థుఁడగుటం దర్శించి డెందంబునన్
భూతశ్రేణులమీఁదిపేరియుఁ దులసీభూజంబునుం జేరె శ్రీ
ఏతద్దేతువుచేత ధూతమగు ఘోరైనస్సహస్రంబులన్
చాతుర్మాస్యమునందు భక్తిఁ దులసీసంసేవ గావించినన్. ౮౬౧

కం॥ గోవిందస్మరణము తులసీవనసేవనము క్షీరసేచన మెపుడున్
పావనచాతుర్మాస్యను సేవానికి దుర్లభంబు. లేమనవలయున్. ౮౬౨

ఆ॥ చెట్టుచుట్టుఁ బాదుచేసి యయ్యది నిండ నహరహంబు వలసినన్ని పరులు
నీళ్ళుపోసిపోసి నెమ్మమైఁ బెంచెడివాని కులమె పూతమగును బుడమి. ౮౬౩

కం॥ ఏవిధి నల తులసీదురివు తావలముగనున్నలక్ష్మి తా దినదినమున్
వే వృద్ధిఁబొందుఁ గ్రమముగ నావిధి ఫలియించు గేస్తు నాశాలతికల్. ౮౬౪

సీ॥ ఒకయమ్మ పెట్టె వేఱొకయమ్మ పెట్టలేదని కుందఁ డెఁక వర్ణి యాత్మలోన.
దారపుత్రాదులందఱి నెటుపోషింతునని యేడ్వఁ డెఁక గృహి మనమునందు.
కందమూలాదు లిందెందులే వెట్లని వందురఁ డెఁక నెద వననివాసి.
భిక్షు కెవ్వరు నేఁడు పిలువరై రెట్లోకో యని పరివ్రాట్టింక నగడుపడఁడు.
ఎవ్వ రేపని చెప్ప రెట్లీదినంబు గడచునో కో యంచుఁ బ్రకృతులు మిడుకఁబోరు.
తులసిపూజను శ్రద్ధమై సలిపిరేని హరి హరించును రాకుండ నన్ని వెతలు. ౮౬౫

కం॥ బహురసపరిభావితవిగ్రహుఁడయి హరి యొకఁడె యెల్లక్ష్మాజములందున్
గహిమించుచుండు. నాతనిమహిమంబును బొగడఁదరమె మతిశాలులకున్. ౮౬౬

కం॥ స్మరియింపఁబడియె నిరతం బురుదుఃఖాదికము లంత మొందించెడి యిం
దిరయును దులసీనామకతరువరమునఁ దిరముగాను దా వసియించెన్. ౮౬౭

—* బిల్వోత్పత్తి *—

ఆ॥ బిల్వపత్రమహత్త్వంబు వేనికేని జెప్పశక్యంబుగానిది యెప్పటికిని.
నిన్ను గుఱియించి యున్నదియున్నయట్టు లేను వచియింతు నాలింపు మింద్ర! యిఁకను!
తే॥ గట్టురాయనిపట్టి యొక్కట విహారమాచరించి శ్రమంపడి యాస్యఫలక
మున జనించిన చెమ్మటబొట్టొకండు భూతలంబునఁ బడవైచి పోవుటయును
ఆ॥ మలలమిన్నయైన మందగమందు మొల్చినది యొక్కమ్రాను చెలువుగలిగి.
వెండి యొకప్పుడటకు విహరించుటకునుగా నరిగి గిరికుమారి యచటనచట
కం॥ తిరుగుచు నామ్రానుఁగని కర మాశ్చర్యంబువొంది కడుఁ బ్రేమసులై
పరఁగెడి జయకును విజయకు ధరణీజాతంబుఁజూపి తగ నిట్లనియెన్. ౮౭౧

ఆ॥ "దివ్యమగుచు నడవి దీపించు నియ్యది యేమిచెట్టొ కాని యెఱుఁగఁబడదు.
కరము సుందరంబుగానుండి యెంతయు సంతసంబుగొలిపె సకియలార !" ౭౨౨

చం॥ అనియిటులుచ్చరించుటయు నందు జయాఖ్యసఖీవతంస మి
ట్లనియెను. "దేవి ! తావకముఖాబ్జగళచ్ఛ్రమవారిబిందుసం
జనితమ యీమహీజ. మఘసంక్షయకారి. సమర్చనీయ. మి
య్యనుపమమైనవృక్షమున కాఖ్య విధింపుము నీవు చెచ్చెరన్" ౭౨౩

మ॥ అనియిబ్భంగివచించుడున్ గిరిజ "యోయబ్జాక్షి ! యీవృక్ష ము
ర్విని భేదించి సముద్గతంబు. కనుకన్ బిల్వాఖ్య మిద్దానికిన్
జనుఁ. దత్పత్రము లాహరింప దొరయా. శ్రద్ధాయుతం బస్మద
ర్చనముంజేసినఁ గోరుకోర్కె యెదియున్ సంసిద్ధిగాంచుంజుమీ. ౭౨౪

ఉత్సాహము॥ బిల్వపత్రములనుజూచి ప్రీతి వానితోడ నన్
గొల్వఁదలఁచుమాత్ర ధనము గురియుచుండు వారికిన్.
చెల్వ మమరియున్న దాని చిగురు మెసవనెంచినన్
నిల్వ వఘసహస్రములును నిశ్చయముగఁ బ్రిజలకున్. ౭౨౫

క॥ తల మారేడుదళాగ్రంబులతో నెవ్వాఁడు కలితముం జేసెడినో
బలువైన యామ్యయాతనవలని వెతలు కుడువఁబోఁడు వాఁడిఁక నెప్డున్" ౭౨౬

కం॥ అనిపలికి పార్వతీదేవి నిజావాసంబుఁజేరె వేడుకతోడన్
వెనువెంట జయయు విజయయుఁ జనుదేర గణాన్వితముగ జంభవిభేదీ !

సీ॥ తన్మూలమునసుండుఁ దగ గిరిజాదేవి. దాక్షాయణీదేవి దానిబోదె.
తచ్ఛాఖలను మను దాను మహేశ్వరి పార్వతీదేవి తత్పత్రములను.
గాయుల నలరారుఁ గాత్యాయనీదేవి. పట్టు గౌరీదేవి భాసిలెడిని.
మధ్యవల్కలమున మఱియు నపర్ణయుఁ బుష్పంబులను దుర్గ పొలుపుగాంచు.
ఒప్పుశాఖాంగకంబుల నుమ క్రమముగఁ. బ్రాణిరక్షణకాంక్షయై రుద్రాణియును
క్రాలు నవకోటిశక్తులు కంటకములఁ.గాన బిల్వంబు శ్రేష్ఠంబు కలుషహరము.

తే॥ పావనంబగు మారేడుపత్రములను జగముతల్లికిఁ బూజలు సల్పిరేని
ఏదికోరిన నయ్యదియెల్ల రూఢి నపుడ సిద్ధింపఁగలదు సహస్రనయన ! ౭౨౭

తే॥ అమ్మహేశ్వరి మోక్షదాయక విశుద్ధరూప గిరిజ పళాశభూరుహముఁజేరి
మనెడిశంకరు నీక్షించి తనదులీల నయ్యె శిఖిపులరూప యేమందునింక॥ ౭౨౮

—* పార్వతి విష్ణువును శపించుట. *—

మ॥ అని యిబ్భంగి వచించి స్పష్టముగ నయ్యాకాశవాణిఁగ నిం
ద్రునితోఁగూడి సమస్తదేవతలుఁ జాతుర్మాస్యరాఁ దచ్ఛతు

ర్ఘనవృతుంబుల కైక్యభావమున నర్ఘ్యంబిచ్చి పూజించి. రే
మనివాసుత్రైను దనమ్మహావ్రతము కాదా! నీకు నే నిర్చ్యెదన్. ౮౮౦

కం॥ చాతుర్మాస్యము ముగియుడు దైతేయద్వేషణులకు దర్శనమిడి సం
ప్రీతిని హరిహరదేవుఁడు కాతరులైయున్న వారిఁగని యిట్లనియెన్. ౮౮౧

కం॥ "మీ రిఁకఁ జనుఁడు మహావ్రతధారుల్! దైత్యాసు లఖిలదానవులను నే
మారిమసంగెద. మీయధికారములను ననుభవింపఁగడఁగుఁడు ప్రీతిన్." ౮౮౨

ఆ॥ అని యిటుల్వచించి యట నేకరూపులు నరిహరులును నైన హరిహరులు గ
ణంబులకును దివిదివనాథులకును భేదబుద్ధి తొలఁగఁజేసి పుచ్చుటయును. ౮౮౩

కం॥ ఆ తెలుగంట్లు విమానవ్రాతముపై నరిగి భేదవాదంబులు వో
ధూతాసురకృతబాధత స్వాతంత్ర్యంబునువహించి సౌఖ్యంపడుచున్. ౮౮౪

తే॥ పార్వతీశాపమునకైన భయముతోడఁ దన్మహేశ్వరి బిల్వపత్రములతోడ
బిట్టుపూజించి నుతిసేయఁ బ్రీతయగుచు నెంతయుం గృప నాదేవి యిట్లులనియె.

తే॥ "నాదుశాపంబు వ్యర్థంబుగా.దయినను మీరు శిలలయియుందురు మేదిని. దివి
నొనవ దది.పూలనమ్మనయూరలోనఁ గట్టెలమ్మనచందంబు గాకయుండ.

మ॥ నరలోకంబున రాతివిగ్రహముల నాశ్రయించు చెల్లప్పుడున్
గన మర్చించెడివారికిన్ వరదులై ఖ్యాతిన్ సమాజింతు రం
దఱుఁ.బాణిగ్రహణంబునన్ విహితులౌ తత్తత్కుమారాళికిన్
సురలారా! ప్రజలొచునతిన్ లెద రచ్చోటం గుమార్యాళికిన్." ౮౮౭

మ॥ అని యిబ్భంగి ననుగ్రహించుటయు సర్వామర్త్యులుం దద్భయం
బున నస్తాత్మత భక్తవాంఛితములం బూరించుకొం చర్చలన్
మని. రింకం గనిదీర కంబిక రమానాథున్ స్వనాథుం గనుం
గొని పెల్చన్ స్ఫురితాధరోష్ఠయగుచుం గోపంబుతో నిట్లనున్. ౮౮౮

స్రగ్విణి॥ "రమేశా!నీవైనం దగదిదియనన్ రాదె శివుతో.
కుమారుండై. తాహేతువున శిలవై యుందుదు వికన్.
తమిస్రారాట్పూచ్చుండును నుపలమా ధాత్ర్యమరశా
పమే లింగాకారంబగుటకయి పూర్వంబ మనుటన్." ౮౮౯

తే॥ అనినవిని విష్ణుభగవానుఁడమ్మహేశిఁ బార్వతీదేవి ననుకూలపఱచుకొనుచు
క్షోణితలమున నెన్నొన లోనక మ్రొక్కి యెంతయును స్తోత్రపూర్వకమిట్లులనియె.

సీ॥ "సతము మహాదేవు సఖివై మహావ్రతదీక్షఁబూనిన మహాదేవివీవు.
సత్త్వరజోగుణసంస్థాయినివిధైన సత్త్వమతామసీశక్తి వీవు.
మాతాత్రయంబున మహితవై యుండెడి ఘనగుణత్రయవిభావినివి నీవు.
అఖిలజగద్వ్యాపకాద్భుతరూపవౌ మాయాదికంబుల మాతవీవు.

సర్వరూపవగుచు జనులకు సంతిచ్చు రూపసాధ్యవౌ నరూపవీవు.
ఆగమముల మాట నభినుతమైన యోంకారమీవు కావె కరితుభగీశ ! ౯౧
తే॥ లీల ఫలవేళ్లలో మహాకాళివియును లలి సరస్వతివియు మహాలక్ష్మివియును
నీవయాదు. వమట్కారమీవె. మఱియు రాగిణివినీవయాను. విరాగిణివియు.
ఆ॥ భూతధాత్రి ! నీవుజోత. శుభా ! నీవునతి. విరాగిణీ ! ప్రణామమిదిగో.
శివ ! జోహారునీకు. చేకొనవికరాళి ! మత్కృతంబులౌ నమస్కృతులను " ౯౩
క॥ అనియిట్లు స్తుతించుటయును మనమున సంతోషమొంది మహిభృత్సూత్రి
ట్టనుభవ పరమోదారంబును మిథ్యారోపసహితమును నగు నుడులన్. ౯౪
ఆ॥ " నాదుశాప మోజనార్దన ! తిరుగదు నీయెడలనుగూడ నిక్కువంబు.
ఉర్విసైన నీవు యోగీశ్వరులకుఁ గైవల్యదాయివగుచు వఱలెదవు. ౯౫
క॥ భక్తులకోరికలొసఁగుచు వ్యక్తుఁడవయియే వసింతు వైకుంఠా ! యీ
ఉక్తార్థంబునఁ బావకశక్తి మఱింతయయియుండుఁ బాతురాత్మస్యన్ ౯౬
సీ॥ అంభోజసంభవు నఖముగోమూర్తియై జనియించె నేయమ జగములోన
ఏయమ యగ్గలంబింపైనరాశుల సారంబునుండి తా నేరుపడియె
స్వపయఃప్రవాహానుస్నాతుల కేయమ శ్రేయఃప్రదాత్రియై చెలువుగాంచు
తరుగని మధురపాథస్సులతోనిండి యేయమ రహిఁ బ్రవహించుచుండు
అట్టిగండకినది స్వచ్ఛమైననీట నయ్యెడిని నీనివాస మింకియ్యకొనుము.
ప్రీతి నిరువదినాలుగుభేదములను గాంచుచుండు పురాణజ్ఞు లెంచినిన్ను. ౯౭
సీ॥ బంగారమాస్యంబునం గల్గి బుధులచే నవని సాలగ్రామ మనఁగఁబడెదు.
తేజంపుముద్దవై దీప్తివహించుచు వర్తులాకృతితోడ వఱలెదవు.
సర్వసామర్థ్యంబు సంగతంబైయుండ శ్రీసమేతుండవై చెలఁగఁగలవు.
ఉత్తమోత్తములైన యోగులకుంగూడ మోక్షప్రదాతవై మురియఁగలవు.
వేయిమాటలేల విష్ణూ ! శిలాగతుండవైనయట్టి నీ కనూనభక్తి
సేవఁజేయుజనులు చింతించినదియెల్ల నొసఁగఁగలవు కరుణ నుర్విసీవు.
తే॥ శిలయందలరారెడి నినుఁ దులసీదళములను భక్తితోఁ బూజింపం
గలయట్టిమనుజులకు దవ్వులనుండదు మోక్షలక్ష్మి బూచులగొంగా ! ౯౯
క॥ చక్రాంకితసర్వాంగ మవక్రంబును నైనశిలను వఱలు నిను నో
చక్రీ ! సందర్శించిన యాక్రూరుఁడుగూడఁ జనఁడు యమునింటికిఁకన్ " ౧౦౦
క॥ అనివాక్రుచ్చెను నుమ. యీయనువున. భగవానుఁడైన హరి యుపలత్వం
బెనసినవాఁడు. వచించితి ఘనసాలగ్రామమునకుఁ గల కారణమున్. ౧౦౧
క॥ గోవిందుండు మహాశాపావృతుఁడై చనియెఁ దనదు నాలయమునకున్.
గ్రావాత్మజాతయు మహాదేవుని శపియించి ప్రణతిఁ దృప్తియుఁ బెట్టెన్.
తే॥ అట్లు భవభూతభవ్యభూతాదికృత్తు నఖిలసంస్థితినాశాంతుఁ డవ్విధుండె.
కమలతోఁగూడి యతఁడును గౌరిఁగూడి శంకరుండును నాల్గువృక్షముల మనిరి.

—♦ వృక్షమాహాత్మ్యము ♦—

తే॥ అనుడు శూద్రుఁ డిట్టులనియెఁ. "చాతుర్మాస్యముననుఁ సర్వవృక్షములను దేవ
తలు వసించుటయును దద్వృక్షరూపులై యలరుచుండుటయు మహాద్భుతంబు.

క॥ భగవానుఁడ! యేసుర లేనగముల నివసింతురో వినం గోరినవాఁ
డఁ. గరుణయుంచి సవిస్తరముగ వక్కాణింపు" మనుడు మునియిట్లనియెన్. ౧౦౫

ఆ॥ "అమృతమందుఁ జలము ననఘ! చాతుర్మాస్య వేళల వృక్షరూప మెనసిసురలు
గానిఁ దాఁ బ్రవచుండుఁ. తత్సేవమున మహాతృప్తియగును జుమ్ము దేవతలకు. ౧౦౬

సీ॥ ఎంతటిబలవంతు నేని యుద్ధంబునం దోహటింపఁగఁ జేయు నురుబలంబు
బలము పెంపొందింపఁగలిగి దుష్ప్రేక్ష్యమై యలరారునట్టి తేజోతిశయము
తేజంబునకు సుంత తీసిపోవనిభంగిఁ గడు రుచిరంబైన యొడలికాంతి
కాంతికిం దగినట్లు కనుముక్కు మొదలైన సకలావయవముల సౌష్ఠవంబు
వాని కన్నిటికిని వన్నె వెట్టెడి లఘువిక్రియంబు గలుగు సక్రమముగ.
తృష్ణదీర్పఁ దగిన కృష్ణాంశసంభవపానముననుజేసి పైజవనుఁడ! ౧౦౭

క॥ నిత్యామృతపానంబున సత్యముగం గలుగుతృప్తి స్వల్పంబ యగున్.
నిత్యముఁ జేయఁగఁబడు తత్కృత్యంబును భోజనముగఁ గీర్తింతురు బుధుల్. ౧౦౮

ఉ॥ కావున నాల్గుమాసములుఁ గ్రోలుచుఁ జెట్ల జగద్ధితంబుకై
దేవతలుం బిపాసఁ దమిదీరఁగ నీరమె త్రావుచుంద్రు. త
త్సేవన మెప్డుచేసినను శ్రేష్ఠమె. శౌరి పరుండఁ జేయు సం
సేవ మతిన్ విశేష. మటు సేవితమౌ తరు విచ్చు సౌఖ్యమున్. ౧౦౯

తే॥ నువ్వులును నీళ్ళుఁ బోసి యనోకహములఁ దడుపుచో నవి బహుకామదంబులగును.
క్షీరభూరుహములకు సక్షీరసలిలసేచనంబు శుభప్రద మోచతుర్థ! ౧౧౦

మ॥ తొలి నేఁజెప్పిన నాల్గుమాసములును చాతుర్మాస్యయం దెంతయున్
ఫలదంబుల్. వటమాశ్రయించి యజుఁడున్ గౌరప్రసూనాఢ్యమై
వెలయుంగాంచు తిలంబునందు మని సావిత్రీమహాదేవియున్
పెలుచం బ్రాణుల కిచ్చుచుండుఁ వరము ల్ప్రేమించి శూద్రాపతీ! ౧౧౧

సీ॥ అత్యంతపారిశుధ్యముగల్గినవి తిలల్. ధర్మార్థములకు సాధనము తిలలు.
నిర్వాణహర్మ్యంపు నిశ్రేణికలు తిలల్. కల్మషపరిహారకములు తిలలు.
ప్రచురమైనట్టి సత్ఫలమిచ్చునవి తిలల్. బలువైరులనుదోల్చు నాలులు తిలలు.
అఖిలపుణ్యంబుల నాదిమంబులు తిలల్. హరిహాయా ద్యమరధాన్యములు తిలలు.

కాన దానంబు లన్నింటిలోనఁగూడ నుర్విఁ దిలదానమత్యంత ముత్తమంబు.
హరిపరుండ విశేషించి యర్చనీయ మా తిలదుగ్రవు స్వశ్రేయసార్థిచేత. ౯౧౨

తే॥ హోమసంయుక్తముగఁ దిల లిచ్చునెడల బ్రహ్మహత్యాదులుం బటాపంచలగును.
సర్వకార్యార్థములకును సాధనములు తిలలు. సావిత్రినాఁ బ్రోక్తములు ధరిత్రి.

ఆ॥ తిలలతోడ స్వపితృదేవతలకుఁ దర్పణంబు చేయనగు జనంబు నిత్య.
మంతకంటెఁగూడ నల్లచాతుర్మాస్యమున విశేషముగను బొనరుచునది. ౯౧౪

సీ॥ తిలలతో హావనంబు సలుపఁగాఁగలిగిన శ్రేయం బమేయమై చెలువుగాంచు.
తిలపాదపమున కంజలిసేసి కొలిచినఁ బున్నెంబు కొంగునందున్న హొన్ను.
తిలవినిర్మిత భక్ష్యముల నారగించిన ధర్మంబునకు నౌను దావలంబు.
తిలపిష్టమున మేన నలుగిడుకొనియును సుకృతంబు నార్జించుఁజూ జనంబు.
శ్రద్ధఁ జేయు తిలల సంస్పర్శనమునను నగును వృషసనాథ మఖిలలోక.
మీలచాలఁ దిలసమీక్షణకృత్యంబు వృజినహారము పుణ్యవృద్ధికరము. ౯౧౫

క॥ చాతుర్మాస్యం గృతమగు నేత త్తిలసేవనమున నిలఁగల మనుజ
వ్రాతము ప్రీతిం గర మనుభూతాఖిలసౌఖ్యమగునుబో వైజవనా! ౯౧౬

ఉ॥ భూతహితంబుపొంటె యవభూరుహ మాశ్రిత మింద్రుచేతఁ ద
త్ఖ్యాతయవార్చ స్పర్శనము దర్శనముల్ సుకృతాప్తి కర్హమౌ
హేతువులౌచు వర్తిలెడి. నీయవలం బితృతర్పణంబు సం
ప్రీతి నొనర్పఁగాఁబడినఁ బేరిమి నయ్యది యక్షయంబగున్. ౯౧౭

సీ॥ సహకారవృక్షంబు రహిఁ బ్రజాపతులును మలయంబు గంధర్వకులపతులును
అగరును గణనాథుఁ డంబుధు ల్ప్రిబ్బలి యక్షులు పున్నాగవృక్షరాజ
మతిమధురాగమం బంబుజబాణుండు నాగకేసరమును నాగరాజు
లగ్ని రక్తాంజన మనిలుండు పూగంబు సిద్ధు లూడుగుఁ దాండ్రిచెట్టు యముఁడు
పనస గుహ్యకులును బదరిని రుద్రుండు గుహ్యకేశ్వరుండు కొండగోఁగు
వకుళ మసురిపుండు వరుణుండు ఖర్జూరి నాశ్రయించియుంద్రు హరి పరుండ.

సీ॥ వసువులు మోరటి వర్తించుచుందురు. మెఱుము లశోకంబుమీఁద మనెడు.
అశ్వను లుమ్మెత్తయందున వసియింతుగ్రి. గుగ్గులం బసురులకున్ నివాస.
మెలమి విశ్వేదేవతలు మధూకంబుపై విహరింతు రిదెమాకు విడిదియనుచు.
దాసనమ్రానిపై వాసంబుగావింతు రాదిత్యు లెల్లప్పు డాస్థతోడ.

కిన్నరు లర్చించ మున్నతతాళంబుఁ జామరావృతంబు సప్తఋషులు
అంబుదంబులెల్ల జంబూమహీరుహం బనుసరించియుండు రవరజాగ్ర్య! ౯౧౯

॥ జంబూద్వీపు వర్ణమునం దంబుజనాభునకుఁ దుల్య. మటుగానఁ దదీ
యంబులగు ఫలము లొసఁగి ద్విజుం బూజించినఁ జతుర్భుజుఁడు తృప్తిపడున్.

॥ జంబూవృక్షముక్రింద ఘనంబుగ భూసురుల భోజనము చేయింపన్
పంబిన వేడుకఁ బురుషార్థంబులు నాలుగును శార్ఙ్గిణి తా దయసేయున్. ౯౨౦

క॥ చాతుర్మాస్య సభార్యులైన ద్విజులన్ శౌచాన్వితంబై జనం
చేతద్భూజముక్రింద భోజనము చేయింపన్ బలిధ్వంసి సం
ప్రీతుండౌఁ. బురుషుండు నేరెడును లక్ష్మీనాథు ప్రీత్యర్థ మ
స్వీతార్ధాంగిత వస్త్రభూషితముఁ గావింపం గృతార్థుండగున్. ౯౨౧

తే॥ రాత్రులనుమాట నే యెది ప్రాప్తమగునో యెది వటాశోకభవమున నేరుపడునో
ఆఫలంబును నేరెడు నండ నొనరిపించు ద్విజభోజనంబునఁ గాంచు జనము.

॥ నేరెడుచెట్టుక్రింద నవనీసురులన్ భుజియింపఁజేయునాఁ
డారసి యేకభుక్తము సమాచరితవ్యము. వేయునేల. త
ద్భూరుహపూజనంబునను బుత్రులఁ బౌత్రుల నర్థజాతమున్
గూరి జనంబు దేనఁ బ్రతికూలము లేక వసింపఁగలైడిన్. ౯౨౩

॥ స్వీక్రియమాణంబు జిల్లేడు సూర్యుచేతఁ బ్రిపత్రికమునఁ జందముఁడు మనెడి.
అంగారకునిచేత నాశ్రితం బల చండ్రి యుత్తరేణిని బుధసం దుండుచుండు.
రావి బృహస్పతి తావసించినవాఁడు. శుక్రుండు మేడిచెట్టాక్రమించె.
జమ్మి శనైశ్చరు సంతతావాసంబు. రాహుకేతులవి దూర్వయును దర్భ.
అతిపవిత్రి దూర్వ. పితృతర్పణోచిత. యచ్యుతునకు దయిత యన్వహంబు.
అంతకును విశేష మల్ల చాతుర్మాస్య. దానిగరిమ నుడువ నేనివశము. ౯౨౪

॥ పావనములలోనఁ బావనం బెయ్యది మంగళముల నేది మంగళంబు
ఏదిలేక పూర్తిగానయదు శుభకార్య మట్టిదర్భ యగు మహాఫలదము. ౯౨౫

తే॥ యాజ్ఞికంబైన యెద్దాన నజహరీశు లాదిమధ్యాంతములను దా మధివసింత్రో
ముక్తికాముల కెయ్యది మోక్షరూప మట్టి దర్భదుర్మాఖ్యయు హాయినిడెడి.

॥ కడిమచెట్లఁ దక్కఁగలవెల్ల వెల్లరు మనుదు రెలమి నాల్గుమాసములును
తీఁగలను వసింత్రు దేవతాసతులును గొలుచుప్రజలు కోరు కోర్కులిడుచు.

తే॥ కాన సర్వాత్మభావనతో నరుండు సర్వవృక్షంబులను మఱి సర్వలతల
ననుదినమును విశేషించి హరిపరుండుతఱిని సేవింప జగమెల్లఁ దనియుఁ దానె.

సీ॥ వేదవర్జితముకంటె వృక్షసేవన మెంతయుని యలక్ష్యము సేయఁజనదు వణిజ-
ఆలుబిడ్డలమీఁది యతిమోహమునఁబడి తరుసత్త్రయోగమిఁ దగదు గృహికి
మునినైతినని సదా ముకుమూసికొని విటప్యర్చన విడఁగూడ దవనిమునికి
సన్యసించినవాని కన్యమేలయటంచుఁ జెట్ల నుపేక్షింపఁజెల్లదు యతి.
ఎల్లవారుగూడ నల్లచాతుర్మాస్య వానిపూజ సేయవలసినదియె.
పూజితంబులైన భూజంబు లపవర్గదాయకంబులగును దప్పకుండ. ౨౯

ఆ॥ సప్తతంతుముఖర సద్ధేతువును వినా నఱకఁగూడ దొక్క నగముఁగూడ.
ముందె నఱకఁగూడ దండ్రు చాతుర్మాస్య. నింతకన్నఁజెప్ప నేమిగలదు. ౩౦

తే॥ ఏది ప్రశ్నించినాఁడవో యిపుడు నన్ను నెట్లు వేల్పులు దేవత్వ మెనసినారొ
ఆద్దియంతయు నీకు నే నానుపూర్వముగను వాక్రుచ్చినాఁడను సుగుణ సుచరిత!

సీ॥ హరికి నివాసమై యంహోనిరాసమై రమణీయభాసమౌ రావియొకటి
విధికి నికాయమై విస్తృతచ్ఛాయమై మహనీయమై పొల్చు మఱ్ఱియొకటి
సమశైత్యకారియై సకలరుగ్ఘారియై విశ్వోపకారియౌ వేమునొకటి
భక్షణీయపలాశఫలపుష్పసహితమై విహితమౌ తింత్రిణీవృక్షదళక
మటు కపిత్థ శ్రీఫలామలకాశోకహములు మూఁడుఁ. జూడ యమున జూడ.
రఖిలపూజ్యుఁడైన హరి పూజితుండైన నఖిలజగమునకును నగును తృప్తి. ౩౨

శంకరుఁడు పార్వతిని బతిమాలుట.

తే॥ తాదృశుండైన కృష్ణుఁ డాధారముగను గృష్ణమధ్యాగ్రికులు నయి జిష్ణుముఖ్యు
సకలదానవరిపులును సకలపాదపముల శయనింతు ” రనుటయుఁ బైజవనుఁడనె.

ఆ॥ “ ఎవ్వఁడలుగ లోకమెల్లను క్షోభించు నట్టిశివునిపైనె యలిగి కాళి
శాపమిచ్చి యెటు ప్రసాదంబువడసెను మగుడ మగనివలన మానిచంద్ర! ౩౪

క॥ భగవానుండగురుద్రుం డగజయగు స్వభార్యయిచ్చు నా శాపం బె
ట్లనుగ్రహించె ? వికృతరూపుండగు తా దివ్యాంగ మెక్రియను ధరియించెనా ? ”

క॥ అనవుడు గాలవుఁడిట్లను. “ ననిమిషు లంబికకు జడిసి యాత్మీయములౌ
ఘనరూపంబు లదృశ్యము పొనరిచి ప్రతిమలను మనిరి భూలోకమునన్. ౩౬

ఆ॥ విష్ణువినుతయగుచు విశ్వసవిత్రి యంహోనిహంత్రియైన యుమ ప్రసన్న
యయ్యె వేల్పులకును. నా వేలుపుల బలాత్కృతిని భవుఁడు శాప మెనయవలసె.

ఉ॥ శాపనియంత్రితుండయిన శంకరుచే బతిమాలఁ బడ్డదై
ఆపయి నాపె యిట్లులను. "నస్మదనుగ్రహం బొంది యీసురల్
లోపము లేక యెందునను లోకులచేతను బూజ్యమానులై
పాపము వాపి వారికి శుభప్రదులౌదు. రిఁకేమి కావలెన్. ౩౯

ఆ॥ పెండ్లిపీఁటమీఁదఁ బెక్కండ్రముందఱ నాదుకరము వట్టినావు నీవు.
సప్తమండలములుఁ జనినావు నాతోడఁ. జేసినాఁడ వెవరుఁజేయని పని. ౪౦

సీ॥ నేలిమియరుగుపై విధ్యుక్తముగఁ బ్రతిష్ఠింపంగఁ బడినట్టి సెగలకోఁడు
పాలికాముఖర సత్పాత్రిస్థపానీయ మాశ్రయించి వసించు నప్పతియును
భువనము లృదునాల్గుఁ బూర్తిగా వ్యాపించి యలరారుచుండెడి యంబుజాక్షుఁ
డాత్మవల్లభలతో నన్వితులై యుండు దేవతలును మహీదేవతలును
దిక్చతుష్టయమున దీపించుచుండంగ నింతమందియెదుట నెంతయును స
భాస్థలంబునందు బాసలుగావించి యెట్లు వ్యభిచరించి తీవు చెపుమ. ౪౧

క॥ గురువులుగూడ జనౌఘముకరణి నసన్మార్గమందుఁ గాల్వెట్టెదరే
నెఱిఁగి ప్రబుద్ధులు నిగ్రహపరులగునదియనుచు శ్రుతులు పలుకుటలేదే. ౪౨

సీ॥ జనకుఁ డసన్మార్గసంచారియైనచోఁ గొడుకేని శాసింపఁగడఁగవచ్చు.
గురువు దుష్పథమునఁ గ్రమ్మఱిఁదొడఁగుచో శిష్యుఁడుం బట్టి శిక్షింపవచ్చు.
బ్రాహ్మణు లర్వించి పైని వీక్షించుచో భూపతి దండింపఁబూనవచ్చు.
పతి మంచిచెడ్డలఁ బరికింపకున్నచోఁ బత్ని శపింపఁ బాల్పడఁగవచ్చు.
నీచుచేతఁ నేని నిగ్రహ్యుఁ డెంతటిదండివాఁడుగూడఁ దప్పనడవ
నని వచించు వేద. మపథుం డప్రాజ్యుండు. సుపథుఁడగును బూజ్యుఁ డెపుడుఁబుడమి.

ఆ॥ ఎవఁడు స్వకులధర్మ మెంతయు విడనాడు వాఁడు పతితశబ్దవాచ్యుఁడగుచు
మరణ మొందువెనుక నరకంబునం గూలి దుఃఖభారమునను దూలుచుండు. ౪౪

తే॥ వేదు నాస్తిక్యమున జ్ఞాతిభేద మొనసి ధర్మసంత్యాగ మొనరించి తాఁ జరించు
వాని మనుధర్మగతులగువార లెల్ల నిగ్రహింపంగవలయును నిశ్చయముగ. ౪౫

ఆ॥ వర్ణధర్మములును వంశంపుధర్మముల్ దేశధర్మములును నేశసుండు
వదలిపెట్టు వాఁడు వర్ణచ్యుతుండౌచుఁ బతితుఁడని వచింపఁబడెడిఁ బుడమి. ౪౬

సీ॥ గార్హస్థ్యసిద్ధికి ఘనకారణంబౌచుఁ బరఁగుచుండినయట్టి పావకునియు
ఆర్యు లనుష్ఠించు నామ్నాయచోదిత స్వస్వవర్ణాశ్రమాచారములయు
ఇది యిట్లు కావింతు నేనని మును రూఢి వాక్రుచ్చియుండిన వచనములయు
పుణ్యప్రదములంచుఁ బూనికమైఁ బట్టి వరుసఁ గావించెడి వ్రతములయును

త్యాగముం జేయఁగూడదు తథ్యముగను. వీని త్యాగంబుసేసినవాని జనులు
తాము త్యాగంబుసేతురు తప్పకుండఁ. బతితుఁడని చెప్పఁబడును దద్భ్రష్టుఁ డింక.
సీ॥ భువనము ల్పదునాల్గు పొరలించిచూచినం గానంగఁబడఁడు నీ కన్నతండ్రి.
తల్లి యుదంత మంతకుమున్న యెవరికి శ్రవణంబులకును గోచరముకాదు.
అన్నదమ్ములునైన నగుపడ రెచటను సరిపోల్చుకొనినైన సంతసింప.
మావాఁ డితండంచు మాటమైన వచింపఁ డెవఁడును వచ్చి నీ యెట్టయెదుట.
ఏవిధంబైన నీవార్త యెఱుఁగఁబడదు. విసము తిం. దస్థిమాలను వేసికొందు.
పూసికొందు చితాభస్మమును దనువున. మసనుకొలుపదు నిను ముట్టుకొనుటకేని.
సీ॥ కంపుగొట్టెడి పచ్చిగజచర్మముం గట్టి తలనిండఁ బెంజడ ల్దాల్చినావు.
అణుమాత్రమైన మర్యాద యెఱుంగవు. గడెకొక్కనుడి నోట నుడువుచుందు.
వింటింటికింబోయి యెత్తెదు బికిరంబు. సద్వ్రతంబన్న నీచాయ సున్న.
పరికింప మిగుల నబ్రహ్మణ్యుఁడవు నీవు. కపటివి. దుష్టసంకల్పుఁడవును.
ఈదృశుఁడవగు నీతోడ నించుకయును గూడి సంభాషణము చేయఁగూడ దసగు.
మింక నామోల నుండుటకేని తగ " వటంచుఁ గన్నీళ్ళు కాల్వలై యవనిఁ బాఱ.
ఆ॥ ప్రమథనాయకుండు బతిమాలుచున్నను వెక్కివెక్కియేడ్చి వీడ కలుక
నమ్మహోశుచేష్ట లాక్షేపముంజేయు చివముపలకొమార్తె యిట్టులనియె. ౯౧౦
తే॥ " నీదుహృదయంబులోపల నిశ్చయముగ నార్జవములేదు. కాఠిన్య మూర్జితంబు.
భూసురుల యాసురుల నుడు ల్పొల్లులనుచుఁ దోఁచె నాపయి నీచూపు దుష్టమతిని.
తే॥ పొరలెల్లరు వంచింపఁబడినవారు వరుస నీచేతఁ. గావున వారిచేత
నీవు బాధింపఁబడె " దంచు నిట్టుపలికి గౌరి యుఱుకుండుటయుఁ గాలకంధరుండు.
తే॥ నీతిమయ హేతుమద్వాక్యనిచయమునను సదుపచారంబులను సుప్రసన్నవదనఁ
జేసి మెల్లమెల్లగాను దచ్ఛితపర్వతేశ్వరాత్మజ దువ్వుచు నిట్టులనియె. ౯౧౩
తే॥ " నిండుజాబిల్లి కీడైన నీముఖంబు నేల కలుషంబుఁజేసెదవే శుభాంగి !
తగదు నీకిది. సర్వభూతములమీఁదఁ గరుణఁజూపింపవలె హితకాంతుతోడ. ౯౧౪
తే॥ ఎదియొ యొకకార్య మత్యంత మిష్టమగును గాక. పరపీడనము సేయఁ గడఁగఁజనదు.
భువనమంతయు నీకగుఁ బుత్రతుల్య. మఖిలభాగ్యవు నీవయా దఖిలరూప! ౯౧౫
తే॥ నేను దెఱగంట్లహితముకై నింద్యకర్మ మాచరించితి. నైనను నాత్మజుండు
గలుగునీ. కాప్రకారంబు గాకపోయినను ద్వదిష్టము పూరించెదను వచింపు. ౯౧౬
తే॥ నాకు నందతికంటెఁ బ్రాణములకంటెఁగూడ నెక్కువదానవు చూడ నీవు.
అగ్గలంబు ప్రసన్నవై యాజ్ఞయిమ్ము చారుముఖి ! నీదుకోరిక లన్నత్యాగముగ "

ఆ॥ అనుడు దేవి యిట్టులనియెఁ. "జాతుర్మాస్య బ్రహ్మచర్యమంతయుఁ బట్టఁజేసి
తగ మహావ్రతంబు ధరియింతువేని నే సుప్రసన్ననగుదుచూ మహేశ! ౧౫౮
క॥ వేలుపుల సమక్షంబున హేలం దాండవము సేసెదేన్ వైష్ణవమై
క్రాలు త్వదర్ధాంగము నీఁజాలెదవేన్ గ్రమ్మఱింతు శాపము శంభూ! ౧౫౯
క॥ నను సంతసపెట్టుట కీయనువున వర్తించునెడల నగుదుఁ బ్రసన్నా
ననన. నట్లు కాని నాఁడిఁక నిను నమ్మదు నాదుమనసు నిశ్చయముగ" నాన్. ౧౬౦
క॥ భగవానుఁడు ప్రీతుండై యగుఁగాకని బదులుచెప్పె. హర్షాన్వితయై
భగవతియు శాపమోక్షము తగుగతిఁ గావించెనపుడు దాసా!" యనుడున్

— ♦ శివుని తాండవవర్ణనము. ♦ —

తే॥ శూద్రుఁడిట్లను. "నాగయాచో నుడువుటయందు నీవు మహాక్లేశ మొందుచుంటి
కాని నీవాక్కు లాశ్చర్యకారకంబు. లెంతవిన్నను దృప్తికా దేమొకాని. ౧౬౨
క॥ అస్మదదృష్టంబున నాకస్మికముగ వచ్చినావు. గౌరీకథలన్
సస్మితవదనంబునఁ గడు విస్మయముగఁ జెప్పినావు విద్యాదధీశా! ౧౬౩
సీ॥ బ్రహ్మర్షిముఖులతోడఁ బరివృతుండై మహేశ్వరుఁ డెట్లు నృత్యంబు సల్పినాఁడు?
ఎబ్భంగినైనది యేమి చాతుర్మాస్య? నేవ్రతం బపుడు గ్రహింపఁదగిన?
దుగ్రిపైఁ బొడమిన నాగ్రహం బంతయు హిమవదద్రికుమారి కెట్లుపోయె?
క్రిస్మృతి నేవీఁకఁ గలిగె ననుగ్రహం? బది కింవిధంబైనయది తలంప?
ఈయెనర్పఁబడిన యెల్లప్రశ్నములకు దయను విస్తరించి తగినయుత్త
రము వచింపుమయ్య యమివరా! నీకన్నఁ బూజ్యకథకు లిలను బూజ్యమగుట"
క॥ అనవిని గాలవముని "యోగానఘా! యయుతాధ్వరముల నగునట్టిఫలం
బును గలుఁగఁజేయు నేతద్ఘనపుగు నితిహాసము విను కాంక్ష వచింతున్ ౧౬౫
క॥ చాతుర్మాస్యంబున శివుఁ డాతతమగు భక్తి మందరాహార్యమునన్
బూతుఁడయి బ్రహ్మచర్యముఁ బ్రీతిం బూని వసియింప వేలుపులెల్లన్ ౧౬౬
ఆ॥ అరిగి యెరఁగి మ్రొల నానతకాయులై నిల్వఁబడుదు నట్టినిర్జరాళి
కద్రిజాభిహితము నంతయు వాక్రుచ్చి యింకనొక్కమాట యిట్టులనియె. ౧౬౭
క॥ "నాచేత నియుక్తంబగు ప్రాచీనాభినయమందు బాసటయగుచున్
వీచాతురి చూపింపుఁడీ చాతుర్మాస్యమునను నిందాద్రివ్యమరుల్!" ౧౬౮
ఆ॥ అనివచించి యంత నాషాఢశుక్లచతుర్దశిని భవానితృప్తిపొంద
తాండవింపఁదొడఁగెఁ దన్మందరాచలశిఖరమందుఁ జంద్రశేఖరుండు. ౧౬౯
సీ॥ అంగిరో నారద వ్యాస దేవల శుక కర్దమ గౌతమ కశ్యపులును
క్రతు భృగు భార్గవరామ మరీచి వసిష్ఠ పులోమ ప్రచేతసులును
జమదగ్నియును బులస్త్యమునీశ పులహులు నుత్తంకుఁడు నగస్త్యయోగి యత్రి

చారణ సిద్ధ యక్ష పిశాచ గుహ్యకాదిత్య సాధ్యాశ్విన దేవతలును
వసువు లిందఱు విష్ణు వాణీశముఖులును నందితురగు నర్తనంబుఁ జూచు
కోర్కి నచటి కపుడు గుంపులుగుంపులుగాను వచ్చి రేమిగలదు చెప్ప. ౧౨౦

క॥ పదపడి నంది ప్రభృతులు పెదపెదముత్యములు నగలు పీతాంబరము
కొదలేకయుండ నొసఁగిరి ముదితస్వాంతమున నచటి మునిముఖ్యులకున్. ౧౨౧

తే॥ అంత వాద్యసహస్రంబు లగుచునుండ జయజయారావ మందఱు సలుపుచుండ
తాండవమ్మును బొనరించె ఖండపరశు. వీక్షణము సేసెఁ బార్వతి వాత్సల్యముగను.

క॥ జయ విజయ మంగళారుణ జయంతియను పేళ్ళఁ జెలఁగు సఖి యరులఁ గూడుకొనన్
స్మయమానవదనపంకజ యయి రాజిలె నద్రిజాత యనవరజ! వింటే. ౧౨౩

క॥ ఏయమ కాయజమగు ద్యుతి ధీయుతులకుఁగూడ సంస్తుతింప నశక్యం
బౌయమ సన్నిధి మనుట ధృతాయుతగుణమయి తనర్చె నఖిలజగంబున్. ౧౨౪

క॥ నానావక్త్రగణౌఘముచే నీక్షితుఁడయి పిశాచశేఖరవృతుఁడై
ఆ నీలకంఠుఁడయ్యెడఁ దానెంతయు శోభగలిగి తనరెను దాసా! ౧౨౫

క॥ బంగరుబెత్తము దాలిచి ముంగల నందియును గిరీశముఖుఁడును మని. రిం
కం గంధర్వప్రభృతు లెసంగిరి చిత్రరువులోని సత్ప్రతిమలునాన్. ౧౨౬

తే॥ మూర్తిమంతములుగాని శ్రీరాగముఖర తత్కుమారు లొక్కరొక్క రొప్పారు మానవులఁ
గలసి లీలాశరీరసంకలితులగుచు నేగుదెంచిరి పిత స్మరియించు మాత్ర. ౧౨౭

క॥ శ్రీరాగం బీశ్వరునకు నారూఢిగఁ బ్రథమతోక. మతిమోహాకరం
బౌరాగ మాత్మదాయకమై రహి భూమధ్యమునను నలరారెఁ జుమీ. ౧౨౮

క॥ రెండవసంతు వసంతము. ఖండేందుధరుండు స్వీయకంఠగతంబై
యుండెడి విశుద్ధిచక్రమునుండి తదాత్మజు సృజించె నో పైజవనా! ౧౨౯

ఆ॥ శివునిహృదయమందుఁ జెలఁగు ననాహతమనఁగఁబడెడి చక్ర మచట విశ్వ
భూషణుఁడు తృతీయపుత్రుఁడు జనియించెఁ బంచమాఖ్యనుడువఁబడినచుండు.

క॥ నాసాదేశభవంబై భాసిలు భైరవము చాల భైరవమయి త.
న్నాసము మణిపూరమునకు వాసము. తచ్చక్రమిచ్చు వడి మోక్షంబున్. ౧౩౦

క॥ పదిరెండు రాసులును నేఁబదివర్ణంబులును భములు స్వాధిష్ఠానో
దిదితంబులయి క్షణములో వెదఁజల్లినమాదిరిగఁ బ్రవృద్ధంబగుచున్. ౧౩౨

క॥ రేతస్సు ప్రవర్తిలె. నా రేతస్సుననుండి జగము సృష్టింబయ్యెన్.
భూతేశోత్పత్తిందిరియ మా తతరేతస్సె కాదె యంఘ్రిపప్రభవా! ౧౩౩

క॥ ఆఱవకుమారుఁడై నటనారాయణుఁ డుద్భవించె నత్యధికుం డా
ధారమున నీలుఁ. డతఁడు పురారికి వల్లభుఁడు. హరిపరాక్రముఁ డెన్నన్ ౧౩౪

క౦॥ వారల నారులు ముప్పదియారుగురు పినాకి యుత్తమాంగంబునయం
దేరుపడినవారలు-విను మారాగప్రియల పేరు లభివర్ణింతుఙ్. ౯౦౫
క౦॥ గౌరయుఁ గోలాహలియును గౌరియు ద్రావిడియు దేవగాంధారియు నిం
కారీతి మాళకౌశికి శ్రీరాగంబునకు నసుఁగుఁజెలియలు శూద్రా! ౯౦౬
తే॥ చరమమంజరియును గండగిరియు రామగిరియు నాందోళయును గౌశికియును దేవ
శాఖయును గూర్మిసతులు వసంతునకును బైజవననామ సచ్ఛూద్ర! పరమభద్ర! ౯౦౭
ఆ॥ స్తంభతీర్థ త్రిగుణ సమవేరి వైరాటి కుంకుమయు నహింస కూర్చునట్టి
భార్యలుగను జెప్పఁబడిరిమా పంచమసంజ్ఞ రాగమునకు సచ్ఛతుగ్ధ! ౯౦౮
ఆ॥ భాష రక్తహంస భైరవి కర్నాటకులును వేలగులియు గుర్జరియును
భైరవాఖ్యరాగపత్నులునాఁ బేరుకొనఁగఁబడిరి పైజవనసమాఖ్య!
తే॥ మధుర కామోద బంగాలి మఱియు నక్షినారికాఖ్యయు దేవాళిపేరిటిదియు
దేసగిరియును మేఘాఖ్యమై విలసిలు రాగమున కర్ధదేహు లోహోగుణాఢ్య!
క౦॥ వరయును దుంబియుఁ దోత్రటకి మఱియును మల్హారి సింధుమల్హారియునుఙ్
వరుసగ నటనారాయణు గరితలు మోడకియుఁ దోడుగా నాలుగునుఙ్. ౯౧౦
క౦॥ వీరందఱునుం బనివిని గౌరికి గౌరీశునకును గైమోడ్చి యటఙ్
గూరిమి చగలంగూడి సచారుతనూవాహనముగ సంస్థితులగుడుఙ్ ౯౧౧
సీ॥ మద్దెలవాయించి మఱి చతురత్తురవాద్యంబువాయించి వనజభవుఁడు
తాళంబుగొట్టి మాధవుఁడు పిల్లనగ్రోవి సుస్వరంబుగనూఁది సురవిభుండు
శూర్పరవంబును నేర్పుతోడనుసల్పి యగ్ని పణవమొత్తి యశ్వినులును
ఘటవాదనముచేసి గణము లుపాంగవాద్యంబొనరించి చంద్రముఁడు రవియు
శృంగనాదమున భుజంగమవసువులు కనకశృంగనాదమునను సిద్ధు
లట్టు లెవరిచేతనైన యయ్యాయివాద్యములను సురలు వార్ష జలధిఁ దేల్ప!
సీ॥ జెడలన్నియును విప్పి యొడలంతటంగూడఁ బరిశుభ్రమైనట్టి భస్మమలఁది
పంచశీర్షములందు ఫణినిబద్ధంబులై డాలుడీల్కొను కిరీటములు పెట్టి
ఉరుహారములఁ గరం బొరయునట్లుగఁ దోడ్గి పదిచేతులం బది బాహుపురుల
భానుకోటిసమప్రభముఁ ద్రిలోకవ్యాపకమునౌ మహానటకాయమునను
బార్వతియును మునులభార్యలు మునులును నున్నతాసనముల నుండిచూడ
సప్తసుస్వరముల సకలగంధర్వులుం బాడ నాడెఁ గొండమైని శివుఁడు. ౯౧౪
క౦॥ వారపాదతలాహతమై పురకాననసహితమైన భూచక్రముతో
గిరియును గిరగిరఁదిరిగెను నురునాదముచేసికొనుచు నోపైజవనా! ౯౧౫

కం॥ ఎనుబదినాలుగుకరములు మునుసృష్టములయ్యె నపుడు పురహరుచేతన్-
ఘనసూతవందిమాగధజన మాననఘర్మవారి జననముగాంచెన్. ౯౯౬

ఆ॥ విశ్వగాత్రులైన వివిధగంధర్వులు భవునెడందనుండి ప్రభవమంది
ఈశుకులకు ఋషుల కెంతయు నబ్రంబుగలుగఁజేసి. రేమిగలదుచెప్ప. ౯౯౭

కం॥ కిన్నరు లత్యంతంబగు నన్నుల వర్షంబుగురియ నటు నాల్గునెలల్
తన్నీలగ్రీవునిచేఁ జెన్నుగఁ దాండవము వరుసఁ జేయంబడుడున్ ౯౯౮

తే॥ నిర్మలాకాశశోభిత నీరజాతపిహిత కాసారముఖ ఫలవృక్షముల ర
వంతపాండుముఖచ్ఛవియగు శరత్తు చనియెఁ- గార్తికసితచతుర్దశియు వచ్చె- ౯౯౯

కం॥ అపుడు మహానటుఁడెంతయు నిపుణతఁజూపుచు సమాప్తనిజనటనుఁడు కాఁ
గృపఁజూచి వికచసుందరలపనాంబుజయై యపర్ణ లలి నిట్లనియెన్. ౧౦౦౦

ఆ॥ "త్రిప్పరానియట్టి ద్విజశాపమునఁజేసి యెపుడు నీదులింగ మిలనుబడునొ
అపుడు నర్మదాపయఃపునర్జన్మమై విశ్వపూజ్యమగుచు వెలయు నద్ది. ౧౦౦౧

సీ॥ దేవదేవా! మహాదేవ! జగద్ధాత! శివశంకరా! నమస్కృతులునీకు.
బ్రహ్మణ్యదేవ! కపర్ది! నీలగ్రీవ! బ్రహ్మగర్భ! శుభ్ర! ప్రణతినీకు.
సితభూతిధర! పశుపతి! సవితా! సహస్రాక్ష! మహేశ! జోహారునీకు.
కృత్తివాస! హిరణ్యరేత! హరా! భవ! మూర్తభావన! కేలుమోడ్పునీకు.
కృష్ణ! శర్వ! పురుష! యీశాన! పంచాస్య! సూక్ష్మ! ధర్మ! భావ! జోతనీకు.
గణపతీ! కపాలి! గంగాధరా! గురూ! పూషదంతభంగ! మొగుపునీకు! ౧౦౦౨

సీ॥ రూప! నీరూప! విరూపాక్ష! భగలోచన! నిపాతి! గుణి! వందనంబునీకు.
భస్మజననకారి! బ్రహ్మరూప! మహాస్వరూప! యోగాచార్య! మ్రొక్కునీకు.
వైరాగ్యరూప! భవానీప్రియంకర! కాలచక్రి! చెంగనాలునీకు.
జగతీమహానందసంధాయకా! మహాపురుషపూజ్యా! చిన్నిపూవునీకు.
వామదేవ! విప్రవహ్నిముఖాగ్రి! యుగ్రా! యఘోర! చక్రి! యంధకాసు
రాపవర్గదాయకా! గుణాతీత! యీశ్వర! మృడా! నమస్సులిడుదునీకు. ౧౦౦౩

సీ॥ రచియింతునతి యమూర్తబ్రహ్మరూప! నీ. కాచరింతుఁ బురాంతకా! ప్రణామ.
మొనరింతునీకు సద్యోజాత! గిడిగిడి. చేతు మృగవ్యాధ! జేజె భక్తి.
కావింతుఁ జాగిలి ఘనయజ్ఞవిధ్వంస! మరలింతు శాపంబు మన్మథహర!
ప్రణుతింతువిశ్వేశ! బహువిధములను నిన్. క్షమియింపు మత్కృతాగంబు దేవ!"
అని స్తుతించుటయును నమరయుతంబుగా వార్షపూర్ణుఁడును సమాప్తతాండవ
వ్రతుండునగుచుఁ బైజవనా! భవుం డివముమలకొమార్తె కిట్టు లనియె. ౧౦౦౪

కం॥ "ఎవఁడేతత్స్వత్కృత మద్ స్తవనంబును భక్తితోడఁ దాఁ జదువునో యో
యువనీధరితనయ! వానికి భువి నిష్టవియోగ మెపుడు పొసఁగదుచుమ్మీ. ౧౦౭

తే॥ పుత్రకలత్రమూట విత్తపరిపూర్ణుఁడగుచు నఖిలజాడ్యవివర్జితుండై యిహమున
నన్నివిధముల భోగంబు లనుభవించి పొందఁగలుగును దుదకు మత్పురము వాఁడు"

కం॥ అనియిట్లుపలికి యీశ్వరుఁ డనఘుంబును వైష్ణవంబు నగు వామాంగం
బును గాత్యాయని కొసఁగిన మనమున నుప్పొంగి యాకె మఱి గ్రహియించెన్.

సీ॥ ధృతకపాలకరంబు సితవర్ణ మంతటుం గంఠార్ధమందున గరళయుతము
అభినవరుండమాలార్ధహారంబును బ్రహ్మాండకోటి కుత్పాదకంబు
ఉరుజటాభాసమానోత్తమాంగంబును గౌరశోభాకలాఖండరత్న
భాసావభాసితంబై సువర్ణాభరణాన్వితం బొకటు నహ్యాంగద మొక
టును సత్కృత్తివసనమును సదుకూలంబు నివల నవల నగుచు వృషభవాహ
నమును మత్స్యవాహనము నిరుప్రక్కలం గ్రాలఁ బొరిమదు లోకంటఁగలిగి

ఆ॥ ఒకటఁ జెలులతోడనొప్పెడిరూపంబుఁ జూచి బ్రహ్మఁదొట్టిసురవరేణ్యు
లలఘుభక్తి నట్టి యర్ధనారీశ్వరు నెంతయును స్తుతించు చిట్టులనిరి. ౧౦౮

సీ॥ "ఈవొక్కఁడవె జగంబెల్లెడ న్వ్యాపించి యఖిలదేహములందు నధివసింతు
జనకునివలె జీవసంరక్షకుండవు. జననివి. మఱి జీవసంజ్ఞకుఁడవు.
విశ్వసాక్షివి. మఱి విశ్వబీజంబవు. బ్రహ్మాండముల వెళపఱచికొందు.
జలరాశి నూర్ముల చందంబునను మఱి పుష్కరంబులలోన బుగ్గలట్టు
లుద్భవించి నీదునొడల బ్రహ్మాండమ్ము లడఁగు నీదునంగమంద మరల.
నొకొకప్డు నీదు నేత్రంబునుండియు ఫాలమందొకప్డు ప్రభవమగుదు. ౧౧౦

ఆ॥ ఇంకొకప్డు నీవు హిమవత్కుమారియుం బొందుసేసినప్డు పుట్టి జగము
సృష్టిసేయుచుందు. శివ! నీదునాజ్ఞయం దుందు మెపుడు సురల మందఱమును.

ఆ॥ అగు దనంతుఁడవు నసంతనై భవుఁడవు. సఖిలభంగమునకు నద్భుతంపు
రూపుదాల్తుదేవ! యోపరమేశ! నీ వశివములఁ బవిత్ర మాచరింతు. ౧౧౨

కం॥ శివములు నిచ్చుచునుందువు. భవానిరో! తపమ్ములకును ఫలమగుదువునీ.
వెవఁడు శివుండో హరివాఁ డెవఁడాహరి వాఁడె శివుఁడు. నిది నిజమనుచున్

ఆ॥ ఇట్లభేదబుద్ధి యుంచుకగలిగి యమ్మత్ప్రసాదమునను మాకు జనని!
దృష్టమును శ్రుతమగు త్రిజగముల్ లోపల బయుల వ్యాప్తమగుచుఁ బరఁగెదీవు.

తే॥ భువనపూజ్యా! సురేశని! భువనవంద్య! యంబ! దేవేశి! దేవ! సాష్టాంగముగను
మ్రొక్కుచున్నార మందఱమును ననుగ్రహింపుఁ" డనిపల్కి చనిరి యథేచ్ఛ సురలు

కం॥ భవసింధుపోత మతుల మ్మవు నేతద్దివ్యరూప మాత్మను జింతిం
ప విముక్తసంగమయి హైజవనా! బ్రహ్మమునఁగలయు జగ మేమందున్. ౧౧౬

—• లక్ష్మీనారాయణ మహిమము •—

ఆ॥ ఈప్రకారముగను హిమవత్కుమారిక యిడిన శాపమునను నెల్లసురలు
సంతుపడయలేక సంతతం బెంతయు వంత ననుభవింపవలసె నౌర! ౧౦౧౬

కం॥ సాలగ్రామము గండకి నాలీల మహేశలింగ మగు నర్మద. సు
శ్రీలలితములై స్వయముగఁ గాలు నకృత్రిమములగుచు శుమనవి రెండున్.

కం॥ ఇరువదినాలుగువిధముల వరసాలగ్రామశిలల వర్తిల్లెడి శ్రీ
ధరుని బరీక్షింపఁగనగు. హరలింగం బేకరూపమయియే యుండున్. ౧౦౧౮

కం॥ సాలగ్రామజనుస్థలమై లలివహియించునట్టి యాగండకి కీ
లాలము గ్రోలియు నాడియు నోలిం బ్రజ బ్రహ్మపదము నొందు ధ్రువముగన్.

తే॥ గండకీసంభవంబౌచుఁ గ్రాలునట్టి యాశిలను విధివత్తుగా నర్చితంబుఁ
జేసినట్టేడు యోగసంసిద్ధిఁబడసి శుద్ధ మానసుఁడగును సద్బ్రాహ్మణవర్య! ౧౦౨౧

కం॥ ఎది నీవడిగినవాఁడవొ యది యుదితముని. కిఁకన్ మహాదేవున కే
విధమున బ్రాహ్మణశాపం బొదవెనొ వచియింతు విను మహో పైజవనా!

కం॥ భారతాండవసంబంధము ధరజాదేవార్థ వర్ణితంబును వాణీ
వర నుతియుతమును నగు నీవరకథ విని బరమగతిని బడసెదరు జనుల్. ౧౦౨౩

కం॥ శ్లోకమొ శ్లోకార్థంబో శ్లోకచతుర్థాంశమో విలుప్తవిరోధం
బై కౌటిల్యము మానము లేక పఠింప సుగతి యవలీల లభించున్. ౧౦౨౪

కం॥ చాతుర్మాస్యంబున నే యేతత్కథ విన్నఁ జదువ నిల ధనపుత్రా
న్వీతంబై జన మెంతయుఁ జేతశ్చింతితపదార్థసిద్ధిని బడయున్. ౧౦౨౫

తే॥ ఎట్లు బ్రహ్మాదిదేవత లెల్లఁ గూడి యర్ధనారీశ్వరు నంతికమున
గీతవాద్యాభియోగంపుఁ గృతి నవార్తసిద్ధులై రట్లు పైపైజ సిద్ధినొందు. ౧౦౨౬

ఆ॥ వానకాలములోన వాసుదేవమహేశ్వరాంబికల గుఱించి యధికమైన
భక్తియోగ మాత్మపరిశుద్ధిమైఁ జేయు నరుఁడు కాఁ డికన్ స్తనంధయుండు.

కం॥ గణపతిపూజ్యుఁడు. నారాయణుఁడు పరున్నప్వడైన. నంతటఁబూజ్యం
డణిమాదిసిద్ధులొదవెడు నణఁకువతోఁ జేయఁబడిన యాతనిపూజన్. ౧౦౨౮

ఆ॥ భాస్కరుం డొసంగు బహుళతరారోగ్య మర్చ్యమానుఁడగుచు నధికభక్తి.
అధికఫలదుఁడగును నతఁడు చాతుర్మాస్యఁ బూజ్యమానుఁడగుచు భూజనులకు.

కం॥ ఏతత్పంచాయతనము ప్రీతిం బూజ్యంబు గృహికిఁ బేర్మి మెయిం ద
చ్చాతుర్మాస్యం బూజ్యము. చేతశ్చింతితము దాన సిద్ధించు వెసన్. ౧౦౩౦

సీ॥ అర్చితంబై యెద్ది యఘములం బోకార్చి యర్చితంబుగఁజేయు నఖిలజగము
వినుతింపఁబడి యెద్ది విలయితకలుషమై వినుతంబులం జల్పు విష్టపముల
చదువంగఁబడుచు యత్సంబంధిపద్యము ల్పంకంబు నవలకుం బాఁదోలు
ధ్యానింపఁబడి యెద్ది మానసంబునఁబుట్టు వృజినంబులన్నింటి వెడలనడఁచు
అహరహమ్ముగూడ నట్టి సాలగ్రామఁ బరఁగు హరిని ద్వారవతిని గలిపి
కొలువ ముగితిగలుగు. నలఘుచాతుర్మాస్య దర్శనంబె మోక్షదాయకంబు.

కం॥ సాలగ్రామగహరికిం జాల నివేదింపఁబడిన శాల్యన్నంబుల్
మేలగు నభిషేకోదక మాలలి సేవింప నింక నఘాగఁగవలెనే. ౧౦౩౨

ఆ॥ అగ్గలంపుభక్తి నల్ల సాలగ్రామశిలకు నర్పణంబు సేయఁబడిన
తిలలు బహుపవిత్రము సలుపుఁ-జాతుర్మాస్య సంతతమునువిశేష మవరజాగ్ర్య !

తే॥ వాఁడు లక్ష్మీసమేతుండు వసుధనెపుడు-వాఁడు ధనధాన్యసహితుండు-వాఁడు భాగ్య
వస్త్రవాహంబుల జనియించు-వాని శ్రీసనాథవిష్ణునిగా నెఱుంగవలెఁజుమ్ము. ౧౦౩౪

కం॥ సాలగ్రామస్థిత వనమాలిం బూజించువాని మందిరమందున్
శ్రీలక్ష్మి సుస్థిరంబుగ హాళిని వసియించు శూద్రిజా ! యేమందున్. ౧౦౩౫

తే॥ ఎంతవఱ కచ్యుతుఁడు పూజింపఁబడఁడో యంతవఱకె దరిద్రత యవనిఁ బ్రజకు.
అంతదాఁకనె గర్జించు నఘచయంబు-నంతదాఁకనె క్లేశంబు లంగమందు. ౧౦౩౬

కం॥ ఆ గరుడధ్వజుఁ డెచ్చట బాగుగఁ బూజింపఁబడునొ పంచక్రోశం
బొఁగడుఁ బావన-మచ్చటి కేగఁగలే వశుభము లిఁక నేమనవలయున్. ౧౦౩౭

ఆ॥ అదె మహాతపంబు-నదియె మహాభాగ్య మదియె మోక్ష మెచట నాద్యుఁడగుచు
లలినహించునట్టి లక్ష్మీశుపూజనం బాచరింపఁబడునొ యలఘుభక్తి. ౧౦౩౮

సీ॥ ఏయింటిలోపల నెంతయు రాణమై వర్తించు దక్షిణావర్తశంఖ
మేమందిరంబున నెపుడును సుస్థిరంబగు లక్ష్మీనారాయణాత్మకంబు
ఏయగారంబునఁ గృష్ణసారంబగు తులసీమహీజంబు లలివహించు
ఏభవనంబున శోభాయమానమై ద్వారవతీశిల గూరియుండు
ఆచట శ్రీయును విజయంబు హరియు ముక్తి యుండు శ్రీలక్ష్మీనారాయణుండు తను య
జించువానికిఁ బుణ్యంబు నించు.వాఁడు క్షణంబున ముక్తుఁడౌఁ దప్పకుండ.

కం॥ చాతుర్మాస్యను లక్ష్మ్యన్వితముగ మతింత యర్చనీయుఁడు హరి-యా
పీతాంబరధరు ధ్యానము పాతకహరమగుఁ గరంబు వైజవన ! వెసన్. ౧౦౪౦

కం॥ తులసీమంజరులను హరి నలచాతుర్మాస్యమున సమర్పించెడివా
రలు మరలం బుట్టరు-శ్రీఫలదళములఁ బూజసేయఁ బాపము లడఁగున్. ౧౪౧
ఆ॥ జగదధీశుఁడగుచు జగమెల్ల వ్యాపించి యెవఁడు సృష్టిలయము లెపుడుఁ జేయు
యత్నపూర్వకముగ నవ్వాఁడె సేవ్యుండు. కుంద దింక వానిఁబొందు జనము.

—• రామనామమంత్రమంత్రమహిమము. •—

సీ॥ వీరబాహుండును వీరభద్రుండును వీరసేనుండును భృంగిరాజు
రుచి తుటి నందీశ్వరుఁడు పుష్పదంతుండు కంటక విఘుట వికంటకులును
మాలాధరోత్కటుల్ మతి హర కేశులు పాశధరుండు విభద్రుఁడును
నరసుండు శృంగియు నరక పుణ్యోత్కటుల్ కణప మహాభద్ర కాలవులును
కాల ధనప భద్రిక ధనద రక్తలోచన విరోచనులు వృషహానువుఁడును
పారద వికటాఖ్య పంచశీర్ష ధ్వాంక్షి సింహవక్త్ర దీర్ఘజిహ్వాముఖులు ౧౪౩
కం॥ తుండియు హంసకిరియును బ్రిచండుండు మహాద్భుతుండు కాలిగ్రాహా
ఖ్యుండు త్రిశీర్షుఁడు మొదలగు దండిగణములు తిగకోట్లు తన సవిధమునన్
ఆ॥ భద్రకాళిఁగూడి "రుద్ర! జయజయ." యంచుచ్చరవము సేయుచుండ నొక్క
కాలమందు శివుఁడు కైలాసశిఖరమం దగజతోడఁ బరమమైన శ్రీని ౧౪౫
కం॥ భూతప్రేతపిశాచము తేతెంచి సమీపమునను నెంతయు నుతి సం
ప్రీతునిజేయఁగ నుండుడుఁ దోతెంచె వసంతమటకు ద్రివులు రహింపన్ ౧౪౬
సీ॥ కొ్రత్త మొగ్గలతోడ నత్తతిఁ జెట్లు కరంబు పరికాశమానంబులయ్యె.
మందమందంబుగా మలయానిలము వీచెఁ. గవిచయంబునకయ్యెఁ గడుసుఖంబు
పుష్పించి కింశుకభూమిరుహముల్ వియోగిమానసముల నూపఁ దొడఁగె.
కామవికారసంక్రాంతంబులై బిట్టు ద్వంద్వముల్ క్రీడింపఁ దారసిల్లె.
అట్టి గాఢసమయమందు మనంబు లున్మాదయుతములగుట మదిఁ దలంచి
దండధారియగుచు దండను వసియించు నందికిం బినాకి నయనసంజ్ఞ ౧౪౭
క॥ సలిపిన నపు డాతఁడు "చాపలదోషము చాలుఁ జాలుఁ, బనివిని యిఁకమీ
రలు తపమునలుపుఁడీ గణము లనుటయుఁ దపంబువారు మొదలిడి రంతన్.
ఆ॥ అపుడు విశ్వజననియైన భవాని "యీయక్షమాల నీదుహస్తమందు
సతముఁ గానఁబడెడు శంకరా! యేమిజపింతో చెపుమ, కలిగె సంశయంబు.
సీ॥ నీవొకండవె కాదె నిఖిలభూతములకు నాదిమునుఁడవు సకలాధిపతివి.
జననియుం జనకుఁడుం గనబడఁ డెట నీకుఁ. బుట్టంబులేనియుఁ జూడఁబడరు.

జాలి యియ్యఁదియంచు సరిగ నేరఁ దెలుపంగ. నేనును దెలుపంగ నీ కితరముండు.
టురుకష్టమున విడ్చు చుచ్ఛ్వాసనిశ్వాసములు జపించెదు నిత్య మలఘు భక్తి.
లేదు నీకంటె నన్యంబు లేశమేని. యేది మది నీవు ధ్యానింతో యేమొ నీకు
నేను బ్రాణప్రియనె యైనయెడల నాకు నుడువు మది దేవ! యని గౌరి యొడలు పుడికి.
ఆ॥ అడుగ శంభుఁ డిట్టులను. "హరినామసహస్రసార మెపుడు ధ్యాయమాన.
మవ్విధమున సప్తమావతారంబగు రాము నామ మెపుడు రహిఁ జపింతు. ౧౦౫౧
ఆ॥ బ్రహ్మరూపమైన ద్వాదశాక్షరము సనాతనంబు నేను నగకుమారి!
అక్షమాలఁబూని యన్వహంబు జపింతుఁ బద్మనాభుకరుణఁ బడయుపొంటె.
క॥ ఇరువదినాలుగువిధముల ధరణిం బ్రాదుర్భవించి తనరారెడి శ్రీ
హరి సద్గుణములు నిరతముఁ గరమర్థిని మనన సేతుఁ గాంతామణిరో! ౧౦౫౩
తే॥ తద్గుణంబుల సారంబుఁ దతఫలంబుఁ ద్వ్యక్షరంబును గాత్రిమతియాన్వితము స
బిందువును నగు ప్రణవంబు డెందమందు సతము ధ్యానించుచుందు నోచపలనయన!
ఆ॥ వేదసారమిద్ది. విష్ణుపాధారంబు. నిత్యమును. జడంబు నిర్మలంబు.
ద్వ్యక్షరంబు. శాంత. మమృతంబు. సదూప. మమృతతుల్యమును. నియామకంబు.
ఆ॥ దీనిఁ దెలిసికొనినఁ ద్రెళ్ళు సంసారబంధనము క్షణములోన జనములకును.
జనమునుండి కల్మషసహస్రములు వాయు. నిదియె పరమగుహ్య మేణనయన!
ఆ॥ ఇదె మహామహస్సు ముదితరో! లోకమం దిదియె దుర్లభార్థ మెంచిచూడ.
ఇదె త్రిలోకములకు నెంతయుఁ భూషణం. బిదియె జన్మకోటి నొదవునదియు.
ఆ॥ ఇందుబింబముఖిరో! యీద్వాదశాక్షరచింతనంబె యధికను శ్రేష్ఠమైన
జ్ఞాన. మందుఁగూడ సరిగఁ జాతుర్మాస్యఁ జేయ బ్రహ్మదంబు. చింతితదము.
క॥ ఈయక్షరజస్తోత్రముఁ బాయక యెల్లప్డు మదిని వాక్కునఁ గ్రియ నే
ధీయుక్తుఁ డాశ్రయించునొ యాయన యిఁకఁ బుట్టఁబోవఁ డవనీస్థలిలోన్.
తే॥ ద్వాదశాక్షరమహిమంబుఁ దప్పకుండ వర్ణనము సేయుంటకుఁ జతుర్వదనునకును
గాదుశక్యము. వేనోళ్ళ గాద్రిపేయుపతికి సహిత మశక్య మిప్పటి తలంప. ౧౦౬౦
ఆ॥ జప్యమైనయట్టి సన్మంత్రమియ్యది. స్తుతము ధ్యాతమగుచు క్షోణి సర్వ
మాసములను నఘము మాపుఁ. జాతుర్మాస్యమున విశేష మింక ననఘచరిత!
ఆ॥ శ్రుతుల స్మృతిపురాణతతుల ననుసార మీద్వాదశాక్షరంబు తథ్యముగను.
చింతితార్థసిద్ధి చింతనమునన యగు. యామ్యపుణ్యదాన. మమృతదంబు.
ఆ॥ ప్రణవసహితమైన ద్వాదశాక్షరమును విప్రబాహుజాతవిశులు మువుర
జపము సేయ మోక్షసామ్రాజ్యమబ్బు. స్త్రీశూద్రులకును దగదుచూ ప్రణవము.

ఆ॥ ప్రకృతులందఱికిని ద్వాదశాక్షరమంత్రజపము పనికిరాదు సత్యముగను.
విప్రభక్తి దాన విష్ణుకీర్తన కాయశోషణములె వారి సుగతిఁజేర్చు. ౧౦౬౪

ఉ॥ వారికి రామనామమె యవశ్యము జప్యము కోట్యతీతమౌ.
ఆరయ రామరామయను ద్వ్యక్షరమంత్రము సర్వపాప సం
హారకమౌను. నిల్వఁబడి యధ్వగుఁడౌచు శయానుఁడయ్యు నీ
శ్రీరఘురామకీర్తనము చేసిన విఘ్నగణత్వ మొందెడిన్. ౧౦౬౫

తే॥ రామయనియెడి రెండక్షరములమంత్ర మగును బో మంత్రకోటిశతాధికంబు
ప్రకృతులందఱికిని నది పాపనాశకముగఁ జెప్పంగఁబడియెడి హిమగిరిభవ !

క॥ చాతుర్మాస్యనె యగుచో నేతచ్ఛ్రీరామమంత్ర మెంతయు ఫలదం.
బీతీరు మంత్రరాజము చాతుర్మాస్యను లభించు సద్భక్తులకున్ ౧౦౬౭

తే॥ రామనామముకంటె నీరసఁ బ్రశస్తమగుచుఁ బఠనీయమైనది యగుపడ దెట
రామనామాశ్రయులకు నోరాజముఖిరో ! యామ్యయాతన యుండ దేమనివచింతు.

తే॥ విగ్రహంబులు మృతకముల్ విఘ్నకరము లైన దోషంబు లన్నియు నగకుమారి!
రామనామంబుచేనె విరామమొందు. సల్ప కీవిషయంబునం జర్చయింక. ౧౦౬౯

ఉ॥ స్థావరజంగమాత్మమగు సర్వజగంబున నంతరాత్మయై
యేయెడయున్ రమించుట మృగేక్షణ ! రాముఁడునాఁ బ్రకీర్తితుం.
డా వరరామమంత్ర మఖిలార్థనుసాధక. మెల్లజాడ్యముల్
పోవును దజ్జపంబునను. బూర్ణజయంబు రణోర్విఁ గల్గెడిన్. ౧౦౭౦

ఆ॥ అఖిలతీర్థఫలద మా రామమంత్రంబు. కామదంబు కరము క్ష్మామరులకు.
రామచంద్రయనుచు రామయటంచు నుదాహరింతు రిదానిఁ దద్జ్ఞజనులు. ౧౦౭౧

ఉ॥ ద్వ్యక్షరరామమంత్రజపతత్పరుకార్యము సిద్ధిబొందు వా
మాక్షి ! గుణాకరంబయిన యమ్మనురాజము రాము సత్కటా
క్షేక్షణగోరి వేల్పులును నెంతయుభక్తి జపింతురిగాన నీ
వీక్షణచూది తజ్జపము నెల్లపుడుం బొనరించుచుండుమా. ౧౦౭౨

ఆ॥ రామనామజపము రహిమైనొనర్చువాఁ డఖిలకల్మషములఁ దప్పుఁడగును.
రామనామముననె నామసహస్రజంబైనయట్టి పుణ్య మబ్బఁగలదు. ౧౦౭౩

క॥ చాతుర్మాస్యనుబదిరె శ్లేతత్పుణ్యంబు మిగులు. హీనకులుల దౌ
పాతకమంతయు దగ్ధంబైతీరును దజ్జపమున నద్రీంద్రసుతా ! ౧౦౭౪

ఆ॥ అంతరాత్మయైన యారాముఁ డివ్విశ్వమెల్లనిండి తేజ మినుమడింప
క్షణములోనఁ బూర్వజన్మార్జిత స్థూలసూక్ష్మపాపములను స్రుక్కఁజేయు.

—* ద్వాదశాక్షరమాహాత్మ్యము. *—

ఆ॥ అని వచింప "ద్వాదశాక్షరమాహాత్మ్యమును సవిస్తరముగ వినుచు మనఘ!
ఉన్న వర్ణములును నొదవెడి ఫలమును నేను దానిఁజేయనైన విధము." ౧౦౭౬

క॥ అని గౌరి యడుగ శివుఁ డిట్లనుఁ "బ్రణవముతోడ ద్వాదశాక్షరమంత్రం
బును విప్రబాహుజోరుజు లనుదినము జపింపవలయు నంబుజముఖిరో! ౧౦౭౭

తే॥ స్త్రీలు శూద్రులుఁ బ్రణవముఁజోలిపోక యది జపింపంగవలయుఁజూ సదమలాంగి!
ప్రణవమునువీడి ప్రకృతులుఁగ రామనామమో వడక్షరమో జప మొనరుచునది.

చ॥ క్రమమిది సర్వవర్ణులకుఁ గంజదళాక్షి! జపంబునందునన్.
క్రమమునువీడిచేయ నరకప్రదుఁడౌ విభుఁ డల్కఁబూను" నా
నుమయును. "నేఁ దిరిమాత్ర మదినుంచి జపింతును శ్రీశుఁ. గాని వా
క్యములకుఁగూడ గోచరముగాని తదాకృతి యెట్లెఱుంగుదున్" ౧౦౭౯

సీ॥ అనియిట్టు లడుగుటయును "నమోభగవతే వాసుదేవాయ" యన్ భానురాక్ష
రంబులు జపియింపు మంబుజముఖి! సదా. స్త్రీలకుఁ బ్రణవంబు చెల్ల" దనుచు
శివుఁడు త్తరంబిడె. శివ యంత "సప్రణవంబైనయప్పుడే ద్వాదశాక్ష
రంబగు. నాకుఁ దత్ప్రణవముం దధికారమే యుండదంటివి. యెట్టులింక
ప్రణవమందు నేను బడయుదు నధికార" మనుడుఁ జంద్రచూడుఁ డఖిలదేవ
తలకు నాది ప్రణవ. మల త్రిమూర్తులు నందు సతులఁగూడి యుంద్రు సంతతమును

క॥ అం దఖిలభూతములు నింపొందఁగ భాగానుసార ముండును. మఱి యా
చందంబునఁ దీర్ఘంబులు నంద నసించెడిని. బ్రహ్మమది. మోక్షంబున్ ౧౦౮౧

ఆ॥ ఎపుడు నీవు దేవి! యెలమిఁ జాతుర్మాస్య హరినిగూర్చి తపము నాచరింతొ
అపుడు ప్రణవసహితజపమును గావింప యోగ్యయగుదు. వేమియున్న దింక. ౧౦౮౨

క॥ తపమునఁ గోరికిదీరును. దపమునన మహాఫలంబు దా ఘటియించున్.
తపమున సర్వము నగుఁ. దత్తపమే సులభంబుగాదు ధారుణిఁ బ్రజకున్. ౧౦౮౩

క॥ కీరితి సౌభాగ్యంబును నోరిమి నిజ మాదియైన యురుగుణనికరం
బేరుపడుఁ దపమువలనను. జారుముఖీ! తత్తపం బశక్యముచేయన్. ౧౦౮౪

క॥ ఎపుడు తపము వర్ధిల్లునో యపుడే హరిమీఁదిభక్తి యభివృద్ధంబౌ.
ఎపుడది లేక కృతంబగు నపుడు తపంబునకు హాని యారంభమగున్. ౧౦౮౫

ఆ॥ ఎంతవఱకు విష్ణు నెద సంస్మరించి జిహ్వాంచలము పవిత్ర మాచరింతొ
అంతవఱకుఁ దపము లబల! గర్జిల్లెడి జనులదేహములను సంతతంబు. ౧౦౮౬

తే॥ ఎట్లు దీపము వెలిగింప నెంతగాఢమైనచీఁకటియును నాశమందఁగలదో
అట్లు శ్రీహరికథనుండి యఘచయంబు పంచబంగాళమైపోవుఁ బద్మనయన !
ఆ॥ కాన హరిపరుండఁబూని చాతుర్మాస్య శుద్ధహృదయుఁడగుచు శోభనాంగి !
ప్రణవసహితముగను బఠియింపు మంత్రరాజమైనయట్టి ద్వాదశాక్షరంబు. ౧౦౭౮
ఆ॥ ద్వాదశాక్షరాధిదైవతంబయిన యా మాధవుండె ప్రీతమానసుఁడయి
బ్రహ్మరూపమగుచుఁ బరఁగు నఖండితజ్ఞానమొసఁగఁగలఁడు మానవతిరో !"

—* పార్వతి తపస్సు చేయుట. *—

క॥ అనియిటు హరిప్రోచ్చుటయును విని చాతుర్మాస్యయందు వెడలియును హిమా
వనిధరశిఖరంబునకును జనియెఁ దపంబును జరింప దానవరేజాక్షి ! ౧౦౮౦
సీ॥ అష్టవిధంబైన యా బ్రహ్మచర్యంబు కడునిష్ఠమైఁ జక్కఁ నడపుకొనుచు
ననన్నప్రియంబు నువ్రతమంచు భావించి తనశరీరంబునం దాల్చికొనుచు
బాల్యమాదిగ నెట్టి బానసవ్రత్తించు మంచిగుణములనొద్ద నుంచుకొనుచు
క్షమ లోనుగాఁగల సకల సద్గుణములు వీడిపోకుండఁ గాపాడుకొనుచు
శంకరునిగుఱించి సలిపినతపమునం బోలె మేలిమొదలు తూలిపోవ
అల త్రికాలములను హరిశంకరుంగూర్చి సలిపెఁ దపము మనముమలతో సాక్షి.
సీ॥ ఏమె యోగీశ్వరధ్యేయమూర్తిన్నవ నేసె భువనవంద్యయై పరంగు
ఏమె యా జనయిత్రి యీ ప్రపంచమునకు నేసెయే ప్రకృతిస్వరూప తాను
ఏమె తటిత్కోటి కెన తనుకాంతియం దేమె గుణాతీత యేమె విరజ
యన్నిరూపంబులు పృథివ్యప్తేజవాయురాకాశంబులై యుద్భవిల్లె నఖిలజగము
ప్రకృతికంటెఁగూడఁ బ్రత్నగర్భ యేమె సృష్టికి దిరూపమునను సృష్టి
ధాత్రి యేమె యామె తపము చాతుర్మాస్యమునఁ బొనర్చి శుద్ధి నెసఁగె సఫుర !

—* మునులు శివుని శపించుట. *—

ఆ॥ అద్రిరాజతనుజ యా ప్రకారంబుగా నుగ్రతపము సేయుచుండుటయును
హరుఁడు మునులచేత నవమానితుండయి దేశదేశములను దిరుగఁదొడఁగె. ౧౦౮౩
సీ॥ కూరుచుండకపోయి చారుధరాజము లుప్పొంగఁబడ హిమనీడలందు.
సుస్నాతుఁడగుఁబోయి శుద్ధజలంబులై తేజరిల్లెడి పేటితీర్థములను.
ఈఁదులాడుచుఁబోయి యిద్దరి యద్దరిం దన్ని పొంగెడి యేళ్ళమిన్నలందు.
ఎగిరి దూఁకుచుఁబోయి యెందైయేని యగాధజలములై విలసిలు కొలఁకులందు.
తాప మపనయింపఁ దత్ప్రకారంబుగా బలుశ్రమములు పడియు ఫలము లేక
అలల లలిఁజెలంగు యమునానదిం బడెఁ గడకుఁ బోయి గరళగళుఁడు సూడ్రి !

చ॥ పడి యవగాహితుండగుచుఁ బైజవసా ! యిఁక నేమిచెప్పుదున్
మృడునిశరీరమందుఁగల మేటిస్మరాగ్ని దహ్యమానమై
పడి మఱిబుద్ధిపోలె రహింబాసి కరంగఁగా నల్లనై ఘనం
బడియెఁ దదాపగాజలము. పాదములంబడియేక యంతటన్. ౧౯౫

తే॥ "కరుణసేయుము దేవేశ ! నిరతమేను నీకు పశురాల" యనవుడు నీలకంఠుఁ
"డీసుతీర్థంబునకువచ్చి యేపుమాంసుఁ డాడుఁ దదఘసహస్రము లీడిపోవు. ౧౯౬

క॥ హారతీర్థమనఁగనియ్యది ధరణిని విఖ్యాతమగుచుఁ దతపుణ్యంబౌ
నరుగు" మటంచని యుచటనె హరుఁ డంతర్ధానమొందె యటుతరువాతన్ ౧౯౭

సీ॥ వలరాజు కడువేడ్క వచ్చి వసించెనా నంగంబు కడు మనోహరముచేసి
తుమ్మెదరెక్కలం దులఁదూఁగు సెలలచేఁ గుదిరించి సొగసుగాఁ గొండసిగను
పాలమీఁగడఁబోలు భసితంబుచేఁ ద్రిపుండ్రములు లలాటమం దమరదిద్ది
డమడమయనిమ్రోయు డమరుకంబును గేల్ల నెంతయు వింత వాయించుకొనుచు
మునులపల్లియలకుఁ జని యాడువాండ్రలో నాడి పాడి నవ్వి యాత్మచాప
లంబుఁ జూపుచుం దదంబుజముఖులను మోహసాగరమున ముంచివైచె. ౧౯౮

తే॥ పతుల శుశ్రూషయును నింటిపనులు మాని య...డె పతియను భావన నగ్గలంబు
సరససల్లాపములు ప్రీతి సల్పుకొనుచు వెంటఁబడి రమ్మునీంద్రుల వెలఁదులకట !

క॥ మును లా దుశ్శీలంబును గనుగొని కినుకనువహించి కరములఁ గఱ్ఱల్
గొని "యీ యనయుండెవ్వఁడొ చననీయక పట్టికొనుఁడు చంపుఁ" డటంచున్.

క॥ వెనుదగులుటయుఁ బలాయన మొనరించెను విశ్వమంతయును జీవాంశం
బున నిండియుండు శంభుఁడు మునులకు భీతిల్లి యపుడు ముచ్చువిధమునన్.

క॥ జ్ఞేయుఁడు గ్రాహ్యుఁడు భేద్యుం డాయన గాఢం...టయును నాగ్రహమున శా
పాయుధులందఱుఁ దోయిఁటఁ దోయములు గ్రహించి దృష్టి ద్యోవీథిని బోన్.

క॥ "యల్లింగముకొఱకై మునిపల్లియలం జొచ్చి ముచ్చుపగిదిని దుష్టుం
డిల్లాండ్రను హరియించెనొ తల్లింగము ద్రెళ్ళి యిపుడ ధరఁ బడుఁగాతన్" ౨౦౩

మ॥ అని వాక్రుచ్చుడు వజ్రరూపధరమౌ నా శాపవున్నిప్పు చ
ప్పున నాధూర్జటి లింగము స్ఖలితమై యిబ్భూమిం బడన్ వైచె. నే
మనుదుం. దద్భగవానుఁ డంత రుధిరవ్యాప్తాంగుఁడై బిట్టు వే
దనకుం దాళఁగలేక మూర్ఛమునిఁగెం దా నేలపైఁ గూలుచున్. ౨౦౪

ఆ॥ అట్లు మూర్ఛవోయి యవనిపైఁ బడుటయు మునులు తత్సమీపమునకుఁ జనిరి.
అఖిలభూతములును నమరులున్ భీతిల్లి, రకట ! సంచలించె సకలజగము. ౨౦౫

చ॥ శివుఁడతఁ డంచెఱింగి ఋషిసింహులు మానసమందుఁ గుందుచున్
వినశత "దైవ మెప్డు మహనీయమ. యెంతటిఘోరకార్యమున్
దవిలియొనర్చినాము సుమనఃపరిపూజ్యుఁడు సర్వసాక్షియా
భవు భగవాను మూఢులము పాపులమై గురితింపలేకహా! ౧౧౦౬.

సీ॥ ఎవ్వనిదేహమం దీయెల్ల లోకము ల్వర్తిల్లు నా జగత్స్వామి హరుఁడు
నిర్వికారుండును నిర్వికల్పుండును నిరుపద్రవుండును నిర్మముండు
నిస్పృహుండును మఱి నిరహంకృతియు నైన శంభుండు కరము నజ్ఞాలదుర్బ
లులమైన మాచేతఁ దెలియంగఁ బడఁడాయె" నది యమ్మహేశ్వరు నంతికమున
కూరుచుండుటయును వారలఁగని పునశ్శాపభీతిచేత సరవి నతఁడ
దృశ్యుఁడగుచుఁ బఱచి దివికి గోలోక సంస్థితను సురభి సరిగఁ జేరఁబోయి

సీ॥ "జగదుద్భవస్థితిసంహారములఁజేయు నంబ! కైకొనుము నా యంజలులను.
రసభావముల నెల్లరం దృష్టిపెట్టెడి తల్లి పట్టుము నాదుదండములను
రసవిద్గణంబుచే వెస సెఱుంగఁగఁబడు మాత! గ్రహింపు మస్మన్నమస్సు.
బలమును స్నేహముం బ్రజకుఁ బ్రసాదించు నమ! తీసికొనుము నాయర్చనముల.
జననినీవు రుద్రసముదాయమంతకును. బుత్రినీవు వసుసమూహమునకు.
అనుజనీవు ద్వాదశాదిత్యులకు. వాంఛితార్థదాత్రివగుదు వందఱికిని ౧౧౦౮

సీ॥ తావకపదములం దావేదములు నాల్గు స్తనములలోనఁ దత్సాగరములు
రవియును శశియును భవదక్షియుగమున రోమంబులను సురస్తోమములును
శృంగద్వయంబున శిఖరి సమూహంబు శ్రవణద్వయంబున స్పర్శనములు
నాభిని బీయూష. మాభీలఖురములం బాతాళ్ళములు మూపుపైని. బ్రహ్మ
తల సదాశివుం డెదం గేశవుఁడు మలమునను బన్నగములు మూత్రమందు
సాధ్య లక్షులందు జన్నంబు లగ్రభాగమునఁ బితృగణంబు గ్రాలుసెపుడు.

ఆ॥ ఫాలమునను మఱి కపోలంబులను యక్షకిన్నరులును గలిగి యున్ననీవు
సర్వదేవమయివి సర్వభూతవివృద్ధికర్త్రివగుచు నుందు గాదె యెపుడు ౧౧౧౦.

సీ॥ ధృతివి పుష్టివి నీవు బుద్ధివి స్వాహవు స్వధవును సిద్ధివి శ్రద్ధవగుదు.
లక్ష్మివి కీర్తివి లజ్జవు కాంతివి మతివియు మఱి మహామాయవగుదు.
సకలమహార్థసాధకవు. ముజ్జగములఁగూడఁ ద్వదగ్రహితంబు కొంచెముండ
దగ్నిభట్టారకుం డాదిగాఁగలయట్టి యమరాదులకుఁ దృప్తి యాచరింతు.
స్థావరంబును జంగమమై విలసిలు భువనమంతయు నీచేతఁబూరితంబు.
అఖిలలోకంబులకు హితవయిననీవ యస్మదంగంబునకు హితవగుము తల్లి! ౧౧౧౧.

—♦ శివుఁడు వృషభావతారమెత్తుట ♦—

క॥ దేవేశ! నమస్కారము గావింతును. నాదుపూజ గైకొను మనఘా!
ఈ విశ్వార్తి హరించెడి యీవా! స్తుతియింతు వరదనగుమీ దయతోన్. ౧౧౨

తే॥ విప్రశాపాగ్నిదగ్ధమై విగతశోభమైన నామేను శోభనా! యమృతజాత!
తిరిగి నిల్పుము కరుణ నీతేజుచేత" ననుచు నాగోవు సెంతయు నభినుతించి. ౧౧౩

క॥ వలగొని భక్తియుతంబుగ లలినొప్పెడి దాని మేన లయమగుటయు నం
దుల కెంతొ సంతసిలి యది యలఘుతరాత్మీయ గర్భమందు ధరించెన్. ౧౧౪

సీ॥ తెఱగంటు లందఱుం దిరుగంగఁజొచ్చిరి యగ్గలంబగునార్తి కగ్గమగుచు
అవనీతలంబెల్ల నాధారశూన్యమై కడుభయంపడ జను ల్కదలఁదొడఁగె
సూర్యచంద్రులు భూతశోభులై రెంతయుఁ జిమ్మచీఁకటి దెస ల్క్రమ్మికొనఁగ
గాడు పుచ్చండమై కన్నులవొ వీచె వారిధు ల్క్షోభించె ఘోరముగను
స్థావరము జంగమంబైన సర్వజగము వేనిలోఁ గాలమందున విలయమొంది
తిరిగి కలుగునొ యవ్వాఁడు ధరణిసురుల శాపమునఁ జేసి దగ్ధుఁడౌ సమయమందు

తే॥ అటు హతప్రాయమగుటయు నఖిలజగము రోజనాయామవి స్త్రుతి నున్నయట్టి
పుడమిఁ బడియున్న లింగంబుకడకువచ్చి మునిసహస్రంబు లత్యంతమును బనవుచు

క॥ అటునిటు లవలోకించుడు నెటుగూడను దృష్టిపథము నెనయఁడు శివుఁ. డ
ప్పటులింగంబును వేయేండ్లటుఁ బదిలముచేసియుంచి రా ఋషివృషభుల్. ౧౧౬

ఆ॥ నెత్తురొడిసికొనుచు నీరప్లుతంబయి యుండియున్నయట్టి యుగ్రలింగ
మును గుటెంచి శంకరునరె నమ్మునులకు. దహ్యమానమయ్యె ధరణియెల్ల. ౧౧౭

తే॥ తన్మహాలింగ మటు స్థాపితంబుఁజేసి నర్మదంజేసి రద్దాని. నర్మదాను
కౌరి యవ్వారియు. నమరకంటకంబు లింగమును. నంత నమ్మునిపుంగవాళి.

ఆ॥ " సేవ్యమానమైన శ్రీమ దేతల్లింగ మపనయించు నరక మవనిప్రజకు.
భూతములను గ్రహము లేతన్మహాపూజనమున భూపలాయనమును జేయు.

క॥ ఇక్కడ సుస్నాతుండై దక్కనపుణ్ మొగమునఁ బితృతర్పణముందా
నెక్కుడుశ్రద్ధం జేసినఁ జక్కగ ఫలియించు నరుని సకలేప్సితముల్. ౧౨౧

తే॥ నర్మదాలింగముల పూజనమునఁజేసి రుద్రమయదేహ మగుఁ బ్రిజ రూఢముగను.
హరి పరుండినతరుణమం దాచరించు లింగపూజ విశేష మొసంగు ఫలము. ౧౨౨

సీ॥ అగు జన్మరాహిత్య మలఘుచాతుర్మాస్య సల్పంగఁబడు రుద్రజపమువలన.
తలఁగును గర్భవేదనము చాతుర్మాస్యఁ బొనరింపఁబడు శివపూజనుండి.
పుట్టు రెన్నటికి నిబ్భువిని జాతుర్మాస్య భవుమీఁద నవ్యాజభక్తినుంచి.
అమృతంబు సేవింతు రల్లచాతుర్మాస్య శంభుఁ బంచామృతస్నాతుఁజేసి.
భీముగుడిని దివ్వెఁబెట్టి చాతుర్మాస్య స్వకులకోటితోడఁ జనును దివికి.
మధువులోడ నీళు మస్తకమునఁ జేయు సేచనంబు దుఃఖమోచనంబు. ౧౨౩

తే॥ చందనమలంది శ్వేతపుష్పములచేఁ గరంబు గైసేసి యగరుధూపంబు వేసి
నర్మదాజలలింగంబునక్ యజించు నరులు నరులనఁబడరింక హరులెకాని. ౧౧౨౪
క॥ ప్రాణప్రతిష్ఠచేసిన ప్రాణంబులులేని .రాలె హరులగుచుండఁగ
ప్రాణములుగల శరీరులు రాణను హరులగుట యెంత రసఁ బరికింపఁగ. ౧౧౨౫
క॥ ఏతత్తీర్థంబున సంజాతంబయి పూతమగుచు జలధారణసం
శీతంబగు నీలింగము చాతుర్మాస్యను యజించు జనుఁడా శివుఁడౌ. ౧౧౨౬
ఆ॥ నరగణంబు మఱియు నర్మదామరకంటకాఖ్యతీర్థమునను నధికనియతి
గలిగి జలకమాడ నలఘుచాతుర్మాస్యఁ జని త్రివిష్టపమున మనెడి నెపుడు."
కం॥ అని విశ్వక్షోభమునకుఁ బనవుచుఁ బద్మాసనమునఁ బ్రాణాయామం
బును బట్టి నిశ్చలంబుగ మనమున ధ్యానించి ర య్యుమాహృదయేశుఁగ- ౧౧౨౭
కం॥ పదపడి యింద్రాద్యమరులు కదలి ద్రుతం బమరకంటకమునకుఁ జని వి
ట్టూదవెడిభక్తిని నానతవదనులగుచు ఋషిగణంబువలను మొగంబై ౧౧౨౮
ఆ॥ "బ్రహ్మవిదులు గురులు బంధవిముక్తులు నవనిసురులు నైన యట్టిమీరు
ఎఱఁగుచున్నవార మేము మహేశ్వరులార యో ద్విజాతులార! భక్తి. ౧౧౩౦
కం॥ గుణరూపులుమీరలు. మఱి గుణాకరులు - త్రిగుణములకుఁగూడ నతీతుల్.
గుణమయభావములఁ బ్రతిక్షణమును నను బుద్బుదములు ఙ్మోచక్రమునఁగ-౧౧౩౧
సీ॥ ఈరు వాగ్జలధార వృజినుల శుచిచేతు. రప్పాపముల భస్మమాచరింతుౌ.
మీవాకె చురకత్తి. మీ రోర్మి భూసము. లాగ్రహాసమయమం దగ్నితుల్యు.
లీరె సమర్థు లనేకంబులైనట్టి శక్తులఁ బడఁగొట్ట క్ష్మాతలమున.
త్రిదివాదిలోకము ల్చేర్ప మీరే గతి. యొకొ్కార్య మేని మీకే సుసాధ్య.
మీరె సత్కార్మకారకు లెంచిచూడ. మీరె సత్కార్మనిరతులు. మీరె మోక్ష
కాంక్షులగు మనుజులకు సత్కార్మములను ఫలమునిచ్చెడివారలు పాఱులార! ౧౧౩౨
తే॥ వాగయోమయశస్త్రమ్ము వట్టియునికి యుష్మదీయబలంబు లోకోత్తరంబు.
ఈరలు తరింతు. రితరుల నెంతయును దరింపఁజేతురు. మిమ్ము వర్ణింపఁదర మె-
కం॥ త్రేతాగ్నులు సతతము మీచేతం దర్పితములగు. విశేషించి తద
ర్చాతత్పరులై యుందురు చాతుర్మాస్యమున ఫలము సమధిక మొందఁగ. ౧౧౩౪
కం॥ సావిత్రీమంత్రజపము కావించుచునుందు రెపుడుఁగావున మీ ర్కార్య
ధావిలులగుచో సకలాంగావళి నశియింపఁజేయరయ్య విలీలఁగ. ౧౧౩౫
ఆ॥ విప్రశాపమూర్వి వితథంబుగాకుండ వఱలుచుండునంతవఱకుఁగూడ
శులిశశూలదండములతోడఁ బనిలేదు హరిహయునకు హరున కంతకునకు. ౧౧౩౬
ఆ॥ అగ్ని కానఁబడెడి యఖిలపదార్థముం దగులబెట్టుఁగాని ధరణిసురుఁడు
శాపమునను జేసి జాత మజాతమ్ము నెల్ల బలిమినైు దహింపఁజేయు. ౧౧౩౭

తే॥ శస్త్రమునఁ గొట్టఁగాఁబడి చచ్చునట్టివాఁడు సహితము క్రమ్మఱవచ్చుఁగాని
ధరణిసురశాపవహ్నిచే దగ్ధులైనవారు నారకమునుండి రారు మరల. ౧౧౩౮

కం॥ సురలకు మధుధాన్యంబుల సరిగన్ భేదించునట్టి సామర్థ్యములే.
దరసిన వాక్యస్త్రమునకై కలికలి జగమెల్లఁ దలఁకఁగలరు మహీసురుల్.

ఆ॥ అట్టిమీర లగుదు రస్మద్గురు ల్విశ్వకర్తలార! భువనకర్తలార!
ఈశ్వరుని వినాగ నేమును లోకము ల్పనవుచుంటి. మెఱుకపఱవుఁ డతని" ౧౧౪౦

కం॥ అనివినుతించుటయును మును లసఘుండగుశూలపాణి యాత్మభయమునన్
జని సురభీగర్భంబున జనియించుట యెఱిఁగి విబుధసంఘంబునకున్ ౧౧౪౧

క॥ స్వాగత మొసఁగి తదర్థితులై గోలోకమున కరిగి రమరాధ్వమునన్.
వేగ నటులేగి యందఱు బాగుగఁ గనుగొనిరి యచటి భద్రము లెల్లన్. ౧౧౪౨

క॥ పరమాన్నకర్దమంబుల సురుచిరఘృతనదులఁ దేనెసోనల దధిసుధా.
కరులగు పూర్వజగణముల మరీచిఘృతసోమపులను మఱిఁగాంచిరహో! ౧౧౪౩

సీ॥ నంద నందిని మేధ్య నర్మద సుమనస సకలప్రియ సుశీల శాంత నీల
శామిని ధర్మద వామన లంబిక ధనద తరేయిక శాంత కృష్ణ
దీర్ఘశృంగ సురూప దీర్ఘనాస సునాస చారుచంపక దుర్విషహ్యా వినత
అభినత సుదతి జయారుణ కుండోఘ్ని గౌర హిరణ్యద గౌరవదన
లోనుగాఁగల యావులలోననుండి యవల కివలకు నురికెడి యర్కతేజు
సౌరభేయుని గని నీలసంజ్ఞఁ బ్రీతి నింద్రముఖదేవతలును మునీశ్వరులును

సీ॥ " ఈ వెల్లగోప్తల కెంతయు దేవుండ వగుదు జగద్గోప్త. వాదిముఁడవు.
విఘ్నము లోర్చి కౌర్చి విజ్ఞానమిడెదవు. ధర్మరూపత నమృతంబు నిడెదు.
హరియించెదవు నీవ యఖిలజాడ్యములను. ధనమును శ్రీనిచ్చి తనుపు, దేవ.
జగము సుఖింపఁజేయఁగఁ బ్రవృత్తుండవు. తేజంబులకు నీవ దివ్యధామ.
మతిబలా! సౌరభేయ! శృంగాగ్రమందుఁ దాల్తు వుమతోడి కైలాసధరము నీవు.
వేదమయుఁడవు వేదాత్మ వౌదు నీవు. వేదవేద్యుఁడవును వేదవిదుఁడ వీవు.

సీ॥ వేదయానుఁడవును. వేదరూపుఁడవును. దగ స్తుత్యుఁడవును వేదములచేత.
త్రిగుణంబులకుఁ బరుం డగుదు గుణాకరుండవు. నీదు యాథాత్మ్య మెవఁ డెఱుంగు
అగుదీవు భగవంతుఁడవు దేవ! వృషభముల్. వృషలుండు నిన్ దూఱు వెకలి తలఁప.
వీఁడును గాళ్లచే వృషభమున్ స్పృశియించువాఁడును బడు రౌరవంబునందు.
ఆఁకటం దప్పి నాక్రాంతమగుచునుండ మిగుల భారంబువహియించి వగచుచుండ
గాంచి యెవ్వఁడు నిర్దయాక్రాంతుఁడగునో వానిమతి శాశ్వతంబయి వఱల దింక.

ఆ॥ పితరులకు గుఱించి ప్రీతియుతంబుగా మైలకోడె కెవరు మహిని బెండ్లి
యాచరింతురో వారియన్వయమునఁ బుట్టువాఁడు నరకమునకుఁ బోఁడు పోఁడు.
సీ॥ ఎల్లలోకంబుల కీవ యయ్యెదు గతి. యీవ తండ్రివి. పరమేశ్వరుఁడవు.
నినువినా జగమెల్ల నిర్వీర్యమైపోయి తత్క్షణముననె విధ్వస్తమగును.
బరయును బశ్యంతి వైఖరి మధ్యమ యను చతుర్విధ సువాక్యముల కీవ
ఈశ్వరుండవటంచు నెల్లభూతములకుం దృప్తిసేయుదువంచుఁ దెలియు బుధులు.
కాత్మవని బ్రహ్మమని ధర్మమని జగంబుఁ బర్వియుండెదవనియు నిన్ను బ్రిజ యెఱుంగు
జీవరూపంబునను నిత్య మీవు మూఁడులోకముల నిండియుండుదు వేకముగను.
తే॥ నాల్గుకొమ్ములు మఱియును నాల్గుకాళ్ళు రెండుతల లేడుహస్తంబు లుండి ముత్తె
ఱంగులం గట్టఁబడు ధర్మరాశియైన వృషభమునుగాఁగ నిను వేదవిదుఁ డెఱుంగు.
సీ॥ అచ్ఛేద్యుఁడు నభేద్యుఁ డప్రమేయుఁడు మహాయశుఁ డశోచ్యుఁ డదాహ్యుఁడనుచు
పౌరాణికాగ్రణుల్పలుకుచుందురు. త్వదాధారమంతయుఁ.ద్వదాధారముర్వి.(నిన్నె
యుష్మదాధారులై యున్నారు దేవత. లగు యుష్మదాధార మమృత" మనుచు
స్తుతియించి సుప్రసన్నతఁ బ్రణతుండగు కఱకంఠునకుఁ గృతాగసులు విప్రు
"లెవని మృతదినమున కేకాదశాహమం దిల వృషోత్సర్జనంబు సలుపఁబడదో
శ్రాద్ధశతము శ్రద్ధ సలుపంగఁబడినను వాని ప్రేతతనువు వదల" దనుచు ౧౧౯౦
ఆ॥ వర మొసంగి మఱియు స్వల్పరుషాక్రాంతమయి చరించు నమ్మహావృషభము
ముడ్లు రెండు శూలమునఁ జక్రమున నంకితంబొనర్చిరప్పుడు ధరణిసురులు ౧౧౯౧
ఆ॥ దేవగుప్తమైన యావృషరాజంబు గోగణంబునడుమ వేగ విడిచి
ముక్తకోపులగుచు మునివరు లనిమిషుల్ స్వస్వధామములకుఁ జనిరి వేడ్క ౧౧౯౨
ఆ॥ ఇట్లు కామవశత ఋషిసతీలోలుఁడై శివుఁడుగూడ వారి ధవులచేత
బలిమిమై శపింపఁబడి నర్మదాజలంబున శిలామయత్వ మెనసె" ననుచు. ౧౧౯౩

గద్య॥ ఇది శ్రీమజ్జగద్గురు గురుకరుణాకటాక్ష సంప్రాప్తోభయ భాషాపాండిత్య
రసవత్కవిత్వనిధాన హారితసగోత్రోద్భవ లక్ష్మీనారాయణ పేరమాం
బికాగర్భశుక్తి ముక్తాయమాన విద్వత్సభావిష్కృతావధానవిధాన
జానపాటి పట్టాభిరామాభిధాన సమాంధ్రీకృతంబగు
శ్రీస్కాందమహాపురాణాంతర్గత
నాగరఖండంబునందు
నవమాశ్వాసము.

నాగరఖండము.

దశమాశ్వాసము.

———:o:———

కం॥ శ్రీకాశీరామేశముఖైకక్షేత్రయాత్రలెన్నియు మాకుల్
ప్రాకటభక్తినొనర్చు మహాకామా! బాకగాత్ప్రాంశుశరామా! ౧

—› నీలవృషభ లక్షణము. ◆—

తే॥ అవధరింపుము పైజవనాఖ్యశూద్రుఁ "డద్భుతాకృతిగైనట్టి యావృషభము
నీలసంజ్ఞక మెటులయ్యెఁ గాలవ! వచియింపు" మనుటయు నమ్మునియిట్టులనియె.

ఉ॥ రంగుననెఱ్ఱనై కరము రాజిలునట్టి మొగంబుఁ దోఁకయున్
బంగరుపూఁతపూసినటు పాండురమై మతిగిట్టెలన్నియున్
శృంగయుగంబుఁ దెల్లనయి చెన్నలరారు వృషంబు నీలసం
జ్ఞంగను నివ్విధంబునను శాస్త్రవిదుల్వచియింతురు శూద్రజా! 3

సీ॥ కసునీలతికములతో కాళ్ళునాలుగు గర్గి నందితో సాదృశ్యంబునొందుచుండ
ధర్మదేవతవోలెఁ దాఁ దోఁచుచుండెడుఁ బరికించుమాత్రన ప్రజలకుండ
నీలలోహితమైన నిజచిహ్నములచేత స్వాంతము ల్హరియింపఁ జాలుచుండ
ఖురచిహ్నములయందుఁ దలచుగం గపిలమై ముద్దుసేయుచునుండుఁ దద్దసుండ
జేనివిశ్వరూపుఁడైన జనార్దనుం దలఁచు వేదమంత్రములను నిత్య
మర్చితంబుఁ జేయు నది నీలసంజ్ఞకం. బదియె పంచవదనుఁడైన శివుఁడు. ౪

కం॥ తద్దర్శనమాత్రంబునఁ బెద్దగసిద్ధించు వాజపేయఫలం. బిం
కద్ది సమర్చితమైనం దద్దయు జగమెల్ల నర్చితంబగుచుండున్. ౫

కం॥ ఆనీలవృషభమునకున్ జానగుగ్రాసమునఁ దృప్తిసలుపంబడుచో
నీనిఖిలమైన జగమును బానాప్యాయనముగాంచు దాస! నిజముగన్. ౬

క॥ సాలగ్రామముకథ యిది. కోఁగళుఁడు లింగమైన కథ యిది. గాన౯
సాలగ్రామము లింగముఁ బూలంబూజించువారు పొందరు వ్యథల౯. ౭

శా॥ చాతుర్మాస్య విశేషభావనముచే శ్రద్ధ౯ విశేషించి యా
భూతేశు౯ హరిఁబూజసేయువలయుం బూజింపఁగంబడ్డవా
రై తామిత్తురు స్వర్గమోక్షముల వా. రగ్నిస్థిరాజీవగో
వ్రాతస్థైతదుమారమాధవసమర్చ౯ ముక్తి హస్తస్థమౌ. ౮

సీ॥ వేదతత్పరుఁడయి వేదోక్తపూర్తేష్టకర్మముల్ సేయింపఁగడఁగు నేని
పంచాయతనపూజఁ బాయక నిత్యంబుఁగోరి తత్తీర్థంబుఁగ్రోలు నేని
సత్యమౌవాదంబు సల్పుటయందుఁ దా నోర్మి బద్ధశ్రద్ధనుండు నేని
మనసీడ్చి సత్కర్మజనకయాలోలుఁడై పాత్రంబునం దృప్తిపడయు నేని
జ్ఞానముఖరగుణంబులసహితుఁడగుచుఁ దగఁబ్రవర్తించె నేని శూద్రకులజుండు
సద్గతింబొందు. ద్వాదశాక్షరజపంబుకంటె వానికిఁ దపములే దన్య నరయ. ౯

ఆ॥ మంత్రవర్జితముగ మధువైరికి౯ షోడశోపచారపూజ యొనరుచునది.
ఆవ్విధంబుగానె యఘహంత్రి యగుపూజ చండికాధవునకు సేవవలయు" ౧౦

క॥ అనియిట్లు మునియు శూద్రుఁడు ననుకూలములైన యట్టియాయాకథల౯
వినుచుచు వినుచు వసింపఁగఁ జనె రాత్రి యంతలోన సంయామి! యంత౯ ౧౧

క॥ సచ్ఛూద్రుఁడు లేచి మునిం దచ్ఛిష్యుల సర్వపూజఁ దనుపుటయును వా
రచ్చటఁ గు స్వాశ్రమంబున కిచ్చమెయిని సత్వరముగ నేగిరి తనయా! ౧౨

క॥ ఎవఁడిది యంతయొ కొంతయొ తవిలివినును వినుచు మఱియుఁ దాఁజదివించు౯
భువి వానిచేత నార్జితమవుపుణ్యంబునకు నాశ మనునది కలదే"

— శివుఁడు పార్వతికి ద్వాదశాక్షరమంత్రోపదేశము చేయుట —

క॥ అనిచెప్ప వనజభవుఁగని యనఘుఁడు నారదుఁడు "ద్వాదశాక్షరజపము౯
పొనరిచి నాల్గెలలకె గిరితనుభవ యెటు యోగసిద్ధిఁ దాఁబడసెఁ బితా!" ౧౪

క॥ అనియడుగుటయు నతం డిట్లనుఁ "జాతుర్మాస్య గిరిజ హరిపయిభక్తి౯
ఘనముగుపి ప్రశ్వంగంబున ననయముఁ దపమాచరింప నారంభించె౯. ౧౫

సీ॥ దేవతాతతికెల్ల సేవనీయుఁ డయ్యెఁ గావించె దేవతాసేవనంబు
ద్విజాలయందజికిని భజనీయుఁ డయ్యెను భజియించె మిగుల నా ద్విజకులము నా

శుచులలో నెల్లను శుచి తానయయ్యును భక్తిఁ దచ్చుచిఁగడుంబరిచరించె
గోరాజవాహను శూరిమిసతియయ్యుఁగొలఁ శంగడంగ నాగోగణము నె
దండియాశ్వత్థమునకుఁ బ్రదక్షిణించె నతిథిసత్కారములఁ గరం బాచరించె
భగవదుపదిష్టమంత్రజపంబు సేయుచును భవానీమహాదేవి మునివరేణ్య! ౧౬

సీ॥ నీలమేఘముడాలు నిరసించు నెమ్మేనఁ బచ్చనిహొంబట్టు బట్టఁగట్టి
మకుటకేయూరాది మణిమయాభరణంబులం దత్తదంగంబులఁ దాల్చి ధరించి
కరముల నాల్గింట ఖడ్గగదాశంఖచక్రముల్ పొలుగు సరిగఁబట్టి
శ్రీవత్సకౌస్తుభశ్రీమేళనమునను కమలసుహృత్కోటి కాంతిగలిగి
వ్యాప్తలోకత్రయుండయ్యు వైనతేయుపై నధిష్ఠించి శతపత్రపత్రనేత్రుఁ
డైనవిష్ణుండు "దేవి! నీయభిమతంబుఁ దెలుపు శుభమగు"నని ప్రీతిఁబలుకుటయును
కం॥ "దేవా! యేజ్ఞానంబున నావర్తనముండ దింక నత్యములంబై
తా వెలసెడి యాజ్ఞానము కావలయును నాకొసంగఁగదె దయ" ననుచున్ ౧౭

తే॥ సర్వమంగళ వచియింప శార్ఙ్గధరుఁడు శ్రవణమొనరించియిట్లను. శైలతనయ!
ఎవఁడు తా దేవదేవేశుఁడో వచియింపఁగలఁడు తద్భగవంతుండె కరుణ నీకు. ౧౮

సీ॥ సర్వసాక్షియెవండు సంహారవంబునం దంతర్బహిర్వ్యాప్తుఁడగు నెవండు
జగములసృజియించి సాకెడి నెవఁడు పవిత్రులందెల్లఁబవిత్రుఁడెవఁడు
ఆద్యంతములులేని యాలధర్మమెవ్వండు ధర్మాదికముల కధ్యక్షుఁ డెవఁడు
అజుఁడయ్యునెవఁడు మూర్తామూర్తరూపంబుతో జన్మముల నెత్తి తోఁచుచుండు
అక్షరత్రయసంసేవ్యమైన బ్రహ్మమెవఁడు వాఁడె భవత్ప్రష్టమవువిషయము
తాను వచియింపఁగలవాఁడు కాని వారుఁ దాద్భగధికార మింతయున్ లేదు గౌరి;
ఆ॥ అనియిట్లువచించి హరి యూరకుండుడు వంతలోన నచటి కతిరయమున
సార్వకామికముగ సంచరించువిమానవరముమీఁద నెక్కి వచ్చె శివుఁడు. ౨౧

ఆ॥ సకలభూతసంఘసహితుఁడై శివుఁడట్లువచ్చుటయును హైమవతి స్వకీయ
సఖులయెదుట నతని సత్కృతుఁగావించెఁ జక్రపాణి మిగుల సంస్తుతించె. ౨౨

ఆ॥ సంస్తుతించి యట్లు శంకరుమెయి లయంబగుడు నతఁడు వ్యోమయానమందె
యుండి "తృప్తిపడితి నోగౌరి! నీయెడ. మంతనమునకేగి మతివచింతు" ౨౩

కం॥ అనిపలికి యామె కరమును దనకరమునఁ బట్టుకొని ముదమున విమానం
బుననుంచుకొని రయంబున బొనరిచె దూరప్రయాణమును శంభుఁ. డటుల్ ౨౪

॥ వివిధధాతుమయములై వివిధరత్న విచిత్రితంబులు నౌధరాధరశతములు
భూరిప్రవాహసంపూర్ణమానంబులై కొమరారుచుండెడి గొప్పనదులు
కోకిలసముదాయకూజితయుతములై ప్రీతి నింపెడి పెద్దపెద్దపొదలు
సౌగంధికాదికసరసీరుహములకు తావయి వెలయుసరోవరములు
వ్రీహిగోధుమయవముఖ్య వివిధసస్యచితములై వెలుగొందెడి క్షేత్రములును
ఘనతరారామములు దేవధామములును క్రమక్రమంబుగ నాఁడతిక్రమించి ౨౫

సీ॥ కుసుమితంబై యుండుకొండగోగులతోడ రమణీయకోవిదారములతోడ
తాగాపథవ్యాప్తతాళనుత్రులతోడ ధరణిఁగప్పిన నేల తాళ్ళతోడ
ఫలభాగమునవీఁగు పనసమ్రాఁకులతోడ హాళణించుజలప్రియంగువులతోడ
సకిసలయంబులౌవకుళశాఖులతోడ విమలవకాతిలకవృక్షములతోడ
కామగులతోడఁగూడిన ఘనవనములు దాఁటి చనిచని యట జహ్నుతనయదరిని
స్వర్ణవర్ణమృగద్విజసంకులమును స్వర్ణగయమను స్వర్ణభూస్థమును నగుచు ౨౬

కం॥ ఫుల్లంబై విలసిల్లెడి బిల్లుఁకుల సరిగ నిలిపి ప్రీతి విహారం
బిల్లాలి కచటనుండిరొ యుల్లాసముతోడ నొక్కటొక్కటిగాఁగన్ ౨౭

తే॥ తత్తపస్థులు నూర్ధ్వరేతస్కులునగు మునులపెక్కండ్రయాశ్రమంబులనుజూచె.
చంద్రపత్నులు ప్రత్తింలందెయ్యాడి శుభ్రవస్త్రికల్లై సేసిచూడఁబడిరి. ౨౮

కం॥ వారలు కరములు మొగిడిచి గౌరింగని "పుణ్యమూర్తి అకుఁగా నేగవది
క్లేరస్మమిర. లడుగొను మాకుఁ బ భవదీయదృష్టిమార్గమునఁబడెన్" ౨౯

చం॥ అనుటయు గౌరి వారిఁగని "యంతటిభాగ్యము నాకు లేదు, కా
వున నెటు లస్మదంకమునఁ బుత్రుఁడెక్కడఁ ? భాగ్యహీనతన్
జనములకెప్పుడేడ దిల సౌఖ్యము. పుత్రకశబ్దమేనియున్
విని చితికిన. లేటికేటు వేడుక వచ్చితిరో వచింపుఁడీ" 30

ఉ॥ అప్పుడు దేవి యానవమునన్ మన సొండొరు లన్న నుప్పుడి
స్వాభిప్రాతిన్ సఖీనజులు ! సల్పుఁడు హాస్యము లంతెకాని వ్రీ
కీడితాగా నాదృశి మీకెంతయు సత్యమె చెప్పుఁడన్న రా
జీవదళాక్షులందురు చేతులు మోడిచి భక్తినమ్రలై 31

కం॥ నిజమే వచించుచుంటిమి రజనీట్యేఖరవధూ ! శిరస్తంబంపుం
బ్రజమునకు నడుము మనుసుతు నిజహస్తములను గ్రహింపు నీవనియును డన్ 32

సీ॥ శతపత్రములతోడ సరితూఁగుచుండెడి యాఱుమోములతోడ నలరువాని
ఒకసారి మెఱసిన యొక కోటిమెఱుములవలెను గనుంగొనఁబడెడివాని
దివ్యరూపంబుచే దేదీప్యమానుఁడై ప్రస్తుతిఁగొను మహాబలమువాని
వహ్నిచే వహియింపఁబడిన వీర్యమునుండి యుదయించి యెల్లునం దున్నవాని
స్తన్యమిచ్చి యల్ల షట్కృత్తికలచేతఁ బ్రత్యహంబుఁ బెంపఁబడెడివాని
గంగకడుపులోనఁ గదలక మనువానిఁ బ్రీతిఁ గనియె నామె పిల్లవాని. 33

॥ కని "వత్స! రార"యనుచుం గొని కరములరెంటితోడఁ గూర్మి విమానం
బునఁ దనదు నెడమతొడపయిఁ గొనకొని కూర్చుండఁబెట్టుకొని సంతృప్తిన్

॥ "చిరకాలము జీవించుచుఁ జిరకాలము బిట్టు సంతసించుచు బంధూ
త్కరమును సంతసపెట్టుము చిరకాలమటంచు రెండుచేతుల వానిన్. 3౪

॥ గాఢాలింగన మాచరించుకొని యా గాంగేయు మూర్ధంబులన్
బ్రీతిన్ మూర్కొన వాఁడు లేచి పితృ సత్పాదంబులన్ వ్రాలి ని
ర్వ్యాజోర్వ్యంజలియౌచు నిల్వఁబడుడున్ దోయ్యానమ స్తోజ నా
రూఢుండౌ శివు కన్నసన్నల బహుస్తోత్రస్విను ల్దాఁటుచున్ 3౬

॥ లక్షయోజనముల లలితజంబూద్వీప మొప్పు రెండంతలౌ నుప్పుసంద్ర
మంతకు రెండంతలైన కుశద్వీప మింతకిమ్మడియైన యిక్షుసింధు
వంతకు ద్విగుణమైనట్టి క్రౌంచద్వీప మంతకినిమ్మిక్కిలియౌ సురాబ్ధి
అద్దానికిని రెట్టియైన శాకద్వీప మంతకురెట్టియౌ నాజ్యజలధి
సరిగ దానిమించు శాల్మలిద్వీపంబు దానిఁగూడమించు దధిపయోధి
అంత కెక్కుడైనయట్టి ప్లక్షద్వీప మౌలి దానిమీఱు పాలకడలి 3౭

॥ ఉత్తర కురుదేశములకు నెత్తగు గట్టులకు బ్రహ్మఋషివరులకు న
త్యుత్తమలోకంబులకు నుపాత్తైశ్వర్యులగు సాధ్యయక్షాదులకున్ 3౮

॥ ఇరవులైనయట్టి యీద్వీపముల సాగరముల దాటిఁ జనియెఁ గ్రమముగాను
పుత్ర! యవ్వి యాఱు భూతలస్వర్గంబులని వచింప సంశయంబులేదు. 3౯

॥ అచటిభూమి కొంత హైరణ్యమును గొంత రాజతమును నగుచు రాజిలు సుత!
తియ్యనైనపండ్ల కయ్యది యెంకి. యింకేమిగలదు సర్వసౌఖ్యదంబు. ౪౦

॥ ఇంటింటఁ గల్పవృక్షము లింటింటను రత్నఖచిత హేమాభరణాల్
కంటఁబడుచుంటఁగాదొకొ పంటవలఁతియనుచుఁ బిల్వఁబడు ధర ప్రజచే.

క॥ ఆపాలకడలి శ్వేతద్వీప మ్మద్దానిలోన దివ్యము శతశృం
గోపేతము నమితేద్ధమ్మై పర్వత మొండు రమ్యకాహ్వాయ మమరుణ్.

క॥ ఆకొండశిఖరమందున నాకౌశపుయాన మాపె నా శ్రీకంఠుం.
డేకాంతభూమియన నదెకా కలహాశనమునీంద్ర! ఘనగుణసాంద్రా! ౪౩

సీ॥ అమృతపూర్ణఫలంబు లంతట వ్రేలాడు చెట్లచేఁ జుట్టును సేవితమును
స్వర్ణమయంబైన సన్నని యిసుకచే నావల నీవల నావృతమును
అనిలవశంబున నసకృదాగతమైన పాలకరుల్లచేఁ బావితమును
మణిరత్నఖచితమై మాక్తికమును జాలు స్ఫటికోపలంబున స్థాపితమును
నైన తచ్ఛిఖరస్థ సింహాసనమునఁ గూరుచుండి గిరీశుండు కుధరరాజు
తనయ కి ట్లుపదేశించె ధ్యానయోగ మగ్ని భవుఁడగు గుహుండును నాలకింప.

సీ॥ "గోప్యంబులందెల్ల గోప్య మయ్యది గౌరి! మంత్రరూపము. విష్ణుమధ్యమంబు.
ప్రణవసమేతంబు. ద్వాదశాక్షరము. నమాయంబు. మఱి మాఘమాసహితము.
అసకృదక్షరమును. నక్షరత్రయయుక్త. మాగమపరమును. నగ్రియుతము.
విశ్వపావనమును. విష్ణుగమ్యము. తురీయకల నశేషబ్రహ్మాండయుతము.
అమలమంత్రత్రయసమన్వితము నిరీహులైన మునులకు సేవనీయంబు బాధ్య
నుండి శీర్షంబుదాఁక నఖండసుఖద మల మహావిద్యచేత సమర్చితంబు. ౪౪

సీ॥ జ్ఞానరూపము సుఖాశ్రయమును నైనట్టి ప్రణవమ్ము ధ్యానించి ప్రథమమందు
సర్వగబ్రహ్మంబు చక్కఁగా నెఱిఁగి గాత్రంబును బిట్టు శోధనముచేసి
పద్మాసనంబున బాగుగాఁ గూర్చుండి కరములు రెండును గరము ముడిచి
చర్మమయంబైన చక్షుస్సులను మూసి క్రొన్నన జ్ఞానమణ్ కన్ను దెఱచి
సూర్యచంద్రతటిత్కోటిశోభ ద్యోతితాఖిలుని సదసద్రూపు నవ్యయు శివు
తద్విరాట్టును జిత్తపద్మమునఁ జింతసేయ మరల జనింపరు క్షితితలమున.

ఆ॥ కొలఁదికాలమేని కోరి చాతుర్మాస్యమందుఁ దాదృశంపు ధ్యానయోగ
మాచరింపఁబడిన నద్రిరాజతనూజ! కల్మషముల కచటఁ గలదె పోటు? ౪౫

ఆ॥ హరి యమోఘవీర్యమైన యీ మదూప మెవనిచే నిమేష మీక్షితంబా
జన్మశతకృతాఘసంచయసంక్షయకరణమునకుఁ బ్రభువు తరుణి! వాఁడు."

క॥ అని యి ట్లుపదేశించుడు "వనఘా! యీ ధ్యానయోగ మవలంబింతుణ్.
వెనువెంట జ్ఞానయోగంబునుగూడ సమాశ్రయింతుఁ బూనికతోడణ్. ౪౬

ఆ॥ ఎట్టు లమరినగుదు నట్టుల విధియింపు మీశ!" యనుచు నాతఁడిట్లనియె.
"ఆద్యమంత్రిసార మామ్నాయసారమౌ ద్వాదశాక్షరమును దగ జపింపు. ౫౦

ఆ॥ ద్వాదశాక్షరముల నాదిదౌ నోంకార మఖిలవేదములకు నాది. యఖిల
కార్యములను సిద్ధికరమును నఖిలబ్రహ్మాండయాజకంబు నబ్జవదన! ౫౧

తే॥ దానివర్ణము సితము ఛందస్సు మధువు బ్రహ్మ ఋషి పరమాత్మయై పరఁగుచున్న
యట్టి గాయత్రి దేవత యఖిలకర్మములను వినియోగ మోహిమాచలకుమారి.!

ఆ॥ క్షయములేనిది సదసద్రూపమును విశ్వమంత్రియుతము బ్రహ్మమయపుబీజ
మోదయితరో! వేదవేదాంగతత్త్వాఖ్య మని యెఱుంగనగును వరసి దీని. ౫౩

౫॥ పీతవర్ణ మప్పు బీజంబు రెండవక్షరముగాఁగ మను నకారమునకు.
కుందరదన! మనసు ఛందస్సు వినియోగ మలఘుకాలకూటహారణమందు ౫౪

క॥ మోకార మవనిబీజము ప్రకట తేజంబు రక్తవర్ణము నగుచున్
శ్రీకౌశికఋషియుతమై వీఁకను ధనదానమునను వినియోజితమౌ. ౫౫

౨॥ అల మరీచి ఋషి యనంత బీజంబును బంచవిధములైన వర్ణములును
ఎల్లభోగములను నిచ్చుట వినియోగ మలభకారమునకుఁ గలికిమిన్న! ౫౬

తే॥ అనిలబీజము హేమరక్తాభము మఱి యల భరద్వాజఋషితోడ నన్వితమును
జాపకుల కాదిభోగదం బోపడంతి! యైదవదియౌ గకార. మిట్లాలకింపు ౫౭

౧౦॥ సురమంత్రిఋషి వకారము సురపథబీజంపు కుందసుమధవళమునై
పరఁగు మహాబలమగుచును విరిబోఁడీ మోక్షదముగ వినియోజితమౌ ౫౮

॥ అంగిరస్సు ఋషిగ నల్ల తేకారంబు సోమబీజమగుచు శోభిలెడిని.
వికచపద్మనయన! విద్యున్మయంబది. రహితకామ్యకర్మ. మహహ! వింటె.

॥ వాకారంబు భవాని! దివాకరబీజంబు ధూమ్రవర్ణంబుఁ బుల
స్త్యాక్రాంతంబు మనోజవమై క్రాంతివినియుక్తమగుచు నతిసుఖదముగన్. ౬౦

॥ అక్షరంబు జపాకుసుమాభముఁ బులహశ్రితంబు మనోబీజ మగ్ధదంబు
దుర్విషహ్యంబునగును నిందుసమవదన! యలసుకారం బిఁకేమంచుఁ దెలుపువాఁడ.

॥ అగును దేకార మోగౌరి! హంసరూప మధ్వగమున నియుంక్తంబు నఖిలవర్ణ.
మగునుజూ సిద్ధిబీజ మింకడుగనేల? యది మహాసత్వమనికూడ ననఁగఁబడెడి.
వాకార మెపుడు నిర్మలమై కైవల్యంబునిచ్చు. యజమానుఁడు తా
కైకొనును బీజభృత్త్వం బోకాత్యాయని! ప్రచేత యొగి ఋషియగుఁజూ.
పింగవర్ణంబునన్ మహాబీజమును యకార. మనయంబు భూచింత గౌరి! సర్వ
కృత్యముల వినియోగంబు. ఖేచరియును భూచరియును మహాసిద్ధిపో క్రియముగ.

క॥ గాయత్రియె ఛందస్సగు నీయన్నింటికినిగూడ నిభయాన! యింక నే
కాయన్యాసక్రమమును నీయాత్మకు గోచరింప నేవచియింతు నే. ౧౭

సీ॥ ఓంకారమును నెల్లయొడలునందు నకారమును బూతవకా పాదములను రెంట
మోకారమును గుహ్యమున భకారము నాభి నల గకారము హృదయంబునందు
కంఠమధ్యమున వకారంబు తేకారవాకారములఁ గరద్వయమునందు
ముఖజిహ్వలందున మొనసి సుకారంబు కర్ణద్వయమున దేకార మట్ల
కన్నుదమ్ములరెంట వాకారమును యకారమును మస్తకమున నీక్రమముగాను
పదియురెండక్షరంబుల బాగుగా న్యసింపవలయు శిలోచ్చయశ్రేష్ఠపుత్రి! ౧౮

ఆ॥ యోనిధేనుముద్రి లాగి లింగముద్రయుఁ బట్టవలయుఁ బిదపఁ బద్మనయన!
ఆచరింప నేతదఖిలంబు నిత్యంబుఁ గలుషములకుఁ జోటుగలదె యింక. ౧౯

క॥ ఇది ధ్యానకర్మయోగము ముదితా! యింక ధ్యానయోగమును జెప్పెద. నీ
మది యేకాగ్రంబొనరిచి కుదురుగఁగూర్చుండివినుము. కోలలు నశించు నే.

ఆ॥ ద్వాదశాక్షరమును వేదశబ్దబ్రహ్మభవము ధ్యానయోగము విరిబోఁడి!
ధ్యానమునను శుద్ధతం బొందుఁ జూ ప్రాణి. ధ్యానముననె యాత్మలోనఁ గలయు.

ఆ॥ అఖిలసిద్ధిగూడనగు ధ్యానమునఁజేసి. దర్శనంబునిచ్చుఁ దాను హరియు.
అట్లుగాన ముగుద! యాధ్యానయోగంబు సావలంబ మమర సేవితంబు. ౨౦

సీ॥ అప్రతర్క్య మగాత్ర మనుపమాన మగోత్ర మజ మనీశ మఖండ మనయ ముదిత
మఖిలగతము ధర్మ్య మవికల్పము నగాధ మనవరతోజ్వల మమలతమము
విభ్రాంతికరణంబు విరహితద్వంద్వంబు సాక్షిమాత్రము శుచిస్ఫటికనిభము
సౌదామినీకోటిసమమును బ్రహ్మాండశతకారణంబును శాశ్వతమును
సహాకళంబును దురత్యతిశాయి నభము ధ్యాతయును ధ్యేయముఁగూడఁ దానయగుచు
దృశ్యము సదృశ్యమును నయి తేజరిల్లు తేజమును దేజమునఁజేసి తెలిసికొనుము."

ఆ॥ అనుడు గిరికుమారి "యనఘ! యోగజ్ఞానరూపమును నమూర్తమైపరంగు
తన్మరాసురారిస్థానంబు లభ్యమెట్లగునో యానతీయు"మనుడు శివుఁడు ౨౧

సీ॥ "శిరసు ప్రధానంబుచెలి! గాత్రములయందు. ధరియించుచుండునంతయును శిరసు.
శిరసు పూజించెడినిరతంబుదేవుని. శిరసుచే నఖిలంబు సేవితంబు.
ధరియింపఁబడియెడి శిరసుచేఁదేజంబుఁ ధరియించుచుండెడి శిరసు బలము.
ఒనరింపఁబడియెడి యోగంబు శిరసుచే. శిరసునందుండెడి జీవితంబు.
మూర్తమునకు మఱియమూర్తంబునకుఁ గూడ శిరమునూర్ధ్వఁ. డురముక్షితి. రసాత
లంబుపదము. లిద్ది లలితహాబ్రహ్మాండమునకు రూప. మే మియనుదునింక. ౨౩

ఆ॥ జ్ఞానయోగములకు స్వయమాశ్రయంబైనయట్టి హరియె బ్రహ్మ. మఖిలదేవ
రూపుఁడైన యాతఁ డీప్రపంచంబు సృజించుఁ బెంచుఁ ద్రుంచుఁ జివట బా.౨౪

ఆ॥ నిఖిలమానసములకు నేత సనాతనుండైన శార్ఙ్గపాణి. యందువలన
అఖిలమాస దివస యామంబులందు నాహరి స్మరించి ముక్తఁ బొరయు నతఁడు ౨౫

కం॥ చాతుర్మాస్యం బ్రతమగు వైతేయారాతిపైన ధ్యానంబున నో
నాతీ! కలదు విశేషం. బేతన్మాహాత్మ్య మహహ! యేమనవచింతుఁగా. ౨౬

ఆ॥ భూధరాధిరాజపుత్రి! చాతుర్మాస్య సకలదానములను సల్పువెనుక
చేయఁబడు సమూర్తసేవ గంగాతీర్థమజ్జనమునకంటె మఱియు ఘనము. ౨౭

ఆ॥ ధ్యానమునను జేసి తలఁగుఁ జాతుర్మాస్య సర్వమాసములను సల్పునఘము.
అపుడు చేసినట్టి దక్షయ్యమగును శుభాశుభములు నేరదిద్దుమనఁగాని. ౨౮

ఆ॥ అట్లుగాన సఖి! ప్రియత్నపూర్వకముగ సల్పు టుత్తమంబు జ్ఞానయోగ.
మిట్లు విష్ణురూప మనసి సేవితమైన బ్రహ్మ మిచ్చు నూర్చి పరమపదము. ౨౯

కం॥ మార్తామార్గస్థితి శుభమూర్తి! వినుము సావధానముగ. నటు యనుపుడుఁగ
కీర్తింపఁజనదుచూ సద్వర్తనశీలురన్న మున్ముటనయమునన్నైనఁగా. ౩౦

సీ॥ తపముమున్నగునట్టి తనుశోషణ క్రియల్ పొలుపఁగాలనియట్టి యాలసినవాను
విధిదూరమగుపను ల్విరచించుచును సదా నిందింపఁదగినయిందు నీమనకును
ప్రజ మెచ్చుకొనుటకుం బ్రకటితధర్మ కర్మ మదియగ నేరుచిన యాక్షేపకును
చిత్తచాంచల్యంబుచే స్వవాక్ప్రత్యయుఁడౌచుఁ జరయించుచుండెడు జాలమ్మనకును
చెప్ప కీవియోగమర్మంబుఁ జేరఁదేసి శమముఖ్యానేక సద్గుణసంయుతుఁడు
దాంతునకు నిత్యనిష్ఠున కంతి! సదుపదేశవిధానలె బాగుగాఁ బలికినటుల ౩౧

ఆ॥ విష్ణుభక్తుఁ జేసి విప్రునకే నాకు వచనజాల కరుఁ జెప్పఁదగును పరాగ.
ముతుచియును సభక్తుఁ డలల! బ్రహ్మజ్ఞానమున కనర్హుఁ. డేమియదును నిలక. ౩౨

తే॥ ఓతపోధన! నావిరాఁటనుండియున్న నీదునక్తకి సంపాదించిరిది సేను.
దయోగసిద్ధిని గైకొను మొసఁగినాఁడ భక్తి విలగా దోక్షప్రసఁగ భంగిపలిదా. ౩౩

తే॥ నాదరూపంబునను భువనములనుండు నిఖిలదేహుల శిరసున నిర్వటిలు న
ఘూతు నారాయణుం బరుఁ బూవ్రుఁబోఁడి సరిగ నెఱుఁగుము తిరవేల జ్ఞానగమ్య.

ఆ॥ అతఁడె జీవశిరమునందు మూర్తనిదాల్చి సూత్మ్రరూపమునను సూర్యపలుకు.
మటు సదోదితుఁడయి యలసు. సదాభ్యాసమునను దత్పరాత్మ్ర పొందఁబడెడు. ౩౫

సీ॥ హృదయపద్మంబున సదయాంతరంగుఁడై యెల్లప్పునివసించు నీశ్వరుండు.
నాళికసమమైన నాభిరేశంబున ంబాసీనుఁడౌఁ జతుంగనుండు.

పదతలాగ్రంబునం బరమాప్తరాజౌచుఁ బాయకవర్తించుఁ బంటువలెఁతి.
ఎడమచెవిం జేయి నెడఁబాయ వెపుడును దివ్యనదు ల్పంచతీర్థములును.
సకలదేహమునను జలవాయుతేజముల్ నుదుట నాకసంబు వదలఁజాల.
వీకొవిధమున సర్వదేవతలంగూడ యోగియొడలునందు నుందు రతివ! ౮౬

సీ॥ సూర్యుఁడు చంద్రుండు జోడువీడకసదా దక్షిణవామనేత్రములయందు
వసి బుధులిరువురుం గూడి యన్యోన్యసఖ్యంబు రాణ నాసాపుటరంధ్రయుగళి
గురుశుక్రు లుభయులుం బరమసౌహృదమున దక్షిణవామశబ్దగ్రహముల
అబ్జ శనైశ్చరుఁ డాస్యపద్మంబున రాహువు తా గుదగంధ్రమందు
కేతు వింద్రియమున నీతియగా యోగికాయమున వసింతుర్రి. వేయునేల
పరఁగుచుండు నచటఁ బదునాల్గుభువనముల్. యోగ మభ్యసింప నొప్పు దాన. ౮౭

కం॥ చాతుర్మాస్యంబున నో నాతి! విశేషించి యోగి నాశితకలియా.
నాత్రత్రములుమాసి చల నుగిఁ బ్రీతిని గుణమేని తాల్పఁ బ్రిదులు సఘుంబుల్.

ఆ॥ యోగి కొకని కైన నుదవసిలంబునం బిడిచెడన్న మేని నెట్టినతఁడు
తాఁ దరింపఁజేయుఁ దనతోఁ గులత్రయి. హరికి యోగి కున్న యంతరంబు. ౮౯

ఆ॥ అవనిసురుఁడు యోగియైన స్వదర్శనమాత్రమునను గొలలు మాపుఁ బ్రజకు.
సక్రియుండు బ్రహ్మసక్తుఁడౌ సచ్ఛాద్రుఁ డైన గురుని భక్తుఁ డయి తరించు.

కం॥ చాతుర్మాస్యంబున సంప్రీతి విశేషించి యెవఁడు మితభోజనుఁడై
రాతిరి పవలు సమాధి నకాతరతం బూను వాఁడు కలియును హరిఁగోల్క. ౯౧

ఆ॥ సిద్ధుచేయితగిలి చెనలోహమైనను గనకమైనవిధముగాను జనసు
హరికిఁ బ్రీతిపాత్ర మగుచో లయంబంది యగు నమూర్త. మేమియడిగ దింక.

ఆ॥ దారిఁబాఱునీరు తా గంగలోఁబడి సురలచేతఁగూడఁ బరిచరింపఁ
బడుచు సకలఫలము నిడు కడువున యోగ మభ్యసింపఁబడుడు నమృతమొదవు.

ఆ॥ ఆవిధమున యోగి యగు సదాభ్యాసంబువలనఁజేసి మోక్షభాజనంబు.
ఈవిధంపుయోగ మెంతయు సేవింప జ్ఞానసిద్ధినొసఁగు సత్వరముగ. ౯౪

కం॥ విను దేవి! ముముక్షువులకు సనకాద్యాచార్యులకును జ్ఞానప్రదమీ
ఘనయోగము. తద్యోగుల యనుగ్రహమువొందువాఁడు నగు యోగి యొగిక్ష.

ఆ॥ ఆదియందు యోగి కధికమౌ జ్ఞానసంపత్తి గలుగఁగలదు పార్వతీ! య
నంతరమునఁ గలుగు నణిమాదిసిద్ధు. లక్షను మనంబు నీయఁజనదు యోగి. ౯౬

ఆ॥ అఖిలతానమఖజమగు పుణ్యము ఘటిల్లు యోగమునను జేసి యోయపర్ణ!
సకలకామములును సమకూరు. పెక్కేల యోగమున నలభ్య మున్నె జగతి.

కం॥ యోగము హృదయగ్రంథిని బోఁగొట్టు. మమత్వశత్రువును దునుమాడుఁ జా.
యోగీంద్రుఁ మదిని లాగుట కేగదు సరికిని నశక్య. మేమందు నిఁకఁ జా. ౯౮

ఆ॥ చెవులుమూసిబిట్టు చెలి! నాదరూపంబు వెదకు చెపుడుఁ దలను బదియవదగు
ద్వారమున మనంబు స్థాపించువాఁడెపో యమలుఁడైన యోగి. యతివిరాగి. ౯౯

కం॥ అదియే ప్రణవాగ్రింబగు. నదియే శాశ్వతము బ్రహ్మ. మదియె యనంతం.
బదియే యమృతం బుత్తమ. మదియే నాదస్వరూప మచలకపూరి! ౧౦౦

ఆ॥ ఘ్రాణవాయము ఘనోష. మేకాక్షి! యయ్యది. జాఠరాగ్ని యుండు సత్వనంబు.
భూతసంఘకంబు భూరినినాసంబు. జ్ఞానరూపమును నసంశయముగ..

కం॥ ఈపదము పొందఁగలిగిన నోపార్వతి! భవవిముక్తి గొలయునుగాని
ఏపట్ల యోగసిద్ధిప్రాపకనగు నద్ది దుర్లభం బీజగతిజా.

ఆ॥ అట్లు చరము నచర మగు విశ్వమంతయు బ్రహ్మరూపమగుచు భాసిలెడిని.
శిష్టసేవచేత విజ్ఞానమును చేరి గూఢతంబు వ్యాప్తమయి గహించు.

కం॥ యోగీశశ్రేష్ఠుండగు భాగుని కేసున నసించు పంకజనాభున్
బాగు గఱిలింగిన ప్రాణములు భోగి సుబుసమస్తు శిఢిచిషుష్టుసు మాయన్. ౧౦౪

తే॥ ఎప్పుడు తా మసక్తుఁడు నై యుఁజిమ్మ కర్మములలోఁబ్రవర్తింపఁగలఁడో మనుజుఁ
డప్పుడె జీవించువారల కగును మోక్షుదుండు తద్జ్ఞానమయ యోగి తోయజాక్షి!

కం॥ ఎప్పుడు మది నిర్మలమగు నెప్పుడు సుయోగముండె దీదేహమునం
దెప్పుడు హరిభక్తుండగు నప్పుడు విను కర్మబంధ మతిసులభముగన్. ౧౦౬

తే॥ జరుపుకొంచునె కర్మముల్ శాంతమైన మానసము గల్గియుండెడి మానవులకు
యోగమయమైన సంసిద్ధి యొలయఁగలదు క్ష్మాధరాధీశపుత్రి! నిస్సంశయముగ.

కం॥ గౌరవయుతమగు స్థానము సారెకుఁ గగ మనుభవించు సన్మతి తానీ
ధారుణి జీవించుచు నే చేరి హరిని విడుపఁబడును జేడుకర్మముచే ౧౦౮

తే॥ నిత్యనైమిత్తికములైన నిఖిలకర్మముల సకామముఁ జేసినఁ గలుగదు సుఖ
సంగమలనను దుఃఖతాపాభివృద్ధి యగుటయే కాని నిత్యసౌఖ్యంబు లేదు.

ఆ॥ కర్మములకు నెల్లఁ గైటభమర్దనుం డీశ్వరుండుగాఁగ నెఱుఁగు జేసి!
అఖిలకర్మములను నాత్మయందుఁ ద్యజింప సంస్కృతిం ద్యజించు జనము వినుము.

ఆ॥ విష్ణునందుఁ జేయు వివిధకర్మార్పణ మ్ జేసిగలదో యదియె యుద్ధరమము.
అదియె పరమయోగ. మద్దియే విజ్ఞాన. మింతకన్నఁ జెప్ప నేమి కలదు. ౧౧౧

ఆ॥ అట్లు కృష్ణార్పణంబుగా నాచరించు నిర్మలపు యోగమే యగు నిర్గుణంబు.
ఊర్జితంబగు శుభమిచ్చు యోగమనఁగ నట్టి నిష్కామకర్మంబె యగును జుమ్ము.

తే॥ ఎంతవఱ కాత్మవంశమం దెట్టి విష్ణుభక్తుఁ డుదయింపఁడో యంతవఱకుఁ బిండ
దానతత్పరులైన పితాళ్ళుగూడఁ గరము సంసారమందునఁ దిరుగుచుండ్రు.
ఆ॥ ఎంతవఱకుఁ బ్రజల కిటువంటిహరిభక్తి గలుగ దంతవఱకె కలుషములును
బీజములనుగూడ బిట్టు గర్జించెడు. నలఘుతీర్థసేవ యంతవఱకె. ౧౧౪
ఆ॥ కనులుమూసి యెవఁడు కావించు యోగంబు వాఁడె జ్ఞాని యోగివరుఁడుగూడ.
ఉరుతరాధ్వరముల నొనరించువాఁడును విష్ణుభక్తియుతుఁడు వీఁడె చూడ. ౧౧౫
సీ॥ గోమేధ మొనరించు గొప్పవాఁడైపోవు వాకును నియమించి వఱలుతోన
అశ్వమేధఫలంబు నవలీలఁగాంచుఁబో మది నిగ్రహించి తా నునుటతోన
సౌత్రామణిమఖంబుఁ జలిపినవాఁడౌను సంకల్పవిజయంబు సలుపుతోన
నరయజ్ఞమునవచ్చు నరుకీర్తిలభియించుఁ గాయ ముత్సర్జింపఁగలుగుతోన
ఇంద్రియముల పేరి యీనైదుపశువుల హతముఁజేసి దేవుఁడగు నిరంజ
నుని నెఱింగినట్టి ఘనయోగి కోదేవి! యోగమహిమ మేమియుండు నింక. ౧౧౬
తే॥ వాఙ్మనఃకర్మదండంబు వరుసఁజేసి యోగనిష్ఠుండుగానున్న యోమ్యుడుండు
బ్రహ్మరూపంబుతోడను బ్రదుకునపుడె తా సమాప్తినిబొందు భూధరకుమారి!
ఆ॥ కర్మబంధములను గడు బాధ్యమానుఁడౌ జ్ఞానహీనజనుఁడు సంతతమును.
జ్ఞాని కర్మములను జరుపుచునే ముక్తినొందు. నిదియె భేద ముభయులకును.
కం॥ ఎప్పుడు గురువులచేతను జెప్పంబడు బ్రహ్మముండు శ్రేష్ఠస్థానం
బప్పుడె ముక్తుండగుఁదాఁ దప్పకనరుఁ. డొండలెయుండు ఘరపయి నింకను. ౧౧౯
కం॥ ఎప్పుడు బ్రహ్మంబునఁదాఁ జప్పునఁ గలియును జనుండు సంపూర్ణుండై
అప్పుడె బ్రహ్మద్రుమమునఁ గప్పంబడి కర్మవృత్తి కనఁబడకుండున్. ౧౨౦
తే॥ మును లవాంతరపర్వము లుక్మఖ్యముగ నెఱుంగవలయును సర్వగా మునుగ!
మతి శ్రుతిస్మృతితతి మోక్షమార్గ మరసిద్విజులు గుర్తింపవలయుఁజూ టన్న గాను.
కం॥ నాలుగుద్వారంబులచేఁ గ్రాలెడి నగరంబుభంగిఁ గనఁగు మోక్షం
బోలలన! శమాదులు పరిపాలింత్రాద్వారములను బాయక యెపుడున్. ౧౨౨
ఆ॥ శమము సిద్ధచార సంతోషముల్ సాధుసంగ మనెడిపేళ్ళ సతతము పటు
నుండి ముక్తిపదము నొందించు తచ్చతుర్ద్వారపరులె సేవ్యతములు మొదట్లు.
కం॥ వీరల వశపఱచుకొనన్ నేరుచువారలకు సిద్ధి నీరేజముఖీ!
దూరమున నుండ. దందునఁ జేరువ కైవల్యపదము. చెప్పితి నీకున్. ౧౨౪
ఆ॥ యోగసిద్ధి విష్ణు నురుభక్తిచేత ధర్మాచరణముచేత నగును బ్రాహ్మ్య-
మదియె మనుజవరుల కగును సంపూర్ణమౌ జ్ఞాన. మిందు లేదు సంశయంబు. ౧౨౫

క॥ జ్ఞానముకొఱకై విద్యాస్థానములఁ జరించునరుఁడు సద్గురువలనన్
మానుగ దీపార్చిస్సమమై నెగడెడి జ్ఞానమొందు నప్పుడె యబలా! ౧౨౬

ఆ॥ ఒకముహూర్త మేని వికసద్ధృదబ్జమం దెవఁడు చింతసేయుఁ దవిలి లయము
వానిచేతఁ జేయఁబడిన పాపసహస్రములు క్షణంబులోన విలయమొందు. ౧౨౭

ఆ॥ విష్ణుభక్తుఁ డెపుడు విపుల రాగద్వేషకోపలోభములను రూపుమాపి
సకలమందుఁ దాను సమదర్శనుండయి యుండు. వేఱుభంగి నుండఁ డతఁడు.

ఆ॥ సర్వజీవులందు సంపూర్ణమగు దయ వేనిమదిని స్థైర్యమూని యుండు
అసయ మెప్పఁ డగు సదాచారవంతుండు యోగి వాఁడు. దుఃఖ మొందఁ డెపుడు.

క॥ మాయాదిపటలహీనత యావద్భవసం బసత్యమను నిశ్చయమున్
హేయజనసంగరహితత యీయవియగు యోగసిద్ధి కిల లక్షణముల్. ౧౩౦

క॥ మమతాశ్రయాశసంయోగము నరులకుఁ దాపదాయకము. తద్వహ్నిన్
శమగుణవిశిష్టతాయోగమునం జల్లార్పవలయుఁ గడుయత్నమునన్. ౧౩౧

ఆ॥ చెష్టచేఁతలను నిషేధించు మనసె యింద్రియములను సముద్ధరింపవలయు.
లోహధన్షి తాన్యలోహంబు తీక్ష్ణతంబొందుభంగి నవియుఁ బొందు శుద్ధి. ౧౩౨

ఆ॥ కాయమున విశుద్ధికరయగు బుద్ధి దా దేయ గ్రాహ్య యనఁగ ద్వివిధ. మందు
సంత్యజింపవలయు సంసారవిషయిక. బ్రహ్మమందుఁ బెట్టి పడయు శుభము.

క॥ రూప మరూపము కేశవరూపం బవ్యక్త మమృతరూపంబును నా
ఆ పరమాత్మ నివేదిత మోపర్వతరాజతనయ! ఊర్జితవినయా! ౧౩౪

ఆ॥ ఇట్లిలుంగు యోగి యేణాక్షి! సంసారబంధమున విముక్తి పడయ నేర్చు.
ఘనగురూపదేశమునఁగాక యయ్యది దుర్లభంబు వేఱుత్రోవనుండి. ౧౩౫

క॥ ఎవ్వఁడు ప్రసన్నుఁడగు గురుఁ డవ్వేళ విశ్వంబు సర్వ మగును ప్రసన్నం.
బయ్యాద్యున కగు తుష్టియె తొయ్యలి! పితృదైవతముల తుష్టి తలంపన్. ౧౩౬

ఆ॥ జ్ఞానసహితమైన సత్క్రియ మోక్షసిద్ధికిని లక్షణంబు దేవి! వినుము.
తత్క్రియాధిపతి సదా విష్ణువే కాని నెఱపునట్టిజనుఁడు నిష్క్రియుండె. ౧౩౭

తే॥ ద్వాదశాక్షరచక్రంబు దక్షతనయ! చక్ర మంహఃపలాశనచక్రమునకు.
దండ మున్మార్గసంచారితండమునకు. తత్పరబ్రహ్మవస్తు ప్రదర్శకంబు. ౧౩౮

తే॥ ద్వాదశాక్షరరూపమై తనరుసట్టి యిదియె యగును బరబ్రహ్మ మిందువదన!
ప్రేమపాత్రంబులగుట నీబిడ్డనికిని నీకు వ్యక్తంబొనర్చితి నేను దీని. ౧౩౯

క॥ యోగిధ్యాసాత్మకమును శ్రీగురుపై భక్తినుంచి స్వీకర్తవ్యం
బౌఁగాన దీనిసారము బాగుగఁ జింతింపవలయు భావములోనన్. ౧౮౦
క॥ చాతుర్మాస్యమునందున యేతత్సారంబు భక్తి నెదఁ జింతింపన్
ప్రీతిం గోటిభవార్జిత పాతకము హరించి పరమపద మిడు హరి తాన్ ౧౮౧

—♦ మత్స్యనాథజననము ♦—

క॥ అనియిట్లు పార్వతికి శివుఁ డనుపమయోగంబు నొడువునవసరమున నా
ఘనకలశవార్ధిమధ్యంబుననుండి మహోర్మిషంబు పొడకట్టెటయన్ ౧౮౨
సీ॥ ఊర్జితంబైన మహోభరంబునఁజేసి మిఱుమిట్లుగొలుపుచుం బరఁగుదాని
అర్గలంబు విశాలమగు నురస్థలమునే యెగుబుజంబులుచేసి యీఁదుదాని
తత్పూర్వమున జగత్త్రియమందుఁ దనచేత బాగుగా నెఱుఁగంగఁబడనిదాని
హుంకృతిదప్ప యహంకృతియనునది లేశంబు మదిలోన లేనిదాని
తనవిమానంబుమీఁది కెంతయును నెగురు మీనుఁ గనుగొని యప్పు డీశానుఁ డాత్మ
తేజమున స్తంభనముచేసి "దివిజుఁడవో నరుండవో చేపకడుపులో నుండి నావు.
క॥ దేహాంతరమందుండుట కేహేతువుకలదో ? ఇంత కెవ్వఁడవో నీ ?
వాహాపుత్రైడుఁ జెపు"మని స్నేహంబునుజూపుకొనుచు శివుఁ డడుగుటయున్
క॥ "గండాంతయోగమున నొక యండజయానకు జనింప నాయుషు 'యీపి
ల్లండు కులాంతకుఁడగునఁట. యుండఁదగఁడు మనకటంచు నుచ్ఛృంఖలతన్
తే॥ మగనితోడను మిక్కిలి తగవులాడి పాలమున్నీట వేయింప భక్ష్యబుద్ధి
మీనుచేఁ దత్క్షణంబున మ్రింగఁబడియుఁ జాకయున్నాఁడ నిటు శతసమల నుండి.
క॥ అమృతముగురిసెడి త్వద్వాక్యములను విన జ్ఞానయోగ మలవడియెను. మూ
ర్తమును నమూర్తము నెఱిఁగితిఁ. గ్రిమముగ నావలకు వత్తుఁగరుణింపుమికన్
క॥ వాగమృతవృష్టి నాపై బాగుగఁ గురిసితివి సత్కృప నీవు. వటులే
ఈగౌరీదేవియు ననుఁ దాఁ గరుణం జూచుచుండెఁ. దఱుఁగేమి యిఁకన్." ౧౮౭
మ॥ అని మీనంబు వచింప నీశ్వరుఁడు "ర మ్మాలస్యమింకేల ? ప్రా
జ్ఞని విప్రుండవు నీవు. పూజ్యుఁడ" వనన్ సౌందర్యవంతుండుఁ గాం
తిని జంద్రుం బురుడించునట్టిఁడును నై దివ్యంపు గంధంబుతో
డను గర్భంబుననుండి వెల్వడియెఁ జూడన్ దేవియున్ దేవుఁడున్. ౧౮౮
ఆ॥ చాలఁ గష్టమైన కుణములో వెల్వడి మత్స్యగంధమైన మంచిదగుడు
పార్వతికిని మఱియుఁ బరమేశ్వరునకును బ్రణతిఁజేసి నిల్వఁబడియె నతఁడు.

ఆ॥ కడుపులోననుండి కమనీయమగుమూర్తి నపుడె బయటఁబడిన యట్టివాని
ముదముతోడ నెత్తి ముద్దాడి తొడపైని గూరుచుండఁబెట్టుకొనియె గౌరి. ౧౫౧
ఆ॥ పరమహర్షమునను బార్వతీనాథుండు పత్నియొద్దనుండు బాలుఁగాంచి
మత్స్యవలన జాయమానుఁడౌకతమున మత్స్యనాథసంజ్ఞ మాన్యుఁజేసి ౧౫౨
సీ॥ "కనుగొనఁగలవునీ వనుపమానజ్ఞానయోగసాగరపార మోగుణాఢ్య!
గెలువంగఁగలవునీ వలఘుకామాద్యంత రరిషట్క మో భూమిసురకుమార!
శోభిల్లుదువునీవు క్షోణీస్థలమున ద్వంద్వాతీతుఁడవుగాను యమివరేణ్య!
ఛేదించుదువునీవు చిచ్ఛస్త్రమునను నాశాపాశములనెల్ల సత్యశీల!
ఉపచరించిబ్రహ్మ మొయ్య జీవన్ముక్తి నొందఁగలవునీవు యోగివర్య!"
అనివచించి యసకృదభివాదకుండైన యతనిఁ గొంచు మందరాద్రి కరిగె. ౧౫౩
ఆ॥ అంత మత్స్యనాథుఁ డంబకు వలగొని కార్తికేయు బిడ్డఁ గౌఁగలించి
వెడలిపోయె. దీని వినినఁ జాతుర్మాస్య నశ్వమేధఫలము నందు జనము. ౧౫౪

తారకాసురవధ

క॥ అల్లారుముద్దుగా సతి పిల్లండగు కార్తికేయుఁ బెంచుచునుండన్
తల్లికడఁజేరి యాతం డుల్లము రంజిల్లఁ గ్రీడ లొనరుపసాఁగెన్ ౧౫౫
సీ॥ కంఠపట్టంబెత్తి కర ముచ్చరవముతోఁ జక్కగాఁ బాడు నొక్కొక్కమాటు
పండ్రెండుచేతులుం బైకెత్తి స్వేచ్ఛపై మిక్కిలి యాడు నొక్కొక్కమాటు
ఎట్టినిపై మాయ నిసుము పైఁ జల్లుకొం చురుకులువెట్టు నొక్కొక్కమాటు
గణసహితంబుగం గానలఁబడి చెట్ల నుయ్యాలలూఁగు నొక్కొక్కమాటు
తల్లిదండ్రులఁ గనుగొని మెల్లమెల్ల నొద్దకరుదెంచు సవినయ మొక్కమాటు
అమిత తేజఃపరాక్రముఁ డక్కుమారుఁ డాటపాటలఁ దవిలి మహాద్భుతముగ.
క॥ ఈలీలం గ్రీడించుచు బాలుం డట నైదునాళ్ల ప్రాయమువాఁడై
క్రాలునెడ నింద్రుఁడాదిగ వేలుపు లెల్లరును మిగుల విహ్వలులగుచున్ ౧౫౭
క॥ అరుదెంచి మహాదేవుని బరిపరివిధముల నుతించి భయకారణమున్
సరిగ వచియించి తారకుఁ బరిమార్పం గొమరుసామి బాసట వేడన్ ౧౫౮
తే॥ జాహ్నవీగర్భమునయందు శంకరుండు సైన్యములకెల్ల నధ్యక్షు సలిపె నతని..
దేవదుందుభులట మ్రోగె. దివమునుండి పుష్పవర్షము గురిసెఁ బ్రభూతముగను.
ఆ॥ నీరసాప తనదు నిరుపమానంబైన శక్తి వాహనంబు శైలరాజు
నిడుడు శక్తిధరుఁడు వడిలేచి గణకోటిపరివృతముగ ననికి బయలువెడలె. ౧౬౦
ఆ॥ మునిసమూహములకు మ్రొక్కి యతం డష్టతాప్రవతికిఁ జేరి దండువిడిసి
శంఖమొత్తుటయును జనుదెంచె దారకాసురుఁడు సంకు నూఁదుచును రయంబ

ఉ॥ తారకు వెంటనంటి ఘనదైత్యసమూహము శంఖనాదసం
పూరితపద్మజాండమయి పోరన యుద్ధ ముపక్రమించుడున్
వారికి వీరికిన్ నడచె వారనిపో. రపు డాతి తేయులే
మీఱిరి స్కందుసాయమది మిక్కుటమౌట. నికేమిచెప్పుదున్. ౧౬౨
తే॥ వాహనారూఢులై యనివార్యశౌర్యగర్వమునఁ బోరిపోరి రక్కసుల పిండు
ఛిన్నభిన్నంబుగానయ్యెఁ జిట్టచివర విష్ణుచక్రంబుచేతను విబుధహాని! ౧౬౩
క॥ నెత్తురు నదులైపాఱఁగ నత్తఱిన నసురమూఁక లఱవఱలగుడున్
సత్తిఁ బ్రయోగించె గుహుఁడు తత్తారకనామధేయదైత్యునిమీఁదన్. ౧౬౪
చ॥ సరథముగా ససారథిగ శక్తి తదాశరు మట్టగించుడున్
ధరఁబడు వారితీరుఁగని తక్కటిరక్కసులెల్లరున్ భయా
తురత రసాతలంబునను దూఱిరి. చేరి నిలింపులందఱున్
పరిపరిరీతులం బొగడి పాడిరి తత్ప్రభుకీర్తి పెల్లగన్. ౧౬౫
క॥ భేరీభాంకరణంబులఁ బూరితమయ్యెను జగంబు. పూవులసోనల్
జోరునఁగురిసె. నిఁకేమని పేరుకొనుదు గెలుపుగొనిన వేల్పులతీరుల్. ౧౬౬
ఆ॥ ప్రాప్తవిజయులైన భవపుత్రోగ్రామరు లమరసేనమీఁది యాధిపత్య
మొసఁగి గుహున కప్పు డొనరించి రభిషేక మెల్లలోకములకు నెఱుకపడఁగ.
ఆ॥ అంత గౌరి కొమరు నాలింగనమొనర్చి హర్షగద్గదోక్తు లతిశయిల్ల
చెలులతోడఁగూడి చెలఁగి మాంగల్యంబు లాచరించె ధన్యనైతిననుచు. ౧౬౭
తే॥ ఏడుదినములబాలుఁడై యీవిధమునఁ దారకాసురు వధియించి తల్లిదండ్రు
లకుఁ బ్రమోదంబుసేయుచు లలిఁవసించె మందరాచలశిఖరంబునం దతండు. ౧౬౮
క॥ అమితద్యుతిమంతుండగు కొమరు సకాలమునఁ బెండ్లికొమరుంజేయం
గ మదిందలంచి శంకరుఁ డుమతోడంగూడి యతని కొగి నిట్లనియెన్. ౧౭౦
ఆ॥ "తగినయీడువచ్చెఁ దనయ! నీకిప్పుడు. ప్రీతి వలయుకన్నెఁ బెండ్లియాడు.
పురుష.ధర్మమిది. అపూర్వవిహారము ల్సలుపు మమరయానములఁ జరించి"
క॥ అని యిబ్భంగిని బామరజనసులభంబైనయట్టి సరణిసె తన్నున్
జనునును జనకునివాక్యము విని షాణ్మాతురుఁడు నవ్వి వే యిట్లనియెన్. ౧౭౨
క॥ "దృశ్యుండ నేనె యంతటు. దృశ్యాదృశ్యంబులందు దేనిగ్రహింతున్?
సశ్యమని దేని విడుతును? వశ్యము నీ కెదియు. దీని వచియింపు గురూ! ౧౭౩
క॥ సర్వస్త్రీలనుగూడం బార్వతితో సమముగాను భావింతు నెదన్.
శర్వసమానులు పురుషులు. మార్వలుకంబోక నన్ను మన్నింపు మిఁకన్. ౧౭౪

—♦ కుమారస్వామి వైరాగ్యమూని తపస్సు చేయుట. ♦—

కం॥ నీవు గురుండవు. నన్నుం బ్రోవుము మతి నరకకూపమునం బడకుండన్.
తావకమైన కృపం గదె యీవిజ్ఞానంబు నాకు నేర్పడె నభవా! ౧౨౫
కం॥ కరదీపుండు వస్తువుం గని కరణంబుం దాం ద్యజించుకరణిని యోగీ
శ్వరుండు పరమాత్మవస్తువు నెఱుంగుచు సంసారమునకు నీవలనుండున్. ౧౨౬
తే॥ సర్వగంబగు బ్రహ్మంబు చక్క నెఱింగి వేనిచేతను గ్రియలెల్ల విడువంబడునో
దాని యోగిగ నెఱుంగంగవలయుం గాదె యవగతాశేష! హృతదోష! యష్టి
కం॥ జ్ఞానంబే దుష్ప్రాప్యము మానవుల. కదెట్లో కలుగ మతిమంతుండ [విభూష!
జ్ఞానిని నిల్పుకొనందగుం గానీ పోంగొట్టుకొనుట ఘనమగునొక్కో! ౧౨౮
సీ॥ నిర్గుణబ్రహ్మంబ నేనుగానీ యహంభావంబువహించువాండం గాను.
ఉంటి నెప్పటినుండియో యంతియే కాని కన్నతల్లియు నాకుం గానంబడదు.
అందఱికిని దండ్రి నగుదు నేనే కాని నాకులేం డొకతండ్రి లోకమందు.
సకలభూతములకు సముండనౌదును గాని లే రిష్టబంధువుల్ వేఱ నాకు.
భువనభిన్నభావముం బొందితిని ద్వైతప్రసాదసిద్ధమైన జ్ఞానమునను.
ఈ ముముక్షువున కిటువంటివిధములో వాక్యములను జెప్పవలదు వలదు" ౧౨౯
కం॥ అని వైరాగ్యముం బూనిన జనని కడుం గోపగించి "చాలుం జాలున్
తనయ! ఇదియేమిరా" యని కనుకని యేమేమొ చెప్పంగాం గడంగుటయున్ ౧౩౦
ఉ॥ తల్లికిం దండ్రికిన్ గుహుండు శ్రద్ధయుభక్తి నమస్కరించుచున్
మెల్లగం గ్రౌంచపర్వతముమీందికిం బోయి యొకాశ్రమంబునం
దుల్లమునందు బ్రహ్మమున యుంచి జపించెను ద్వాదశాక్షరం
బెల్లజగంబు మిథ్యయని యెంచుచుం బిల్లండయయ్యు నారదా! ౧౩౧
ఆ॥ మొట్టమొదట ధ్యానమునంజేసి యఖిలేంద్రియములం దనయధీనమందు నిలిపి
సమతం బొఱంగోలి మహనీయమైనట్టి జ్ఞానయోగమూనె షణ్ముఖుండు. ౧౩౨
ఆ॥ విఘ్నరహితముగను వేవేగ నణిమాదిసిద్ధులతని చెంతం జేరుటయును.
తత్క్షణంబుగాంచి తద్దయుం గ్రుద్ధుండై హితముగ నపుకొనుచు నిట్లులనియె. ౧౩౩
కం॥ "నాయొద్దకుంగూడను దుర్ధీయుక్తత వచ్చియుందురేన్ శాంతిని మ
తాప్రియులగువారి కెప్పుడుః చేయకుం డభిభూతి మీరు చెప్పితిం గానన్" ౧౩౪
చం॥ అనియిటు చెప్పి క్రౌంచగిరి నాగుహుం డుండు టెఱింగి జ్ఞానయో
గ నియతి నాత్మజుండు తనకంటె ఘనుండని జ్ఞానియౌటచే
ననుకొనె శంకరుండు. పరమాద్భుతమందెను. గాని యద్రిరా
ట్తనుభవ పుత్రశోకపరతం గృశియించె నింకేమిచెప్పుదున్. ౧౩౫

కం॥ శుభవాక్యామృతమున నా యిభగమనంగూడఁ దేర్చె నీశ్వరుఁ డో యా
త్మభవా! ఏతన్మహిమము ప్రభవంబగుఁజుమ్ము పాపపరిహారమునకున్. ౧౭౬

ఆ॥ కరమభేదబుద్ధి హరియో హరుండో ధ్యానింపఁబడి ఘనార్తినిన్ హరింత్రు.
వారి భేదబుద్ధి వర్తించువారికిఁ బరమశత్రువులుగఁ బరిణమింత్రు॥" ౧౭౭

వ॥ అనియిట్లు బ్రహ్మ నారదునకుఁ జెప్పిన మాహాత్మ్యము విస్తరించి మీకు
వక్కాణించితి. ఇంక నేమివినవలతురు" ౧౭౮

—♦ భీష్మపంచకమాహాత్మ్యము ♦—

కం॥ అనియిట్లు సూతుఁడు పలుకుడు మునులు "హరి పరుండునపుడు ముఖ్యము గాఁ జే
యనయిన వ్రతములు నియమము లనఘ! యసంఖ్యాకములు దయం జెప్పితి. నో!

ఆ॥ అలసులైన ప్రజల కవ్వాని నన్నింటి జరుప నెవ్విధమున శక్యమగును?
వ్రతమొ దానమేనొ యతిసుకుమారులుం జేయఁదగిన దున్నఁ జెప్పు" మనుడు ౧౮౦

వ॥ "సుకుమారశరీరుఁడై నియమంబుల నెఱపుట కశక్తుఁడైనవాఁడు విఖ్యాతమైన
భీష్మపంచకం బాచరించునది. కార్తికశుద్ధైకాదశీతిథిం బ్రొద్దు పొడుచకమున్న లేచి
నిర్వర్తితకాల్యకృత్యుండై వాసుదేవపరాయణత్వమున నియమంబుఁ బూని యుపవ
సించునది. శక్తిచాలనిచో శక్తివంచనము లేకుండ స్వర్ణంబును హవిష్యాన్నంబును
హరిభక్తులైన యవనీసురుల కర్పించునది. ఏనుదినంబులు నీప్రకారంబుగా వ్రతంబు
చరించి

సీ॥ కర్పూరసహితమై కచ్ఛూరమిళితమై కరమొప్పు చందనగంధ మలఁది
అగరువు గుగ్గిల మాదిగాఁగలయట్టి తగినద్రవ్యంబులం బొగలువేసి
పాయసాపూపాది బహుభక్ష్యములతోడి పలు మహానైవేద్యములను బెట్టి
సత్కథాకీర్తన శ్రవణాదికములచే రాత్రివేళల జాగరములుచేసి
భక్తి జలశాయిరూపుఁడౌ పద్మనాభు నైదునాళులు పూజించునది క్రమముగ.
ఆఱవదినంబునను సువర్ణాన్నవస్త్రదానములఁ దన్పునది భూమిదైవతముల. ౧౮౨

వ॥ అంత నంజలిం బట్టి "నియమంబులన్నియు నిర్వర్తించితిని గాన వ్రతపరి
పూర్తి ననుగ్రహింపుఁ"డని యవనీసురుల యాచించునది. "వ్రతం సువ్రతమ"స్తని
వారును వక్కాణించునది. పదపడి బ్రాహ్మణులం బంపించి కాయశుద్ధిపొంటె
సకుశోదకపంచగవ్యప్రాశనపురస్సరంబుగా భుజించునది. ఎవఁడీవ్రతం బీవిధంబున నం
గావించు వానికి బహుపుణ్యంబు ప్రాప్తించు. నైదుదినంబులు నాహారంబు వర్జిం
చియే యాచరించిన నది శతగుణంబయ్యెడు. ౧౮౩

సీ॥ ఆద్యదినంబునం దగరుఁ బొగవేసి జాజిపూవులఁ బూజ సలుపవలయు.
మఱునాఁటిధూపంబు మంచి గుగ్గిలమున. మారేడుదళముల మహితపూజ.
మూఁడవదివసంపుఁ బొగ కప్పురంబున. అరవిందములచేత నర్చనంబు.
నాలుగవయహస్సునం దగరపుఁ బొగ. సంపంగివిరుల ప్రసాధనంబు.
పంచమమున లవంగంపుఁబట్టిపొగయు భృంగరాజంబునం బరిష్కృతివిధాన.
మాఱవదియగు పాడ్యమి నన్నియు నుపయోజ్యములు పొగ. కన్నిటం
[బూజ్యుఁడు హరి. ౧౬౪

శ్లో॥ జలశాయీ జగద్యోని శ్శేషపర్యంకమాశ్రితః
అర్ఘ్యం గృహ్ణాతు మే దేవో భీష్మపంచకసిద్ధయే.

వ॥ అను మంత్రంబున హరి కత్యంతభక్తి నర్ఘ్యంబిచ్చునది. శ్రవణమాత్రంబున వ్రతనియమఫలప్రాపకంబగు భీష్మపంచకం బంతయు మీకు వక్కాణించితి.” ౧౬౫

—♦ అశూన్యశయన వ్రతమాహాత్మ్యము ♦—

కం॥ అని సూతుఁడు వాకొనుటయు మును “లింద్రుఁడు సుప్తుఁడైన మురహరుఁ బ్రీతుం
బొనరుప నొనరిచియుండిన యనఘంబు నశూన్యశయనమను సువ్రతముజ్. ౧౬౬

ఆ॥ తత్ఫలంబుగూడ దయఁ జెప్పియుంటివి. ఎపుడు తద్వ్రతంబు నెవ్విధిం జ
రించుటొప్పు ? విస్తరించి దానివిధాన మానతీయు ” మనుడు నక్కథకుఁడు ౧౬౭

వ॥ “శ్రవణనక్షత్రసహితంబగు శ్రావణ బహుళద్వితీయం బ్రాతఃకాలంబున లేచి పాపిష్ఠులతోడను బతితులతోడను మ్లేచ్ఛులతోడను సంభాషింపకుండ స్నాతుండును ధౌతాంబరధరుండును శుద్ధుండును నై మధ్యాహ్నంబున జలశాయిని సమీపించి

శ్లో॥ శ్రీవత్సధారిన్ శ్రీకాంత శ్రీధామన్ శ్రీపతేఽవ్యయ
గార్హస్థ్యం మాప్రణాశం మే యాతు ధర్మార్థకామదం
పితరో మాప్రణశ్యంతు మాప్రణశ్యంతు చాగ్నయః
దేవతా మాప్రణశ్యంతు మత్తో దాంపత్యభేదతః
లక్ష్మ్యా వియుజ్యతే కృష్ణ నకదాచి ద్యథా భవాన్
తథా కళత్రసంబంధో దేవ మా మే ప్రణశ్యతు
లక్ష్మ్యా హ్యశూన్యం శయనం యథా తే దేవ సర్వదా
శయ్యా మమా ప్యశూన్యోస్తు తథా జన్మని జన్మని.

వ. అనుమంత్రంబున నాత్మాభీష్టంబు నివేదించుచుం బూజించి వివర్జితవిత్తశాఠ్యంబుగా విప్రునర్చించునది. ఇబ్భంగి నక్షారభోజనంబుగను విశేషించి తైలవర్జితంబుగను భాద్రపదాశ్వయుజ కార్తిక మాసంబులందుఁగూడ జగన్నాథుండును నచ్యుతుండును నగు జలశాయిని సంసేవించునది. సమాప్తమగుటయు సఫలవ్రీహిఁ యగు శయ్యను సవస్త్రకంబుగను ససువర్ణదక్షిణంబుగను సభక్తికంబుగను సర్వంసహా

మరునకు సమర్పించునది. ఇట్టి వ్రతం బెవ్వఁడు చేయు నానియెడల శక్తునియెడలం బోలె జగద్గురుండగు జలశాయి సంతుష్టుఁడయ్యెడు. అతనికి జన్మజన్మంబునను నశూన్యశయనంబు సిద్ధించెడు. అశూన్యశయనవ్రతంబుననుండి యజ్ఞానంబునఁగాని జ్ఞానంబునఁగాని యష్టమాసంబులు నాచరించిన యఘం బంతంబునొందు. పుత్రహీనయౌఁ గాకవంధ్యయు నీ వ్రతంబుచేసినఁ బుత్రులఁబడయుదురు. విధవ గావించిన విష్ణు ననుగ్రహంబున విగ్రహశుద్ధి వెనువెంట సంప్రాప్తించు. నిష్కాములచే నీ వ్రతము కృతమయినఁ జాతుర్మాస్య నియమాచరణంబున నొలయు ఫలంబు గలిగెడిని" ౧౯౯

మంకణేశ్వరమాహాత్మ్యము

ఆ॥ అనుడు "వేనిలోని యవగాహసంబున నఖిలతీర్థఫలము ప్రాప్తమగునొ
హాటకేశ్వరంబునందలి యా ముఖ్యతీర్థములను నీవు తెలిపినావు. ౨౦౦

ఉ॥ అచ్చటి ముఖ్యలింగముల నన్నిటిఁ దెల్పితి. వేని దర్శనం
బిచ్చునొ సర్వలింగసమవీక్షణపుణ్యము వానిఁ దెల్పు" మం
చచ్చపుభక్తి మౌనిజను లందఱుఁ బ్రశ్నము సేయ నీఁదటన్
సచ్చరితుండు సూతజుఁడు సాంద్రకృపామతి వారి కిట్లనున్. ౨౦౧

సీ॥ "మంకణముని తపోమహిమ నేర్పడినట్టి మంకణేశ్వరనామ మహితలింగ
మనవరతంబు సిద్ధార్చ్యమానంబౌచు సిద్ధేశ్వరంబనఁ జెలఁగు లింగ
మల గౌతముఁడు తొల్లి నిలిపియుండినయట్టి గౌతమేశ్వరమను ఖ్యాతలింగ
మధ్వరసమయమం దజుఁడు స్థాపించిన యా కపాలేశ్వర మనెడి లింగ
మిచ్చు నొక్కటొకటి యెల్లలింగంబులు నిచ్చుఫలము సంయమీంద్రులార!
అందు మంకణేశ్వరాఖ్యలింగ మహాత్మ్యమును వచింతు వేఱ వినుఁడు శ్రద్ధ. ౨౦౨

వ॥ మకారాక్షరయుక్తంబైన తల్లింగంబును శివరాత్రి నుపవసించి పూజించి జాగరంబు గావించిన జనంబునకు సర్వలింగసందర్శనంబువలని ఫలంబు సమకూరుటకు సంశయముండదని శంకరుండు స్వయముగా వచించియున్నవాఁడు" ౨౦౩

ఆ॥ అని యిటు ల్వచింప నాద్విజుల్ "శివరాత్రియనఁగ నెపుడువచ్చునది? తదీయ
మహిమ మెట్టి?" దనుచు రహిని బ్రశ్నించుడు సూతసూతి కరము ప్రీతుఁడగుచు

వ॥ మాఘబహుళ-చతుర్దశినాఁటి రాత్రి శివరాత్రియని చెప్పంబడియెడి-అప్పుడు సర్వలింగములయందును సాంబశివుఁడు సంక్రమించినను విశేషించి మంకణంబున విలసిల్లెడు"

కం॥ అని నుడువుటయును మును "తెపు డనఘా! శివరాత్రి నేమహాత్ముఁడు నిర్మిం
చెను? బహుఫల మేలయ్యెను? కనికరమున విస్తరంబుగాఁ జెప్పు"మనన్ ౨౦౪

—♦ శివరాత్రిమాహాత్మ్యము ♦—

వ॥ ఇచట మీకుఁ బూర్వము భర్తృయజ్ఞునకును నశ్వసేనునకును నడచిన సంవాదరూపమగు గాథను వాకొ్రచ్చెద. ధర్మపరుఁడును వేదవేదాంగపారగుఁడును నానర్తదేశాధిపతియునై తొల్లి యశ్వసేనుఁడని యొకరాజుండెడి. నాయశ్వసేనుఁడు దినక్రమమునవచ్చు కలికాలమును వీక్షించి కుతూహలంబున భర్తృయజ్ఞుదిక్కు మొగంబై ౨౦౭

కం॥ "కలికాలంబున శ్రమముంగలిగింపకె యధికపుణ్యాకరమును బాపం
బుల నెల్లం దెగటార్పంగలదియు నగునొక్కవ్రతము కరుణంజెపుమా ౨౦౮

ఆ॥ నరుల కాదియుగమునం దేత్రి ద్వాపరమందుఁ గొలఁదిఁ యాయు వరసిచూడ
కలియుగంబురా నిఁకంగూడఁ గరమల్పమనుట కేమిసంశయంబు గలదు?

ఆ॥ కాననేండ్లుఫ్రూండ్లు కావింపఁదగినట్టి వ్రతముకాక యొక్క వాసరంబె
చేయఁదగినదున్నఁ జెప్పుమీ భర్తృయజ్ఞాభిధానమహీసురాగ్రగణ్య! ౨౧౦

కం॥ రేపటిపని యీదినమును మాపటిపని పగలెచేయు మతిమంతుఁడు తా.
పాపిష్ఠమృత్యువాఁగునొకో పనికాకున్ననైన నోమహనీయా!" ౨౧౧

వ॥ అనివచించుటయు నుదారబుద్ధియగు భర్తృయజ్ఞుండు దివ్యచక్షుస్సువునఁ దడవువీక్షించి ౨౧౨

తే॥ "అనఘ! శివరాత్రినాఁసుక్తై కాహ్నికవ్రతము సమస్తాఘనాశక మమితపుణ్య.
మపుడొనర్పఁగఁబడు దానహవనజపములెల్ల నక్షయఫలము లిఁకేమికలదు?

సీ॥ అపాత్రిప్తతనుజాతుఁడైన మర్త్యుండు తా నాప్తతనూజాతుఁడగును రాజ!
పుట్టుదరిద్రుఁడై పొక్కఁడు జనుఁడు తా నత్యంతధనవంతుఁడగును ఱేఁడ!
అల్పాయురన్వితుఁడైన మానవుఁడు తా నధికదీర్ఘాయుష్కుఁడగు దునీఁడ!
అరితిరస్కృతుఁడైన నరనాయకుండు తా నరివీరులను గెల్వనగు ధరేశ!

ఎవ్వరేకోరికంగోరి యీవ్రతంబు సేయుదురో వార లాకోర్కి శీఘ్రముగను పొందుదురు. కోర్కి లేకుండఁబొనరుచుపప్రిజ పొందు నిశ్శ్రేయసంబు నోభూమిపాల!

ఆ॥ దానధర్మములను దగనాచరింపని పిసినియేని రాత్రి వేళ జాగ
రంబుచేయ వత్సరం బొనరించినయఘమునుండి ముక్తుఁడగును భూప! ౨౧౫

కం॥ స్థిరములు చరములునగుచుం బరఁగెడి లింగంబులందుఁ బరిపూర్ణుండై
హరుఁడుండు రాత్రియగుటను ధరణిని శివరాత్రియందురిదాని నభిజ్ఞుల్. ౨౧౬

కం॥ లోకానుగ్రహకాంక్షను నాకేశుఁడు చంద్రచూడు "నందితురంగా!
ఈ కలికాలము సకలాఘాకర. మటుగాన యుష్మదర్చన వలనన్ ౨౧౭

ఆ॥ జనులు పూతులగుచు సంవత్సరాంహస్సునుండి ముక్తులగుట కుర్విమీఁది
కరిగి యొక్కదివస మధివసింపుముదేవ! నిన్ను మిగుల వేడుచున్నవాఁడ. ౨౧౮

ఆ॥ అంతవారిచేత నర్పింపఁబడినది వేల్వఁబడినదియును నేగ మాకు
చేరఁగలదు. మున్ను వారిచ్చుచుచ్ఛిష్ట మఖిలమకట! వ్యర్థమగుచునుండె. ౨౧౯
కం॥ కలికాలమున నశుద్ధాత్ములచే నీఁబడు ప్రభూతమును శంకర! మా
కు లవంబేనియుఁ జెందదు. తిలకింపు" మటంచుఁ గరము దీనతఁబలుకన్ ౨౨౦
కం॥ శితికంఠుఁడు "మాఘాసితచతుర్దశీతిథిని రాత్రిశ్శాస్త్రస్థలమునకున్
శతమన్యూ! సంవత్సరకృతపాపవిశుద్ధికొఱకుఁ గృపతోడను నేన్ ౨౨౧
కం॥ స్థిరచరలింగంబులనెల్ల రహింజని సంక్రమింతు. లలి నయ్యెడ నే
నరుఁ డస్మత్పూజనమును జరుపు నఘౌరాయముఖ్య సన్మంత్రములన్ ౨౨౨
కం॥ పాపవివర్జితుఁ డగునతఁ. డీపగిదిని వస్త్రములను హితమతిసుమనో
ఘూపాదులనర్చించి మహాప్రజ యీ వలయు నర్ఘ్యమీ మంత్రమునన్ ౨౨౩

శ్లో॥ గౌరీవల్లభ దేవేశ సర్వాద్య శశిశేఖర
వర్ష పాపవిశుద్ధ్యర్థ మర్ఘ్యో మే ప్రతిగృహ్యతాం.

కం॥ పదపడి యశనము వసనము మొదలగు ద్రవ్యములచేతఁ బూజించి గుణా
స్పద! విత్తశాఠ్యమును విడిచి దక్షిణ యొసంగవలయు క్షితిదేవులకున్. ౨౨౪
ఆ॥ ధర్మకథలతోడఁ దాండవంబులతోడ జాగరంబు రాత్రి సలుపవలయు.
ఒక్కఁడేను చేసియుండినయఘమువోఁ దద్వ్రతమ్ము పాచితమ్ము సుమ్ము"
కం॥ అనవిని వేలుపులెల్లరు ఘనమోదముతోడ గరళకంఠునకున్ మ్రొ
క్కినవారయి తమయిండ్లకుఁజని శివరాత్రిమహిమంబు శాస్త్రస్థలిఁ దెలుపన్
కం॥ నారదుఁబంపించుటయును ధారుణియెల్లం జరించి తన్మని ప్రజలన్
గూరిచి బోధించెఁ. గడుం బేరువహించె శివరాత్రి పృథివీశ! యటన్. ౨౨౭
కం॥ ఈ విషయంబున నొకకథ వేవచియించెదను విన్ము. విఖ్యాతంబౌ
పావనమై మిశవనమున వావిరి నొకలుబ్ధకుండు వసియించెను దాన్. ౨౨౯
ఊ॥ ద్యూతము మున్నగాఁగలుగు దుర్వ్యసనంబులఁ జిక్కివాఁడు వి
ఖ్యాతికివచ్చెఁ జౌర్యమున. నట్లుచరించి చరించి యంతఁ దా
నాతత పుణ్యదాత్రియగు నాశివరాత్రిని భక్తులౌ జనుల్
ప్రీతి శివాలయస్థులయి పెక్కురు జాగరణంబు సేయఁగన్ ౨౩౦
ఊ॥ "సొమ్ములుపెట్టుకొన్న యొకసుందరి తాగుడినుండి వచ్చుచో
హుమ్మని పట్టికొట్టి యెటులో హరింపఁగనా" నటంచుఁ జి
త్తమ్మున నిశ్చయించుకొని తత్సవిధస్థలినుండు కర్ణికా
రమ్ముననెక్కి గుప్తముగ రాతిరియెల్ల వసించె నేమనన్. ౨౩౧

ఉ॥ ఏకడనుండి యెవ్వరిత యీవలవుం జనుదెంచునో యటం
చాదుజనుండు శీతమున గార్తిని జెందుచుఁగూడ దానిపైన్
వీఁకవసింప నించుకయు నిద్దురపట్ట దొకర్తయేని తా
నా కథవింటుమాని బహిరాగతకా దిఁక నేమనన్వలెన్. ౨౩౨

కం॥ తానెక్కి కూరుచుండిన మ్రానునకుం గ్రిందనొక్క మహనీయత్వం
బూనిన లింగంబుండఁగ నానీచుఁడు తోఁచితోఁచ కాకులఁ బూలున్ ౨౩౩

ఆ॥ త్రెంచివైచుటయును దిన్నగా నవి శివలింగమందుఁ బడియె లీలఁబోయి.
జారచోరసంఘసంకటుకాలుఁడై యంతలోనఁ బొడిచె సర్వముండు. ౨౩౪

కం॥ అంతట స్త్రీలుం బురుషులు శాంతమనస్కతను లేచి శంకరునకు న
త్యంతమ్ము మ్రొక్కి స్వస్వనిశాంతములకుఁ జనిరి హరహరాయను నుడులన్. ౨౩౫

కం॥ ఆ దొంగవాఁడుగూడను వేదిగి గన్నెరునుండి విహ్వలమతియై
ఏదెసకో పలాయితుఁడయి తాఁదనువును విడిచెఁ గొంతతడవునకు నృపా! ౨౩౬

తే॥ అంత యాదృచ్ఛికంబుగనైన యట్టి జాగరాదుల వలననే వేగనాతఁ
డల దశార్ణాధిపతియయ్యె. నంతఁబోక యయ్యె జాతిస్మరుండును. నహాహా! వింటె.

కం॥ పితృపైతామహ సకలక్షితినాయకతన్వహించి శీఘ్రింబుగ ను
న్నతి మునుపూజించిన పశుపతిలింగంబునకుఁగల్గెఁ బ్రాసాదంబున్. ౨౩౮

కం॥ ప్రతిసంవత్సరమును నా క్షితిపతి శివరాత్రి నుపవసించి పురాణం
బితిహాసంబును వినుచుం గృతజాగరుఁడగుచు వచ్చెఁ గేవలభక్తిన్. ౨౩౯

సీ॥ సుస్నాతుఁడును బరిశుద్ధాంశుకచ్ఛన్నుఁడు పవిత్రుఁడుననయి యుపవసించి
తొంటి మంత్రింబులతోడను శివలింగమున కర్ఘ్యప్రాశనమును బొనర్చి
ఆటపాటలతోడ హరకీర్తనముతోడ రాత్రియంతయు జాగరంబొనర్చి
రమణీయ శమపదార్థ ప్రదానంబుచే ధరణిదైవతములఁ దనియఁజేసి
నిజనివాసంబునకుఁ బోవునృపతియొకటఁ బులహగాలవ గార్గ్యాది పుణ్యమునులు
తచ్ఛివాలయమున వచ్చిదర్శనంబు నిచ్చుటయు వారికెల్లర కెరఁగి భక్తి ౨౪౦

కం॥ తదనుజ్ఞాతుండై యట ముదమునఁ గూర్చుండుటయును మునివరులెల్లన్
సదయతఁ బురాణగాథలు చదివివినిచి కొంతవడికి క్ష్మాపతితోడన్ ౨౪౧

ఆ॥ "రాజ! యడుగువార మోజ నినొక్కటి దేవునెదుట నిజము దెల్పవేని"
అనుడు "నట్లె చెప్పెదను మీరు నాతోడఁ దెలిసియున్న" ననుచు నృపతి పలికె.

ఉ॥ అంత మునీంద్రులిట్లని. "ఇలాధిప! దానముఁదొట్టి యెన్నొ య
త్యంతము నాచరించుటకు నర్హములైనవి యుండ వాని నీ

వెంతయు వీడి జాగరమునే పొసరింపఁగవచ్చుచుండు కా
లాంతకునాలయంబునకు - నందలిస త్త యెఱుంగ మెద్దియో. ౨౪౩

ఉ॥ గోప్యముగాకయున్న నది కొంచెము మాకును జెప్పుమయ్య కా
శ్యప్యధినాథ!" యంచునిటులాడ విలక్షణమైన నవ్వుతో
"గోప్యమ. యౌనుగాక. మునికుంజరులార! వచింతు దేవుసా
మీప్యమునన్ వచింతునని మీకడ వాకొనియుంట" నంచటన్ ౨౪౪

సీ॥ తొలుతటి భవమున దొంగయైశివరాత్రి వచ్చియీగుడిలోనఁ జొచ్చుటయును
యాదృచ్ఛికంబుగా నవనీరుహముక్రింది శివలింగమున కర్చ సేయుటయును
ఉపవాసకృశతమైఁ గృపణభావమునూని యెగినందు జాగరంబుండుటయును
పూర్వజన్మజ్ఞానమును వీడ కిర్యేడ భూపాలకునియింటఁ బుట్టుటయును
వరుసగావచింప వాచంయము ల్మేలుమేలటంచుఁ బొగడి మిక్కుటముగ
దీవనంబులిచ్చి వావిరినారాత్రి జాగరంబుసల్పి చనిరియవల. ౨౪౫

క॥ అ ప్డుఁడుగూడ శంభు నుదారతఁబూజించి యోగధారులయెడలన్
గౌరవముఁ జూపి జాగర మారాతిరి సల్పిచనియె స్వాలయమునకున్

కం॥ శివరాత్రి యీవిధంబున నవనీతలమందు వెలసె. నటుగావున నీ
శివరాత్రి నామకవ్రత మెవరికినిం గార్య. మింక నేమనవలయున్. ౨౪౬

సీ॥ నలుని దిలీపుని నహుషుని మాంధాత ధుంధుమారు యుయుత్సుఁ దొట్టినృపులు
శ్రీసరస్వతి శచి సీత యరుంధతి సావిత్రి మేన దృషద్వతి స్వధ
స్వాహ ప్రభావతి సంప్రీతిగాయత్రి రంభాదికాప్సరల్ రతిమొదలగు
నుత్తమస్త్రీలు దామొనరించి యీవ్రతం బాత్తస్వకాములై యలరియుండి.
రెవరు భూతినిచ్ఛయింతురొ కలికాల మీవ్రతంబు వారి కింకముఖ్య.
మెవ్వఁ డీసుగాథ నీశ్వరుసన్నిధిం జదువు వానికిల్బిషంబు వాయు. ౨౪౭

ఆ॥ గంగననుకరించు ఘనతీర్థములు లేవు లేవు శివునిబోలు దైవతములు
క్షితిని గానఁబడదు శివరాత్రితోసమంబైనతపము. సత్య మరయనిద్ది. ౨౪౮

ఆ॥ నిఖిలరత్నమయము నిజముగా మేరువు. నిఖిలవిస్మయములనిలయము తప.
మఖిలధర్మరూపమగును దా శివరాత్రి. అశ్వసేన! ఇంత కధిక మెద్ది? ౨౫౦

కం॥ గరుడుఁడు పక్షులకుంబలె సరిత్తులకునెల్ల నల్లసాగరుపోల్కిన్
వరధర్మంబులకెల్లను ధరణిని శివరాత్రి దాఁ బ్రధానంబు నృపా! ౨౫౧

—♦ తులాపురుషదానమాహాత్మ్యము ♦—

ఆ॥ కాన నుభయలోకకాంక్షియగా విద్వత్ప్రమాంసుఁ డోమహీశ ! మనమునందు
చంద్రిచూడు నిల్పి శ్రద్ధ నీశివరాత్రివ్రతము నాచరింపవలయుఁ జుమ్మ" ౨౫౨

ఆ॥ అనుడు నశ్వసేనుఁ "డార్య ! సిద్ధేశ్వరమహిమ మెల్ల నాదుమదికి బోధ
కా వచింపుమయ్య, కరము కుతూహలపడుచునుంటి నేను భావమందు" ౨౫౩

ఆ॥ అనిన భర్తృయజ్ఞుఁ "డనఘ ! సిద్ధేశ్వరోత్పత్తి మున్న విశదపఱచియుంటి.
తగ వచింతు నిపుడు తద్దేవు దర్శించి చేయు దానమునను జెందుఫలము. ౨౫౪

కం॥ ఇలయెల్ల నేలనగుఁబో తులాపురుషదానమునను దోడన యన "నే
లలి సలుపవలెనో చెపు మత్తులాపురుషదాన" మనుచు దొర ప్రశ్నింపన్ ౨౫౫

సీ॥ "రవియును జంద్రుండు రాహుకేతువులచే గ్రసియింపఁబడినట్టి కాలమందొ
మకరకర్కటకంబులకు గ్రహనాథుండు సంక్రమించెడి పుణ్యసమయమందొ
చంద్రుండు పూర్తిగా సంక్షయంబందిన వరతిథియగు నమావాస్యయందొ
పావనజలములౌ భాగీరథీముఖ హరిదినీ పుణ్యతీర్థములయందొ
విషువమందొ సాధువిప్రుల కీతులాపురుషదాన మెలమి జరుపవలయు.
నని ప్రశంసఁజేతు రార్యులు భూపాల ! వినుము దానితెఱఁగు వినుతు నింక. ౨౫౬

కం॥ ప్రాగుత్తరముల వాలై బాగుగఁ గనఁబడుచునుండు పావనదేశం
జేగి పదియాఱుమూరలతోఁ గావింపఁగవలయు దొర ! మండపమున్. ౨౫౭

ఆ॥ దాని నడుమను యజమానుని మూరతో మూరెఁడెత్తు నాల్గుమూరల పొడ
వు వెడలుపును గలిగి పొలిచెడి యరుగొకం డమరిపింపవలయు నశ్వసేన ! ౨౫౮

కం॥ నాలుగుదిక్కులయందును నాలుగుమూరల చదరపు నాలుగుకుండా
లోలిని నైశాన్యంబగు మూలను నొకమూరకుండమును మఱియొకడున్ ౨౫౯

ఆ॥ వేయఁజేసి యచటఁ బిడివెత్తి మూరెఁడు గ్రహములుంచవలయుఁ గాశ్యపీశ !
ఇద్దరిద్దరినిగ నెల్లకుండంబులయొద్ద ఋత్విజులను నుంచవలయు. ౨౬౦

తే॥ తచ్చతుర్వేదశాఖల ధరణిసురుల ద్వారమున వేల్పవలయును వహ్నియందు.
లలిని దల్లింగమంత్రంబులను జపంబు శక్తియున్నంత యట్లుకు సలుపవలయు. ౨౬౧

ఆ॥ మూరలావు నాల్గుమూరల పొడవును గలుగు రెండు స్తంభములను వేది
ప్రక్క నుత్తరముగఁ బాఁతించి యాదెజాతికట్టై వాని నడుమఁ బెట్టవలయు. ౨౬౨

సీ॥ మంచిగంధపుమ్రానొ మఱి దేవదారువో మారేడువృక్షంబొ మఱ్ఱిచెట్టొ
చండ్రియొ యశ్వత్థశాఖియొ తుమికియొ యేఁకుమ్రాఁకో యటు శీర్షకములు.
ఈయెన్మిదింటిలో నేదేని యొకదానితో రెండు స్తంభము లూగుచుకొని
యుట్లురెండుండిన యొకత్రాసు రచియించి స్నాతుఁడై శుభ్రవస్త్రములు దాల్చి

శ్వేతమాల్యానులేపనాన్వితుఁడగుచు లోకపాలురఁ బూజించి యాక్రమముగ
గంధమాల్యాదికంబులం గంబములకుఁ బూజ గావింపవలయును భూమినాథ! ౨౬౩

తే॥ తులకుఁ బుణ్యాహవాచన మెలమి సలిపి తనువునంగల సకలాయుధములతోడ
ప్రాఙ్ముఖంబుగఁ బడమటిపార్శ్వమందు నిలిచి యంజలి జోడించినిశ్చలముగ ౨౬౪

శ్లో॥ బ్రహ్మణో దుహితా నిత్యం సత్యం పరమ మాశ్రితా
కాశ్యపీ గోత్రతశ్చైవ నామతో విశ్రుతా తులా. ౨౬౫

త్వం తులే సత్యనామాసి స్వాభీష్టం చాత్మన శ్శుభం
కరిష్యామి ప్రసాదం మే సాన్నిధ్యం కురు సాంప్రతం. ౨౬౬

మ॥ అను మంత్రంబు జపించి యంతఁ దులయం దారూఢుఁడై శక్తియుం
డినయంతన్ రజతంబొ పుత్తడియొ యన్నంబైన స్వాభీష్టవ
స్తు నికాయంబొ సమార్జితంబయిన దచ్చో నొండుశిక్యంబునన్
తనతోఁ దూఁగెడునంతయో యధికమో ధాత్రీశ! పెట్టింపనౌ. ౨౬౭

తే॥ ఉట్టిలోఁ గూరుచుండి యయ్యోజ నంత నభిమతంబగు దేవత నాత్మఁ దలఁచి
తత్ప్రియంబుగ సతిలాక్షత కలధౌతముగను విడువంగవలె జలములను జలము.

ఆ॥ ఉట్టివలననుండి యొయ్యన దిగి యంతఁ దక్కనుట్టినున్న తత్సమస్త
మవనిసురుల కొసఁగు నవ్వాని పుణ్యంబు నవహితుండవగుచు నాలకింపు. ౨౬౮

సీ॥ జ్ఞాత మజ్ఞాతమౌ సకలపాపంబును బొలియించు నీతులాపురుషదాన
మెంత యతీతమౌ నంతపాతకమును విరియించు నీతులాపురుషదాన
మఖిలాపదలఁగూడ నంతంబునొందించుఁ ద్వరలోన నీతులాపురుషదాన
మాధిని వ్యాధిని నావలఁదఱుముఁబో నరపాల! యీతులాపురుషదాన
మొదవ దాత్మీయబంధువియోగ మెప్డు నీతులాభారమునఁజేసి భూతలేంద్ర!
మఱియుఁ గలియుగమున దీనిమహిమ మింతయని వచింపంగఁ దగము కాదవనినాథ!

సీ॥ ఇక్ష్వాకువంశమం దెనలేని సత్కీర్తి స్థాపించినట్టి దిలీపనృపతి
కరసహస్రంబుచే నరితిరస్కృతిసల్పి యలరిన కార్తవీర్యార్జునుండు
పృథివిని నేర్పుమైఁ బృథుగోవుగంజేసి దోహధులం బిండియున్న పృథువు
చక్రవర్తులలోన సమధికంబగు ఖ్యాతి గొనియున్న యల పురుకుత్సరాజు
మఱియుఁగొందఱు నీతులాపురుషదాన మాచరించి మహాధన్యులైనవార
లట్లగావున సిద్ధేశ్వరాంతికమున ముఖ్యకర్తవ్య మియ్యది భూమిపాల! ౨౭౦

తే॥ క్షితిప! శ్రీహాటకేశ్వరక్షేత్రమందుఁ గల సకలతీర్థములు దేవనిలయములును
నొకటి సిద్ధేశ్వరుఁడు నతియొకటి యనుచు బ్రహ్మచేత వచింపంగఁబడియెనునృప.

క౦|| ఆదేవుని దర్శనమో కాదేని దత్స్పర్శనంబో కా కర్చనమో
ఏదేని తక్కు నన్నియునీఁదగు సమధికఫలంబు నిచ్చు నృపాలా ! ” ౨౨౨

భూదాన మాహాత్మ్యము

వ|| అని యిట్లు భర్తృయజ్ఞుండు వాక్రుచ్చుటయు నానర్తదేశాధిపతి ౨౨౩

క౦|| “ ఏకర్మం బొనరించినఁ బ్రాకటమగు చక్రవర్తిపద మేతద్భూ
లోకమునఁ బడయనగునో వాకొను మోసంయమీంద్ర! వరగుణసాంద్రా! ” ౨౨౪

వ|| అని యడుగుటయు వెండియు భర్తృయజ్ఞుండు ౨౨౫

సీ|| ఉగ్రతపం బెంతో యొనరించినంగాక మహీపతియగునె సామాన్యముగను ?
నియమంబు లెన్నియో నెఱవేర్చినంగాక యూరకయున్నదే యొడయఁడగుట ?
దానంబు లెన్నియో తగఁ జేసినంగాక జననాథుఁడగుటకు సాధ్యమగునె ?
వ్రతము లనేకముల్ కృతములైనంగాక ప్రాభవం బబ్బునే ప్రజల కెందు ?
అట్టి దుర్లభమైనట్టి యవనివిభుత పొందినప్డు హిరణ్మయభూమి గౌత
మేశ్వరునియొద్ద శ్రద్ధమై నిచ్చెనేని చక్రవర్తియు నగునంచుఁ జాఁటె నలువ.

సీ|| దైవతములకునుం దగుసహాయముచేసి వీరుఁడైనట్టి పురూరవుండు
దశవదనాద్యుగ్రదైత్యుల దర్పంబు నణఁచిన కార్తవీర్యార్జునుండు
శ్రమములన్నియు నోర్చి సత్యముం గాపాడఁజాలిన యల హరిశ్చంద్రరాజు
కురుపాండవాదుల కురువంశకర్తయై పరఁగియుండినయట్టి భరతనృపతి
ధుంధుమారుండు మాంధాత తొల్లి చక్రవర్తు. లవ్వార లాచక్రవర్తిపదము
గౌతమేశ్వరుసన్నిధిం గనకమయమయిన మహిం దగ నిడియె కా యొనసియుంట!”

వ|| అనవుడు నశ్వసేనుండు ౨౨౮

క౦|| “ భగవానుఁడ! యాభూమి నొసఁగఁదగు విధి యేదో చెపుమ. సత్యంబుగ నే
నగుదును దాదృగ్దాతను బగతుర నిర్జించి చక్రవర్తినగుటకున్ ” ౨౨౯

వ|| అని వాక్రుచ్చుటయు భర్తృయజ్ఞుండు మఱియు నిట్లనియె. ౨౩౦

తే|| “ పలశతంబొ తదర్ధంబొ పంచవింశతిపలములో స్వర్ణముం బెట్టి తీరిపింప
వలయు వర్తులముగ నుర్వి. సలుపఁదగదు విత్తశాఠ్యంబు భూదానవిధిని భూప! ౨౩౧

సీ|| లవణేక్షుదధిదుగ్ధభువనమయంబులై చెలఁగుచుండెడి సప్తసింధువులను
మలయ మహేంద్రాద్రి హిమవదాదినగములు గలిగిన తత్సప్తకులగిరులను

జంబూ కుశ క్రౌంచ శాకాదికంబులౌ దీపించు నయ్యేడుద్వీపములను
న్యగ్రోధనీపజంబ్వాదివృక్షములను గంగమున్నగునట్టి ఘననదులను
మేరుగిరి మధ్యమందుండఁ జారుతరముగాను బంచపలంబులకేని కొదవ
గాని బంగారమునఁ జేయనైన భూమియందుఁ జిత్రింపఁదగు నంతటన్ దునీఁడ!

తే॥ అట్లు సౌవర్ణమయభూమి నమరిపించి కుండతులు తోరణంబును మండపంబు
గ్రహమహీసురపూజకుఁగా రచించి యరుఁగు వేయింపవలె మధ్యమందు సరిగ.

ఆ॥ అచటఁ బంచగవ్యమాచరించి ప్రతిష్ఠితంబుఁజేయవలయు ధాత్రి నంత
పావమానముఖ్యబహుమంత్రములను జేయింపవలయు స్నాన మింక వరుస. ౨౮౪

తే॥ అట్లు స్నానంబుచేయించి యంబరము ధరింపఁగంజేసి చక్కఁ బూజింపవలయు.
అట్లు పూజించి ధౌతాంబరావృతుఁడయి యంజలింబట్టి నిల్చి తదగ్రమందు ౨౮౫

శ్లో॥ త్వయా సంధార్యతే విశ్వం జగ దేత చ్చరాచరం
తవ దానం కరిష్యామి సాన్నిధ్యం కురు మేదిని. ౨౮౬
శరీరేష్వపి భూతానాం త్వం దేవి ప్రథమం స్థితా
తత శ్చాన్యాని భూతాని జలాదీని వసుంధరే. ౨౮౭
యే త్వాం యచ్ఛంతి తే భూయ స్త్వాం లభంతే నసంశయః
ఇహలోకే పరేచైవ పార్థివం రూప మాశ్రితాః. ౨౮౮

కం॥ అను మంత్రంబులచేతను ఘనముగ స్తుతియించి జలముగైకొని శ్రీవి
ష్ణుని హృదయపీఠిఁజేరిచి కనుదమ్ములు రెండుమూసి కడుభక్తిమెయిన్ ౨౮౯

శ్లో॥ పాతాళా దుద్ధృతా యేన పృథ్వీ సా లోకకారిణా
అస్యా దానేన చ సదా ప్రీయతాం మే జనార్దనః ౨౯౦

కం॥ అను మంత్ర ముచ్చరించుచు మును చేఁగొనియున్న సలిలమును సలిలమునన్
కొనకొని విడువఁగవలయును. చన దది బ్రాహ్మణునిచేత, క్ష్మాపయి విడువన్

శ్లో॥ ఆగతాచ యథాన్యాయం పూజితాచ యథావిధి
అస్మాకం త్వం హితార్థాయ యత్రేష్టం తత్ర గమ్యతాం. ౨౯౧

కం॥ అను మంత్రంబున భూదేవిని వేగమ సాగనంపి విప్రులకున్ భ
క్తిని దా"ససాత్రివేదా" యను మంత్ర మ్ముచ్చరించు చర్పింపఁగనౌ. ౨౯౩

కం॥ ఈవిధిచే భూదానము గావించినయట్టిరాజు ఘనకులమున నేన్
భూవర! రాజ్యభ్రంశం బేవడి ఘటియింప. దింక నేమనవలయున్. ౨౯౪

కం॥ ఎవరు స్వరాజ్య భ్రష్టత నవమానముఁ బొందుచుందు్రి యవ్వా రెపుడున్
సవినయముగ భూదానం బవనీసురులకుఁ బొనగ్నునట్టిరు తలఁపన్. ౨౯౫

తే॥ అట్లుగావున విశ్వప్రయత్నములను జేయవలయును భూదాన మోయిలేశ !
స్వయముగాఁ జేయకున్నను బరులొసంగునుర్వియైనను హరియింపకుండు టొప్పు.

కం॥ ఏతత్పృథ్వీదానం బాతతపుణ్యము ప్రశంస్య మత్యుత్తమముల్.
శ్రోత్రలకైనను రాజేంద్రా ! తద్దేహస్థ దుష్కృతంబుల నణఁచుల్. ౨౯౭

కం॥ దాన మటులుండుఁగాక మహీనాయక ! ప్రేరణంబు నెక్కువపని. అ
జ్ఞానౌఘనాశనంబగు దాన. ఇఁకేమని వచింతుఁ దన్మహిమంబుల్. ౨౯౮

సీ॥ భూదానమహిమచే నేఁడుఁబో దాతకుఁ గాయిక మానసిక వ్యథాళి.
భూదానమహిమచేఁ బుత్రులుం బౌత్రులు సమకూరుదురు దాత కమితముగను.
భూదానమహిమచేఁ బొల్పారుఁ దద్దాత సౌందర్యవంతుఁడై జగతి మిగుల.
భూదానమహిమచే మేదురంబగు మేధ యలవడియెడిదాత కశ్రమమున.
ఇట్లకంటకముగ నేలి స్వరాజ్యంబు పడయు శాశ్వతంపుఁబదవి తుదకు.
దీని వినినవాఁడు నౌను జూ భూదాత జన్మజన్మమున నసంశయముగ. ౨౯౯

చం॥ నరపతి భూమిదానము ఘనంబుగ నెచ్చటఁజేసినల్ మహీ
శ్వర ! యగుఁ జక్రవర్తి యొకజన్మమునం దదెభూమి గౌతమే
శ్వరు నెదుటం బ్రదత్తమయి జన్మశతంబులనిచ్చుఁ దత్పదం.
బరసి తదీశుముందటనె యయ్యది యీఁదగు నట్లుగావునల్ " ౩౦౦

వ॥ అనివాక్రుచ్చె. శ్రవణమాత్రంబున జనుల పాతకంబు హరించు తత్క్షేత్ర
వర్తియగు నాల్గవ కపాలేశ్వరమహత్త్వంబు వినుండు ". ౩౦౧

మ॥ అని యిబ్భంగి వచించుచుల్ మునులు " సూతా ! యీకపాలేశ్వరం
బనులింగం బిల యత్ప్రతిష్ఠితమొ యేయర్థంబు తద్దర్శనా
ర్చనలం బ్రాప్యమొ కానిఁగూడఁ గరుణాసాంద్రుండవై మాకు వా
కొనవే " యంచిటు ప్రశ్నఁజేయుటయు సౌగ్యుండైన యాతం, డనుల్. ౩౦౨

వ॥ " ఈకపాలేశ్వరదేవుం దొల్లి యిందుఁడు స్థాపించె. పాపపురుషదాన
వశంబునను గపాలేశ్వరప్రభావంబునను దత్సురశ్రేష్ఠుండు బ్రహ్మహత్యం బాపుకొ
నియె ననిశ్రుతి వాక్రుచ్చుచున్నయది. ౩౦౩

తే॥ " హాటకేశ్వరమునకేగి హరుని గాంచి హేమమయమైనవిగ్రహం బిచ్చువాని
పూర్వసంచితదుష్కృతపుంజమెల్ల నంతమొందెడి. ఇట సంశయంబులేదు " ౩౦౪

వ॥ అని దక్షిణామూర్తిసన్నిధిం దత్సురాచార్యుండు వక్కాణించె." ౩౦౫

కం॥ అనిసూతుఁడువచియించుడు విని శౌనకుఁడొట్టిమునులు వినయాన్వితులై
" అనఘ ! సహస్రాక్షున కేయనువునఁ బ్రాప్తించె బ్రహ్మహత్య ? తెలుపవే.

సీ॥ అటఁ గపాలేశ్వరుండనుసంజ్ఞ దేవున కేకారణంబుచే నేరుపడియె ?
తత్ప్రభావంబున దైవతవిభున కెప్పగిది నష్టంబయ్యె బ్రహ్మహత్య ?
ఏమంత్రములు చెప్పి యేవిధిచేఁ బాపపురుషదానంబును జరుపవలయు ?
తత్కపాలేశ్వరు దర్శనపూజనంబులనుండి కలిగెడి ఫల మదెద్ది ?
ఇయ్యది సమస్తమును మాకు నెయ్యమున వచింపుమీ సూతసుత! శ్రవణింపనుంటి"
మనికుతూహలమున నిట్లులడుగుటయును నీశు ధ్యానించి యతఁడప్పు డిట్లులనియె.

—♦ ఇంద్రుండు వృత్రాసురునితోఁ బోరాడి సఖ్యంబు చేయుట ♦—

వ॥ "మహాభాగులారా! విన్నమాత్రంబున వృజినమోచకంబగు పురాతనగాథం గీర్తించెద. తెలిసికాని తెలియకకాని జన్మజన్మాంతరకృతంబులై యీదినంబుపఱకు శేషించియున్న కలుషంబులుసహితము తత్కపాలేశ్వరదర్శనంబుననె తలంగు. ఇది నిక్కువంబు. తొల్లి త్వష్టకుఁ బులోమదుహితయగు విభావరివలన వీర్యవంతుండగు వృత్రుం డుదయించి బాల్యమంద బ్రాహ్మణభక్తిపరాయణుండును సర్వజనప్రియుండును ధర్మాత్ముండును బరిత్యక్తరాక్షసభావుండును నై పుష్కరారణ్యంబునఁ బరమసమాధిం దపంబుండి చతుర్ముఖు సంతోషపెట్టి యతండు దర్శనమిచ్చి యేమి కావలయు నడుగు మిచ్చెదననుటయు. ౩౦౮

శా॥ "సంతోషించిన బ్రాహ్మణత్వమిడు. మిచ్ఛాపూర్తియౌ నాకు. సా
ధింతుఙ్ దాన మహోన్నతంపుఁబదముఙ్ దేవా! అసాధ్యంబుగా
డెంతేఙ్ దానికి. తత్సమాన మిల నా కింకొండు కన్పట్టు. ద
త్యంతం బుత్తమదైవమన్న ద్విజుఁడేయౌఁగాక. వేఱుండునే. ౩౦౯

కం॥ కానఁ ద్రివిష్టపరాజ్యంబేని తదన్యంబు నాదుహృదయంబునకుఙ్
కానఁబడ. దీఁదలంచితి వేనిం గృప నిమ్ము భారతీశ్వర! దానిఙ్" ౩౧౦

వ॥ అనినవిని పరమేష్ఠి తుష్టుండై బ్రాహ్మణత్వంబు దయచేసి ౩౧౧

శా॥ ".బ్రహ్మత్వం బిడినాఁడ నీకుఁ దనయా! వాంఛించిన ట్లే. నీకఙ్.
బ్రహ్మణ్యుండగు బ్రాహ్మణుం గనిన సంభావించుచుండంగనౌ.
బ్రాహ్మణ్యం బిల సుప్రసన్నమగుచో బర్హిర్ముఖౌఘుంబు నౌ.
బ్రహ్మిష్ఠుండగు బ్రాహ్మణోత్తముని గొల్వంజాడు మట్లౌటచే" ౩౧౨

వ॥ అనియానతిచ్చుటయు వృత్రుండు బ్రాహ్మ్యలక్ష్మీసముపేతుండును బ్రహ్మచర్యా పరాయణుండును నై వెండియుఁ దపంబునకు దొరకొనియె. అంత నింద్రుండు మహాత్ములగు మనుజాశనుల నందఱను మట్టుపెట్టు సమకట్టడు సంతతిచ్ఛేదంబునకు జంకి వారు పరాభూతులై దుఃఖించుచు స్వస్థానంబులు వదలి వృత్రుని తల్లిం బురస్కరించుకొని తత్సవిధంబున కరిగి యతనిచే నాగమనకారణం బడుగఁబడి.

ఆ॥ "ఏము సురలచేత నెంతయు జితులమై శరణుపొందినార మరసి నిన్ను.
ఎచటికేగువార మితరత్ర ? నీకన్న దిక్కు మాకు వేఱ చిక్క దెందు" ౩౧౪

వ॥ అనిన విని వృత్రుండు ౩౧౫

కం॥ "దేవతలం జంపెద. మీ తావులకుఁ మీరు పొండు తడయక యసురుల్ !
నీవెందుల కేతెంచితివో వక్కాణింపుమమ్మ గోజనయిత్రీ !" ౩౧౬

వ॥ అనివచించుటయుఁ దల్లియిట్లనియె. ౩౧౭

ఉ॥ "వంశమునిల్వ నా నుడువువాక్యము నీకుఁ బ్రమాణమైన ని
స్సంశయ మిష్ట వచ్చి తగ సల్పుము దారపరిగ్రహంబు. ఈ
అంశమ నేను జెప్పునది. ఆత్మభవుండు ప్రసూవచః పరి
భ్రంశుఁడుగాకయుండుటయె పాడియు నీతియు నాఁ దనూభవా ! ౩౧౮

ఆ॥ మగఁడుబ్రదికియుండ మానినీజనులకుం దల్లిబ్రదికియుండఁ దనయులకును
అన్యదైవముండ. దవ్వారినుడివినీతి సలుపు సెట్టిధర్మములును వృధయె. ౩౧౯

సీ॥ భస్మంబులోపల విస్మయావహముగా వేల్వంగఁబడిన హవిస్సువోలె
ఒక్కండపోయి యేయురు కాననములోనొ యెద మోఁదుకొం చేడ్చు నేడ్పుమాడ్కి
చాలకాలమునుండి చవుడువాటిననేల వి త్తంగఁబడినట్టి విత్తుపోల్కి
పుట్టంధుమ్రోలకుం బోయి యేమేమినో యభినయించుచునాడు నాటభంగి
చెవిటివానియొద్దఁ జేరి మృదుస్వరబహుళముగను బాడు పాటపగిది
జననిమాటదాఁటి పోనరించునటువంటి యఖిలధర్మములును వ్యర్థ మరయ. ౩౨౦

కం॥ మిక్కిలిదురపిల్లెడినను జక్కగ బోధించి బంధుజనులందఱు నీ
చక్కికిఁబంపఁగవచ్చితి. అక్కరణి నొనర్చు మాత్మజా ! గుఱియున్నన్. ౩౨౧

కం॥ మాటికి మాటికి సెక్కుడుమాటలతో నేమిపని కుమార ! ఒకండే
మాట. పితౄఋణం బెప్పాటం దొలఁగెడినో యట్లు పనివిను మింకన్" ౩౨౨

వ॥ అనినవిని దానవులలో మహావీర్యుండును బ్రాహ్మణ్యవిశిష్టుండును నగు వృత్రుండు శ్రుతిస్మృతులంగల "న మాతు ర్దైవ్యతే పర" మనునర్థంబుఁ జిత్తంబునం జింతించి వల్లెయని కృతప్రతిజ్ఞుండై వివాహంబుఁజేసికొనుటయుఁ ద్వష్ట తుష్టుండై లెక్కింపనల వికాని యనేకజాతుల రత్నంబులును వెండిబంగారులోనగు సకలలోహంబులును బ్రసాదించి హస్త్యశ్వరథకోశాఢ్యంబుగా స్వరాజ్యమం దభిషిక్తుం గావించె. అట్లభిషిక్తుఁడగుట యాలకించి యతని బంధుగులగు నసురులు పాతాళంబునుండియు గిరిదుర్గంబులనుండియు స్థలదుర్గంబులనుండియుంజనుదెంచి బర్హిర్ముఖులతోడ బద్ధవైరులగుట బహుక్రోధపూరితులై ప్రోత్సాహ పెట్టుటయు వృత్రుండు పరనిషూదనార్థమై పాకశాసనభవనంబుపైఁ బ్రయాణభేరి వేయించె. అతం డాహవంబున కరుదెంచుట యాకర్ణించి యమరవిభుండును నాత్మ నుప్పొంగి యఖిలదేవతాసహితుంబుగా

నభిముఖుండై నడచుటయు నహర్నిశంబులు నయ్యుభయుల కతివిశాలంబగు మేరు
పృష్ఠమం దారబ్ధంబగు పోరఁ బరాజితులగుచుండు సురాళిం దిలకించి బృహస్పతి
బిడౌజు దిక్కు మొగంబై ౩౨౩

చం॥ శతమఖ! ఏలచేసెదవు సంగర మూరక. ముందఱం జతు
ష్కృతులును వెన్క సఖ్యమగుచుఁ ధను వొప్ప బలద్వయంబుతో
యుతుఁడయి భీకరాకృతిని యుద్ధమొనర్చుచునున్నవాఁడు వీఁ
డతులితవిక్రముండయి. జయంబుఘటిల్లదు నీకు కావునన్ ౩౨౪

కం॥ సంధియొనరించుకొని స్నేహాంధుండై యుండుటయును నయ్యెడ నెదియో
రంధ్రంబు వెదకి యీపరిపంథిం దెగటార్పు మింద్ర! పవిచేత నొగిన్. ౩౨౫

సీ॥ అన్నపానీయాదులందు విషముపెట్టి ప్రేమఁజూపుచుఁ దినిపించిగాని
దేహంబుమఱచి నిద్రించుపట్టున శయ్యఁజేరి యేదో హత్యఁజేసియేని
కన్నఁగూఁతునొసంగి తన్నళినాక్షి ద్వారమున నెయ్యదో కుట్ర నెనకియేని
మంత్రికాఁడైన బ్రాహ్మణు దానమునఁ దన్పి కావించు నభిచారికమున నేని
ఒట్టుఁబెట్టి నమ్మనట్టులుసలిపియేన్ బ్రికటమైనమాయఁ బన్నియేని
చంపఁదగును శత్రు శాస్త్రమం దీయాఱుపాయములును జెప్పఁబడుటఁజేసి"

వ॥ అనిబోధించుటయు నింద్రుండు ౩౨౬

ఆ॥ "అట్టులైనయెడల నరిగిస్వయంబుగా సంధిగూర్పుమీవు సత్వరముగ.
నీదువాక్యమునను నేస్తంబుఁజేయు నాతోడ దానవుండు ధ్రువముగాను" ౩౨౭

వ॥ అనవుడు నాంగీరసుండు వృత్రుఁడాయంబోవుటయుఁ దద్దైత్యుండును స్వయం
ప్రాప్తుండగు నతని విలోకించి సర్వదా బ్రాహ్మణభక్తుండగుటఁ బ్రహృష్టుండై ప్రణా
మం బాచరించి యుచ్చైర్ఘోషంబున ౩౨౮

ఆ॥ "స్వాగతంబునీకు క్ష్మాసురాగ్రేసర! ఏమిచేయవలయు? ఏమియాజ్ఞ?
కరము ప్రియులు జన్నిగట్టులునా. కట్లిగాన నుడువు మున్నకార్యవిధము" ౩౩౦

వ॥ అనిపలికిన బృహస్పతి యిట్లనియె. ౩౩౧

ఉ॥ "దైవవశంబు సర్వమును దానవనాయక! సంగరంబునన్
నీవె జయింతొ వాసవుఁడె నిన్ను జయించునొ తోఁచ దేరికిన్.
కావున నాదుమాటవిని క్ష్మాతల మీవు దివంబు నాతఁడున్
కైవస మాచరించుకొని కయ్యము మాని వసించు టర్హమా" ౩౩౨

వ॥ అనియిట్లువాక్రుచ్చుటయు వృత్రాసురుండు ౩౩౩

ఆ॥ "బ్రాహ్మణాగ్రగణ్య! భవదుక్తవిధమున నడచువాఁడ నేను నయముతోడ.
శక్రుతోడ నాకు సఖ్యంబు గూర్పుమీ యిపుడ నీవు దైవతేశుతోడ. ౩౩౪

—* ఇంద్రుఁడు కపటోపాయమున వృత్రు వధించుట. *—

వ॥ అని వక్కాణించుటయు నుదారబుద్ధియగు బృహస్పతి యింద్రుం దోడ్కొనివచ్చి వృత్రాసురునితో సంధానంబొనరించె. దేవరాక్షసాధిపతు లుభయులును బరస్పర మత్యంతమైత్రి చేసికొని ముదంబున స్వస్వనికేతంబులకుం జనిరి. పదపడి వాసవుండు సర్వదా రంధ్రాన్వేషణంబు గావించుచు వృత్రు ప్రవర్తనమున నించుకేని లోపంబు గనుగొనఁజాలక శత్రుప్రతాపంబున దహింపఁబడుదునను భీతి నతని పొలికిం బో నశక్తుండై మరల గీష్పతిని విలోకించి. ౩౩౫

ఆ॥ "వృత్రుఁ గనులువిప్పి వీక్షించుటకుఁగూడఁ జాలకున్నవాఁడ సంయమీంద్ర!
ఆత్మతేజమునను నంతటన్ వ్యాప్తుఁడౌ వాఁ డిఁకెట్లునాకు వధ్యుఁడగును? ౩౩౬

ఆ॥ కానఁ దద్దురాత్ము ఘనతేజమును సహింపంగఁదగునుపాయముం గృపాళు
వగుచుఁ జెప్పుమయ్య యాంగిరసా! వాని బిలుకుమార్చవలయు భీతిఁదొలఁగి"

వ॥ అని సవినయంబుగా విన్నవించిన విని సురాచార్యుండు తడవు ధ్యానించి యిట్లనియె. ౩౩౭

ఉ॥ "వాని శరీరమందుఁ గడు వర్తిలుచున్నది బ్రహ్మతేజ. మ
ద్దానను దేఱిచూచుటకె త్వన్నయనంబులు చాలకున్న. వా
దానవు సంహరించుటకుఁ దగ్గయుపాయ మొకండు చెప్పెదన్
నేను. మదుక్తభంగిఁజని నీవు వధింపఁగవచ్చు లీలమై. ౩౩౮

కం॥ ప్రాచీసరస్వతీనది చూచితివో లేదో? దాని శుభ్రతటమునన్
వాచంయమవర్యుండు దధీచి తపోనిష్ఠ విధి నుతించుచునుండెన్. ౩౪౦

తే॥ పుష్కరారణ్యమునఁ బెద్దప్రొద్దునుండియుండెనా బ్రహ్మఋషి. వానికిసురులందు
గోత్రవృద్ధైన వార్ధకాన్వితుఁడగుట. వెనుకదీయఁడు దేహంబు విడుచుటకును.

కం॥ శతయోజనోచ్ఛ్రితం బాక్షితిసురుని కళేబరంబు. శిక్షించని యో
శతమఖ! అడుగు తదస్థులు. వితసేయక ప్రాణములను విడిచి యొసంగున్. ౩౪౨

ఆ॥ వానివలననీవు వజ్రమన్ పేరిటి యాయుధంబు సిద్ధమగును. దాన
చంపఁగలవునీవు శత్రువౌ వృత్రు సుత్రాము! త్రిదివధామ! తథ్యమిద్ది. ౩౪౩

ఆ॥ బ్రహ్మతేజమునను బరిబృంహితంబగు నస్థికలను రచితమైన వజ్ర
ముపశమింపఁజేయు నురుతపోవీర్యుఁడౌ వృత్రుతేజముం ద్రివిష్టపేశ!" ౩౪౪

వ॥ అనినవిని హరిహయుం డఖిలామరసంయుతుండై కోటితీర్థంబుల కాటపట్టగు ప్రాచీసరస్వతీప్రాంతస్థ పుష్కరారణ్యంబునకుం బోయి మునిగిసలుం బాము

లును లేళ్లును సింహంబులు నెలుకలుం బిల్లులు గుడ్లగూబలుం గాకులు వేని తపఃప్రభావంబున సహజవైరంబులు వీడి సన్తోషంబుగాఁ బరస్పరం బాడుకొను నా దధీచి మహాముని యాశ్రమంబుం బ్రవేశించుటయు నతండు వృద్ధశ్రీకఃపురోగులగు వేలుపులం దిలకించి సంతసించి యెదుర్కొని యర్ఘ్యమిచ్చి మహాత్ముఁడు రాఁచరితప్రణాముండై పురుహూతు నుద్దేశించి.

కం॥ "నావలననుండి యేపని కావలసి మదీయమగు నికాయంబునకున్
దైవతయుతముగ వచ్చితొ వావిరి సెలవిమ్ము వాసవా! యొనరింతున్" ౩౮౬

వ॥ అని యనుటయు నింద్రుండిట్లనియె. ౩౮౭

కం॥ "ఇంటికివచ్చినవానికి వెంటనె యాతిథ్యమిడుట విధి. భవదస్థుల్
కొంటకువచ్చితి నిడు. తెలుగంటులపని సిద్ధిఁబొందఁగల దద్దానన్. ౩౮౮

వ॥ అనినవిని దధీచిమహాముని యుప్పొంగి. ౩౮౯

కం॥ "అహాహా! నాకు సమానుఁడు మహి నొక్కఁడుగూడలేఁ. డమర్త్యేశుఁడే నా
గృహమునకువచ్చె నర్థిగ బహుపుణ్యుఁడ నేను. బహుళభాగ్యాన్వితుఁడన్. ౩౯౦

కం॥ అనవరతము సురరక్షణమునకై వినియోగపడఁగఁబోవు మదస్థుల్
కనుగొనఁ గడు ధన్యంబులు. కొనుమవి. అసువులను నిన్నుఁగూరిచి విడుతున్"

వ॥ అనిపలికి యమ్మహర్షి తత్క్షణంబ ధ్యానంబుఁబూని బ్రహ్మరంధ్రద్వారంబునఁ బ్రాణంబులు విడుచుటయు నాత్మపరిత్యక్తమై యాతని యంగంబు పుడమిపయిం బడియె. నంత హరిహయుం డాయన యస్థులు గ్రహియించి విశ్వకర్మతో నిట్లనియె. ౩౯౧

కం॥ "ఈయస్థులచేతను వజ్రాయుధమును నీవు చేయనగు వడి. నే నా
యాయుధముతోడఁ బోయి యజేయుండగు వృత్రుమేను చించువిధమునన్" ౩౯౩

వ॥ అనినవిని దేవశిల్పి. యాఱుమూలలును నూఱుగనుపులును గలిగి నడుమ సన్నమై భయంకరాకృతిం బోలుచు వజ్రాయుధంబు నిర్మించి సహస్రాక్షునకు సత్వరంబుగా సమర్పించుటయు దానిం గైకొని యతండు వృత్రుండు సమాధిగనుండగుట చారులవలన నెఱింగి సంధ్యాసమయంబునం జని వెనుకనుండి యయ్యాయుధంబున వానిం గొట్టి సందిగ్ధతన్మరణుఁడగుట భయంబునం బరువెత్తి నిర్జనంబును గుల్మసంవృతంబును నగు నొక విషమస్థలంబున సర్వంబును వృత్రమయంబుగా భావించుచు డాఁగియుండె. సురసిద్ధచారణగంధర్వు లతనిఁ గానక వెదకివెదకి యెట్టకేల కా గుల్మమధ్యంబునం బొడగాంచి ౩౯౪

తే॥ "సపరివారంబుగా వృత్రు సంహరించియును నీకేల భయంపడె దోబిడౌజ!
వృత్రాసురకళేబరమును గూడ మేము గంటిమి. మరుగుడెం. దేవతలు నిన మరికిఁ నీవారసముగ"

వ॥ అనిపిలుచుటయు రాక్షసశ్రేష్ఠుండగు వృత్రు మరణశ్రవణంబున మేను గగుర్పొడువ గుల్మంబునుండి బయలువెడలు పురందరు దుర్గంధధూయిష్ఠుఁ దేజో విహీనుఁ దిలకించి లోకగురుండగు బ్రహ్మ దైవతముల నందఱ దగ్గఱకుఁజేరి ౩౫౬

ఉ॥ "వింటిరె? బ్రహ్మభూతుఁడగు వృత్రు నితం డెదిరింపలేక తా
నొంటి సమాధినుండఁగ నయోగ్యతఁ బోయి వధించెఁ గాన వె
న్నంటెను బ్రహ్మహత్య. ఇఁకఁ ద్యాజ్యుఁడు. త్యాగముసేయరేని మీ
వెంటఁబడుం గొలల్. నిజము విప్పివచించితి మీకు నియ్యెడన్. ౩౫౭

ఆ॥ బ్రహ్మహంతఁ దగుల భాషింపఁ బాపంబు వచ్చుఁగానఁ బోయి వాసవునకు
దూరదూరమందె వేఱుగా నుండుఁడీ విబుధులార! మీరు విని మదుక్తి. ౩౫౮

ఆ॥ అతని ముట్టుకొనుట యట్లుండఁగాక. సంభాషణంబుగూడఁ బాపహేతు.
వంతెకాదు. వాని యవలోకనమె కూడ. దఘముచుట్టుకొనెడి నంగుపలన" ౩౫౯

వ॥ అని వచించుటయు నింద్రుండు విని తథాభూతంబగు తన తనువు చూచుకొని
దైన్యంబునం జతుర్ముఖునకు దండమర్పించి ౩౬౦

కం॥ "శ్రీకింకరుండ. నీవే నాకీయింద్రత్వ మిచ్చినాఁడవు కానన్
లోకేశ! బ్రహ్మహత్యం బోకార్పవె పాచితంబు పోసరిచి కరుణన్" ౩౬౧

వ॥ అని వేడికొనిన నంబుజాసనుం డిట్లనియె. ౩౬౨

ఉత్సాహము॥ "అష్టషష్టితీర్థములను నాడుకొంచు 'బ్రహ్మహన్
దుష్టుఁడను' నటంచుఁ జెండితోడఁ బాపపూరుషా
ఖ్యాష్టవిగ్రహము రచించి యిమ్ము మంత్రవత్తుగన్
శిష్టుఁడైన బ్రాహ్మణునకు శీఘ్రముగ శతక్రతూ! ౩౬౩

ఉ॥ నీటమునుంగుమాత్రమున నీకరమందలి తత్కపాల మె
చ్చోటను గ్రిందికిం బడునొ సోయగమేర్పడు నీకునచ్చ టు
ప్పాటఁ దొలంగిపోవుఁ జెడువాసన. ఆవనతీర్థమందు వే
నాఁటు మిఁకం గపాలము పినాకధనుర్ధరు పేర నిష్ఠమై. ౩౬౪

ఉత్సాహము॥ పంచవక్త్రమంత్రములను బాగుగం బఠించి స్థా
పించి యాకపాలమునకుఁ బ్రీతిఁ బూజసేసి యా
కాంచనంపుఁ బాపపురుషుఁ గరముభక్తితోడఁ దన్
మంచిబ్రాహ్మణున కొసంగు మఘవ! శుద్ధుఁడౌదికన్" ౩౬౫

వ॥ అనినవిని యమ్మరుత్వంతుండు వృత్రకపాలంబుఁ గైకొని యఱువదెనిమిది తీర్థంబులం గ్రుంకుచుఁ గ్రమంబుగా హాటకేశ్వరంబునకుఁ బోయి విశ్వామిత్రహ్రదంబున మునింగి యునలవచ్చుటయు నా వృత్రకపాలంబు చేతినుండి తనంతఁ

దాన క్రిందఁబడియె. నంత సర్వపాపహారంబులును బుణ్యంబులును నగు "పునర్భోజ తంప్రపద్యామి" మొదలగు పంచవక్త్రమంత్రంబులచే నక్క..పాలంబుం బూజింప దుర్గంధవిముక్తుండును దేజోవంతుండును నయి వెలుంగు నిందుౄకఁడెను స్వదైవతంబుగాఁ జతురాననుండు చనుదెంచి బ్రహ్మహత్యచేఁ బరిత్యక్తుఁడైనట్లు భావించి

ఉత్సాహము॥ "పంచవక్త్రమంత్రములఁ గపాలమును భజించితీ
వంచితముగఁ గాన బ్రహ్మహత్యతొలఁగిపోయె. శో
షించియున్న పాపమును నశించుఁ గనక మునను జే
యించి యిమ్ము నీశరీర మింద్ర! విధియుతంబుగన్" ౩౧౭

వ॥ అనివాక్రుచ్చుటయు వహ్నియని హేమమయంబగు నాత్మీయప్రతిబింబమును గర్తాతీర్థవాసియు నాహితాగ్నియు సుహోతుండును వాతాభిధానుండును నగు వసుధామరున కొసంగుటయు నాగరు లాబ్రాహ్మణు డాయంజని. ౩౧౮

కం॥ "ఛీఛీ! సాంగోపాంగము నీచేఁ బఠియింపఁబడిన నిఖిలశ్రుతులున్
నీచా! వ్యర్థములయ్యెను. మాచెంతకు రాకు మీవు. మము ముట్టకేకన్" ౩౧౯

వ॥ అని నిందించుటయు నుపమన్యుకులోద్భవుండగు నా బ్రాహ్మణుండును చిన్నవోయి యింద్రునితో నిట్లనియె. ౩౨౦

ఉ॥ "తావకపాపపిండము ప్రదత్తము నాకు సురాధినాథ! స
ద్భావమునన్ గ్రహించితిని దానిని. గాని ధనేహఁగాదు. భూ
దేవతలెల్లరున్ ననుఁ బదింబదిగాఁగ శపించుచున్న వా.
రీవును జూచుచుంటె. వికనెట్లు ప్రతిగ్రహ మాచరించెదన్ ? ౩౨౧

కం॥ నీయది నీవే కైకొను. పోయెద. నటు తీసికొనక పోయితివేన్ శా
పాయుధమును నీమీఁదను వేయంగలవాఁడ నిపుడ వేలుపు ఱేఁడా!" ౩౨౨

వ॥ నావుడు శునాశీరుండు

తే॥ "వేదవేదాంగవేదియౌ విప్రజనుఁడు సలుపుఁగాక ప్రతిగ్రహ మిల నొకప్డు.
పాతకంబంటు దాతనిం బద్మపత్రముల సక్తిసైతి జలబిందువుల విధమున. ౩౨౪

ఉ॥ కావున లేదు. నీకిపుడు కల్మష మెవ్వరు నిన్ను దూరిగా
ఆ వసుధామరు ల్వలుపు నన్ని సుకార్యములం బ్రధానతన్
నీ వెవహింతు. తత్సుతులు నీసుతవర్గము నాజ్ఞలోన నుం.
డీవిధి వారి సంతతియు నేగుచునుండుఁ గ్రమ క్రమంబుగన్. ౩౨౫

కం॥ నీమాటలేక నాగరభూమీసురు లెంతమాత్రపుం బనినేనిన్
తా మొనరించిన వ్యర్థంబౌ మతిమతి బూడిఁబోయు నాజ్యముభంగిన్ ౩౨౬

కపాలమోచన మాహాత్మ్యము

ఆ॥ ఈప్రదేశమింక నిలను గపాలమోచనమటన్న ఖ్యాతి నెసయఁగలదు.
ముక్తులగుదు రిచట ముందు కపాలంబు నాత్మఁదలఁచి శ్రాద్ధమాచరింప. ౩౭౭

కం॥ పితృపక్షంబున నట్టిటఁ బితృదైవతములగుఱించి పెట్టెడిశ్రాద్ధం
బతిశయఫలప్రదంబగు క్షితిగీర్వాణా! ఇఁకేమి చెప్పఁగవలయున్. ౩౭౮

ఉత్సాహము॥ స్థానబాహ్యులైనద్విజుల సంతతిని జనించు ప
ద్మాననలను బ్రీతిఁ బెండ్లియాడి త్వత్కులోద్భవుల్
నా నియోగమున సమస్తనాగరక్రియల సదా
పూని వ్యవహరింపఁదగిన పూజ్యులగుదు రగ్రజా!" ౩౭౯

వ॥ అనిచెప్పి వెళ్ళిపోవుటయు వాతాభిధానబ్రాహ్మణుం డా యింద్రుని వలననుండి ప్రతిగ్రహించిన విత్తంబు పెట్టి దేవదేవుండగు శివునకు దేవళంబు గట్టించె. అంతఁ బాకశాసనుండు నాగరబ్రాహ్మణుల నుద్దేశించి. ౩౮౦

పంచచామరము॥ " కపాలమోచనంబునన్ పగాహ మాచరించి యీ
కపాలిపూజ సేయు బ్రహ్మఘాతకుండుఁగూడఁదా
విపాపుఁడౌను గాన దీన విప్రులార! స్నాతులై
అపాస్తదోషులై రహింపుఁడాజ్ఞయిచ్చినాఁడ నేన్" ౩౮౧

వ॥ అని వక్కాణించె. ఆ వాతాభిధానబ్రాహ్మణుం డంద యాశ్రమంబమర్చుకొని యభవు నర్చించుచు నధివసించె. అది మొదలుకొని తమ యేకోలఁది కార్యంబును నతఁడుచెప్పినచొప్పున నాగరు లాచరింపంగడంగిరి. ఈకారణంబున వాతుండు ద్వితీయమధ్యగుండయ్యె. మహాత్ముఁడగు మఘువున కీర్తిగంబున బ్రహ్మహత్యారూపపాతకంబు నష్టమైనవిధంబును జదువువారికిని వినువారికిని పాపనాశకంబగు నీ కపాలేశ్వరమాహాత్మ్యంబును సర్వంబు మీకుంగా వాక్రుచ్చితి. తొల్లి యానర్తుండు భర్తృయజ్ఞుం గనుంగొని ౩౮౨

పాపపిండప్రదాన విధానము

సీ॥ " ఎడఁదఁ దోఁపఁగనీక హితువాక్కు వినసీకమనెడిమూర్ఖత్వంపుమహిమముననొ
ఇది యిట్టులగునటం చెఱుఁగంగరానీక మనసుఁ గలంచు ప్రమాదముననొ
తారుణ్యవశమునఁ దాఁ దటస్థించి యగ్గలమైన కామాంధకారముననొ
మహిత తమోగుణమాహాత్మ్యమునఁజేసి మన మావరించిన మాంద్యముననొ
అఘముఁజేసి దాని కర్హప్రాయశ్చిత్త మాచరించుకొననియట్టివార
లయ్యఘంబునుండి యెపుడ విముక్తులౌ పుణ్యమును వచింపు భూసురేంద్ర! ౩౮౩

ఆ॥ లోభమోహవివశులై భూమి వర్తిల్లు జనము పాపపిండమును నొసంగ
విధిని జెప్పుమయ్య విద్వద్వరేణ్య! వేయేను నీయనుంటి దానిఁ గాన" ౩౮౪

వ॥ అని వక్కాణించుచున్న భర్తృయజ్ఞుం డిట్లనియె. ౩౮౫

సీ॥ "ఇరువదైదుపలాల హేమంబు గరఁగించి యాత్మీయ ప్రతిబింబ మమరిపించి
అపరపక్షంబున నవగ్రహ మొనరించి లలితమౌ తెలిచేలములు ధరించి
మండపాదికమును నుంచిగం గూర్పించి యా స్వీయ ప్రతికృతి యచట నుంచి
తత్స్వరూపమునకు ధాత్ర్యాదికమునకు వక్ష్యమాణములయి వఱలు పృథివి
మొదలుగాఁగల మేటి యిర్వదియునాల్గు తత్త్వముల పేళ్ళు చదువుచుం దత్పరతను
పూజగావించునటువంటి పూరుషుండు పూర్వకృతపాతకమునుండి ముక్తుఁడగును.

మంత్రము॥ ఓం పృథివ్యైనమః అద్భ్యోనమః ఓం తేజసేనమః ఓం వాయవేనమః
ఓం ఆకాశాయనమః ఓం ఘ్రాణాయనమః ఓం జిహ్వాయైనమః ఓం చక్షుషేనమః
ఓం త్వచేనమః ఓం శ్రోత్రాయనమః ఓం గంధాయనమః ఓం రసాయనమః
ఓం రూపాయనమః ఓం స్పర్శాయనమః ఓం శబ్దాయనమః ఓం వాచేనమః
ఓం పాణిభ్యాంనమః ఓం పాదాభ్యాంనమః ఓం పాయవేనమః ఓం ఉపస్థాయనమః
ఓం మనసేనమః ఓం బుద్ధ్యైనమః ఓం చిత్తాయనమః ఓం అహంకారాయనమః.
ఓం క్షేత్రాత్మనేనమః ఓం పరమాత్మనేనమః ౩౮౬

ఆ॥ ధూపటన్న దాన ధూప మగ్నిర్జ్యోతి రనెడి దాన దీప మమరఁజేసి
అట "యువాసువాస" అను మంత్రమున వస్త్రయుగుల ధరింపఁజేయవలయు వరుస.

సీ॥ అర్ధాంగి చెంబెత్తి యతిభక్తిఁ బోసెడి విమలనీరములఁ బాదములు గడిగి
చెలువైన మేల్జరిచెఱఁగులుగలయట్టి రమణీయ పట్టాంబరములు గప్పి
అంసద్వయము కరం బావహించెడిభంగి దళమైన నూత్నాంగదములు వెట్టి
సింగంపుమూతులఁ జెలఁగు మేల్మి పసిండి కడియముల్ హస్తయుగ్మమునఁ దొడిగి
ఉంచి పదివ్రేళ్ళకుం బది యుంగరములు మఱియునుం గొన్ని కొ్రిన్నగ ల్వాసనిచ్చి
వేదవేదాంగవిదుఁడగు విప్రునకుఁ ద దాత్మపిండంబు నర్పింపనగు నృపాల!

శ్లో॥ ఏష ఆత్మా మయా దత్తస్తవ హేమమయో ద్విజ
యత్కించి ద్విహితం పాపం పూర్వం భూయాత్తవాఖిలమ్॥ ౩౯౦

శ్లో॥ యత్కించి ద్విహితం పాపం త్వయా పూర్వం మయాహి తత్
గృహీతం మూర్తిరూపం తత్తత స్త్వం పాపవర్జితః॥ ౩౯౧

క॥ అను నేతన్మంత్రద్వయ మనఘా! దాతయుఁ బ్రతిగ్రహముఁ జేసినయా
యనయు యథాసంఖ్యంబుగ వనవలయును. ఇది విధాన మాదానమునకు. ౩౯౨

ఆ॥ తత్ప్రతిగ్రహీత తనియుంవిధంబుగా దక్షిణయు నొసంగి యాతుణంబ
సాగనంపవలయు క్ష్మాపాల! ఇబ్బంగి సలుపఁ గలుప మెల్ల విలయమందు ౩౯౩

సీ॥ బరువంతయును దింపఁబడినచాడ్పున నంత నలకనరైతోఁచు నంగ మెల్ల.
క్రొత్తనెత్తురు పట్టి యత్తతి సకలావయవములఁ జేయుఁ దేజోభివృద్ధి
కలలోన సితవస్త్రగంధమాల్యావృతి మరియు స్త్రీ పురుషులం దఱుఁ గాంచు
శుభ్రగోవృషభాశ్వ శుద్ధతీర్థంబులం బ్రత్యక్షమగుచుండుఁ బ్రీతిమిస్రి.
ఇటు పురాకృతకిల్బిషం బెడలినందు కొలయు నమ్మిక మాత్మార్చ యొసఁగుమాత్ర
విని నయంతన కల్మషమును హరించు పాపపిండప్రదానంబు ఫణితమయ్యె. ౩౯౪

కం॥ ఈ పాపపిండదానము భూపాలక! ఎచట నేని పొనరుపఁబడుఁగా
కీపుట్టువునంజేసిన పాపమె హరియింపఁగలుగుఁ బ్రిజ కది యరయన్ ౩౯౫

ఆ॥ అక్కపాలమోచనాహ్వయక్షేత్రమం దాచరింపఁబడిన నది సహస్ర
భవములం బొనర్పఁబడినట్టి పాతకంబుల నశింపఁజేయఁగలది యగును ౩౯౬

ఆ॥ వేది మండపముల విధిని దొల్లింటివిధంబుగానె చేయఁదగును గాని
కలవిశేష మింక గాయత్రిచే హోమమాచరింపవలయు నవనిపాల!" ౩౯౭

—♦ ఇంద్రద్యుమ్నోపాఖ్యానము ♦—

వ॥ అని యిట్లు భగ్రుయజ్ఞుం డశ్వసేనమహీపతినిగుఱించి చెప్పియుండె. ౩౯౮

సీ॥ అలఘు మార్కండేశ్వరాభిధానంబైన దివ్య నర్మదేశ్వర దైవతయును
అఖిలపాపంబుల హరియింపఁజాలు నింద్రద్యుమ్నకేశ్వర దైవతమును
నిఖిలరోగంబుల నిర్మూల మొనరింప నేర్పడినట్టి పాలేశ్వరుఁడును
ఘంటునిచే నిల్పఁగాఁబడుకతమున ఘంటశివఖ్యాతిగల భవుఁడును
ఇంకఁ గలశేశ్వరుఁడు వానరేశయుతుఁడు నొయ్య నీశానశివుఁడును నున్నవారు
కలియుగంబునఁగూడఁ బూజలనొనర్చు జనుల కోరికలం దీర్చుకొనుచు నచట.

వ॥ వారు పూజనంబునన కాక దర్శనంబునన సర్వరోగవివర్జితంబుగా జనుల
దీర్ఘాయువులఁజేయు బహుపుణ్యంబులగు లింగాకారంబుల నెసంగుచున్నవారు."

కం॥ అనియిట్లు రోమహర్షణి వినుచుటయును శౌనకాది విద్వద్విప్ర
శ్రేణి నికాయం బాచరితంబును సాంతము తెలియఁగోరి మొగి నిట్లనియెన్ ౪౦౧

సీ॥ "లింగప్రతిష్ఠ పొసంగఁ గావించిన మార్కండసంజ్ఞుండు మతియెవండు?
ధార్మికుండైన యింద్రద్యుమ్న నాముఁ డేకాలమందున్న భూపాలకుండు?
పాలకాఖ్యుండు తా భక్తినియుక్తి నెప్పట్ల సంస్థాపించె బార్వతీశు?
ఘంటాహ్వయుండైన ఘటికుఁ డేయన్వయంబును బావనముఁజేయ జననమందె?

వానరాన్వితముగ వర్తించు కలశుఁ డీశానుఁడును మఱెవ్వ? రానతిచ్చి
దానమంత్రములను దత్త దుదంతంబులును వచింపు" మనుడు విని యతండు ౪౦౨

వ॥ "దేని విననమాత్రంబున జనము దీర్ఘాయువై యెవ్విధంబునను నపమృత్యువు గాంచదో యెయ్యది భర్తృయజ్ఞునిచే నానర్తాధిపతియగు నశ్వసేనునకు వచియింపఁబడియెనో యా పురాతనగాథ నేను మీకుఁ గీర్తించెద. మార్కండుఁడను ప్రథమసంకీర్తితుఁడగునతని పవిత్రచరిత్ర మీకుఁ జెప్పియుంటి. ఇఁక నఖిలనృపాలమానితుండగు నింద్రద్యుమ్నుఁ డెట్టిప్రభావముగలవాఁడయినదియుం జెప్పెద ౪౦౩

సీ॥ ఆత్మవస్తువెతింగి యనవరతం బందు రమియించుచుండెడి రాజయోగి
ఆర్తిగూరినయట్టి యఖిలలోకమునకు నాశ్రయంబిచ్చెడి యధికదాత
శస్త్రమంచనక తా శిష్టరక్షణమందు జాగరూకతనుండు సత్ప్రభుండు
నానాధ్వరంబులం బూనికమైఁ జేసి కడుఖ్యాతినందిన కర్మఠుండు
అఖిలభూతహితుఁడు నగుచు దుర్భిక్షుంబు వ్యాధి చోరబాధ యాత్మరాజ్య
మందు లేకయుండ నరసి యింద్రద్యుమ్నుఁ డేలె నేల మును మునీంద్రులార!

సీ॥ ఆది నగ్నిష్టోమ మాచరించె నతండు సల్పె షోడశికాఖ్య సప్తతంతు
వుక్థాఖ్యయాగంబు నొనరించిమించెఁదా. చేసె సౌత్రామణి భాసురముగ.
వాజపేయంబులు వరుసగాఁ గావించె. రాజసూయంబులు రమణఁజలిపె.
అశ్వమేధంబులు నాచరితంబులు. పౌండరీకములు నిర్వర్తితములు.
ప్రతిశరత్తుగూడఁ గృతము చాతుర్మాస్య. తారలకును వర్షధారలకును
నదులలోని యిసుకనలుసులకుం బోలె సంఖ్యయున్నె యతని సవనములకు?

వ॥ దానంబులం గావించె. అందు విశేషించి తీర్థంబులం జలిపియున్నవాఁడు. బ్రాహ్మణులకు సదక్షిణంబుగా మృష్టాన్నంబులు పెట్టించె. ధనార్థులగు బ్రాహ్మణుల ద్వారంబున బ్రాహ్మణుల కర్బుదసంఖ్యల కన్యాదానంబు లొనరించె. అతఁడు కట్టించిన దేవాలయములేని గ్రామంబుగాని పట్టణంబుగాని తీర్థంబుగాని కనుపట్టదు.

తే॥ "రేపు హరివాసరం బదిపాపహరము బాలవృద్ధులుదప్ప నప్పట్టి నెవరు
భోజనముచేయఁగూడ. దయోగ్యాజ నుపవసింపకుండిన వారికి శిక్ష నిజము॥" ౪౧౭

వ॥ అని దశమీతిథి నిశీథి నేనుంగుపై డంకా గట్టించి నగరమం దంతటను సాటింపఁజేసెడివాఁడు. రాజర్షి యగు నయ్యింద్రద్యుమ్నుఁ డంతఁ గొంతపడికి వారి ప్రసాదంబున సభౌతికశరీరంబుగా బ్రహ్మలోకంబునకుంజని వేయి కల్పంబులుం డుటయు నప్పు డంబుజాసనుండు స్వయంబుగా నతనిఁ జేరం బిలిచి "యిఁక నిందుండం జనదు భూలోకంబున కరుగు"మన నతండు. ౪౧౮

తే॥ "ఏల నీలోకమునసుండి యిట్లు వేగఁ బాపహీనుఁడనగు నన్నుఁ బంపెదయ్య?
కారణంబును నామీఁదఁ గరుణయుంచి యానతీయుము లోకేశ! అఘవినాశ!"

వ॥ అనివేఁడుటయు నజుండిట్లనియె.

ఉ॥ "తావకకీర్తి ప్రస్తుతము ధాత్రి నశించిన. దెంతదాఁకఁ ద
ద్భావలయంబునన్ యశము పూర్తిగ నుండునో యంతదాఁక నే
దైవతలోకమందుఁ బ్రజ తా వసియింపఁగనౌను. చేయుపా
యోమ్మవిటు నుండనెంచిన మహిన్ మఱి కీర్తివచ్చు నైదముల్. ౪౧౦

కం॥ ఈకారణమునఁజేసియె లోకులు దేవాలయంబులుం జెఱువులు వా
పీకూపంబులు మొదలుగ వీఁక స్వనామాంకితముగ విరచింతురు భువిన్" ౪౧౧

వ॥ అనియిట్లు వాకుృచ్చుచుండ నప్పపాటులో నన్నరేంద్రుండు భూతలస్థ
మగు కాంపిల్యనగరమున వచ్చిపడి యచ్చటిజనులం బొడగాంచి. ౪౧౨

కం॥ "ఎక్కడిదిది యీప్రదేశం? బిక్కడఁ బాలించునట్టి యేలిక యెవ్వాఁ?
డిక్కోటికపేరదెయ్యది? ఒక్కొకటి వచింపుఁడయ్య యో జనులారా!"

వ॥ అనవుడు వారలిట్లనిరి. ౪౧౪

కం॥ "ఇది కాంపిల్యంబనుపురి. సదయుఁడు పృథివీజయుండు క్ష్మాపతి. దేశం
బుదితం బానర్తంబని. ఎది నీవిటురాను హేతు? వెవ రీవు బుధా!" ౪౧౫

వ॥ అనియిట్లు మరలఁ బ్రశ్నించుటయు నమ్మహీపతి. ౪౧౬

కం॥ "ఇంద్రద్యుమ్నాహ్వయ భూమీంద్రుఁడ. నైజరుకదేశ మేలెడువాఁడన్.
సాంద్రంబగు రోచకపురమం దుందును. అవ్వి యెచటనలరెడుఁ జెప్పుఁడా."

వ॥ నావుడు మఱియు నప్పౌరులు. ౪౧౭

కం॥ "ఎఱుఁగము పేమానగరం. బెఱుఁగము తద్దేశమును. మహీశుండని యే
పురుషునిగూరిచి యడిగితో యెఱుఁగము పేమెన్నడుం ద దింద్రద్యుమ్నున్"

వ॥ అనిచెప్పుటయు మెండియు నింద్రద్యుమ్నుండు. ౪౨౦

తే॥ "తన్మహీశునో దేశంబో తత్పురంబో యెఱిఁగియుండిన దీర్ఘాయు వెవ్వఁడేని
ప్రకృత ముండినఁ జెప్పుఁ డోపౌరులార! అలసింపక. అడుగుదు నతని నేని"

వ॥ అనినవిని జనులు. ౪౨౨

ఆ॥ "కల్పసప్తకంబు గడపి మార్కండేయుఁడనుమునీంద్రుఁడొక్క డనఘచరితుఁ
డున్నవాఁడు ప్రకృత మ నైమిశంబునం. దతనినడుగు. మెఱుఁగనగును నీకు"

వ॥ అని నుడువుటయు నయ్యోకిమీఁదు తత్క్షణంబ వ్యోమమార్గంబునం జని
నైమిశారణ్యవాసియగు మార్కండేయునకుఁ బేరెలుంగునఁ బ్రణామంబు నివేదించి.

కం॥ "ఇంద్రద్యుమ్నుండను నృపచంద్రుని గనుగొంటె? లేక శ్రవణపథమునేఁ
  పొందఁగ వింటివె? మునీంద్ర! చిరాయువవని నిను బ్రశ్నించితి నేఁ"

వ॥ అనియడుగుటయు మార్కండేయుండు. ౪౨౭

ఆ॥ "కల్పసప్తకమునఁ గనఁ డతఁ డింద్రద్యుమ్నుఁ. డినను గాఁడ వినను వీని పేరు.
  ఇంక నేమియనుచు నేను వక్కాణింతు నయ్య పాప మేలయడుగుచుంట"

వ॥ అనినవిని యతండు నిరాశుండై వైరాగ్యము నవలంబించి మరణింప నిశ్చయించుకొని కట్టియలం బోగుచేసి నిప్పువెట్టి యందుఁ బడఁబోవుటయు మార్కండేయుండు. ౪౨౮

కం॥ "చావకుమీ. నీతోడం గావించెదఁ జెలిమి. ఇంక గతనొకఁడున్నెడ
  జీవించెద. విటు లేటికిఁజావం బ్రయతింతొ చెప్పుము. అని ప్రతిసేతుఁడ" ౪౨౯

వ॥ అని యూఱడించుటయు నింద్రద్యుమ్నుండు. ౪౩౦

కం॥ "అల కాంపిల్యావ్యాయపూర్ణిలయము చిరజీవియనుచు నిన్ జెప్పఁగ నీ
  లలి నింద్రద్యుమ్నస్థితి తెలిపెదవని యిటకు వచ్చితిని మునినాథా!" ౪౩౧

కం॥ నాకీర్తి లేశమైనియు లోకంబున లేకయుండ లోఁ గుందుచు నే
  నీఁకను జీవింపఁగవలె? ఈ కారణమునను జేసి యే మరణింతున్. ౪౩౨

వ॥ అని తన నిశ్చయంబు దెలుపుటయు నమ్మునీంద్రుండు కరుణావిష్టచిత్తుండై యియ్యది వృత్తాంతంబని తలంచి ౪౩౩

—♦ నాడీజంఘుచరిత్ర ♦—

కం॥ "అటులగుచో దహియింపకు మిటు దేహము. తెలిసికొనెద నేనా నృప. నా
  కట్టిట నాడీజంఘుండను పటుబక మున్నయది పెద్దప్రాయముగలదై." ౪౩౪

కం॥ నాకుం బ్రాణస్నేహితుఁ డాకొంగలరేడు మెయుఁ. డాతఁ డాతని నెఱుఁగుం
  గా. కిప్పుడ హిమగిరిమునఁ దయ్యాకొండలనాయునొద్ద నతఁడు వసించున్. ౪౩౫

తే॥ "సాధుసందర్శనంబును సల్పువెడల నుండు నేఁ జేసిన లాభంబు ఖండితముగ.
  నిష్ఫలం బెన్నటికిఁ గాదు. నిక్కమిట్టి. ఆత్మహననంబు మానుకొ మ్మనఘగుణ మొ?"

వ॥ అనిచెప్పి యమ్మహర్షి యింద్రద్యుమ్నుం దోడ్కొని యాకాశమార్గంబున హిమవంతంబున కరుగుటయు బకంబు ప్రహృష్టాంతరంగంబుతో వచ్చెడి మార్కండేయుం గనుంగొని యెదురేగి స్వాగతంబిచ్చి పూజించి. ౪౩౬

ఆ॥ "బ్రహ్మవిద్వరిష్ఠ! బహుపుణ్యుఁడను నేను గరుణ నీవువచ్చు కారణమున.
  హితుఁడవైన నీకు నేమి యాతిథ్యంబు చేయవలెనో చెప్పుము. సిద్ధముంటి" ౪౩౭

వ॥ అనిపలుకుటయు మార్కండేయుం డిట్లనియె. ౪౩౮

శా॥ "నాకంబెంగడుఁ బెద్దవీవు కన. ఇంద్రద్యుమ్నుఁడన్ ఱేఁడు తా
నీకంటెం బడెనొక్కొ యెప్పుడయినన్ ? నీ శ్రోత్రమ్మునన్ జొచ్చెనో
వాకో. నీమిత్రుఁడు నాకు స్నేహితుఁడు. తద్వార్తన్ వినన్వచ్చె. సు
శ్లోకా! చెప్పకయున్న మృత్యువెనయుంజూ. అందుకై వచ్చితిన్" ౪౪౦

వ॥ అనవుడు బకంబు. ౪౪౧

మ॥ "పదియున్ నాలుగు కల్పము ల్గలఁప నా ప్రాయంబు మానీంద్ర! ఇ
య్యది యాథార్థ్యము. విస్మృతంబులును గా వర్తిన్న పూర్వేశరా
జ్ఞాదనద్యద్రిముఖంబు లన్నియును. ఇంద్రద్యుమ్ను సందర్శనం
బది యట్లుండఁగఁ బేరుగూడ విన. ఏమంచింక వాక్రుచ్చుదున్." ౪౪౨

వ॥ ఇంద్రద్యుమ్నుం డిట్లనియె. ౪౪౩

ఉ॥ "కొంగవు నీవుచూడ. అధికుండవుగా. వయినన్ మహాద్భుతం
బుం గలిగించు నాయువును బొందుటకుం గల కారణంబు నా
కుం గృపతోడఁ జెప్పఁగదె. గొప్ప తపంబె యొనర్చినావొ. త
క్కుంగల దానధర్మములు కోరి యొనర్చితివో విహంగమా!" ౪౪౪

వ॥ బకం బిట్లనియె. ౪౪౫

ఉత్సాహము॥ "దేవదేవుఁడైన వాసుదేవు నేను దొల్లి యా
జ్యావృతుం బొనర్చుకతన నబ్బెనింతయాయువు. విం
కీవిహంగమత్వ మేల యెనసెనని స్నటందువేన్
దైవవశత విప్రశాపదగ్ధుఁడైతి. ఏమనన్ ? ౪౪౬

తే॥ పూర్వమేను జమత్కారపురవరమున బ్రాహ్మణుల పిల్లవాఁడనై ప్రభవమంది
బాల్యలోల్యవిశిష్టతం బ్రబలినాఁడ. అయ్యకుం బ్రీతిపాత్రంబు నైనవాఁడ. ౪౪౭

ఆ॥ అట్టి నాదుతండ్రి యాఖ్యఁ బారాశర్యుఁడనఁ బ్రసిద్ధినందినట్టివాఁడు.
పెట్టె నాకుఁ బేరు విశ్వరూపుండని. బకుఁడనంగ నింకనొకటి కలదు. ౪౪౮

ఆ॥ అట్లుకొంతకాల మరుగ నాజనకుచే మకరసంక్రమణ సమయమునందు
సమ్యగర్చితంబు జాగేశలింగంబు దీసి చేతిలోన వేసినాఁడ. ౪౪౯

చం॥ తెలతెలవాఱ నాదుపిత దిగ్గునలేచి కృతావగాహుఁడై
తొలుతఁ గృతాహ్నికుండగుచు ధూర్జటిపూజన మాచరింపఁగన్
తలఁచి యదృష్టలింగుఁడయి "దాఁచితి వీవె తనూజ! ఎచ్చటో
వలసినయన్ని యప్పచులు పైశమ యిచ్చెదఁ జెప్పవే" యనన్ ౪౫౦

ఉ॥ భక్ష్యముమీఁది లక్ష్యమునఁ బర్వున నేఁజని యాజ్యకుండికా
కుక్ష్యుపవిష్టలింగమును గొంచరుదెంచియు బాల్యచేష్టలన్

శైత్యము పెట్టినట్లు పిత పాణిని బెట్టితి. వచ్చి పుట్టితిక్
పక్ష్యభిధానమొప్ప నొకపార్థివునింట భవాంతరంబునక్. ౪౫౧

కం॥ ఘృతకంబళ సంహతిశ్రేయం బతితరమ్ము యట్లు లోబ నాన గ్రహమ్ము
ట్ప్రాతుం జేసి నన్ను. పార్వతిని స్తృతియుం గలుగంగఁ జేసి. వినుండునిఁక న్.

కం॥ ఆనర్తదేశమందు భూనాథుండనై బాల్యుఁ బోలుసాయ బటువే
నేను జమత్కారపురస్థానమున శివప్రతిష్ఠ సలిపినవాఁడన్. ౪౫౩

ఆ॥ అంత రాజ్యమెల్ల నాత్మజాపరము గావించి ప్రతినిసులను బట్టి యాపటు
క్షితిని బూర్వమున్న శివలింగములెల్ల మంచివాఁడ నాజ్ఞయును గరంబు. ౪౫౪

కం॥ గని మకరరాశిలోపలఁ బ్రవేశమును జేయువాఁడు పరిశీలింపక్
తవిలి ఘృతంబున నింపని శివలింగమె కానఁబడదు క్షితి నెచ్చోటక్. ౪౫౫

తే॥ తచ్చమత్కారపురమున స్థాపితమయి యున్న శివలింగమును గేయుచుం బవలును
కగము పూజించుచుం బెద్దకాలముండి నీశ్వరుఁడను దర్శనంబిచ్చి యిట్లులనియు.

చం॥ "గణుతికి రానియన్ని ఘృతకంబళ దానము లాచరించి రా
జన్మణి! పరితృప్తుఁ జేసితివి నన్ను. శుభంబగుఁగాక నీకు. ఇం
కణువును సంశయింపకెద నద్గొ మభీష్టవరంబు. తప్ప కీ
క్షణము యొసంగువాఁడ. ఘనకార్యము నేనియుఁ దీర్పువాఁడ" నాక్ ౪౫౬

ఉ॥ "నాయెడలం బ్రసన్నుఁడయినాఁడవయేని భవద్గణంబుగా
చేయుము. తదన్య మించుకయుఁ జిత్తమునక్ గణియింప" దంచు నీ
న్యాయను విన్నవించితిని. శంకరుఁ డంతట గన్నెటించుఁ డ
త్యాయముతోన నన్నుఁ గృపఁ దాఁ గొనిపోయెను బంపికొఁడకక్." ౪౫౭

ఉ॥ పోవుచు "పూర్వ సక్రియను బొందిననాఁటి నిశాముఖంబునక్
కావలెనంచు నాకు ఘృతకంబళదానముచేయుము నన్నుఁడుక్
తా నడి నా గణం" బని ముదంబున నాతోనుచుక్ గణాధిపుం
గా విధియించె నన్ను. బహుకాలము తత్పదమందు యుండితిక్. ౪౫౮

కం॥ ఒకనాఁ డటనటఁ దిరుగుచుఁ బ్రకటంబగుమంచుకొండపైనిక్ గూడ్ప
చ్ఛికముగఁ బని గాలవుఁడను నొకముని తపమున్నవాని యుమిదిన నచటక్. ౪౬౦

సీ॥ చెంపకొక్కంటికిం జేరెడు నేండె కనులుగల్గినది యూ కలికిసున్న.
శ్రీపండఁదగినన్ని తీరుతీరైన సులక్షణాల్గలది యూ బుత్తునఖర.
స్థానప ష్టకమునం దగుప్రకారంబుగా రక్తిమగలది యూ రాజనదన.
త్రిస్థానములయందుఁ దీసిపోనట్టి గాంభీర్యంబుగలది యూ పృథునితంబ.
గూఢగుల్ఫ. కృశోదరి. కోమలాంగి. అట్టి సౌందర్యవతిఁజూచి యస్థలంపు
మోహమునఁబడి యట్లు తీవ్రమోహాంగి యగ్గముగునంచుఁ దలంచి యూత్మలోన

కం॥ "శిష్యుఁడుగఁ బ్రవేశించి యదూష్యుండని నమ్మకంబు దోఁచెడిరీతిన్
పరిష్కృత్వంబును జేయుచు బుష్యంగనను హరింతు నెవ్విధినైనన్" ౪౬౨

కం॥ అని నిశ్చయించుకొని యమ్ముని దగ్గఱి నేను "దపము శాశ్వరించెదనిం
దనఘా! దీక్షయొసంగవె జనియించెను నాకు రోత సంసారమునన్. ౪౬౩

సీ॥ తెచ్చిపెట్టెదనీకుఁ బచ్చనిదర్భలం బితృదేవతలఁ దృప్తిపెట్టుపాంటె.
తెంపిపెట్టెదనీకుఁ దెల్లని పుష్పము ల్శివపూజ రేబవ ల్సేయుపాంటె..
కొట్టిపెట్టెదనీకుఁ గుదురైన సమిధల నితిహోత్రములోన వేఁచపాంటె.
రాల్చిపెట్టెదనీకు రసవత్ఫలంబుల దేవతాళికి నివేదించుపాంటె.
నింపిపెట్టెదఁ బాత్రిలనిండ నీర"మని ధరామరవటుఁడనై యతినినయము
తోఁపఁబల్కుటయును నమ్మిపాపమతఁడు నాకు దీక్షయిడెన్ యథాన్యాయముగను॥

కం॥ అనయము రంధ్రాన్వేషణమును బొనరుచు కుటిలచిత్తమున నుండియు న
మ్మునినిం దత్సహధర్మిణిఁ దనిపితి దినదినముఁ జేసి తగ శుశ్రూషన్. ౪౬౫

కం॥ ఒకనాఁ డా సుతపస్విని ప్రికటార్తవయగుచుఁ బోయి పర్ణకుటీరా
నకు దూరమందుఁ బడుకొని యకలంకమనంబుతోడ నటు నిద్రించెన్. ౪౬౬

తే॥ నమ్మి సుఖనిద్రఁజెందు నా యెమ్మెలాడి నెత్తికొనిపోవుచుండుడు నత్తిపోలె
నున్న నామేని సంస్పృష్టి నొడలు తెలిసి దొంగశిష్యుఁడనని యెఱఁదం గ్రహించి

ఉ॥ ఏడుచుచున్ "దురాత్ముఁడయి యీ మనశిష్యుఁడు నన్ను బల్మిమై
ఈడిచి పైనివేసికొని యేగుచునుండినవాఁడు నాథ! నీ
వేడ వసించితో? దవ్వుల కేగకమున్నె యిటేగుదెంచి యీ
గాడిదబారినుండి ననుఁ గాచుకొనం బ్రియతింపుమీ వెసన్" ౪౬౭

ఆ॥ అని వచించుటయును నానవలామగం "డుండు ముండు మోరి ముండకొడుక!
అనుచుఁ బెక్కుమాటు లదలించి మద్గతి స్తంభనంబుఁ జేయఁజాలె నపుడు. ౪౬౮

కం॥ చిత్తరువున వ్రాయంబడు నెత్తెరినా నిల్వఁబడితి. ఇంచుకయును గా
లెత్తం జాలని తాదృ క్స్వాత్మవిరహితుని డాసి సంయమి యంతన్ ౪౭౦

ఆ॥ "కొంగజపముఁజేసి కొనకు మదంగిన దొంగిలించితీవు దుష్ట! కాన
అంగలార్చుకొనుచుఁ గొంగవై పడియుండు"మని శపించె. ఏమియాడిగ దింక?

కం॥ పదపడి నామై నేఁ జూచెదఁగద కొంగనయియుంటి సీయాన. అయినన్
కుదురుకొనియుండెఁ బ్రాక్స్మృతి. అది యెప్పటిదైనయీశ్వరానుగ్రహమో.

కం॥ ననుఁదాఁకినందులకుఁగా మునిసతి యెంతయును జిత్తమునఁ గొంటవడిన్
పనవి సచేలస్నానము పొనరిచి ననుఁ గూర్చి కోపమున నిట్లనియెన్. ౪౭౩

కం॥ "ముట్టి నిదురించెడి ననుఁ బట్టుకొనం గూడునటుగ పాపీ! శిష్యుం
డట్టు మముఁజేరి శుదకీ చెట్టంజేసి. తివి కొంగచేష్టలు కానక్ ౪౨౪

శా॥ నా నాథుం డనినట్లు కొంగవయి యుండఁగ్ నేను పేకొంటి" నం
చానారీమణియుక్ శపించుటయు నత్యంతంబు దుఃఖించుచుక్
నే నాగాలవు రెండు పాదములపైనిక్ వ్రాలి యిట్లంటి. "నో
మానీ! పాలకనామకప్రముఖుఁడక్. మన్నింపవే సన్నుఁతక్. ౪౨౫

కం॥ గణకోటికి నాథుఁడ. నొక దణిపనికై యిటకు వచ్చి తావకనూపి
న్మణిఁగాంచి కామవశతను గణియింపక యిట్టికృతికిఁ గడఁగితిని విభూ! ౪౨౬

కం॥ అవినీతునకుం బ్రాప్తం బవుఁగాక యదృష్టవశత నైశ్వర్యము. ల
య్యవి నిల్వకొనఁడు నావలె నవలేపభరంబునగాని యంత్యనుదనుకక్. ౪౨౭

సీ॥ మధురస్వరంబ కా మంచిదో రూపంబు కాకతుల్యములైన కోకిలలకు.
మహిత పాతివ్రత్యమక చారురూపంబు భరతఖండస్థలో భామినులకు.
అలఘువిద్వత్తయే యగుఁగా సురూపంబు పుడమిఁ గురూపులో పూరుషులకు
హెచ్చిన క్షమయకా యచ్చమౌ రూపంబు ధన్యులై వర్ధిల్లు తాపసులకు.
కాన దీనుఁడగుచుఁ గాళ్లపైఁ బడినాఁడ. ఇంక నన్ననుగ్రహింపు" మనుచు
మాని తానుగూడ మాహేశ్వరుండొకటిఁ జుట్టనుగఁ దలంచి యిట్లనియె. ౪౨౮

ఆ॥ "సత్యవంతుఁడగుచు క్షమనైఁ జమత్కారపురిని గలఁడొకండు భూసురుండు.
భర్తృయజ్ఞుఁడనుచుఁ బ్రజపిల్చు నాతనిం. ద్వద్భకత్వ మతఁడు తలఁగఁజేయు"

చం॥ అనియిటు శాపమోచనము నమ్మని నాకు వచించెఁ గాని యిం
కను బకదేహముక్ విడుచు కాలము డగ్గఱి రాకయుండుటక్
కనుకని యట్లయుంటి. ఘృతకంబళదానము లే నసంఖ్యగక్
పానరిచియుంటు నిర్విఘము పూర్గతి రాయువునై చెలంగితిక్" ౪౩౦

వ॥ అని యిట్లాత్మీయ చరిత్రంబు నాళీజంఘుండు వక్కాణించుటయు నింద్ర
ద్యుమ్నుండు వెండియు నిట్లనియె.

కం॥ "ఇంద్రద్యుమ్నకథామృతముం ద్రావుట కొఱకె నేను మునిచే నిటు ప
క్షీంద్రా! కొనితేఁబడితి. నిఁకం ద్రిమ్మఱు టేల పుడమిఁ గడతేఱ కటా". ౪౩౧

తే॥ ప్రతినవట్టియుంటి వితగ నింద్రద్యుమ్న చరిత మెఱుఁగకున్నఁ జత్తుననుచు
కాన నాజ్ఞయిమ్ము కలసి మార్కండేయు. భ్రష్టయశుఁడ. సగ్నిఁబడఁగలాఁడ.

కం॥ ఇంద్రద్యుమ్న నెఱుంగకయుండెద్రి యొకరేని యనుచు నొట్టిడుకొని ధా
త్రిం దిరిమ్మఱు చిఁకబ్రతికిన నందుప్రసదా యనృతవాదియని నను లోకుల్"

వ॥ అని పలుకుటయు మార్కండేయుండు నాళీజంఘుదిక్కు మొగంబై

శా॥ "నీకంటెం బెదవాని నింకొకని నేనిం జెప్ప. మీతండు సు
శ్లోకుండౌటం దదర్థమై యరిగి తచ్ఛ్రద్ధాత్ముం బ్రశ్నింతు. నే
నేకా౦తాతనిం దోడితెచ్చితిని! ఎట్లింకన్ సహాయుండ నీ
వీంకన్ సన్నిధినుండ నొక్కరుండె యప్పిత్తంబునం జొచ్చెడిన్ ౪౮౬

ఆ॥ ఇంకనొకపిశేవ. మే నిన్నుం బ్రశ్నింతు. మందునగ్నిదూంకి మ్రిగ్గుచుండు
అతని నుద్ధరింప కాశ్రియంబున కేను జనుటయెట్లొ చెపుము సఖుండ! నీవె"

వ॥ అని వాకుృచ్చుటయు నయ్యుసువృతి నిశ్చయంబుం దెలిసికొని వీరి కెట్లు మేలుకలుగంజేయుదునాయని తడవు విచారించి దారువులం జేరుచుకొని పావకంబునం బ్రవేషకాములగు మునిజనపతులం దిలకించి మార్కండేయు నుద్దేశించి నాళీజంఘుం డిట్లనియె. ౪౮౭

—♦ గుడ్లగూబ వృత్తాంతము ♦—

ఆ॥ "బ్రిదుకందలంచితేని ప్రాజ్ఞ! నేంజెప్పినపగిది నడవు. మేల తెగువంజేతు?
స్మరణమునకువచ్చె సరిగ నింద్రద్యుమ్ను నెఱింగియున్నవాండు హృదయమునకు.

కం॥ నాకున్ జ్యేష్ఠుండు. మిత్రి. ములూకము. చిరజీవి. మతియును లోకారాధ్యుం
డా కైలాసమున న్మనె. సాకల్యముగం బఠించె శాస్త్రములెల్లన్ ౪౯౦

తే॥ చావ సంసిద్ధమైయుండి సర్పుచుట్లు కరము బుసకొట్టుకొనుచును గనులువాయ
నేమ్చ నీతని గైకొని యేగుదెమ్ము. చనుద మచ్చటికిపుడ యో మునివరేణ్య!"

వ॥ అని యిట్లు వాకుృచ్చుటయు మార్కండేయుండు సబకంబుగా నింద్రద్యుమ్నుం దోడ్కొని కైలాసాచలంబునకుం జనియె. ప్రాకారవర్ణావ్యాయంబగు నా గుడ్లగూబ సంగాతియగు కొంగకెదురేగి స్వాగతంబిచ్చి విశ్రాంతుండైన యతని బలుమయం గౌంగిలించుకొని యింద్రద్యుమ్నునకును మార్కండేయునకును స్వాగతంబుచెప్పి నాళీజంఘు నుద్దేశించి ౪౯౨

తే॥ "మిత్రమా! నీవువచ్చిన మేటికార్యమెద్ది? నీతోడ నాయొద్ద కేగుదెంచి
యున్న వీరెవ్వ? రత్యంత ముత్తములుగం గానంబడుచున్నవార లాకారములను"

వ॥ అని ప్రశ్నించుటయు నాళీజంఘుండిట్లనియె. ౪౯౪

తే॥ "ఇతండు మార్కండుండను పేర నెసంగువాండు. భువనములమూటం బ్రఖ్యాతిం
[బొందినాండు.
అమ్మహాదేవు కరుణచే నష్టసిద్ధు లితని కరగతములు. చెప్ప నేమికలదు? ౪౯౫

ఆ॥ ఈద్వితీయుం డతని కెంతయు సఖుండంట. ఎఱుంగ నానుపూర్వ్య మేనుగూడ.
వచ్చినాండు నాదువసతి కింద్రద్యుమ్నుం బ్రిష్టకాముండగుచు నిష్టతోడ. ౪౯౬

కం॥ నేనును వాని నెఱుంగను. దానన్ వైరాగ్యమూని దగ్ధతనుండై
చానున్న వాఁ డితం. డటు కానం దోడ్తెచ్చి నీకుఁ గనఁబఱచితిఁజూ. ౪౯౭

ఆ॥ ఈ వెతెంగియున్న రెమెడల నింద్రద్యుమ్నుఁ జెప్పు మితఁడు స్మృతిని బొందకుండ.
ఎంతయును చిరాయు వీవు. నే నెఱుఁగుదు. ఇటుల నేను రాను పోటు వదియ."

వ॥ అనియిట్లు నాడునపుడయుఁ బ్రాకారకర్ణుండు ౪౯౯

కం॥ "ఇరువదియొనిమిదికల్పాల్ జరిగెను నే లోకమునందు జనియించుపమున్
మతి యింద్రద్యుమ్నుండను నరపతిఁ గని విని యెఱుంగ నాళీజంఘా!" ౫౦౦

వ॥ అనవుడు నింద్రద్యుమ్నుండు ౫౦౧

ఆ॥ "నీకు నింద్యమగు నులూకత్వ మేటికి దాపరించె నింత దారుణముగ?
ఎట్లు కలిగె మఱియు నింత దీర్ఘాయువు? చే వచింపు వినఁగ వేడుకయ్యె" ౫౦౨

వ॥ అని యడిగిన బ్రాకారకర్ణుం డిట్లనియె. ౫౦౩

కం॥ "వినుము వచించెద. బిల్వార్చనమున సంతృప్తుఁడగుచు శంకరుఁడే నా
కొనఁగూర్చెఁ జిరాయువు. భృగుమునిశాపముచే నులూకముగ నయినాఁడన్.

తే॥ మును చమత్కారపట్టణమునను నేను గోచిబ్రాహ్మణుఁడ. నగతి నహంకారిని యగుదును.
ఇంద్రియంబుల నెల్ల జయించి యాభవుఁ గొలుచుచును ఘనుఁడనై పేరు గాంచియుంటి

ఆ॥ వేఱుగాక యుండు బిల్వంపుఁ దళములఁ బూజకొఱకు లత్తుఁ బ్రోగుచేసి
తప్పకుండ నేను మున్ప్రాదులును భక్తి శివుని యర్చనంబుఁ జేయుచుంటి ౫౦౬

కం॥ వేయబ్దంబుల కాతఁడు నాయెడలఁ బ్రసన్నుఁడగుచు నత్యుత్సాహుఁ
డై యిచ్చి దర్శనంబును స్నేహయుక్తలఘగగీరభాషలతోడన్ ౫౦౭

తే॥ 'ఏను ద్వాత్రింశత మైనట్టి యీ యఖండబిల్వదళపూజనమునకుఁ బ్రీతుఁడైతి.
వత్స! సువ్రత! కోరుము వరము నీవు. అదియు నిచ్చెద యిప్పుడె తప్పకుండ.

కం॥ మూఁడుదళంబులుగల మారేడుచిగురుటాకుఁ జేయుచు బ్రీతి మునిగంధా
లోడితసుమనఃకోటియు బాడనసుత! చేయఁగలదు వగలింపఁగన్' ౫౦౯

మ॥ అని వాక్రుచ్చుచుఁ జేరెలుంగున జోహారమ్మించి నే నంత 'నా
యనఘా! తుష్టిని జెంది నాకు వరమీయన్ వచ్చితేనిన్ నానున్
గని వాగ్దత్తము మృత్యుస్వప్నం దొలఁగి నేనం బోఁ గటాక్షింపవే'
అని ప్రార్థించితి సంగడీఁడ! 'అగుఁ బో నమ్మఁ' ఖాతెం దాపేటన్ ౫౧౦

కం॥ కైలాసమునకుఁ బయనంబై లకిఁ దత్తుం ఖాక ననిచెను. అంతట నేనున్
నాలోకఁ గృతకృత్యతకుం బాలఁ బ్రమోదంబునొందు వరియింపఁగన్ ౫౧౧

కం॥ ఆ సమయంబున నే సద్బ్రాహ్మణవర్యుండు వేదమును సంగములన్
గాసికి నోరిచి చదివియు వ్యాససంగము నేయుచుండుచు భాగ్యమునను నాన్॥ ౫౧౨

తే॥ గాలవర్షితనూజయుఁ గడుఁ బతివ్రతయు సుదర్శనసంజ్ఞయుఁ దనదు నైదు
ప్రాణములకంటెఁ బ్రియయునౌ భార్యతోడఁ గరము చక్కని సుతతోడఁ గానఁబడియె.

సీ. కనఁబడి కనఁబడ కనుమాన మొదవించు కడునాణ్యమైన నెన్నడుముతోడ
సంపంగినూనెవాసనల దిక్కులఁజిమ్ము చక్కని మృదుశిరోజములతోడ
సుసుదొండపండున కెనయై రహించెడి రమణీయ మధురాధరంబుతోడ
చెవిదాఁక వ్యాప్తమౌ చేరెఁడుచేరెఁడు తరళాక్షిపంకజద్వయముతోడ
అలరు తద్భార్గవునిసుత యస్మదక్షులందుఁ బడుటయుఁ బడియెఁబో యనన్యనంగు
అలరుటమ్ములు నెమ్మన. అప్పు "డీక యెవ్వ"రని ప్రశ్న సేసితి నేను బ్రీతి.

తే॥ "ఈమె భార్గవు కొమరిత. ఇంతవఱకుఁ బెండ్లికాలే"దటంచుఁ దత్ప్రియసఖీజ
నంబు వాక్రుచ్చుటయు నేను నయముతోడ మునిని దగ్గతి చేతులు మొగిచి నిలిచి

గా॥ అభ్యర్థింప సవర్ణుఁడౌ నెటులెఁగి రూపాభావినౌ నాకు వా
ల్లభ్యంబొప్ప స్వపుత్రి నిత్తునని యోగ్ లావణ్యవారాశిఁ. ద
ల్లాభ్యాపేతసుభాషితంబు విని లోలస్వాంతయై కన్య మా
త్రిభ్యాసంబున కాక్షణంబ చని లజ్జాక్రాంతయై యేడ్చుచున్. ౫౧౬

॥ "అమ్మా! చూడు. విరూపికిచ్చునఁట నన్నయ్యారె! మాయయ్య. జీ
వమ్ముల్ నిల్పుట యత్నహింప నిఁక నేన్. వైశ్వానరంబేని వే
గమ్మే చొత్తు. విషమ్ము నేని తినుదుంగా" కంచు వాక్రుచ్చుచున్
రమ్యం చావిడ కూఁతుతోడఁ బతిపార్శ్వమ్మేగి తా మెల్లనన్. ౫౧౭

॥ "చక్కని చుక్కయై మఱియు సర్వసులక్షణము ల్గలట్టిదై
ఒక్కతె బిడ్డ యుండె మన కోవ్యాదయేశ్వర! అట్టిదాని నే
ముక్కిడివానికో యొసఁగఁబోలునె" యంచు వచింప భార్గవుం
డక్కమలాయతాక్షిని మహాగ్రహదృష్టిని గాంచి యిట్లనెన్. ౫౧౮

"ఛీ! ఆఁడుది పురుషుండైపోయె. ఇఁకేమనఁగవలయు? పుత్రికనిమ్మం
చీముని ప్రార్థించెను. నే నీయందలఁచితిని. ఏల యీ వద్దొదహా!" ౫౧౯

॥ అని శాసించి త్రియామయామ నతఁ డయ్యర్థాంగితో బిడ్డతో
తనయింటన్ శయనించె. ఎల్లరును నిద్రించెంద. నయ్యర్ధరా
త్రిని నిద్రించెడి దాని నెత్తుకొని పేర్మిం గొంత దవ్వేగి యీ
కొన కాపాలిక యేద్వఁ గూడితిని బో క్రూరత్వమేపారఁగన్. ౫౨౦

దానితండ్రి చిత్రభానూదయము కాకపూర్వమందె లేచి పుత్రిఁ గాన
"కెచటు నాదు బిడ్డ? ఎవ్వఁడు హరియించె?" అనుచు మునులు పెక్కురనుగమింప.

। అడుగుజాడలఁబట్టి యయ్యడవి వెదకఁజొచ్చుటయు ధృతమంగళనూత్రముగను
ఎంతయును సిగ్గుచేఁ దలయెత్తలేక యేడ్చుచు తక్కిలస్వన యెదుటఁబడియె.

చ. పదపడి క్రోధయుక్తుఁడయి భార్గవుఁ "డాసురధర్మమూని దు
ర్హ్రాప్రదుఁడ! మదాత్మజాతను హరించితి. క మ్మసురుఁడ" యంచుఁ గి
డోదవ నను శపించుటయు "యుక్తమె యిట్టిది? నీవ యిచ్చి తీ
ముదితను నాకు. ఎత్తికొనిపోతిని దానిని నేను రాతిరిన్. ౫౨3

ఆ॥ ఎవఁడు తనదుబిడ్డ నిచ్చెదననిముందు నుడివి యవల వాని కిడఁడొ వాఁడు
ప్రళయవేళదనుకఁ బడియుండు ఘోరమౌ నరకమందు దుఃఖభరముతోడ"

క. అని నేను వచించుటయును విని పశ్చాత్తాపపడుచు వినయంబున న
మ్మునివర్యుఁ డిట్టులనె. "నీవనినదియంతయును సత్యమయ్యెడిఁ గానీ. ౫౨౪

క॥ నేననునది మైత్రేయను. దానికి నెప్పుడును నన్యథాత్వము లే. ద
ద్దానంజేసి యులూకమవై నవయుఁగవలయునీ వహోయున నింకన్. ౫౨౬

ఆ॥ భర్తృయజ్ఞుఁడనఁగఁబడు నొక్క పాఱుండు పుట్టుఁ గొంతకాలమునకుఁ బుడమి
తదుపదేశమహిమఁ దలఁగు యుష్మదులూకభావ. మింకఁ బొమ్ము. పనవుటుడిగి.

చ. అనియిటు లుచ్చరించుటయు నైతి నులూకము నేను. కాని ప్రా
క్తనమయినట్టి జ్ఞానమది తాను దొలంగక నిల్చియుండె. త
న్మునిసుత రూపవర్జితను నను విడనాడి రయంబ హవ్యవా
హనమున దూఁకి రూపయుతయౌ నిజదేహము నాసె. ఏమనన్. ౫౨౭

ఆ॥ తగ నఖండబిల్వదళములచేత శంకరుని బూజచేయుకారణమున
ఇటు చిరాయునైతి. ఇది మామకీనమౌ సత్యమైనయట్టిచరిత మనఘ! ౫౨౯

క॥ అత్యంతదుర్లభంబగు కృత్యమెయగుఁగాక. నాదుగృహమున కిపుడీ
శతాయ్యతురతను వచ్చితి. సత్యము వచియింపు. దాని సలుపఁగనుంటిన్" ౫3౦

వ॥ అనియిట్లు ప్రాకారవర్ణాహ్వయంబగు గుడ్లగూబ నుడువుటయు నింద్రద్యుమ్న
మహీపతి ౫3౧

క॥ "మ్రిందఁ గృతనిశ్చయుఁడనగు నం ద్రిప్పచునున్నవాఁడు నాడీజంఘుం.
ఇంద్రద్యుమ్ను నెఱుంగ బుధేంద్రా! భవదంతికమున కేతెంచితి నేన్. ౫3౨

ఆ॥ అతని కీర్తిగాని యన్వవాయముగాని యెఱిఁగియున్నఁ జెప్పు మీవు నాకు.
లేనిచో జ్వలత్కృశానుమధ్యంబునం జొచ్చువాఁడ. బలిమిఁ జచ్చువాఁడ.

ఆ॥ కాకయున్న మఱియొకండు చిరాయుష్కుఁ డున్నఁ జెప్పు. మతనియొద్దకేగి
అడుగువాఁడ. అతఁడైన నింద్రద్యుమ్ను నెఱుఁగునో మఱింక నెఱుఁగననునో"

వ॥ అని ప్రాకారవర్ణునితో భాషించుచుండ నడుమ నాళీజంఘుం డిట్లనియె.

ఆ॥ "మంచి దీతఁడన్నమాట. నీకంటెఁ బెద్దయగువాఁడు విదితుఁడయిన యెడల
చెపుము. లేకయున్న నిపుడ మార్కండేయుతోడ నగ్నిఁ బడఁగలాఁడ నేను.

ఆ॥ ఈవు చూచుచుండ నిట్లు కాఁబోవుట తెలిసి దివినొ భువినొ కల చిరాయు
నొకనిఁ జింతసేయు మో మహాభాగా! చిరాయుఁ వీవుగూడఁ గనుటఁ జేసి. ౫౩౨

తే॥ అకట! కొండంత యాశ పెట్టుకొని నీదు నింటికే తెంచియున్నవాఁ డీపుమాంసుఁ
డీక విశేషించి మిగులనా కిష్టుఁడైనయట్టి మార్కండమానితా నరుగుదెంచె.

క॥ ఉన్నవి నూఱులు వేలును నున్నతభూధరము లిచట. యోగీంద్రులు తా
రున్నారటఁ జిరజీవులు. క్రన్న విచారింపు వారికడ కేగి సఖా! ౫౩౯

క॥ లేకున్న నెట్లు నీతఁడు వ్యాకులతం బ్రాణములను వదలంగలవాఁ
డీకృతి యింద్రద్యుమ్ననకే కా కగు హితము మాకు నిరువుర కనఘా!"

వ॥ అని యిట్లు వచించుటయుఁ జావ సంసిద్ధుఁడైన ఱేని నిశ్చయముం దెలిసి
కొని యాగుడ్లగూబ దయార్ద్రహృదయంబై. ౫౪౧

క॥ "ఇట నీవు దిటము చెడిమదిఁ దటుకున మరణంబు చెందఁ దలఁచితి వేనిన్
త్రుటిలోనఁ జేర్చెదను బద యటవీయుతగంధమాదనాద్రికి నిన్నున్. ౫౪౨

—* గృధ్రోపాఖ్యానము *—

ఆ॥ అచట నొక్క గ్రద్ద యులరారు. నాకంటెఁ బెద్దదద్ది. కరము ప్రియము నాకు.
ఎఱిఁగియుండవచ్చు నీ ఱేని. తద్వార్తఁ దెలుపవచ్చు మనకుఁ గలవిధమున"

వ॥ అనినవిని మార్కండేయనాళీజంఘు లిరువురును. ౫౪౪

క॥ అయ్యా! మేమును నీతోఁ జయ్యన వత్తుము తదద్రి సవిధంబునకున్.
కుయ్యిడి యగ్నిం బడకిఁక. ఇయ్యండజ మెఱుఁగవచ్చు నింద్రద్యుమ్నున్.

వ॥ అనినవిని యమ్మహీశుం డత్యంతాశాబద్ధుండై యెల్లరతోడఁ గూడి గంధమాదనంబునకుఁ జనుటయుఁ గృధ్రశ్రేష్ఠము వారిం దిలకించి యెదురుచని యందఱకును నంజలిజోడించి ప్రహృష్టంబై యందు ముందఱనున్న గుడ్లగూబం గూర్చి

క॥ "స్వాగతమే నీకు మహాభాగా! కనఁబడితి నాకు బలునాళ్ళకు. నీ
తోఁగూడ వచ్చుచుండిన యీగుణవద్ద్వితయ మెవ్వ? రెఱుఁగం జెపుమా"

వ॥ అని ప్రశ్నించుటయు గుడ్లగూబ యిట్లనియె. ౫౪౭

క॥ నాడీజంఘుండను నీ నీడోద్భవవరము నాదు నెచ్చెలి. అతనిన్
గూడి కడుమైత్రినుండెడివాఁ డీమార్కండనామ వాచంయముఁడున్. ౫౪౯

శా॥ ముల్లోకంబులఁ బేరుమ్రోసినతఁ డీమున్యగ్రగణ్యుండు తా
చెల్లెం బ్రాయము సప్తకల్పములు. తచ్ఛిష్యుండఁ టీతండు. ఏ
తల్లాలిత్య మెఱుంగ నేను. తనువున్ దగ్ధంబుగావింపఁబో
వెల్లం దోడ్కొనివచ్చినాఁడ నిటకున్ మేల్సేయ నాలోచనన్. ౫౫౦

క॥ ఇంద్రద్యుమ్నుండను భూమీంద్రుని స్థితి తెలియఁబడిన నీతఁడు బ్రదుకున్
సాంద్రసుగు నిప్పాకలలోనం ద్రుతముగఁ జొచ్చెఁ గానినాఁడు ద్విజేంద్రా.

ఆ॥ ఈ వెలింగియున్న యెడల నింద్రద్యుమ్న భూమిపాలు నునికి పొసఁగఁజెప్పుము.
కరము పెద్దవాఁడ వరయ నాకంటెనీ వంచు నడుగ నరుగుదెంచినాఁడ. ౫౫౨

వ॥ అనియిట్లు గుడ్లగూబ వక్కాణించుటయు గద్దయిట్లనియె. ౫౫౩

క॥ ఇంద్రద్యుమ్నుండను నృపచంద్రుని నేఁ గాంచియెఱుంగ. శ్రవణించి యెఱుం
గం ద్రిజగంబుల నెచట బుధేంద్రా! ఏమనివచింతు నిఁక నీతోడన్. ౫౫౪

వ॥ అనిన విని యారాజు వ్యాకులితాంతరంగుండై మరణింప నిశ్చయించుకొని గృ
ధ్రింబుం గనుంగొని.

క॥ "ఏకర్మముచే నింతగ నీ కాయువు ప్రాప్తమయ్యె! నిక్కము చెప్పుమా.
ఆకర్ణించి పదంపడి భీకరమగు జ్వలనమునఁ బ్రవేశింతు లలిన్" ౫౫౬

వ. అనియడుగుటయు వెండియు గృధ్రింబిట్లనియె. ౫౫౭

తే॥ ఏఁ జమత్కారపురి రత్నశృంగగిరి సమీపమునఁ దొల్లి కోఁతినై మెలఁగియుంటి.
అటనె రాజిలు చిత్రేశ్వరాభిధాన మందరసమ శివాలయముం దడవుచు. ౫౫౯

ఆ॥ ఆశివాలయంబు సంతికమునఁ గల దొక్క తోఁట. ఎప్పుడు నుండు దాన
పూలు పండ్లు. గానఁ బురజనప్రియమయ్యె. అయ్యె స్త్రీజనమున కతిప్రియంబు.

క॥ ఆతోఁటలోనఁ బౌరవ్రాతము జానపదచయము వైశాఖమునం
దేతెంచి మహోత్సవమును బ్రీతిం గావించి రనఘ! శ్రీకంఠునకున్. ౫౬౦

ఉ॥ ఊయలవేసి వృక్షమున కొప్పు తదుత్సవవిగ్రహంబు నం
దాయతినుంచి కొంతవడి యూఁచుచుఁ బాడుచు నూఁపి యింట్లకున్
బోయిరి వార లందఱును. పూవయు న స్తధరంబుమీఁదికిన్
బోయెను. నేను బోయితిని బో యపు డుయ్యెలయున్న చోటికిన్. ౫౬౧

క॥ పోయి సుమనోహరంబగు నా యుయ్యెల యూఁపుకొనుచు హర్షముతో నా
రేయి వసించుడు వచ్చిరి కోయని యఱచుచు రయంబ కొందఱు పౌరుల్.

క॥ వచ్చి భయపెట్టి కట్టెలు తెచ్చి ననుం జావఁగొట్ట దేవర నూఁపన్
వచ్చిన పుణ్యపు మహిమను జెచ్చెరఁ గోటీశుఁడైన క్షితిపతి యింటన్. ౫౬౩

క॥ పుట్టితి. కుశధ్వజుండని పెట్టిరి తల్లియును దండ్రి పేర్. పూర్వంపుం
బుట్టువున నెవఁడనైనది యెట్టటుచేసినది యెడఁద కెఱుకయి యుండెన్.

ఆ॥ శర్మవశత నన్నుఁగన్నట్టి కోటీశుఁ డమరపురికిఁ జేర్మి నరుగుటయును
పడసినాఁడ నేను బైతృకంబైనట్టిరాజ్య. మేలినాఁడఁ బ్రాజ్యముగను. ౧౬౬

క॥ గురువరుఁ డుపదేశించిన వరశివసిద్ధాంతమంత్రివారము జపముల్
జరుపుచు స్వేచ్ఛను జాగేశ్వరు నూఁపుచునుంటిఁ గృత్తివాసు మహేశుల్.

తే॥ పెద్దయూంబ్రొద్దునకుఁ గడుం బ్రీతుఁడగుచు గట్టువిల్తుఁడు "నీమదిఁ గల మనోర
థంబుఁ జెపుమ కుశధ్వజ! తప్పకుండ నిత్తు"నని పల్కుటయును నే నెరఁగి భక్తి.

తే॥ "ఈశ ! సంప్రీతిఁజెందితివేని నన్ను స్వీయగణములలోపలం జేర్చుకొనుము.
మూడుజగముల నేలుటకూడ నాకుఁ గాదభీష్టము ప్రస్తుత మేదియేని" ౧౬౭

చ॥ అనివచియింప నన్నుఁ బ్రమథాధిపుఁ డంబరయానసంస్థితుం
బొనరిచి యస్సై తోడుకొనిపోయె స్వలోకము. తత్కృపాబలం
బున గణకోటిఁ జేరి తమి బుద్ధికి నచ్చినచోటికెల్లనుల్
జని విహరించుకొం చొకవసంతసమాగమవేళ వేడుకల్. ౧౬౮

ఆ॥ చల్లగాడుపులకు స్థానమా నీ గంధమాదనాద్రిపై విమానవరము
నుండి దిగినవాఁడ సోమహాభాగ ! అప్పట్లఁ గరము కనులపండువుగను. ౧౬౯

సీ॥ పిడికింటిలోపలం గడు సుళువుగఁ బట్టఁదగిన నెన్నడుముతోఁ దనరుదాని
పరిపక్వమగు దొండపండునకుద్దియా నధరంబుతోడ బిట్టలరుదాని
శతపత్రములతోడ సరిచేయఁదగిన కన్నుందోయితోడఁ జెన్నొందుదాని
పార్వికశర్వరీట్ప్రతిమానమైనట్టి నెమ్మొగంబునఁ జాల నెగడుదాని
చారుతరములైన మారేడుపండుల ననుకరించు గుబ్బచనులదాని
వలువలొలిచి చెలులఁ గలసి జలక్రీడలాడుదాని నొక్కయబలఁ గంటి. ౧౭౦

చ॥ కని మరుబారిఁజిక్కి తమకంబున నేలకు డిగ్గి యా మునీ
ట్తనయు కరంబుఁ బట్టుకొని తత్సహితంబుగ వ్యోమయాన మె
య్యన మఱి యెక్కిపోవుటయు నాకె సఖు ల్నని యగ్నివేశ్యతో
"అనఘ ! భవత్తనూజ నొక యంబరచారి హరించి యేగెడిన్" ౧౭౧

చ॥ అని మొఱవెట్టుడుం దపసి యార్చుచు న య్యుటజంబునుండి ది
గ్గున నివలం బడల్ దుమికి క్రూరముగల్ గగనంబువంకఁ గ
న్గొనుచును "నుండుముండు"మని కోపముతోడ నదల్చుకొంచు స్తం
భన మొనరించె మామకవిమానము నావల కేగకుండఁగల్. ౧౭౨

ఉ॥ అంతటఁబో "కకామ, మఱి యాటలధోరణి నుండుపిల్ల నీ
వింతభయంబులేక హరియించితి మాంసము గద్దలాగునల్
హంతక ! పెద్ద గద్దవగు"మంచు శపించె నిఁకేమిచెప్పుదుల్.
చింతిలుచుం దదంఘ్రిసరసీజములంబడి నేను బిమ్మటల్. ౧౭౩

ఉ॥ కన్నియ నప్పగించి "అనఘా! భవదాత్మజ యీమెయంచు నే
నెన్నఁడు గుర్తెఱుంగ. ఇఁక నేలశపించెదు నన్నుఁ గ్రద్దఁగన్
గ్రన్న ననుగ్రహింపు"మనికాళులు రెండును వీడకుండుడున్
సన్నుతుఁ డమ్మునీశ్వరుఁడు శాంతివహించి గ్రహించి యట్లనెన్. ౫౭౪

శా॥ "నానోటన్ వచియింపఁబడ్డయది యేనాఁడున్ వృథాగాదు కా.
దైనన్ ధారుణి భర్తృయజ్ఞుఁడనువాఁ డావిర్భవింపంగలం.
డానిర్లిప్తుఁడు పెద్దప్రొద్దునకు శాపాంతంబు గావించు" నాన్
నే "నెట్లట్లు ఘటించునో కొ"యని యన్వేషించు చక్కాలమున్ ౫౭౫

ఉ. ఉండినవాఁడ. ఆపురుషుఁ డుర్వి నదృష్టుఁడు. నశ్రితుండు. నా
అండజభావపుం తుటి నిరాశుఁడనై తిని. గద్దనాటకై
ఉండినకారణంబు మఱియుం జిరజీవనకారణంబు నీ
రెండును నీకుఁ జెప్పితిని శ్రీయుత! ఉన్నది యున్నయట్లుగన్" ౫౭౬

వ॥ అనవుడు నిం్రద్యుమ్నుం డిట్లనియె. ౫౭౭

క॥ "సెలవిమ్మనాకు శీఘ్రమ. జ్వలనమునంబడి యథేచ్ఛఁ బ్రాణమువిడుతున్.
కలిగెను వైరాగ్యం. బీయిల బ్రదుకుట కుత్సహింప నేనిఁక నార్యా!" ౫౭౮

వ॥ అనివక్కాణించుటయు గృధ్రం బాత్మగతంబున ౫౭౯

ఆ॥ "నాసమీపమునకుఁ దా సుహృద్వ్రతముగా వచ్చినాఁడు కాన వాస్తవముగ
చేతనైనయంత చేయనా నుపకార మితని. కిట్లు చావనీయఁదగదు." ౫౮౦

వ॥ అనిచింతించి దాక్షిణ్యసహితంబై యింద్రద్యుమ్నునితో నిట్లనియె. ౫౮౧

-: మార్కండేయాదుల కింద్రద్యుమ్ను నెఱింగినతాఁబేలు కనఁబడుట :-

క॥ "నిప్పులలోపలఁ బడకుము యెప్పుడు. నామాటవినుమ. యింద్రద్యుమ్నున్
తప్ప కెఱింగినవానిం జెప్పెద. నాకంటె నతఁడు చిరజీవి యగున్." ౫౮౨

వ॥ అనియిట్లు వచించుటయు మఱియు నింద్రద్యుమ్నుండు ౫౮3

క॥ "ఎవరయ్యా నీకంటెను భువి వయసునఁ బెద్దవాఁడు? పూర్తిగ దీనిన్
శ్రవణింప వేడుకయ్యెడు. వివరింపుము గృధ్రరాజ! వేగమ నాకున్" ౫౮౪

వ॥ అని యడుగుటయు గద్దయిట్లనియె.

క॥ "కలదల మానససరసున బలువగు తాఁబేలు దానిప్రాయము నాకున్
దెలియదు. మంథరకాహ్వాయ. మిలనది యెఱుఁగంగవచ్చు నింద్రద్యుమ్నున్."

వ॥ అనియిట్లు వాక్రుచ్చుటయు మార్కండేయుండుమున్నగు మువ్వురను బావ
సంసిద్ధమైన క్ష్మాపాలుం గనుంగొని ౫౮౭

శా॥ "ధీమంతుండగు గృధ్రరాజునుడి యెంతే యుక్తమైయున్న. దా
తామేలున్న సరస్సు దగ్గఱకు సోత్కంఠంబుగం బోద. మీ
బామింకన్ విడిపోవుఁ దప్పక మహాభాగా! వ్యథన్ వీడుమీ.
శ్రీమత్త్వంబున కాదికారణ మనిర్వేదంబయం డ్రిబ్బుధుల్" ౫౫౯

వ॥ అనినవిని యాపుడమిఱేఁ డతికష్టంబున మరణంబునుండి బుద్ధి మరల్చుకొని యందఱితోడను గంధమాదనపర్వతంబునుండి పయనమై రైదుగురును నాకాశ మార్గంబునం గ్రమముగా మానససరస్సమీపమునకుఁ బోవుసమయమునం దా కూర్మంబు యాదృచ్ఛికంబుగా వేఁడిమి ననుభవించుటకు నీటినుండి నిర్గమించి యుండియు వచ్చెడివారి నెల్లరం దడవు వీక్షించి తెలిసికొని పరాఙ్ముఖంబై మగుడ జలంబున డాఁగుటకుఁ జనుట తిలకించి గృధ్రిం బిట్లనియె.

క॥ "ఓ మహామిత్రమ! ననుఁగని యూహా! అటు మొగము వెట్టె దదియేమయ్యా?
గేహాగతుఁడగునీచుఁడె స్నేహితుఁడటు సజ్జనులకు క్షితిఁ బూజ్యుండా" ౫౬౦

వ॥ అని యిట్లు వాకుృచ్చుటయు నక్కమఠంబు జలంబులందుండియె తలమాత్రము వెళ్ళఁబెట్టి సవినయంబుగా గ్రద్దం గనుంగొని ౫౬౧

చ॥ "నినుఁగనికాని లేక మఱి నీ వెనువెంటనువచ్చు మువ్వురన్
గనుగొనికాని యేత దుదకంబున నేను శరీరగోపనం
బొనరిచియుండ. విన్మ విహగోత్తమ! ఐదవపూరుషుం గనుం
గొని భయమంది యీవిధము గుట్టుగనుండఁగ నీటఁ జొచ్చితిన్. ౫౬౨

క॥ ఇంద్రద్యుమ్నుండను నృపచంద్రుం డితఁ. డితనిచేత సంతతమును బ
క్షిందర్! మును పాచరితములు రంద్రింబుగ నధ్వరములు రోచకపురిలోన్. ౫౬౩

క॥ పిఁపంతయుఁ గాలె నిదంభూపతికృతయజ్ఞవహ్నిఁ బూర్వమునా. కా
రోపితయశుఁడగు నితని సురూపము గన భయము మరల రూపము దాల్చెన్"

వ॥ అని వచించుచుండ బ్రహ్మపనుపున దివంబునుండి దేవదూత వచ్చి ౫౬౪

ఉత్సాహము॥ "రమ్మరమ్మ బన్మకడకు రాజఋషివరేణ్య! నీ
విమ్మహిం ద్వదీయకీర్తి యింతయుండినను సమ
గ్రమ్ముగన్ స్వలోకమునకు రయమ తోడితెమ్మటం
చమ్మహాత్ముఁ డాజ్ఞయిచ్చె. నట్లుగాన లెమ్మికన్. ౫౬౬

క॥ ఆరోహింపు విమానము త్మ్మరమణా! తద్విరించిసమ్ముఖమునకున్
చేరిచెద నిన్నుఁ గొనిచని. ఆరయ దుర్లభము పరుల కాలోక మహా!" ౫౬౭

వ॥ అనివకాృణించుటయు నింద్రద్యుమ్నుం డిట్లనియె.

సీ॥ నాకీర్తి తానెఱుంగక కొంగఁ గలపిన ధన్య మార్కండేయ తాపసుఁడును
తాను నెఱుంగక తనకంటెఁ బెద్దయౌ ఘూకముం జూపిన కొంగదణియు
తనకును నీచెయ్యి తరముగానిదియాటఁ గ్రద్దఁ బ్రశ్నించిన కౌశికమును
తత్త్వం బెఱింగిన తాఁబేటి చెంతకు నిందఱం జేర్చిన గృధ్రపతియు
నాదుకీర్తిఁ బ్రకటించి యైదుగురిని రమణ బ్రతికించినటువంటి కమఠవరము
నైదుగురు నైదుప్రాణంబు లరయ నాకు. వారుగా వచ్చెదను. రాను వారివిడిచి

వ॥ అనిపలుకుటయు దేవదూత ౬౧౦

క॥ "వీరందఱు శివగణములు. చేరిరి మునిశాపవశత క్షితితలమునకున్
భూరమణ! ఉమారమణు హజారముఁజొచ్చెదరు మరల శాపాంతము కాన్.

ఆ॥ కాన వీరివిడిచి గ్రక్కున రమ్ము పోవుదము భూప! బ్రహ్మపదమునకును
అభవుని జేచి వీర లన్యత్ర యరుగుట కిష్టపడరు చెప్ప నేమికలదు?" ౬౦౨

వ॥ అనినొడువుటయు వెండియు నింద్రద్యుమ్నుం డిట్లనియె. ౬౦౩

ఉ॥ "ఈవిధమైన నింక నట కే నరుదేరను నీవు వెళ్లిపో
మ్మేవిధ మేనుగూడఁ బ్రమథేశుగణంబును గాఁగలాఁడనో
ఆవిధ ముద్యమింతు. స్థిరమా యెట నెన్నిదినంబులున్న? ఎ
ప్డో వసుధాస్థలంబునకు నూర్ధ్వపతు ల్పడనెట్టకుందురే?"

వ॥ అనియిట్లు వాక్రుచ్చుటయు దేవదూత. మొగము చిన్నఁజేసికొని సవిమానంబుగా
బ్రహ్మలోకంబునకు వెడలిపోయె. ఇంద్రద్యుమ్నుండు సవినయంబుగాఁ గూర్మం
బుదిక్కు మొగంబై. ౬౦౫

ఆ॥ "చెప్పుము కూర్మరాజ! స్వీయమహాకర్మంబు. ఎట్టులింతప్రాయ మేరుపడియె?
ఏమికర్మమీవు కామించి చేయ నీకమరతనువు నీకు ఘటనమయ్యె?" ౬౦౬

వ॥ అనియడుగుటయుఁ దాఁబే లిట్లనియె. ౬౦౭

తే॥ "నేఁ జమత్కారపురిని శాండిల్యుఁడనెడి బ్రాహ్మణులపిల్లవాఁడ భూపాల! తొల్లి
కట్టినాఁడను గుడియొండు కాలినట్టియుటికెలను బెట్టి యాటలాడుట నొకపుడు.

మ॥ అట జాగేశ్వరలింగముం గ్రమముగా నారోపితంబయ్యె. ఆ
దట భక్తిన్ సహడింభకుండనగుచుం దల్లింగపూజన్ మహో
ర్చ్ఛటిఁ గావించితిఁ బ్రత్యహంబు నిదియున్ బాల్యంపుఁగ్రీడాలి నొ
క్కటి. విధ్యుక్తమునన్ సమంత్రకమునుం గా దెంచిచూడన్ విభూ!

క॥ ఒకకాలంబున జీవములకుఁబాసి జనించియుంటి లలి వైదిశనా
మకపురమున విప్రుఁడనై. ప్రకటితమైయుండె నెడఁదఁ బ్రాగ్జనివిధమున్.

ఉ॥ అందున నేను శంకరునియం దతిభక్తిగలాఁడనౌచు నం
దందుఁ జరించి కొంతధన మార్జనచేసి యొకాలయంబు బి
ట్టందముగా రచించితిని. అందొకలింగము నిల్పి ప్రత్యహం
బుం దగఁబూజసేయుచును బుచ్చితి నిట్లొకకొంతకాలముల్. ౬౧౧

సీ॥ బ్రహ్మచర్యమె పరిపాలించితినిగాని పెండ్లాడి బిడ్డలం బెంచనైతి.
భిక్షాన్నమునసె సంప్రీతిఁజెందితిఁగాని పాయసాదుల నాసఁజేయనైతి.
బ్రహ్మవిద్యనె శ్రద్ధఁ బఠియించితినిగాని యల్పవిద్యలజోలి కరుగనైతి.
పరశివునే యెప్డు భజియించితినిగాని తద్భిన్న మాత్మలోఁ దలఁపనైతి.
తత్ప్రభావమునను దదనంతరభవంబునందు సార్వభౌముఁడైతి నేను.
పొసఁగియుండెనపుడు పూర్వజన్మజ్ఞాన మవనిపాల! ఏమియనఁగవలయు ?

కం॥ అంతటఁ గైలాసాచలమంతంత మహాలయంబు లస్మద్రాజ్యం
బంతటఁ గట్టించి యుమాకాంతుఁ బ్రతిష్ఠించి పూజఁగావించితి నేన్. ౬౧౩

ఆ॥ అట్లుచాలకాల మర్చింపనర్చింప సంతసించివచ్చి శంకరుండు
నగు మొగంబుతోడ ననుఁగాంచి రాజర్షి! ఎంతయును మ్రొక్కి నిట్టులనియె.

కం॥ "జయదత్తపార్థివోత్తమ! అయినది సంతృప్తి నాకు. అడుగుము నే నే
మి యొసంగవలెనో. తావకమయిన మహాభక్తి కేమిడైనను నీనా." ౬౧౪

చం॥ అనియిటు చంద్రచూడుఁడు దయన్ వచియింపఁగ దోసిలొగ్గి యొౌ
వనసహితంబుగా మృతివివర్జముగా మన వేడుకొంటి. ఓ
దినమణితేజ! వల్లెయని దృష్టిపథంబునుదాఁటె నాతఁ. డే
మనివచియింతు? అంతఁ బ్రమదాంబుధివీచుల నోలలాడుచున్. ౬౧౬

ఆ॥ ఇచ్ఛవచ్చినట్టు లే జరామరణముల్ లే కకంటకముగ లోకమందు
తిరిగి పెద్దప్రొద్దు స్త్రీమోహమునఁబడి మఱచితిని సకాలహరసమర్చ. ౬౧౭

ఉత్సాహము॥ కానఁబడినయట్టి యందగత్తెనెల్లఁబట్టి నే
నూనశరునియాహవమునఁ జొక్కి చొక్కఁజేసితిన్.
మానవులకు శాసకుఁడను. మఱియు మృత్యుభయములే.
దోనరేంద్ర! ఏమియడ్డమున్న దుర్వి నాకికన్. ౬౧౮

శా॥ ఆదుర్మార్గము సాగుచుండుటయు హాహాకారముల్వ్యాప్తిని
ర్వేదంబొంది యముండు రుద్రకడకున్ వే పోయి కేల్మోడ్చి "ఓ
హోదేవా! జయదత్తుపూజలకు నీ వుల్లంబునన్ మెచ్చి సో
న్మాదుండైమన నిత్యయౌవనునిగం గావించి తింకేమనన్? ౬౧౯

కం॥ వాఁ డాయౌవనమదమునఁ జేడెల బల్మిమెయిఁ బట్టి చెఱచుచునున్నాఁ
డేదం బాతివ్రత్యము చూడంబడ దేఖగలదు క్షోణి మహేశా! ౬౨౦

క॥ సహజంబుగఁ గాకున్నను మహిపతిభయమున జనం బమార్గగమయ్యెన్.
తుహినాంశుధర ! భయంపడఁ డహాహా ! నా కించుకయును నతఁ డేమందున్.

క॥ కావున భూలోకంబున యావద్ధర్మంబు నష్టమగులోపల నే
ఆవసుధేశుని దుర్నయ మీవు నివారింపవలయు నీశ్వర ! కరుణన్" ౬౨౨

మ॥ అని వాక్రుచ్చుటయున్ మహాగ్రహముతో నన్వీతుఁడై శూలి నన్
తనసాన్నిధ్యముఁ బిల్వఁబంచి వెస భీతస్వాంతతన్ దోసిలో
గ్గి నిజాంఘ్రిద్వయి వ్రాలుచున్ వణఁకుచున్ ఖేదంబుగావించుచు
న్నను శాంతింపక శాపమిచ్చె నెపుడుం దాఁబేలనై యుండఁగన్. ౬౨౩

చ॥ పదపడి దైన్యమూని కడుఁ బ్రార్థనసేయఁగ నెట్టకేల కా
సదయుఁడు షష్ఠికల్పమున శాపవిముక్తినిబొంది క్రమ్మఱన్
మొదలిటిమేను బొల్చి తన ముఖ్యగణంబులలోన నుండఁగన్
ముదలయొసంగె. కూర్మమయి పోయితిఁ దక్షిణ మంబురాశికిన్. ౬౨౪

ఉ॥ పోయి సదా తదంబువులఁ బొక్కుచునుండఁగ నుర్వి కొక్కటన్
రాయఁడవైతి వీవు. సవనంబులొనర్పఁదలంచి దీర్ఘపుం
గాయముతోడ నబ్ధియుదకంబుననుండిన నన్నుఁదెచ్చి య
త్యాయతమా ప్రదేశమొక డారని స్థాపనఁజేసి తచ్చటన్. ౬౨౫

ఉ॥ స్థాపితు నన్ను మంత్రముల స్తంభనఁజేసి చలింపకుండఁగన్
వీఁపునవేదులేర్పఱచి వేల్చి చొనర్చితి వేలజన్నముల్.
క్ష్మాపతి ! దగ్ధమయ్యె నధికంబుగ నాదుశరీర. మెంతొ సం
తాపముఁజెందుచున్ బహుదినమ్ములునుండితి నివ్విధంబునన్. ౬౨౬

ఆ॥ ఎట్లు తొల్లి పాప మేఁజేసియుంటినో యట్లు మరలఁ దాప మనుభవించి
ప్రమథనాథుకరుణఁ బ్రాణాలతోమాత్ర మున్నవాఁడ. వింటె యోనరేంద్ర !

ఆ॥ హరునియలుకవలన నయ్యది యంతయు ననుభవింపవలసె. అంతఁగొంత
వడికి నీవుపోతి వనజాసనుని టెంకి. కిల సమస్త మయ్యె జలమయంబు. ౬౨౮

తే॥ వసుధ యవ్విధ మేకార్ణవం బగుటయు నటనటం బ్లవమానుఁడనగుచు నేను
మానససరస్సుఁజేరితి మానవేంద్ర ! ఏఁబదియునాఱుకల్పంబు లిపుడు నాకు.

ఉ॥ నాలుగుకల్పము ల్గడచినం గమఠత్వము వాయు నింక భూ
పాల ! మదానుపూర్వ్యమిది. ప్రాక్తనమైన భవన్మఖానల
జ్వాలలు నేఁటికిం గనులఁ బ్రాకినయట్టులె యుండె. కావునన్
నీళులలోపలం బడితి నే నిన్నుఁ గన్గొని భీతిఁజెందుచున్. ౬౩౦

క॥ పగవాఁడవె నీ. వైనను స్వగృహంబున కతిథిగాఁగఁ జనుదెంచితి. దే
నిగుఱిచి వచ్చితొ చెప్పుము. సుగుణాన్విత! శక్యమైనచోఁ గావింతున్. ౬౩౧

కం॥ నిను గొనిపోవ విమానమె చనుదెంచె. మఱేల చనవు స్వర్గంబునకున్?
జనపతు లిందుల కేకద పొనరింతురు ధర్మములను బుడమి దునీఁడా!" ౬౩౨

వ॥ అనియిట్లు వక్కాణించుటయు నింద్రద్యుమ్నుండు ౬౩౩

కం॥ "స్వర్గాదులనుండి వియన్మార్గంబున వచ్చి మరల మహిఁ బడవలె. త
ద్దుర్గతులు నాకువల. దపవర్గముగుఱిచియె యత్నింతు వచ్చెదిదనుకన్. ౬౩౪

కం॥ గేహంబునకరుదెంచిన దేహుల యాహితము నీవు తీర్చెదుకద! ఓ
హాహాహా! నీకంటెం బెదయా హితుఁడుండిన వచింపు మటులైన వెసన్"

వా॥ అనియడుగుటయుఁ గూర్మం బిట్లనియె. ౬౩౬

తే॥ "లోమశుండను బ్రహ్మర్షి భూమిపాల! ఒక్కఁడున్నాఁడు నాకంటె నుర్విఁ బెద్ద
అతని విన్నాఁడ-కన్నాడ. అల నదీతటంబునందున్న వాఁడు యోగంబువట్టి."

వ॥ అనియిట్లు వాక్రుచ్చుటయు మఱియు నింద్రద్యుమ్నుండు ౬౩౭

కం॥ "అటులైన రండు పోదము తటుకున నందఱముఁ గలసి తన్మునికడకున్.
"పటుకాయ! ఇంతకాలం బెటుబ్రతికి" తటంచు నడిగి యెఱుఁగుద మంతన్."

—♦ ఇంద్రద్యుమ్నాదు లార్గుఱును లోమశునొద్దకుఁ బోవుట ♦—

వ॥ అని యందఱుం గూడి యాకాశపథంబునం జని ౬౩౮

సీ॥ పర్ణాస్తరణమైనఁ బైభాగమున లేక యుర్విపైఁ గూర్చుండియున్నవాని
పూని యుచ్చైర్ఘోషమున సస్వరంబుగా స్వాధ్యాయపాఠంబు సలుపువాని
శ్రద్ధాసమేతుఁడై సమిధాజ్యములతోడ వీతిహోత్రమునందు వేల్చువాని
గడ్డిపోఁచల సవ్యకరముచే నీడకై గొడుగుగం బైఁ బట్టుకొన్నవాని
అక్షమాలను గుడిచేతియందుఁ దాల్చి యెంతయును నిష్ఠమై జపియించువాని
బ్రహ్మచర్యాదితపముల బలుశ్రమము సహించువాని మహాత్ముని గాంచిరపుడు.

వ॥ అట్లు కాంచి యమ్మహాత్మునకు వలగొని కూరుచుండుటయు నాతండు
స్వాగతంబిచ్చి. ౬౪౧

ఆ॥ "ఎవరు మీరు? లిచటి కేటికేతెంచితి? రున్నపని యొనర్పనుంటిఁగాన
సకలమును రయంబ చక్క వచింపుఁడీ నరవియచ్చరాంబుచరములార!" ౬౪౨

వ॥ అని ప్రశ్నించుటయుఁ గూర్మంబిట్లనియె. ౬౪౩

కం॥ "ఈయనఘాత్ముఁడు మార్కండేయాహ్వయబ్రహ్మఋషి. మునిప్రవరా వి
న్మాయుస్సు కల్పసప్తక. మీయేలిక యితనిచెంత కేతెంచి మొదల్. ౬౪౪

కం॥ "ఇంద్రద్యుమ్ననివార్త మునీంద్రా! ఎఱుఁగుదె" యటున్న నెఱుఁగక తనకం
టెం బ్రిచతుఃకల్పాయుస్సాంద్రంబగు నీబకంబు సవిధముఁ జేర్చెన్. ౬౪౫

చ॥ అతఁడు నెఱుంగ కిమ్మునివరావనిపాలుర నిర్వ్వరన్ సమా
దృతిఁదనకంటెఁ బెద్దయగు నేతదులూకముచెంత కేంతయున్
దృతముగఁ దోడితెచ్చుటయుఁ దోడ్కొనివచ్చె నతండుగూడఁదా
నతని నెఱుంగ కింకను జిరాయువటంచును గద్దపాలికిన్. ౬౪౭

క॥ ఏఁబదియునాఱుకల్పములే బ్రదికెనుగాని యతఁడు నింద్రద్యుమ్నున్
తాఁబొడగాంచియెఱుంగం డో బుధ! ఆ కారణముననుండి రయముగన్ ౬౪౮

ఉ॥ నేఁ దనకంటెఁ బెద్దనని నిక్క మెఱింగినమిత్రమాటచే
నాదెస కవ్విహంగమము నల్వురఁ దోడ్కొనివచ్చె. వచ్చిన
య్యైదుగురున్ సుదూరమునయందువసించుచునుండఁ గానె యీ
ష్మాదయితుం డెఱుంగఁబడెఁ జక్కఁగ లోమశవానిచంద్రమా! ౬౪౯

క॥ ఇంద్రద్యుమ్నుం డితఁడె మునీంద్రా! నిక్కమిది. పూర్వమెంతయు నీరా
ట్చంద్రుండు పుడమికిందను నం ద్రియిమంత్రముల బంధనంబొసరిచి తాన్

ఆ॥ మీఁద వేదికలను మిక్కిలి వేయించి హోమమాచరించె నో మునీంద్ర!
తన్మఖాగ్నిచేత దగ్ధంబు మత్పృష్ఠ. మాభయమున నీళ్ళయందుఁ బడితి. ౬౫౦

ఆ॥ న్యాయనిష్ఠురంబులాడు నీగ్రద్దకుం గలవిధంబునెల్లఁ దెలిపినాఁడ.
ఇంతలోన నచటి కేతెంచెను విమాన మూర్ధ్వలోకముననునుండి యార్య! ౬౫౧

ఉ॥ వచ్చినయవ్విమానమును వైళమ మమ్మలవీడి యెక్కఁ డీ
సచ్చరితుండు. పోవఁ డల స్వర్గముగూరిచి. ప్రశ్న సేయ న
స్మచ్చిరజీవితంబుమితి చక్కఁగఁజెప్పితి. అంతకంటెనున్
హెచ్చగునాయువున్న యతనిం గనఁగోరిన నిన్నుఁజూపితిన్. ౬౫౩

క॥ కావున నిన్నిపు డేతజ్జ్యావిభుఁ డెదియడుగఁగలఁడో యద్దానికి నో
పావనచరిత! సదుత్తర మీవలె నీయాఱుగురును గృతకృత్యులుగాన్” ౬౫౪

వ॥ అనవుడు లోమశుం డింద్రద్యుమ్ను దిక్కుమొగంబై ౬౫౫

ఆ॥ “అడుగుమడుగుమయ్య యనఘ! ఇంద్రద్యుమ్న ధరణిపాల! అడుగఁదలఁచియున్న
అడిగినది యవశ్య మరసి వక్కాణింతు. ఏలసంశయించె దింక నీవు ?”

వ॥ అనివచించుటయు నింద్రద్యుమ్నుండి ట్లనియె. ౬౫౬

తే॥ “మట్టమధ్యాహ్నమం దీవు బట్టబయట నెండకాలంబునం దిట్టులుండినావు.
మంచిగృహమునుగట్టింప మతి ప్రయత్నమేల కావింపవైతి మునీంద్ర! చెపుమ”

వ॥ అనియిట్లు ప్రశ్నించుటయు నాలోమశమహాముని ౬౫౭

ఆ॥ "[illegible]! తనువు శాశ్వతమైనచో నిల్లుకట్టవచ్చు నిందుకొఱకు.
బ్రతుకు క్షణముగాఁగ బరికించి చూడంగ. ఇట్టిదానికింక నేటి కిల్లు?"

వ॥ అని నారదుఁడు చెప్పుటయు వెండియు నింద్రద్యుమ్నుం డిట్లనియె. ౬౬౧

ఆ॥ "అనఘ మునివరేణ్య యుండుదు వింకఁ బెను వయసునందుఁ బెద్దవాఁడవీ వ
టుంటి వినుటఁ జేసి యార్య! భవద్దర్శనంబుఁ జేయ వచ్చినాఁడ నేను." ౬౬౨

వ॥ అనియిట్లు నారదుఁడు పలుకుటయు మఱల లోమశుండు ౬౬౩

కం॥ "బ్రహ్మకు నొక కల్పంబునకు నా కొక రోమంబు వరుస నూడును నా కి
ల్లేటికి యున్నను నీకొక్కయము గూడ నూడు నింద్రద్యుమ్నా! ౬౬౪

ఆ॥ కనుక నా శరీరమున రోమపత్తంబగు పఱ్ఱి కాలమును ధరాధినాథ!
ఇంతకాలమునకు నే నిల్లుగట్టుట వ్యర్థమింపనైతి నుర్వియందు." ౬౬౫

వ॥ అని చెప్పుటయు నింద్రద్యుమ్నుండు మఱియు నిట్లనియె. ౬౬౬

కం॥ "ఇట్టి దీర్ఘాయుష్యము గలుగుట కేట్టి సుకర్మంబుఁ జేసి తీవు మహాత్మా!
ఏట్టిదో దానంబన్నము ఏట్టిదో లేదనక తపము నెంపొనరించితో". ౬౬౭

వ॥ అనుటయు లోమశుండు ౬౬౮

లోమశుని పూర్వవృత్తాంతము

ఉ॥ "నేనొక శూద్రుఁడను మును పునిర్ధనుఁడం. దినమైన లేక యా
చ్ఛాదన మరించుచుం జనితి సుస్థితమంబగు హాటకేశ్వరం.
బా నిరుపద్రవంబయిన హాటకనాథుని క్షేత్రభూమి నీ
శానునిలింగ మొక్కఁ దోరపక్కఁ దగ్గాతము చూడఁగల్గితిన్. ౬౬౯

ఉ॥ మాఁచుటలోన పల్లవగు హస్తజలంబులు తెచ్చి లింగమున్
శాఁచి యభిమానము గడిగినాఁడను. తామరపూలచేత వి
ప్రావధిగ నలంకృతింగను. అంత క్షుధాతురతన్ మటొక్కచో
నే దనంబోయి తొల్లి విడిచితిఁ బ్రాణము లేమి చెప్పుదున్. ౬౭౦

శా॥ దేవా నాశ్చ సమూలకంబుగ ధరిత్రీశాన! నేనంత ధూ
తాత్మన్ బ్రాహ్మణజన్మమొంది స్మరింపఁ బూర్వజ్ఞానమున్
తా శోభిల్లె తదీయ పిత్రగణముచేతన్ నన్నుఁ గన్నయ్య నా
కీశాసుండని పేరుపెట్టుకొని యుంతేనిం బ్రమోదంబునన్. ౬౭౧

ఉ॥ పెంచెనుగాని నేనపుడు పెప్పపె మెమ్మమె తప్ప నంతకున్
మంచిగ మాటలాడుటకు మానసమొప్పక యుంటి తండ్రి చే
యించెఁ జికిత్స లెన్నియొ. వ్యయించెను మందులకై ధనంబు. ఇ
ప్పించెను మంత్రతీర్థములు పెద్దలఁ బిల్చియుఁ జేసె నేమనన్. ౬౭౨

ఉ॥ నాతలిదండ్రు లిర్వురును నాకొఱకై పడు పాటులెల్ల నా
కాతతపస్యకారణములై కనుపట్టుచునుండె-అంతఁ బ్రి
ద్యోతితమౌచు యౌవనము తోఁచుడు నొక్క నిశీథమందు ని
ర్భీతిని వారలన్ విడిచిపెట్టి వడిం జనుదెంచితిన్ విభూ! ౬౭౩

ఆ॥ సంతసించుచంత సర్వదా బ్రాహ్మణీతీర్థసలిలములను దెచ్చి భక్తి
నే నొసర్చినాఁడ నీశాను నభిషేకముం ద్రికాలముల నరేంద్రచంద్ర! ౬౭౪

సీ॥ నీవారధాన్యము ల్నేఁ బక్వమొనరించి తిన్నవాఁడనుజుమీ కొన్నినాళ్ళు.
అల నక్కదోసకాయలఁ గోసికొని తిని యున్నవాఁడనుజుమీ కొన్నినాళ్ళు.
బదరీఫలంబుల భక్షించుచును నహోయున్నవాఁడనుజుమీ కొన్నినాళ్ళు.
అవని రాలిన యాకు లాహారముగను గైకొన్నవాఁడనుజుమీ కొన్నినాళ్ళు.
మఱి శిలోంఛవృత్తి కర మవలంబించి మన్నవాఁడఁజుమ్మి కొన్నినాళ్ళు.
కష్టమనక యిట్లు కావించి తనుయాత్ర శివుని గొలువఁ గొలువఁజవర కతఁడు.

చం॥ దరిసెనమిచ్చి మేఘునినదంబుననొప్పెడివాక్కుతోడ "నీ
జరిపినపూజనంబునకు సంతసమొందినవాఁడ వత్స! దు
ష్కరమగుకార్యమేనియును సల్పెద. యుష్మదభీష్ట మేదొ స
త్వరముగఁ జెప్పు"మంచనుడుఁ దచ్చరణంబులవ్రాలి నే నటన్. ౬౭౬

తే॥ పేరెలుంగున నానాప్రకారములుగ సన్నుతుల్సేయుచును "నన్ను జరయు మృతియుం
బొరయకుండంగఁజేయవే హర!" యటంటి ఈశ్వరుండంత ననుఁగూర్చి యిట్టులనియె.

తే॥ "ఎవ్విధమునను నమరత్వ మిలను లేదు. కాన నీజీవితమున కేదేని వత్స!
ఒక్క మర్యాదయొనరింపుమోయి. నేను దానికిన్ సమ్మతింతును దప్పకుండ."

చం॥ అనియిటు లాజ్ఞయిచ్చుటయు నంజలిచేసి "మహేశ! విన్ము నా
మనవి ఒకొక్కకల్పమున మత్తనురోమ మొకండొకండు భూ
మిని బడిపోవుఁగాక. ఇటుమెల్లగ నన్నియు నూడిపోవుడున్
గొనకొని యుష్మదీయగణకోటిని జేరిచికొమ్ము నెమ్మి నన్." ౬౭౯

కం॥ అనవుడు భగవానుఁడు ననుఁ గనుగొని "అట్లెయగుఁగాక. కమలాసనము
ఖ్యనిలింపులు కాలత్రయమునఁ గొలిచెడి నాదులింగమును నీవింకన్. ౬౮౦

తే॥ బ్రాహ్మణీతీర్థజలముల బాగుగాను నిత్య మభిషేకపుంగ్రియ నెఱపుచుండు
మంత. నాకొక్క మహారాత్ర మెంతయగునొ యంతయాయువు గలవాఁడ వగుదువీవు.

కం॥ ఇతరుండైనను నన్నిటుఁ బ్రతిదిన మభిషిక్తుఁజేసి పరిపూజింపన్
గతపాపుఁడగు. ఒకపుడును నతనికి నపమృత్యువుండ దవనీవిబుధా! ౬౮౨

ఆ॥ మచ్ఛరీర మొక్కమరి పూజచేసినన్ బ్రహ్మతీర్థమందుఁ బరఁగుచున్న
మధురవారి యొక్కమరి గ్రోలినను దత్క్షణంబ పాపమెల్ల నాశమొందు." ౬౮౩

క॥ అని యానతిచ్చి యాతఁడు చనె నదిమొదలిచట నేను శంకరలింగం
బును బూజించుచునుంటిని. కనుకనె నే నింతయాయువుగలవాఁడయితిన్. ౬౮౫

ఆ॥ శివునికృపయె నాదు చిరజీవనమునకు హేతు. వింతెకాని యింతకంటె
యితరమైన హేతు విసుమంతయును నుండ దో మహీశ! చెప్ప నేమికలదు?"

వ॥ అని వచించుటయు నింద్రద్యుమ్నుండు ౬౮౬

క॥ నేనును నీతోపాటుగ మానివరా! కొలుచువాఁడ మతి యీలింగం
బీనిర్మలదేశమువిడి పోనెచటికి. ఇద్ది నాదుపూనికి వినుమా" ౬౮౭

వ॥ అని నొడువుటయు లోమశుండిట్లనియె. ౬౮౮

ఆ॥ అట్లెయాచరింపుమయ్య యింద్రద్యుమ్న! అభిమతార్థసిద్ధి యగును నీకు.
దుర్లభార్థమెద్ది ధూర్జటిభక్తులై యుండునట్టివారి కుర్వియందు? ౬౮౯

క॥ నాడీజంఘప్రముఖుల నేఁడే పొందనుము సొంతనిలయమ్ములకున్.
నాదగ్గఱఁ దాఁబేటిం గూడుకొని వసింపుమీవు కోరిక దీరన్" ౬౯౦

వ॥ అనియిట్లు వాక్రుచ్చుటయును మార్కండేయ నాళీజంఘాదు లందఱును
నింద్రద్యుమ్నదిక్కు మొగంబై ౬౯౧

ఆ॥ "అరుగ మేముగూడ నవనీశ! నినువినా మానివాసములకు మరలనిపుడు.
ఈవు పూజచేయు నీలింగమున కేముఁ బూజచేయుచుందు మోజ నిటనె" ౬౯౨

—♦ బకాదులకు నారదుండు కనఁబడుట. ♦—

వ॥ అనిపలికి యందఱును లోమశు నాశ్రమంబునం దాలింగంబునకుఁ ద్రికాలం
బులయందును బ్రాహ్మణీతీర్థజలంబులచే నభిషేకించుచును బద్మంబులచేఁ బరిపూ
జించుచును నివసించి కొంతకాలంబునకుఁ దీర్థయాత్రాప్రసంగంబున నం దరుదెంచిన
నారదమునిం బొడగాంచి యర్ఘ్యపూజ లాచరించి విశ్రాంతుండైన పిమ్మట వినయ
సమేతులై ౬౯౩

ఆ॥ "కొంగమొదలుకొని విహంగమత్రయముఁ దాఁబేలుఁ బూర్వమందు శూలిగణము
లేము నలువురము మునీంద్ర! శాపభ్రష్టులమయియుంటి మిట్లు లలిని వీడి.

తే॥ అనఘు సంవర్తు దర్శన మాచరింప శాపమోచనమగునంచు స్వాంతములను
గంపెడాశ మహామునీ! కలదుమాకు. తెలియదొక్కింతయేని యాయనఘు నునికి.

సీ॥ ఎట్టిరూపముతోడ నిమ్మహీస్థలమునం దతఁడుండునయ్య యోయజతనూజ!
ఎంతయెత్తుననుండు నేమి గుర్తించుట కాపారికాంతి యోతాపసాగ్ర్య!
ఎటువంటినడతతో నీ నిరాహారి తా సంచరించుచునుండు సంయమీంద్ర!
ఏమహాస్థలమునం దెంతయు నాసక్తి నతఁడు వర్తించు మున్యగ్రగణ్య!

ఆతఁ డేచటనున్న యది నీ వెఱుంగుచోఁ దెలియఁజెప్పుమయ్య కలహాభోజి !
నీవుఁ దెలియకుండ నేకొంచెముం ద్రిలోకములలోన నుండ దమరవరాని!”

వ॥ అనియడుగుటయు నతం డిట్లనియె. ౧౯౮

క॥ “బాగుగ నెఱుఁగుదు నే నాయోగిని సంవర్తనాము. ఒరు లెల్లెఱుఁగం
గాఁగలుగుదు రెల్లప్పుడుఁ దా గుప్తాచారుఁడై యతండు వసింపన్. ౧౯౯

సీ॥ కట్టుపుట్టముగూడఁ గడకుఁద్రోసి యతండు తిరుగుచుండును సదా దిస్సమొలను
ఒడలినిండ నతండు చెడుమలంబును బూసి చరియించుచుండు నసహ్యముగను.
అన్వహం బతఁడరణ్యమునందె మౌనియై వర్తించు నది యొక్క వ్రతముగాఁగ.
అనవరతం బతం డవధూతయై తెన్న నాత్మలోపల నైక్యమగుచునుండు.
కుతపకాలమందుఁ గొన్ని వారాణసీభవనములను బాణిపాత్రుఁడగుచు
భిక్షమెత్తి యతఁడు పిమ్మట సాయాహ్న మరుగుచుండునడవి కనుదినంబు.

క॥ ఆపురవరమునఁ దాద్రుగ్రాహిపులు నూఱులును వేలు కొమరారెద. రీ
తాపసవర్యునియందు విరూపంబగులక్షణంబు రోయఁగవలయున్. ౨౦౦

శా॥ కాశీపట్టణరాజవీథి నడుమన్ గర్తంబుదీయించి యం
దేశిలంబు గణింపకుండఁ గుణపం బెట్లేని స్థాపింపుఁ డా
వేశంబందు జనంబు దానిఁ గనినన్. వేపూడిపింపుండు. వి
శ్వేశుండైన నెఱుంగకుండ నలుపుం డీచెయ్వి మీరందఱున్. ౨౦౧

శా॥ పీనుంగుండు నెఱుంగ కందఱును దత్పృథ్విన్ వెసం దాఁటిపో
దానిం ద్రొక్కఁడు దివ్యదృష్టిగలఁడై తానొక్క సంవర్తుఁడ
ద్దానన్ వాని నెఱింగి చెప్పఁడు భవత్తాత్పర్య. ‘మెవ్వాఁడు మీ
కే నిందుండు నెఱుంగఁజేసె’నన నన్నే చూపుఁ డమాత్మనికిన్. ౨౦౨

క॥ ఇపు డెటనున్నాఁడని యాతపసి నను న్మరలమరలఁ దా నడిగినచో
‘కృపనీసంగతి వాకొని యపుడే నిప్పలనుజొచ్చె’నని. ప్రతిచెప్పుఁడీ” ౨౦౩

వ॥ అనినవిని లోమశుండు మొదలుగా నందఱును దద్దర్శనలాలసత్వంబునఁ గాశీపురంబునకరిగి లోకు లెవరును నెఱుంగకుండున ట్లొకశవంబు నతిప్రయత్నంబున రాజవీథిం బూడిచిపెట్టి విలోకించుచు విదూరమందుండుటయు మహాత్ముండగు నారదుండు చెప్పిన చొప్పున వర్తిల్లు సంవర్తమహాముని కుతపకాలమం దటకరుదెంచి కుణపం బందుండుట దివ్యదృష్టిచే నెఱింగి క్షుత్పిపాసార్తుండై యుండియు శల్యంబులఁ ద్రొక్కనొల్లక మగిడిచనియె. అంత నాలోమశాదు లుండు ముందు మనుచును గరుణింపుమనుచును భాషించుచు నతనివెంటంబడిరి. అతండు వారల వెళ్లిపొండని భర్త్సించుచు నాయొద్దకు రావలదని దవ్వులకుఁ బరువెత్తి ౨౦౪

—♦ బకాదులు సంవర్తునితో భాషించుట ♦—

కం॥ "నాదుపరిస్థితి మీతో నేదురాత్మకుఁడు వచించె ? ఎఱుఁగం జెపుఁడీ.
బూదియొనర్చెద నస్మ న్మేదుర శాపాగ్ని దుర్వినీతుని వానిన్" ౨౦౫
వ॥ అనిపలుకుటయు వారలిట్లనిరి. ౨౦౬
కం॥ "నీ వీరూపుననుండుట దైవతముని నారదుండు తాఁజెప్పినవాఁ
డీవార్తఁజెప్పి వెంటనె పావకమునఁజొచ్చెనతఁడు పాప మదేమో ?" ౨౦౭
వ॥ అని యిట్లు వక్కాణించుటయు వెండియు సంవర్తుండు ౨౦౮
ఆ॥ "ఎవరు నెఱుఁగకుండ నెటనో గుప్తంబుగా మెలఁగునట్టినన్ను మీ కెఱుఁగఁ
జెప్పినట్టి యా మహితున కేఁగూడఁ జేయుశిక్ష యిదియె శీఘ్రముగను" ౨౦౯
వ॥ అని వాక్రుచ్చుటయు మఱియు వారలిట్లనిరి. ౨౧౦
ఆ॥ "మునివరేణ్య ! పెద్దప్రొద్దుననుండియు వెదకుచున్న మాకు విబుధవరుని
నేఁటికాలమునకు నిన్నెఱింగించెఁబో. ఇతరు లెవరుగూడ నెఱుఁగరింక. ౨౧౧
కం॥ ఎఱిఁగించి తత్క్షణము యా సురముని నిప్పుకలలోనఁ జొచ్చినవాఁ డి
త్తెఱఁగునకుం గల కారణ మెఱుఁగ మదెయ్యదియొ మేము ఋషికులచంద్రా !"
వ॥ అని యిట్లు వక్కాణించుటయు సంవర్తుండు ౨౧౩
ఉ॥ "ఏనును గిన్కతోడ శపియించుచునుంటి నిదేవిధంబుగన్.
తానె యటుల్పొనర్చుకొనె. దాన మదంతిక మీరలందఱున్
దేనినిగూర్చి వచ్చితిరొ తెల్పుఁడు వేగమ. ప్రాణయాత్రకై
ఈనగరంబునన్ బికిరమెత్తఁగఁ బోవలయున్ స్వయంబుగన్. ౨౧౪
చం॥ శవమును దీసవైచి గతశల్యమొనర్పుఁడు తోవ. లేనిచో
నవయ శపించువాఁడ మిము. నాస్థితిఁ జెప్పకుఁ డెరితోను. మీ
రవని మరుత్తభూమిపతి యధ్వరముం బొనరింపనెంచి తా
ను వెదకుచున్నవాఁడఁట ననుం బ్రతిఘస్రము నచ్చటచ్చటన్. ౨౧౫
కం॥ ఆయధ్వర మేమాత్రముఁ జేయింపను నేను. గురునిచేఁ ద్యక్తుండై
ఆతునసుతుండనగు నను రోయుచునున్నాఁడతండు రూఢిగఁ బుడమిన్" ౨౧౬
వ॥ అనవుడు వారలిట్లనిరి. ౨౧౭
తే॥ "కొంగ మొదలగు మేము నల్గురముగూడ బ్రాహ్మణుల శాపములనుండి భ్రష్టులైతి
మనఘ ! లోకత్రయార్చితులైనయట్టి ప్రమథగణముల మేము పూర్వంబునందు.

ఆ॥ ఇట్టులగుటఁజేసి యెంతయు వైరాగ్య మూనియున్నవార మోమునీంద్ర!
త్వదుపదేశమునను దచ్ఛాపమోచనం బగునటంచుఁ బ్రకృత మాగతులము. ౨౧౯

తే॥ కానఁ దిర్యక్త్వమునసుండి కావవలయు మమ్ము సంవర్తనామకమౌనిచంద్ర!
ఉంటి మెంతయొకాలంబునుండియిట్టు. లిపుడు నినుఁగలియుటకున్న హేతువిదియ”

వ॥ నావుడు సంవర్తుండు ౨౨౧

ఆ॥ “ అట్టులైనయెడల నల చమత్కారపురంబుఁగూర్చి చనుఁడు రయమ మీరు
భర్తృయజ్ఞుఁడనఁగఁ బ్రజల సందేహము తీర్చు చొక్కఁ డందుఁ దేజరిల్లు. ౨౨౨

చ॥ అతఁ డుపదేశమీయఁగలఁ డందఱ. కందునఁ దొంటి మీ యథా
స్థితమగురూపు మీరు వెసఁ జెందెద. రాతఁడు పూర్వమందు వి
స్తృత శ్రుతిశాస్త్రపారగుఁడు క్షిత్యమరాగ్రణి యాజ్ఞవల్క్యుఁ డా
చతురుఁడె భర్తృయజ్ఞుఁడన క్ష్మాస్థలిఁ బుట్టెను దాఁ గ్రమంబుగన్. ౨౨౩

కం॥ ఆరాధితయై భారతి చేరెను దద్భర్తృయజ్ఞ జిహ్వాగ్రమునం
దారాధించినవారల నేరీతిని విడువ దామె. ఏమనవలయున్ ౨౨౪

కం॥ ఆభర్తృయజ్ఞుచేతను నీభూప్రజకుంగలట్టి యే సంశయమున్
తా భగ్నంబగు. నీదృక్ప్రభవ మెవరికిని లేదు పరికింపంగన్” ౨౨౫

వ॥ అనినవిని యమ్మునికి మహామహురాచరితప్రణాములై యమ్మార్గంబునం బూడ్చియుంచిన పీనుంగుం దీసివైచి యందఱును చమత్కారపురంబున కరిగి వాస్తు స్థానపదతీర్థంబున వసించెడి భర్తృయజ్ఞు సందర్శించి నమస్కరించి వినయవినమితోత్త మాంగులగుచు ౨౨౬

ఆ॥ “ బ్రహ్మశాపమునను బక్షిత్వకూర్మత్వములను బొందినాము నలువురము
పార్శ్వచరులు మువ్వురు బహుపుణ్యవంతు లోయార్య! వారియాఖ్య లాలకింపు.

కం॥ ఆతఁడు మార్కండేయుం, డీతఁడు క్ష్మాస్థాలుఁడైన యింద్రద్యుమ్నుం
డేత ద్తృతీయుఁ డెంతయు ఖ్యాతుండగు లోమశుండు యమినిర్మలతిలకా! ౨౨౮

కం॥ ఈమూవురకుంగూడను నేమందుము జీవితమున నేవనువుట్టెన్
స్వామీ! భవదుపదేశము కామించుచునుంటి. మట్లొ కానింపఁగదే” ౨౨౯

వ॥ అనినవిని భర్తృయజ్ఞమహాముని తదవు ధ్యానించి దివ్యచక్షుస్సున్ వీక్షించి

—◆ సప్తలింగవృత్తాంతము ◆—

ఆ॥ “ఈర లేడుగురును నేగి శ్రీహాటకేశ్వరమునందు లింగసప్తకమును
యుష్మదాహ్వయముల నోజ స్థాపింపుఁడీ నరవిముచ్ఛరాంబువరములార! ౨౩౦

ఆ॥ అఖిలపాపహరములగు కులపర్వతదానములును నేడు తత్సులింగ
ములసన్నిధియందు సలుపుడీ క్రిమ్మఱ మీగణత్వ మోజ మీకు వచ్చు" ౨౩౨

వ॥ అని చెప్పుటయును నాడీజంఘాదు లిట్లనిరి. ౨౩౩

క॥ "చెప్పుమీ తద్దానంబులు విపులంబుగమా. కవెట్టివిధి గలవో వా
ని ప్రమాణ మెంతో. ఇచ్చెద మిపుడే యచ్చోటికేగి యేము మహాత్మా!" ౨౩౪

వ॥ అనియిట్లు ప్రార్థించుటయును భర్తృయజ్ఞుండు

సీ॥ "బంగారమున మేరుపర్వతముం జేసి యర్పింపవలయును విప్రాగ్రణులకు.
కలధౌతమున రమ్యకైలాసమొనరించి యీయంగవలయును మహీసురులకు.
గంధమాదనగిరిం గల్పించి గుడముచే నొసంగంగవలె బ్రాహ్మణోత్తములకు.
కార్పాసమున హిమగిరివముం గావించి దత్తంబుఁజేయనౌ నుత్తములకు.
తిలలతోడ సువేలంబు లలితమైన శర్కరం బెట్టి వింధ్యంబు సైంధవమున
శృంగి నిర్మించి భక్తి నొసంగవలయును నాగమోక్తవిధంబుగా నగ్రజులకు." ౨౩౫

వ॥ అనినవిని సప్తలింగంబులును సంస్థాపించి పదపడి పర్వతంబు లేడును సుర్వీసురుల కర్పించిరి. భర్తృయజ్ఞానుమతిఁ బ్రతాపవంతుండగు నింద్రద్యుమ్నుం డింద్రద్యుమ్నేశ్వరు నెదుట సహోమమయంబగు మేరువును ధీమంతుండగు మార్కండేయుండు మార్కండేశ్వరు నగ్రంబున రాజతంబగు కైలాసంబును బకంబు పాలకేశ్వరు సన్నిధంబునఁ గార్పాసమయంబగు హిమవంతంబును గౌశుకంబు ఘంటకేశ్వరు ముందఱ గుడమయంబగు గంధమాదనంబును గృధ్రంబు వానరేశ్వరు నోర లవణమికాగంబగు శృంగిశృంగంబును గచ్ఛపంబు కచ్ఛపేశ్వరుపార్శ్వంబునఁ దిలమయంబగు సువేలంబును లోమశుం డీశానేశ్వరు కురంగటు శర్కరామయంబగు వింధ్యంబును భక్తిశ్రద్ధాసమేతంబుగా బ్రాహ్మణులకు సమర్పించుటయుఁ దత్క్షణంబ యతాన్ఘ్య శృగ్యంబుఁ గలిగించుచుఁ బక్షిత్వ కూర్మత్వంబులు పరిభ్రష్టంబులయ్యె. తత్ప్రభావంబున నందఱును దివ్యమాల్యాంబర ధరులును దివ్యగంధానులేపనులును నై తల్లింగసమ్ముఖంబున వెలుఁగొందుచు భర్తృయజ్ఞునకుఁ బ్రణమిల్లి యాగతంబులగు నాకాశయానంబులపై నధిష్ఠించి యరిగి కైలాసనగరంబుం గ్రాసేసిరి. భక్తిమై దల్లింగంబులకుఁ గులపర్వతదానం బొనరించిన యితరులును శివుం గలియుదురు. ప్రొద్దుపొడుపున లేచి యాలింగంబులదర్శించిన జను లజ్ఞానకృతంబులగు పాపంబుల నుండి విడువంబడియెద. ఇంద్రద్యుమ్నేశ్వరాది తల్లింగంబుల యెదుట హోమాదిమయంబులగు మేర్వాదిపర్వతంబుల దానంబుచేసినఁ గల్పపర్యంతంబును రంభాసం

భోగాది దివ్యభోగంబు లనుభవించి మరల మహీతలంబున సార్వభౌముండై జని
యించు. ౨౩౭

సీ॥ ఒకదానమునఁజేసి యొనరుఁ బాపక్షతి. యభీష్టాఖిలసిద్ధియగును రెంట.
మూఁట భూమీశుఁడై మురియంగఁగలిగెడి. నగు నాలుగిట మండలాధిపుఁడును.
అయిదింట స్వామియౌ నఖిలభారతభూమి. కాఱింట నగును ద్వీపాధినాథుఁ.
డేడింట నొడయఁడై యెల్లద్వీపమ్ముల నొక్కఁడ పాలించు నెక్కుసమలు.
అచలదానవిధము నంబుజాసనుఁడిట్లు స్పష్టపఱిచె నగ్రిజన్ములార!
జననజననమందు మనుజుండె యగు నేత దద్రిదాత. యేమియు సంగవలదు. ౨౩౮

వ॥ దుఃఖితుండును వ్యాధితుండును దరిద్రుండును గాక సౌభాగ్యసుఖసం
యుతుండును సుదేహుండును రత్నవంతుండును సర్వశత్రువినిర్ముక్తుండును బ్రీతా
పితరుం విజితేంద్రియుండును నగును గావున విశేషించి భూమిపాలుఁ డివ్విపులాధ
రంబు లవ్విశ్వేశ్వర ప్రీత్యర్థ మీయవలసియుండు" ౨౩౯

యుగవర్ణనము

మ॥ అని యిబ్భంగి వచించుడున్ మునులు "మాతా! తొల్లి యీశానుఁడన్
ఘనభూదేవున కీశ్వరుండు తనదౌ ఘస్రంబు నొక్కండు పో
లిన కాలంబు మనన్ వరంబిడిరయోఁ బాలిం దా నటంచంటి. వో
య్యనఁ జెప్పంగదె యా దినంపు మితి" యం చాడంగ నాతండనున్. ౨౪౦

వ॥ "భూసురశ్రేష్ఠులారా! పరమేశ్వరదినప్రమాణం బెంతయైనదియు స్ఫు
టంబుగం గీర్తించెదను వినుండు. నిమిషములో నాలవభాగము త్రుటి. రెండుత్రు
టులు లవము. రెండులవములు యవము. పదియేనుయవములు కాష్ఠ. ముప్పదికాష్ఠలు
కల. ముప్పదికలలు క్షణము. అఱువదిక్షణములు పలము. అఱువదిపలములు నాడిక.
రెండునాడికలు ముహూర్తము. ముప్పదిముహూర్తము లహోరాత్రము. ముప్పది
యహోరాత్రములు నెల. రెండునెలలు ఋతువు. మూడుఋతువు లయనము. రెం
డయనములు సంవత్సరము నని మనుష్యుల కెల్లరకుం బరికీర్తితము. ఆసంవత్సరము దేవ
తల కహోరాత్రమని పురాణజ్ఞులు వక్కాణించెదరు. అందుత్తరాయణము పగలును
దక్షిణాయనము రాత్రియు. ఆరాత్రి శుభకర్మవిగర్హితము. నిదురించిన మనుజులు
భోగాదిక మొక్కింతయుం బడయనట్లు దేవతలు రాత్రి యజ్ఞాంశంబు లెవ్విధంబునను
గ్రహింపరు. ఈమానవమానంబుననైన పదియేడులక్షలయిరువదియెనిమిదివేలవత్సరంబు
లు కృతయుగంబు. అందు భగవంతుండును జగద్గురుండును నగు విష్ణుండు శ్వేతవర్ణుండై

చెలంగెడు. లోకు లెల్లరును శాంతులును దాంతులును జితేంద్రియులును దీర్ఘాయుష్కులును నై సర్వదా తపంబుండుచుఁ బాపవర్జితులై పరంగుదురు. ౨౮౧

తే॥ పుట్టుగిట్టుటలో యట్టులే గిట్టుటయును నొయ్యనొయ్యన ఘటించుచుండుఁగాని
మృతసుతుం బిత గాంచఁడు కృతయుగమున నేమనంగల దోద్విజస్వాములార!

వ॥ అయ్యుగంబున జనులకుఁ గామ క్రోధ లోభ దంభ మత్సరంబులు మందునకేని కనంబడవు. అంత రెండవదగు త్రేతాయుగం బరుదెంచెడి. అందు భయంకరమగు పాపంబు పాదైకమాత్రంబై ధర్మంబునం బ్రవేశించెడి. అపుడు భగవంతుఁడగు మధుసూదనుండు రక్తవర్ణుండై రాజిల్లెడు. పాదమాత్రపాతకంబున నే జనులకుఁ బరస్పరస్పర్ధ ప్రవృద్ధమయ్యెడు. ౨౮౩

తే॥ స్వర్గమునుగోరి బ్రాహ్మణుల్ క్షత్రియులు పరస్పరస్పర్ధఁ బెక్కధ్వరములుచేతు
రాచరింతు రూర్ధ్వగతికిఁగా నఖిలజనులు తీర్థయాత్రాంహతివ్రతాదికములెల్ల.

వ॥ తమతమ కావించిన యజ్ఞకర్మములనుండి బ్రహ్మలోకపర్యంతమైన చతుర్దశభువనములకును జనులు చనుచుందురు. ఆయు వించుక లోపించు. కాని యపుడును గొడుకులు తండ్రులముందఱ మడియరు. దోషంబులు స్వల్పంబుగానుండెడి. కామక్రోధాదు లుండియు నుండనట్లుండు. కృషిపరాయణులైన వైశ్యు లొక్కసారి విత్తిన యుత్తమంబగు విత్తనంబున నేడుమాఱులు సస్యఫలం బనుభవించెదరు. ఆవులు చెంబులకొలఁదిగను గేదె లంతకెక్కుడుగను నొంటె లంతకు నెక్కువగను మేఁకలును గొఱ్ఱెలును మనుష్యస్త్రీలును నావులిచ్చువానిలో నాలవభాగమును క్షీరములు స్రవించు. బ్రాహ్మణులు వేదాధ్యయనసంపన్నులును బ్రతిగ్రహవివర్జితులును శాపానుగ్రహసమర్థులును నై యుందురు. క్షత్రియులు క్షాత్రంబున గోత్రం బాలించెదరు. అయ్యెడ జారులయుఁ జోరులయు జాడ గనఁబడదు. సర్వవర్ణజనులును స్వధర్మనిరతులై వర్తింతురు. తద్యుగప్రమాణము పండ్రెండులక్షల తొంబదియాఱువేల సంవత్సరంబులు. అంత మూడవదగు ద్వాపరంబు ప్రాపించు. అందు రెండుపాదంబులు ధర్మంబును రెండుపాదంబులు పాపంబును నుండనయ్యెడి. భగవంతుఁడగు వాసుదేవుండు కపిలవర్ణంబునఁ గ్రాలంగలిగెడి. తద్యుగప్రమాణం బెనిమిదిలక్షల యఱువదినాలుగువేలహాయనంబులు. అం దర్ధభాగంబు పాతకంబగుటఁ గామక్రోధలోభమత్సరేర్ష్యాసమేతులై యన్యోన్యము విరుద్ధముచేసికొనుచు స్వర్గంబును బడయఁజాలక కొందఱును శాంతులును దాంతులును జితేంద్రియులును నై కొందఱును వర్తింతురు. అంత నాల్గవదియగు కలియుగంబు నైకపాదధర్మంబును సత్రిపాదపా

పంబును నై భయంకరంబుగా నరుదెంచు. అందుఁ జతుర్భుజుండు కృష్ణవర్ణుండై విరాజిల్లు. పాదమాత్రధర్మంబును బ్రథమపాదంబునం బ్రవర్తిల్లి పదపడి మెల్లమెల్ల నశియించు. తదంతిమయుగపరిమాణంబు నాలుగులక్షల ముప్పదిరెండువేలసంవత్సరంబులు. అయ్యెడ జనులెల్లరును గలిచే స్పృశింపఁబడి యొకరియెడల నొకరు రాగద్వేషపరాయణులై ప్రవర్తింతురు. ౨౮౫

కం॥ ధనము మనోరమమగు స్త్రీజనమును నేవానియింట సాంద్రంబుగ నుం
డునో వానితోనె సఖ్యము పొనరించుచునుందు రపుడు భూస్థలి మనుజుల్.

వ॥ యతులు విధవలు తాపసులు నందఱును జిత్తశుద్ధిలేమి నిహాపరంబులకు రెండింటికిం జెడియెదరు. దుర్భిక్షంబునఁ బీడింపఁబడుచు లోకులు వర్షాకాలంబునఁ గూడ నాకసమువంకఁ జూచుచుందురు. ఐశ్వర్య మన్యత్రి పోకుండఁ దామ యను భవింపవచ్చుననియుఁ బెత్తనము వహింపవచ్చుననియుఁ గొడుకులు తండ్రులయుఁ గోడం డ్రత్తలయుఁ, జుట్టములు చుట్టములయు మరణంబుల కెదురుచూచుచుందురు.

సీ॥ కావ్యముల్సదువంగఁ గడఁగుఁగాని ద్విజుండు వేదపాఠముసేయ వెఱచు నెపుడు.
అల్లుండ్రపైనుండు ననురాగ ముండదు తనయులపైఁ దల్లిదండ్రులకును.
ఆలితోఁబుట్టుల యధికారమున నుండవలెఁ బెరచుట్టము ల్పతిగృహమున.
కులట్లగడించెడి గొప్పతనంబు దాఁ బతిరత యెప్పుడుం బడయలేదు
శూద్రులే సుతపస్వులై శోభిలెదరు. శూద్రులే యయ్యెదరు ధర్మసూచకులును
భూమిసురులకుఁ జివరకు బోధసేయువారు శూద్రులెయగుదు రోపాలులార!

సీ॥ భక్ష్య మభక్ష్యమన్ పరిశీలనములేక సర్వభక్షకులౌదు రర్విసురులు.
పన్నులెక్కువఁజేసి ప్రజలఁ బీడింతురు కరుణ సుంతయులేక ధరణిపతులు.
కులధర్మమగుకృషిం జలుప సిగ్గిలుచుండు రరుధనవంతులై యూరుభవులు.
ప్రాభవంబు వహించి బ్రాహ్మణజనములం బాలించుచుందురు పాదజాతు.
లల్పనీరయుతములగును జీమూతంబు. లల్పసస్యయుక్తమగును బుడమి.
అల్పముగనొసంగు నావులు క్షీరంబు. అల్పముగను వెడలు నందు నెయ్యి. ౨౮౯

వ॥ హేతువాదులును నశ్లీలభాషణంబునఁ బ్రజల వంచించువారు నే భూపాలురకు సర్వదా ప్రియులై యుండెదరు. నేఁటికన్న రేపును రేపటికన్న నెల్లుండియును నిట్లు దినక్రమంబునఁ బాపంబు వృద్ధినిబొందు. భూకాంత పోయినయౌవనము గలదియగు. క్షేమంబులేక కాలంబు మెల్లమెల్ల భయంకరంబుగం గనుపట్టు. కలియుగంబు గతించినకొలంది స్త్రీపురుషసంఖ్య వృద్ధియైనకొలందిని జంతువులుంబోలెఁ జలుకఁదనమువహింతురు. ౨౯౦

కం॥ పదియేడులవయసున ముదుకలకుంబోలె నెరయ మొదలిడు శిరముల్.
పదిరెండువత్సరములకె మదమునఁ గలియుదురు మగలఁ బూవుంబోణుల్.

వ॥ కలియుగాంతంబున జను లంగుష్ఠమాత్రశరీరులై శౌచాచారంబులు వదలి యాత్మకార్యాసక్తులై వర్తించెదరు. వారి కందఱికిని నెలుకబోతియ లిండ్లును గ్రిమివస్త్రంబు ప్రావరణంబును నయ్యెడిని. ౭౫౨

కం॥ పొందుదురు మ్లేచ్ఛభావము నందఱు నొకజాతియై దురాచారముతో,
నిందింతురు ధర్మకృతులను సందేహములేక యో రసాబుభులారా! ౭౫౩

వ॥ అంతటఁ గల్కిగోత్రసముత్పన్నుండై హరిపింగళుండను బ్రాహ్మణుండవ్వారి నందఱ నంతంబునొందించు. తరువాత మగుడఁ గృతయుగం బరుదెంచెడి. ఇట్టి వేయియుగంబులు బ్రహ్మ కొక్కదివసంబు. మున్నూటయఱువదిదినంబులు సంవత్సరంబు. ఆసంవత్సరంబు విష్ణువున కొక్కదినంబు. తమతమ మానంబుల బ్రహ్మవిష్ణు లిరువురును నూఱేసియేండ్లు జీవింతురు. విష్ణుని సంవత్సరము శివుని కొక్కదినంబగు. అతండును నిజమానంబున నూఱేండ్లు మని యంత శక్తిరూపంబున నక్షయుండుగం గీర్తింపఁబడు. అట్టిశివుని శతవత్సరంబులును సదాశివున కొక్క నిశ్వాసంబయ్యెడి. అతని యుచ్ఛ్వాసంబును మగుడ శక్తిరూపంబున వర్తిల్లెడు. శంకరుని దినమానంబు నన్ను మీర లడిగితిరి. మానవాది సకలమానంబులును నేను మీకుం జె

—◆ యుగపరిమాణము ◆—

ప్పితిని. బ్రహ్మ కొక్కదినంబునకుం బదునలుగు రింద్రు లయ్యెదరు. ప్రకృతమున్నయతఁడే దేవయింద్రుండు. స్వాయంభువుండు మొదలగు మనువులును నింద్రులంబోలె నుండియున్నవారలు. గయంతఁడను నింద్రుండును వైవస్వతుండను మనువును వర్తమానులు. ఈయింద్రు శేషించిన కాలంబు గతించుటయుఁ బద్మనాభున ననుగ్రహంబున బలి యింద్రుండుగా రాఁగలండు. అవ్వాసుదేవుం డష్టమమన్వంతరమున బలి కింద్రపదవి నొసంగుదునని ప్రతినవట్టియున్నవాఁడు. ఇట్లు ముప్పదిమూఁడు కోట్లదేవతలును యథాపూర్వంబుగం బ్రభవించుచుండురు. బ్రాహ్మణులారా! సృష్టికారకుండైన పరమేష్ఠిబ్రహ్మ కీమానంబున నెనిమిదిసంవత్సరముల యాఱుమాసముల యొకదినము నర యైనయది. బ్రహ్మయుండులష్ట సకలభూతంబులకును గలియుగంబున సౌరసావనచాంద్రనాక్షత్రంబులను చతుర్విధమానంబులచేతను గాలంబు గడవనయ్యెడు. అందు మూఁడువందల యఱువదియైదుదినంబులు సౌరమానసంవత్సరమును మూఁడువందల యఱువదిదినములు సావనమానసంవత్సరమును మూఁడువందల యేఁబదినాలుగుదినములు చాంద్రమానసంవత్సరమును మూఁడువందల ముప్పదియైదుదినంబులు నక్షత్రమానసంవత్సరమును నగుచుండును. వర్షశీతాతపంబులు సౌరమానంబునను వృక్షసస్యఫలనిష్పత్తియు నగ్నిష్టోమాది యజ్ఞంబులును నుత్సవంబులును వివాహంబులును సావనమానంబునను వృత్తిసంభవంబులైన వడ్డి మొదలగు వ్యవహారంబు లధిక

మాసప్రయుక్త చాంద్రమానంబునను నభిచారికంబులు నక్షత్రమానంబునను నడచు చుండు. ఈనాల్గుమానంబులకంటె భిన్నమైన మానం బుర్వీతలంబునం దుండనేరదు. నరులును సురాసురులును నీమానంబుచే వర్తించుచున్నవారు. ఇయ్యది పురాతనంబగు శ్రుతి. భక్తియుక్తంబుగా నీయుగప్రమాణం బెవ్వండు పఠించు వాని కెంతమాత్రము నపమృత్యుభయంబు కలుగనేరదు. అట్లు దుర్వాసుండు ప్రతిష్ఠించిన శివలింగంబును నటు నలరారెడు. చైత్రమాసంబునం దాలింగంబు నాచరిత నృత్యగీతాద్యుత్సవపురస్సరంబుగా నెవఁడారాధించు వాఁడు తచ్ఛివానుగ్రహంబున గంధర్వాధిపతి కాఁగలఁడు" ౨౫౪

—♦ నింబశుచునియొద్ద దుశ్శీలుఁడు శిష్యుఁడుగాఁ బ్రవేశించుట ♦—

క౦॥ అనియిటు సూతుఁడు చెప్పుటయును "దుర్వాసుఁడు కిమర్థముంచినవాఁడా
ఘనలింగ మచట ? అదియెపు ? డనఘా ! వాక్రువ్వు" మన్న నతఁ డిట్లనుఁ

వ॥ తొల్లి వైదిశంబను పట్టణంబున నింబశుచుండను వాఁడు మఠపతియై యుండి యొకలింగంబున కారాధకుండై తనకు లభించిన వస్త్రాదికంబును సస్యంబును శివభక్తులకు విక్రయించి యెక్కుడు రొక్కంబును గూడఁబెట్టుచు నం దించుకయు వ్యయ పెట్టక యుండనుండఁ బెద్దకాలంబున రొక్క పెట్టియ నిండిపోయె. అంతఁ గ్రయవిక్రయవ్యాపారంబునకు దొరకొని యెన్నండును నెవ్వని నెంతమాత్రము విశ్వసింపక దేవపూజాసమయంబునఁగూడ నతండా మంజూష నేమఱక భద్రంబుగం గాపాడుచుండుటయు నొకకాలంబునఁ బరవిత్తాపహారకుండగు దుశ్శీలనామక బ్రాహ్మణుం డు తటస్థపడి తత్పరిస్థితిం బొడగాంచి. ౨౫౬

క౦॥ "పిసిడికి నేవల్సేయుచు వెస శిష్యుఁడనై యిటం బ్రవేశించెద ముక్.
నసియగుమాటలఁ దన్మానసమును బెట్టెను హరింతు నమ్మించి తుదక్" ౨౫౭

వ॥ అని తలపోసి యొకనాఁడు మఠమధ్యగుండగు నతని సమీపించి దండాకారంబునఁ బుడమింబడి ప్రణమిల్లి మగిడిలేచి సవినయంబుగా నంజలింబట్టి. ౨౫౮

ఆ॥ "ఆర్య ! త్వత్ప్రభావ మాలించితిని. నిన్నుఁబోలు తాపసుండు పుడమి లేఁడు.
కాన వచ్చినాఁడఁ గడుదూరముననుండి యిపుడు నీదుమ్రోల. కేమిగలదు ? ౨౫౯

ఆ॥ జననమృత్యుజరలె సంసారమని దాన సారముండదంట చక్కఁ దెలిసె.
యౌవనంబటన్న నగు స్వప్నతుల్యమం చాత్మ కిపుడు సరిగ నర్థమయ్యె. ౨౬౦

ఆ॥ అద్రివైజనించు నాపగవలె సుతుల్ సతులు చుట్టములును క్షణికు లరయ.
కలిసమాగమములుగా వీరిసందఱి నెఱుఁగవలసియుండు హృదయమందు. ౨౬౧

క॥ కావున సంసారాంబుధి నేవిధమున దాఁటవలెనో యిపుడ యుపాయం
బీవు వచింపఁగవలయును దేవర! కరుణించి యావిధేయునిమీఁదన్." ౨౬౨

వ॥ అనినవిని యతండు రోమాంచితతనూరుహుండై — ౨౬౩

ఆ॥ "పడుచువాఁడవీవు, కడు సుకుమారుండ, వట్టినీకుఁబుట్టె నిట్టిబుద్ధి
వాస్తవార్థమీవు వచియించుచుంటివి, ధన్యుఁడైతి, వేమితక్కువింక? ౨౬౪

ఆ॥ పడుచుఁదనమునందుఁ గడు శాంతచిత్తుఁడై యున్నయట్టివాఁడె యుత్తముండు.
ధాతువులం క్షయించుతరుణంబునను శాంతి యెవని కుద్భవింప దెంచిచూడ?

తే॥ ఇట్లు సంసారమున నీకు నెంతయును విరక్తిగల్గినచోఁ గొల్వు రాజధరుని
జపతపంబులఁ దరియింపఁజాలవింక ఘోరభవసాగరంబు కుమార! నీవు. ౨౬౬

తే॥ బ్రాహ్మణుఁడో శూద్రుఁడో లేకపంచముండో యెవ్వఁడో యొకఁడెవఁడైన నేమి దాన
పట్టి శివదీక్ష లింగంబుపైని నొక్కపువ్వు వెట్టినఁజాలుఁబో పోవు దివికి. ౨౬౭

ఆ॥ ఎవఁడు భక్తితోడ శివదీక్షవట్టినయట్టివాని కొక్కయంశుకంబొ
పావుకోళ్లొ గోచిపాతయో యిడు వాని కధ్వరములతోడ నగునదేమి? ౨౬౮

వ॥ అనినవిని దుశ్శీలుం డానింబశుచు పదంబులపైఁ దలవాల్చి యిట్లనియె — ౨౬౯

కం॥ "భవదీయసేవ నిత్యము నవహితమతి నాచరింతు. అటుగాన వెసన్
శివదీక్షాదానంబున భవదీయానుగ్రహంబు ప్రకటింపఁగదే." ౨౭౦

వ॥ అనియిట్లు పలుకుటయుం నతం డంతర్గతంబున — ౨౭౧

ఆ॥ "ఎవఁడో యొకఁడు స్వయమయేతెంచినాఁడిందు కరముదక్షుఁడుగను గానఁబడెడు
వేఱ యెవఁడు లేఁడు చేరువం గావున శిష్యునిగను వీని స్వీకరింతు." ౨౭౨

వ॥ అని యాలోచించి వాని చేయిపట్టుకొని — ౨౭౩

ఆ॥ ఇట్టులైనవత్స! ఈదినంబె నీకు దీక్షయిచ్చువాఁడఁ దీసికొనుము.
దూరమందు నీకుటీరంబు వేయించి యటువసింపు. రాకు మిటకు రాత్రి" ౨౭౪

వ॥ అనివాక్రుచ్చుటయుం నతం డిట్లనియె — ౨౭౫

కం॥ "భవదాజ్ఞవలయుఁగాని విభుధవరా! ఏలనాకు వేఱొకపని? ఏ
మివినోదముండు మఠమున? పవలేకాకందు రాత్రి పనియేముండున్? ౨౭౬

కం॥ గురుఁడువచించినతెఱఁగున నరుగని శిష్యుని వ్రతంబు లగు వ్యర్థంబుల్
మఱి మీఁదుమిక్కిలి మహానిరయంబును ననుభవించి నిర్వేదపడున్" ౨౭౭

వ॥ అనినవిని సంతోషించి నింబశుచుండు వినయయుక్తుండగు దుశ్శీలునకు శివదీక్ష
యొసంగె. అదిమొదలుకొని యతం డతని శుశ్రూష శ్రద్ధనై నాచరించుచు
మనస్సును హరియించెఁగాని పెట్టియను హరింప నవకాశంబు చిక్కదయ్యె.

అనుదినంబును ననేకోపాయంబుల హరింప నదను వేచియున్నను నాస్తికుండు దేవ
తార్చనభోజనసమయంబులంగూడఁ దత్సువర్ణ మంజూషం గ్రిందఁబెట్టుమిని శిష్యుండు
తనమనంబున — ౨౭౯

—♦ దుశ్శీలుండు నింబశు మని పెట్టెను హరించుట ♦—

ఆ॥ "మఠమునందుఁ దాను మాపు రేపాపిస్తుఁ దడుగుపెట్టనీయఁ దగట దెపుడు.
ప్రొద్దుగ్రుంకఁగాఁనె పోయి కవాటము ల్వేయు. ఇంక నేమిచేయవలయు?

ఆ॥ మంచిరాళ్ళచే నమర్పంగఁబడి కరంబెత్తుగలిగియున్న దిమ్మతంబు.
పడదు కన్న మెంచఁబోడిచిన. అవిలంఘ్య. మపరి వేళ్ళ మెట్టులైననేమి. ౨౮౦

ఆ॥ కాన విషము పెట్టియైన పదున్నచో గ్రీవ మెల్లఁ గత్తిరించియైన
పవరి పశువుఁబోలె బంధించి గొడ్డంటు మొత్తియైన ప్రాణముల హరింతు."

వ॥ అని చింతించుచుండుటయు వర్షాకాల మరుదెంచె. శ్రావణకృష్ణపక్షంబున సవిత
కర్కాటకరాశిగతుండగునెడ ధనవంతుఁడగు శివభక్తుఁ డొకఁ డచటికి వచ్చి
నింబశుమునకు నమస్కరించి యుచ్చైస్స్వరంబుతో — ౨౮౨

ఆ॥ ఆజ్ఞయిచ్చెదేని యస్మదీయగ్రామ మరుగుదెంచెదేని యార్య! కరుణ
నీను భక్తితోడ నీచతుర్దశిని బవిత్రకం బొనర్ప వేచియుంటి" ౨౮౩

వ॥ అని ప్రార్థింప నతం డిట్లనియె — ౨౮౪

ఆ॥ "ఆత్మశిష్యుతోడ నరుదెంతు నట్టి సకాలమునను వత్స! గట్టిగాను
ఆచరింతు యమ్మదభిమతమగు క్రియామేలకంక? ఇంటి కేగుమీవు." ౨౮౫

వ॥ అనియిట్లు చెప్పి యతనిం బంపించి ప్రాభాతికకృత్యంబులు తీర్చుకొని యా
నైష్ఠికుండు పయనమై పోవుచు మధ్యమార్గంబునం దొక్క తరంగిణిని దర్శించి —

ఆ॥ "శిష్య! ఉభయకూలమును జేరుండ మిచ్చట దేవపూజ గాన స్థిరుఁడవగుచు
కురశియనెడిపేరి వరనది యిది సింధుగామినియును, భాగ్యతిగాంచినదియు"

వ॥ అనిపలుకుటయు నతండు వల్లెయని యచట నిలుచుండె. నింబశుమునిండును నవరతం
బాచరించు దుశ్శీలుని శుశ్రూషాదులచేతను వినయవిధేయతలచేతను రంజింపఁబడిన
వాఁడై సచ్ఛిష్యునిగా భావించి బంగరుపెట్టియను దన యిష్టదైవమగు నాగేశ్వర
లింగంబును బదిలపఱచియుంచిన బొంతం గ్రిందఁబెట్టి మలవిసర్జనకార్యంబునకై
యుంచుక యవకాశంబు తీసికొని వ్రిబ్బలిచెట్లచాటునకుఁ బోయి కనఁబడకుండఁ
గూర్చుండుటయు దుశ్శీలుండు దక్షిణంబ యాపెట్టెం దీసికొని సంతసించుచు
సుత్తరదిక్కునకు వెడలిపోయెను. అంత నాస్తికుండు తిరిగివచ్చి నాగేశ్వరసమన్వి

తంబగు కేవలకంథగాక దుశ్శీలుండును గానరామిఁ జంచలచిత్తతం ద్వరితంబుగా శౌచవిధి యొక్కించుకయు నిర్వర్తించుకొని యాచమనం బాచరింపకయు భ్రాంత యున్నచోటికి తెంచి సువర్ణమంజూషం గానక శిష్యుండు హరించినట్లు తెలిసి కొని మూర్ఛపోయి పుడమింబడి కొంతవడికి కెట్లో తెలివిఁదెచ్చుకొని లేచి ౭౮౮

క॥ "హా! చచ్చితిని. దురాత్ముఁడు వేచి హరించెను మదీయవిత్తంబెల్లన్
నాచేయుపని యిఁకేయ్యది? చూచుటయెటు వాని? ఎందుఁబోచ్చుదు నిటుపై"

వ॥ అని శిలమీఁదఁ దలయును దక్షిణాంగంబులును బగులఁగొట్టుకొని తోడ్తోడ వానిమార్గంబువట్టి కొంతవడి భ్రమించి పెద్దవాఁడగుటఁ బరిశ్రాంతుండై మరలి మఠంబునకుఁజనియె. దుశ్శీలుండు పేటికం దీసికొని స్థానాంతరంబునకుం బోయి తద్ధనంబుతో వ్యాపారంబు మొదలుపెట్టి పదపడి పరిణయంబుఁజేసికొని గృహస్థాశ్రమంబునఁ గొంతకాలంబుండి సంతతిం గాంచక వృద్ధత్వంబున భార్యయుం దానును దీర్థయాత్రలుచేయుచుఁ జమత్కారపురంబునకరిగి యందలి సకలతీర్థంబులను స్నానంబుచేసి దేవాలయంబులం దిలకించుచు దైవభక్తిచే నృత్యగీతంబులొనరించు దుర్వాసుం గనుంగొని బోతపెట్టి — ౭౯౦

ఆ॥ "ఎవరునిలిపిరయ్య యీశివలింగంబు? ఏలపాడె దాడె దిచట నీవు?
ఆటపాటలెల్ల నన్యులయవికాని తాపసులకు నిద్ది తగినపనియె" ౭౯౧

వ॥ అనియడుగుటయు నతండిట్లనియె. — ౭౯౨

—♦ దుర్వాసస్థాపితలింగమునకు దుశ్శీలేశ్వరసంజ్ఞ వచ్చుట ♦—

తే॥ "నేన యీశివలింగంబు నిలిపినాఁడ. తన్మహేశుఁడు నృత్యగీతప్రియుండు
అట్లుగావునఁ బాడుచు నాడుచుంటి. ఇతరకైంకర్యమున కర్థ మేడఁదెత్తు?"

వ॥ అనియిట్లు సమాధానపఱచె. ఇంతలోపలఁ జిర్భటియను నొక యోగవిదుండు చనుదెంచి — ౭౯౪

శ్లో॥ అనూర్యానామ తే లోకా అంధేన తమసావృతాః
తాం స్తే ప్రేత్యాభిగచ్ఛంతి యే చాత్మహనో జనాః. ౭౯౫

వ॥ అనుశ్లోకంబుఁజదివి వేదాంతికంబగు నీప్రశ్న సేయుటయు దుర్వాసుండు కూర్చుండి దానికిఁ దగినయుత్తరంబు నొసంగె. స్తుతింపఁబడిన యాసర్వంబును దెలిసికొనుటచే విశేషించి యుదయించిన శివభక్తితో దుశ్శీలుఁ డాదుర్వాసు వలనఁ బ్రిణమిల్లి యుచ్చైర్నాదంబున, ౭౯౬

ఆ॥ "స్వామి ! జాతిచేత బ్రాహ్మణుండను నేను. కాని కర్మమునను గాను మరల
ఇంచుకయును సేవని కిచ్చియైయుంగను. పిడిచెఁ దన్న మేని పెట్టియైయుంగ. ౨౯౭
ఉ॥ ద్యూతము వేశ్య లోనయిన దుర్వ్యసనంబులఁ జిక్కి యందుకై
నీతిదొరంగి దేవధరణీసురవంచన మాచరించుచుఁ
స్థితధనంబుగూర్చితిని. క్షిత్యమరాన్వయజుండనయ్యు సం
ప్రీతిని శైవశిష్యుఁడుగ రేఁబవలుండితి సేవఁజేయుచుఁ. ౨౯౮
తే॥ మాయమాటలచేతఁ దన్మానసము హరించుటయె కాక బిట్టు వంచించి యాతఁ
డెంతకాలంబునుండియో సంతరించియుంచుకొన్న ధనంబు హరించినాఁడ. ౨౯౯
కం॥ ఆగురుఁడును బరలోకం బేగినవాఁడిప్పు. డదియె యెంతయు నాకుఁ
జేరఁగ పశ్చాత్తాపము తాఁగలిగించెను. మనంబు తగులంబడెడుఁ. ౩౦౦
పృథ్వి॥ పురశ్చరణదానముఁ మునివరేణ్య ! కావించి నఁ
కరంబు కరుణింపవే. కలదు విత్త మెంతేని. ఒ
క్కరైన సుతపుత్రికల్ కలుగరైరి. ఆవిత్తముఁ
స్థిరంబయిన పుణ్యపుంజెయువుగూర్చి వెచ్చించెదఁ. ౩౦౧
కం॥ ఇహపరముల రెండింటను విహితం బొడగూడుపనిని వివరింపఁగదే
మహిదేవ ! ఉక్తమంతయు బహుభక్తిం జేసి విగతపాపుఁడనగుదుఁ. " ౩౦౨
వ॥ అని వేడికొనుటయుం దుర్వాసుం డిట్లనియె — ౩౦౩
తే॥ " ఆదిఁ బాపసహస్రంబు లాచరించి మగుడ ధర్మంబొనర్చెడి మానవుండు
కష్టమునకోర్చి యతికృచ్ఛ్రకారియైనఁ బూర్ణసంసారసాగరంబును దరించుఁ. ౩౦౪
ఆ॥ ఒక్కడిసమె ధర్మముజ్జగించియె శైవుఁ గోరి గురుని జేసికొంటికాన
వాఁడు గురుఁడె యగును వాస్తవంబుగనీకు. ఇంచుకయును సంశయింపవలదు.
సీ॥ బ్రహ్మచర్యంబును బట్టఁగావలయును బ్రథమంబున బ్రాహ్మణుండు.
ఆవల గార్హస్థ్య మవలంబనీయంబు విబుధుఁడైనట్టి బాడబునిచేత.
అంత వానప్రస్థుఁడగుట మేలగుచేఁత శాంతికాముండైన శర్మునకును.
తరువాత యతియౌట ధర్మ్యంబుఁబద్ధతి యన్నియుం దెలిసిన యగ్రజునకు.
ఒగిఁ గుటీచరుఁడు బహూదకుండును హంస పరమహంస యగుట భావ్యమతని.
కిట్టిమార్గ మాశ్రయించినపదపడి పరమపదమునొందు బ్రాహ్మణుండు. ౩౦౬
ఆ॥ అందు బ్రాహ్మణుండవయ్యుఁ గుత్సితమైనయట్టి శైవమార్గ మనుసరించి.
తందువలనఁజేసి యత్యంతపాతకం బాచరించినాఁడవయ్య నీవు. " ౩౦౭
వ॥ అనియిట్లు పలుకుటయు దుశ్శీలుండు వెండియు — ౩౦౮

ఆ॥ సకలవేదములను సంకీర్త్యమానుఁ డావిభుఁడు రుద్రుఁ డట్టి వేదవేద్య
దీక్ష దుష్టమనుచుఁ దెల్పెద వదియేల? మునివరేణ్య! శివ్యజనశరణ్య!" ౨౦౯

వ॥ అనియడుగుటయుఁ దుర్వాసుం డిట్లనియె — ౨౧౦

ఈ॥ "సత్యము నీవుపల్కినది. శంకరుఁ డొక్కఁడు వేద మాత్రఁడే
స్తుత్యుఁడుగాఁడు దాన మధుసూదనుఁడుం బరికీర్త్యమానుఁ డా
దిత్యుల జ్యేష్ఠునిం గడు నుతించెడి నయ్యది. కాని బ్రాహ్మణుల్
నిత్యముఁ బూనఁగాఁదగు ననింద్యవ్రతంబది వేఱయుండెడిన్. ౨౧౧

తే॥ పరమజాప్యము గాయత్రి బ్రాహ్మణునకు. తదుపదేష్టయె గురువును. తద్విభిన్న
శైవవైష్ణవదీక్షలు సలుపువాఁడు కాఁడు బ్రాహ్మణుఁ డంగమట్లు ముఁ జదివిన.

ఆ॥ ఇదియుఁగాక కపటహేతువునంజేసి లింగభేదమును బొసంగ నీవు.
వ్రతమువదలి తందువలనఁ బ్రాయశ్చిత్త మించుకయును నుండ దెచటనీవు." ౨౧౩

వ॥ అనియిట్లు వచించుటయుఁ మరల దుర్శీలుండు — ౨౧౪

ఆ॥ "సప్తపదియటండ్రు సత్పురుషులమైత్రి. కాన నీవు నాకుఁ గలిగ మైత్రి.
మనవిచేతు నట్టిమైత్రిఁ బురస్కరించుకొని నే రవంత శ్రోత్రమిమ్ము. ౨౧౫

ఆ॥ కలదు నాదు ధనము కావలసినయంత. దాన శుద్ధియేని యొనెడలను
అది వచింపుమయ్య యంతయు నొనరింపనుంటిఁగానఁ గరుణయుంచి నీవు." ౨౧౬

వ॥ అని యభ్యర్థించుటయుఁ బెండియుఁ దుర్వాసుం డిట్లనియె — ౨౧౭

కం॥ "ఒకటే యుపాయమున్నది ప్రకటంబగు పాతకీనపాపముపోవన్.
సుకముగ విశుద్ధియగు మామకవాక్యము ననుసరించి మంచిగఁజేయన్. ౨౧౭

తే॥ కృతయుగంబునఁ దపము యుత్కృష్టమనిరి. త్రేతలోపల ధ్యానంబు త్రిదివహేతు
వధ్వరమునన ద్వాపరమందు సుగతి. కలియుగంబున దానంబ ఫలద మరయ.

తే॥ కలియుగంబిద్ది గావునఁ గల్మషంబు లెడలఁ గృష్ణాజినంబుల నిమ్ము పొమ్ము.
గురుధనంబును వంచించి కొంటిననుచుఁ దాపపడుచుంటి వెడఁద నెంతయునుమతియు

తే॥ అందుకొఱకయి వాని యుపాధ్యాయు నెట్టి యొక్క శివుగుడి కట్టింపు మర్వమీఁద
దానివలనను జేసియుఁ దక్షిణంబ పొందెద దాన్పుణ్య మీవపో భూసుపర్వ! ౨౨౧

చం॥ మఱియొకచోటఁగూడఁ బడు మంచిగ నీదుధనంబు. శిష్టభూ
సురుల కొసంగు మన్వహము. శుద్ధసువర్ణసమన్వితంబుగన్
వగతిలపాత్రదానము నవశ్యముఁజేయుము. నీదు దేహమున్
ద్రొఁగి సమస్తపాపములు తోడనపోవు-విశుద్ధి గల్గెడిన్. ౨౨౨

ఆ॥ మఱియు నిచటనేను విరచించు దేవాలయంబుఁగూర్చి దూరమునకు భక్తి
చైత్రచైత్రమునను పరిగఁ గల్పగ్రామమునను నుండి వచ్చి చనుదునేను. ౨౨౩

కం॥ కావున నేఁగట్టించెడి దేవాలయమందు నీవు దృష్టినిబెట్టం
గావలయును-స్నానాదులు గావించుచునుండవలయుఁ గర మిచ్చోటన్ " ౨౨౪

వ॥ అనియిట్లునుడివి దేవర యిట్లుచెప్పిన నట్లునర్తింతునని దుశ్శీలుం గాంచి మఱియు
దుర్వాసుండు — ౨౨౫

ఆ॥ "అఖిలపాపములును నడఁగుఁ గృష్ణాజినదానమున. బసంగు తప్ప కీవు.
గుప్తపాపములును గూలును దిలపాత్రదానమునను జేసి తప్పకుండ" ౨౨౬

వ॥ అనినవిని జింకచర్మంబులును దిలపాత్రంబులును యథావిధి నాహితాగ్నులగు
వదనీసురుల కా దుశ్శీలుఁ డనన్యహామ భక్తిమై నర్పించుటయుఁ బాపంబులు
తొలఁగిపోయె. అట్లు గతపాపుండగు నతనికి దుర్వాసుండు నిర్వాణదంబగు
దీక్షయిచ్చి గురుదక్షిణఁగోరుటయు దుశ్శీలుం డిట్లనియె — ౨౨౭

కం॥ "అడుగుము గురుదక్షిణ ముని యోడయఁడ! ఇచ్చెదను శక్తియుండినచో ని
ప్పుడ విత్తకార్యమును నీయెడలను గావింప. ఇంక నేయనవలయున్ ! " ౨౨౮

వ॥ అనియిట్లు వేడుకొనుటయు దుర్వాసుం డిట్లనియె — ౨౨౯

శా॥ "కల్పగ్రామముగూర్చి పోదునికనే. కల్యాణిత్రితం బీయుగం.
బల్పాక్రాంతము. కావునం గృతయుగం బాసన్నమో దాఁక నా
కా శ్రేష్ఠంబడదిందు నుండియును. ఈకట్టించు దేవాలయం
బల్పీయంబయియుండియున్న. దవశిష్టాగ్రంబు గట్టింపనో." ౨౩౦

కం॥ ఇది నాకగు గురుదక్షిణ. తదాలయముముందఱను యథాశక్తిని నీ
వు దినదినము బలికుసుమములు నొందలుగ నిడి నృత్యగీతములు సేయఁగన్ " ౨౩౧

వ॥ అనియిట్లు వాక్రుచ్చి యమ్మునీశ్వరుండు కల్పగ్రామంబునకు వెడలిపోవుటయు
దుశ్శీలుండు తదుదీరితం బంతయు నాచరించె. భక్తిపూర్వకంబుగా నిట్లు తత్కా-
ర్యంబులు నిర్వర్తింపుచుండఁ దదాలయంబు దుశ్శీలసంజ్ఞితంబై తనరనయ్యె. అది
కాలంబుదీసికొని ప్రతివత్సరముఁ జైత్రమాసమునం దా దేవుని దర్శించు జనము
వత్సరకృతంబగు పాపంబునుండి వదలంబడు. స్నపనాది సకలార్చనంబును
నాచరించిన ముప్పదిసంవత్సరములపాతకం బప్పుడ నశియించును. తదగ్రంబున
నృత్యగీతాదికంబులు గావించువాని యాజన్మమరణాఖ్యంబు లన్నియు నంతంబు
నొందు, ముక్తి ఘటిల్లు. దుశ్శీలుం డట్లొనర్చి భక్తిమై గురుపాదపద్మంబులు

నింబేశ్వర శాకంభరుల యుత్పత్తి

స్మరించుచు దక్షిణదిశ నతనిపేర నింబేశ్వరమను నొక్క శివాలయంబు గట్టించె. అట్లు శాకంభరియనంబడు తద్భార్యయుఁ దనపేరుతో దుర్గం బ్రతిష్ఠించె. అంత నాదంపతు లిరువురును నింబేశ్వర శాకంభరీదేవతల నిత్య నైవేద్యదీపారాధనాదులకుంగా బ్రాహ్మణులకుఁ గొంతవిత్త మర్పించి తక్కటిధనం బంతయు ధర్మార్థంబు వినియోగించి చంకలకు జోలెలు దగిలించిరి. కొంతకాలంబునకు దుశ్శీలుండు దేహంబు విడుచుటయు శాకంభరి తద్దేహంబును హవ్యవాహంబునం జేర్చి సహగమనంబు గావించె. పదపడి యుభయులు నప్సరస్సంసేవ్యమానంబగు నాకాశయానం బధిష్ఠించి యత్యంతసంతోషంబుతో నమరాలయంబున కరిగిరి. ఉత్తమంబగు నీ దుశ్శీలోపాఖ్యానంబు పాఠకుల కజ్ఞానకృతంబులగు నఖిలపాపంబులను హరించు. బ్రాహ్మణశ్రేష్ఠులారా! అట్లింద మునిహితకాంక్షులై యేకాదశరుద్రులు వసింతురు — ౨౩౨

ఏకాదశరుద్రుల యుద్భవము

సీ॥ తద్దర్శనంబునఁ బెద్దపెద్దయఘంబు లంతంబునొందు క్షిత్యమరులార!
తన్నామస్మృతిచేత మున్నున్న దోషముల్ విలయంబునొందు నోవిప్రులార!
తత్పూజనంబున పాత్రపద్మ మెంతయుం గలుషవిహీనమౌ నలఘులార!
తన్నతిక్రియనుండి ధన్యాత్ములయ్యెద రిట్టిచెట్టులను మునీంద్రులార! ”
అనివచింప శౌనకాదు “లొక్కండె రుద్రుఁ డాలకింపఁబడెడి నాగమముల,
మఱి ద్వితీయరుద్రు మాటయు వినము సుశ్లోక! అధికపూత! సుజననేత! ౨౩౩
ఆ॥ గౌరి భార్యగాఁగ స్కందుండు కొడుకుగా నుండియున్న రుద్రుఁ డొకఁడె మాకు
విదితుఁ డంతకన్న వేఱైనరుద్రు లెవ్వారొ చెప్పు” మనుడు వారి కతఁడు ౨౩౪
వ॥ మహాభాగులారా! మీరనునది వాస్తవంబ. ఒక్కండె రుద్రుండు. రెండవ రుద్రుఁ డేవిధంబునను లేడు. కాని యేకాదశరుద్రు లెట్లయిరో వాక్రుచ్చెద వినుండు తొల్లి శంసితవ్రతులై వారాణసియందుండు పదునొకొండుగురు మునులు హాటకేశ్వరదర్శనార్థం బుత్సాహంబుతోఁ బయనమై యొకరికన్న నొకరు ముందు చనవలెనను స్పర్థచేఁ బాతాళస్థ హాటకేశ్వరంబునకుఁ బోయి యందఱికంటె ముం దందలి శివుని దర్శింపనివాఁడు తక్కునందఱిపాతకంబును నొక్కండె యనుభవింపవలెనని సమయంబుచేసికొని యగ్గలంబు పరువులెత్తుటయు హాటకేశ్వరదేవుం డయ్యది గుర్తెంగి వారి భక్తికి మెచ్చుకొని తత్క్షణంబ పాతాళంబునుండి సూక్ష్మంబగు నాభిలమార్గంబునఁ బుడమికి వచ్చి. ౨౩౫

సీ॥ కొంనల మూడింటిచే ముచ్చటగానుండు ఫాలును లీలఁ గంగేలఁ దాల్చి
స్వాభావికంబైన చతుర్యుగముగాక డంబైన ఫాలనేత్రంబుఁ గలిగి
గంగాన్వితంబైన ఘనజటాజూటంబు లలి ఖండశశిచే నలంకరించి
అడుగులదాఁక వ్రేలాడ నీలగ్రీవఁ దలకాయపుస్త్రీల దండవైచి
ఎంతో యందముగను నేకాదశప్రకారంబులై మునీశ్వరప్రకాండు
లందఱికినొసంగ సాత్త్వికదర్శనం బేకకాలమం దిఁ కేమిగలదు ! ౮౩౬
వ॥ అంత నమ్మునులందఱును దమముందఱ సాక్షాత్కరించియున్న వృషభధ్వజు
విలోకించి మోకాళ్ళమీఁద నిల్వఁబడి —— ౮౩౭
కం॥ "నతి సర్వదేవమయునకు. నతి శ్రీదేవాధిదేవునకు శాంతునకున్
నతి నూత్నకళేబరునకు. నతి యంధకమర్దనునకు. నతి రుద్రునకున్. ౮౩౮
కం॥ జోత పృథగ్విధవాయువ్రాతముచే సర్వజగము బ్రదికించుచు సం
ప్రీతి సదా దివమందున స్థాతలయి చెలంగునట్టి రుద్రుద్రులకున్. ౮౩౯
కం॥ దండము పశ్చిమదిక్కున నుండి పిశాచములబారినుండి జగంబుల్
నిండుకృపం బాలించెడి రుండస్రగ్ధారులైన రుద్రులకెల్లన్. ౮౪౦
కం॥ కేలు మోడ్చు భూతజాలంబునుండి లోకములనెల్ల నిండుకరుణతోడ
మనుచు మార్గమందు యనయంబు వర్తించు రుద్రులకును గలితభద్రులకును.
కం॥ జోహారు భూతలంబున మోహితమతులైన ప్రజలఁ బ్రోచుచు నెప్పుడున్
స్నేహమున నుండు ప్రకటితమాహాత్మ్యుల కలఘుకాంతియుద్రుద్రులకున్" ౮౪౧
వ॥ అనిస్తుతించుచుండు భక్తినమ్రులైన యాతాపసులం గని యేకాదశరుద్రు లిట్లనిరి-
తే॥ "పదునొకండువిధంబులం బరఁగు నేను దాపసోత్తములార ! ఎంతయును యుష్మ
దీయభక్తికి మెచ్చితి. దే యభీష్టవరము గోరుఁ డొసంగెదఁ గరుణతోడ." ౮౪౨
వ॥ అనియిట్లు ప్రార్థించుటయు నమ్మునీంద్రులం —— ౮౪౩
తే॥ "తుష్టినొందితివేని మాయిష్టవరము నిచ్చుటకు సిద్ధముంటివే నీశ ! యిచట
పదునొకండువిధంబులం బరఁగుచును వసింపు మెల్లప్పుడేమి యాచింపవలయు !
ఆ॥ అఖిలతీర్థమయము హాటకేశ్వర మెన్న. అట్టిక్షేత్రమధ్యమందు నీవు
సర్వదా వసించి శంభు ! నీయారాధనం బొనర్చెదము ఘనంబుగాను" ౮౪౪
వ॥ అనియిట్లు వేడుకొనుటయు భగవానుండిట్లనియె —— ౮౪౫
ఆ॥ "ఏధరించినట్టి యేకాదశాకారములను నెప్పుడు నిచట లలి వసింతు.
కొంట్లు మొదటి నాదుమూర్తి కైలాసభూధ్రమున నుండు సర్వదా సుశోభ. ౮౪౬
ఆ॥ యుష్మదీయమైన యీరుసామములతోడ నీమదీయమూర్తు లిచటనుండు
బరమపదముగలుగు భక్తి విఖ్యాతిమద్రి శాద్రిదమునందుఁ గ్రుంకి యవి భజింప.
కం॥ వేదోల విప్రులారా ! అదేకాదశసువిగ్రహములకు భక్తిన్
జేయఁబడుపూజ యగుఁజో నే దేకాదశగుణంబు విఖ్యాతముగన్. ౮౪౭

క॥ అనియిట్లు పలికి ముక్కంటి యక్కడనే యంతర్ధానంబును బొందె. సమ్మును
లును సచ్చోటనే యాశ్రమంబు లేర్పఱచుకొని యత్యంతశ్రద్ధ నయ్యేకాదశ
మూర్తుల నారాధించి యపవర్గంబుగాంచిరి. ఇతరులైనను శ్రద్ధమైఁ దన్మూర్తుల
భజించిన మహేశ్వరుండు పరమస్థానంబు ప్రాప్తింపఁజేసెడి. ఏకాదశరుద్రు
లది మొదలుకొని యేర్పడిరి. చైత్రశుద్ధచతుర్దశీతిథిం దద్రుద్రులను భక్తిశ్రద్ధా
సమన్వితంబుగా భజియించువాఁడు పరమపదంబు పడయఁగలిగెడి" ౨౫౩

—♦ ఏకాదశరుద్రులదగ్గఱఁ జేయవలసిన దానములు ♦—

ఆ॥ అనివచించుటయును "సార్య! వారాణసినుండివచ్చియున్న యోగివరుల
ఆఖ్యలెవ్వో చెప్పు" మనివేడుటయును నాబుషులఁగాంచి సూతుఁ డిట్టులనియె.

క॥ "వారు పదునొకండుగురును మృగవ్యాధ సర్వసంజ్ఞ నిందిత మహాయశో జైకపా
దహిర్బుధ్న్య పినాకి పరంతప దహ నేశ్వర కపాలిసంజ్ఞలం జెలువారుదురు.
రుద్రులును నవియె పేళ్ళం బ్రసిద్ధికివచ్చిరి" ౨౫౪

చ॥ అనియిటుపల్కు శౌనకముఖావనిదేవులు రోమహర్షణిఁ
గనుగొని "పూర్వ మీవు ఉపకర్మ మెటుల్వొనరింపనౌనొ చ
క్కనుడివి. తిష్ఠ రుద్రులకుఁగా నెవి యీవలెనో వచింపు" మం
చనుటయు సమ్మునీంద్రులకు వాగ్మముతోడుత నాతఁ డిట్లనున్. ౨౫౫

క॥ "వారి నుద్దేశించి యొక్కొక్కరికి వేలువేలుగా గోదానంబులు చేయవలయును.
మృగవ్యాధునకు గుడధేనువును గపాలికి నవనీతధేనువును నజైకపాదున కాజ్య
ధేనువును నహిర్బుధ్న్యునకు సువర్ణధేనువును బినాకికి లవణధేనువును బరంతపు
నకు గసధేనువును దహనున కన్నధేనువును నీశ్వరునకు జలధేనువును నీయవల
యును. ఈ ధేనువుల నీమహాత్ముల కిచ్చువాఁడు నిశ్చయంబుగాఁ జక్రవర్తి
యగునని పితామహుండు వచియించె. ఇతరత్ర యీఁబడు ధేనువులే యిట్టి
ఫలంబు నొసంగ నీశ్వర సాన్నిధ్యంబునఁ జేయఁబడువానిసంగతి యేమి చెప్ప
వలయును? కావున విశ్వప్రయత్నములు చేసియైనను నీగోవుల నొసంగునది.
శక్తివిహీనుఁడు రుద్రు లందఱికిని ధర్మ్యయజ్ఞోక్త ప్రకారము ప్రయత్నించి
యైనను నొక్కగోదానము కావించునది. బ్రాహ్మణులారా! హాటకేశ్వర
క్షేత్రంబున యాజ్ఞవల్క్యప్రతిష్ఠితులైన ద్వాదశాదిత్యులకు భక్తిమైఁ బ్రతి
సప్తమిం బూజింతువారు నిస్సంశయంబుగా వాంఛితంబులం బడయం గలుగు
దురు." ౨౫౬

—♦ యాజ్ఞవల్క్యవృత్తాంతము ♦—

క॥ అనియిటు వచియించుటయును వినివా" రాదిత్యుఁ డోకఁడె వినుదర్శనుసకా
కనఁబడుచుండెడి నెపుడమ్ముని పండ్రెండుగుర నిట్లు మును స్థాపించెకా ? ౨౫౭
క॥ ఉద్దేశము లేకుండనె యొద్దియుఁ జేయంగఁబడమి నెంచుల నీ ప
న్నిద్దఱ స్థాపించినవాఁ? డద్దిర! ఆ కాల మెద్ది" అని యడుగుటయుకా ౨౫౮
వ॥ "తొల్లి శునశ్శేపుండను మునిసత్తమునకుఁ గృతియను సుతుం డుదయించె. అతనిపుత్రుండు శునఃపుత్రుండు. అతనికిఁ బాలాఖ్యుండను పుత్త్రుఁడు. పెద్దకాలంబు నకు లోకపితామహుండగు బ్రహ్మ సావిత్రీశాపవశంబున నా గోపాలునకు జన్మించె. చతుర్ముఖుండు యజ్ఞంబు సేయ సమకట్టి పెండ్లమగు సావిత్రి వేళకు రామికిం గినిసి ౨౫౯
క॥ "కాలాప్రవేళసముచిత కాలాత్యయ మింకమకేని కారుండఁగనే
మేలైన యనుద్వాహితబాలికఁ గొనితెమ్ము కర్మకర్గఁ బనిచెను మఘవా!" ౨౬౦
వ॥ అని యిందుఁడన కాజ్ఞయిచ్చుటయు నతండు సర్వలక్షణలక్షితయగు నొక గోప కన్యకను గోవక్త్రంబునుండి గుహ్యమార్గంబునం దీసి పవిత్రఁగావించె.
ఆ॥ "గోవులయును భూమిదేవులయును గులం బొకటె ద్విపత్రి గాఁగ మొందె బుద్ధి.
మంత్రిసమితి యొకట మఱియొక్కచో హవిర్వితతి యుండి నిట్లు విలసిల్లుచుండె"
వ॥ కావున నాయమను బ్రాహ్మణిం గావించి పదంపడి పితామహుండు గృహ్యోక్త విధానంబునం బరిగ్రహించె. అవిడ పత్నీశాలం బ్రవేశించి రకనాసముల కృతయై వర్తించుచుండుటయు దేవతాస్త్రీసమేతయై యరుగుదెంచిన సావిత్రి విలోకించి ౨౬౩
మ॥ "తాతా! తప్పొకయింతలేని నను సంత్యాగంబు కావించినా.
పేతద్ధేతువునుండి తాతగాని ని క్కెంతయు సంగంబునం.
దీతి ప్పెండ్లము మీఁది పెండ్లమునకై యిల్లప్పుడుకా మర్త్యలో
కీత్రింజేతురు కానఁ బుట్టు మని ధాత్రికా నీవు మర్త్యలోకమ్మునన్. ౨౬౪
ఆ॥ మనుజుఁడుగ జనించి మతిసంతతి కామార్తి యనుభవించుచుండు మనగటునీవు.
న్యాయయుక్తమైన నామాట తప్పక జరిగితీరు లేదు సంశయంబు" ౨౬౫
వ॥ అని శపియించి యజ్ఞమండపంబునుండి పోయి పర్వతశిఖరం బధిరోహించి తపంబు గావించె. బ్రహ్మ యివ్విధంబున భూమియం దవతరించినవాఁడు. అట్లవతరించి యాజ్ఞవల్క్యుండను పేరం బరంగుచు యౌవనవంతుఁడగుటయుఁ గామ మురేగి

కించి యతని బిట్టు బాధింపఁగడంగె. తానును రూపవంతుఁడగుటఁ దద్గర్వాతిరేకంబునఁ గనఁబడిన సుందరినెల్లం గలయుచు స్త్రీవ్యసనంబునం జిక్కియుండుటయుఁ దండ్రియగు చారాయణుం డతని స్వాశ్రమంబునుండి వెళ్ళఁగొట్టె. అట్లు జనకునిచే విసర్జింపఁబడి యందందు భ్రమించుచుం బోయిపోయి చమత్కారపురంబున వేదంబులు వెళ్ళఁబడివి శిష్యసమాజంబులకుఁ బ్రచారంబు సేయుచున్న శాకల్యనామక బ్రాహ్మణశ్రేష్ఠుల దగ్గఱి పేరెలుంగున నమస్కారంబు నివేదించి శిష్యుఁడై చిరంబు వేదాధ్యయన మొనర్చుచుండుటయుఁ నానర్తదేశాధిపతి జలశాయియగు చక్రపాణి సాన్నిధ్యంబునఁ జాతుర్మాస్యవ్రతంబుఁ జరించుచు

ఆ॥ "నగరంబునందు నేనుండుపర్యంత మను దినంబు నస్మదాలయమున
నేఁగుదెంచి కరుణ నీవు శాంతికపౌష్టికము లొనర్చుచుండు మ్మనిలింప!"

వ॥ అని శాకల్యుఁ బ్రార్థింప నతండు వల్లెయని దినమున నొక్కనిఁ జొప్పున శిష్యులఁ దన్మందిరమునకనుపుచు వచ్చె. వారు చని శాంతికంబు నిర్వర్తించి రాజాశీర్వదించి యతనివలన దక్షిణవడసి యది తెచ్చి గురునకిచ్చి తిరిగి స్వగృహంబులకుం జనుచుండెడివారు. నిత్యము నిది వ్యవహారము. అవ్వరుస నొకనాఁడు యాజ్ఞవల్క్యువంతు వచ్చినది. అమ్మహీశునకు మంథరయను నొక్క విలాసిని. అది యుక్తలము గూపవతి. అక్కామినిని గామార్తుఁడగు యాజ్ఞవల్క్యుండు కామించి రాత్రులు రతికిం జనుచుండెడివాఁడు. అది వాత్స్యాయనోక్తప్రకారంబుగా నాలింగనపూర్వకంబులగు ననేకభావంబులఁ గనఁబఱచుచు మయూరపదకాదుల చేతను మణిప్రవాళకంబులచేతను శరీరాధరంబుల నఖదంతక్షతంబు లొనరించుచును నతని సుఖపెట్టెడిది. రాత్రులెల్ల నట్లు రమించి ప్రాతఃకాలంబున నభ్యాసార్థం బరుదెంచిన యయ్యాజ్ఞవల్క్య శాంతికంబు నిర్వర్తించి వచ్చుటకుఁగా నమ్మహీపాలసదనంబునకు శాకల్యుండు పంపుటయు నతండు పోయి యుక్తోక్తవిధి సంకల్పము నాచరించి యవసానంబునఁ బంచరుద్రంబులచే మంత్రించి పావితంబును సపుష్పంబును నగు కలశోదకంబుం గైకొని ప్రేక్షకుఁడగు నానర్తపాలకుండని సందిష్టసహితంబగు వ్యామాశేఖియును మంత్రంబు విధిపూర్వకంబుగా నుచ్చరించి శిరంబునం జల్లఁబోవుటయు నతం డతని శరీరమందలి నఖదంతక్షతంబుల విలోకించి దురభిప్రాయపూరితుండై మలినాంబరధారియగు నతని విటప్రాయునిఁగా భావించి పకక్కున నవ్వి ౨౬౮

కం॥ "గుబ్బలనాఁడబిగల క్షతపడియుండఁబోయి పోయి కాదన కీవి
ఎట్లుననీ శ్లోకాపండ! మట్టిపలెను వృద్ధిఁ జెందు మతి యది సరవిన్" ౨౬౯

వ॥ అనిపలుకుటయు యాజ్ఞవల్క్యుఁ డత్యాగ్రహంబున నట్ల యాచరించి యగ్ని
హోత్రదక్షిణుండై యాత్మావాసంబునకరిగె. అంత నాయశ్వశాలలోని స్తంభంబు
పలువిధంబులగు పల్లవంబులతోడను గొమ్మలతోడను నలంకృతంబయ్యె. అది
యవలోకించి యానర్తాధిపతి యాశ్చర్యపడి యగ్గలంబు పశ్చాత్తాపంబున- ౨౭౦

శా॥ "ఛీ! నేఁజేసినకార్య మారయఁ గడుం జింత్యంబగుంగాదె ? అ
న్యాయం బీతని మంత్రిసత్త్వ. ఎవరో యొక్కొదితేయుం డిటుల్
తా నుర్వీసురవేషధారియగుచున్ ధాత్రిన్ దిగంబోలు. అ
య్యో! నేనీతనిమంత్రివారిఁ గొనుచో నుక్నె జరామృత్యువుల్ ?" ౨౭౧

వ॥ అనిచింతించుచు నత్యాశ్చర్యంబుతో నాదినం బాపార్థివుఁ డబ్బికతోపమానస్కుఁగా
వెళ్ళించె. ఎట్టకేల పవలు గడపినను రాత్రిగడపుట మఱింతకష్టంబయ్యె. అంతఁ
బ్రొద్దుపొడుపునలేచి యమ్మహీపతి యాప్తులైన పురుషుల ద్వారంబున శాకల్యుఁ
బిలువంబంచి సాదరంబుగా నంజలిచేసి వినయంబు గనఁబఱచుచు ౨౭౨

క॥ "నిన్నటిశాంతిక్రియజరుప న్నీ వ్వాని నిటుకుఁ బంపితో నేఁడున్
గ్రన్నన నతనిని పంపుము. ఉన్నదిపని. కరము భక్తిగొలిదెద నతని న్నై" ౨౭౩

వ॥ అనివిన్నవించుటయు నతండు నగ్గియని తనయింటికిఁబోయి యాజ్ఞవల్క్యుం
బిలిచి మృదుమధురవచనంబుల నిట్లనియె. ౨౭౪

తే॥ "ఈదినంబునఁగూడ మహీశునింటి శాంతికంబును గావింపఁ జనుము పుత్ర!
ఉన్నవారందఱుండఁగా నిన్నె యతఁడు పంపుమనె. ఐతి వభిమానభాజనుడవు"

వ॥ అనినవిని యాజ్ఞవల్క్యుండు ౨౭౬

ఆ॥ "శాంతికంబుజరుపఁ జనఁ దగ్రహంబున. నాదరింపఁదగియ్యె నతఁడు నన్ను.
మామకీనమైనమంత్రింబువల్లన నొక్క- కొయ్యమీఁద నుంచుమనియు. ౨౭౭

క॥ కావున నాన్ శ్రేష్ఠుని భావము రంజింపఁజేయు ప్రజ్ఞగలండో
తావకశిష్య మొగ్గొక్కని యావిబుధవరేణ్య! నరకు ననుపఁగదయ్యా" ౨౭౮

వ॥ అనవుడు శాకల్యుండిట్లనియె. ౨౭౯

క॥ "యోగక్షేమము లరయుచు బాగుపఱచు ప్రభువునాజ్ఞ ప్రబలకగుఁ గార్యం.
బేగుణహీనుం డాతని కేఁ గంటుకుఁ దింతఁ డిట్లు నందఁడు సుఖమున్. ౨౮౦

క॥ కులమున నధికుఁడననియో యలఘుకలాధన్యుండననియో యతిగర్వముతో
ఇల రాజు నుపాసింపని ఖలుఁ డనకుఁ బాచితము భిక్షుకత మనుదాఁకన్" ౨౮౧

వ॥ అనియిట్లు గురుశిష్యు లిరువురును వివాదపడుచుండ మహీశు పనుపున మఱి
కొందఱు వచ్చి త్వరపడుచు శాకల్యునకుఁ జేతులు జోడించి "అయ్యా! రాజు

దారులుచూచుచున్నాఁడుగాన శిష్యుని ద్వరితంబుగం బనుపుఁడని విన్నవించిరి. ఎన్నిపరులం జెప్పినను యాజ్ఞవల్క్యుండు శాంతికంబుగావించుటకుఁ జనమిని విధేయుఁడై దోసిలొగ్గి నిలువంబడియున్న యుద్దాలకు నొద్దకుఁజేరి శాకల్యుండు

ఆ॥ "చనుమువత్స! వేగ శాంతికంబునొనర్ప నృపతిమందిరమున కిపుడునీవు.
అస్మదీయమైన యానతి స్వాధ్యాయపఠనముంబొనర్పు బాగుగాను" ౭౭౩

వ॥ అనియాదేశించుటయు నతండు వల్లెయని రాజమందిరంబునకుం బోయి శాస్త్రోక్త ప్రకారంబుగా శాంతికంబు నిర్వర్తించి సాక్షతంబును సపుష్పంబును నగు కలశోదకంబుం గైకొని భూపాలు డగ్గఱి నతండు ౭౭౪

క॥ "నీమంత్రమహిమఁజాతము భూమిసురా! అగ్రమందుఁ బొలుపారెడియు
ద్దామ స్తంభముమీఁదను క్షేమముపొంటెక్ జలంబు చిమ్మంగదవే" ౭౭౫

వ॥ అని యానతిచ్చుటయు నతండు మంత్రిం బుచ్చరించి కాష్ఠంబున కభిషేకించి వెళ్ళిపోయె. యథాపూర్వంబుగ నేయున్న యాకంబంబు నానర్తమహీశుం డవలోకించి సవిషాదంబుగం బశ్చాత్తాపపడుచుఁ దిరిగియు యాజ్ఞవల్క్య నిమిత్తము శాకల్యునింటికి నేర్పరియగు మఱియొకదూతం బంపుచు. ౭౭౬

తే॥ "జాడ్యమునఁ బీడ్యమానుండ. శాంతిఁజేయ మొన్నఁబంపిన నీశిష్యుఁ గ్రిన్నఁబంపు
మతని కవమతిఁజేసితి నకట! నేను. తత్కృతాశీస్సు గొననైతి. దానఁజేసి

కం॥ హెచ్చెను జాడ్యం. బాతఁడు వచ్చిన స్వాస్థ్యంబుగలుగు వసుధాదేవా!
చెచ్చెర నాద్విజబాలునె పుచ్చుము నాభవనమునకు బోధించి యెటో" ౭౭౭

వ॥ అనిచెప్పుటయు నరుగు మరుగుమని యనేకవారంబులు శాకల్యుండు శాసించియు యాజ్ఞవల్క్యుం డేగమిని మధుకుండను మఱియొక శిష్యుం బంపించె. అతండును నుద్దాలకువిధంబున నుర్వీశున కాశీర్వాదమిచ్చి యా స్తంభంబున కభిషేకకిృయ నెఱవేర్చెఁగాని యయ్యది యథాపూర్వంబుగనే యగపడియె. మహీపతి మగుడ నొకమానిసిని యాజ్ఞవల్క్యుకొఱ కనుపుటయు నతం డనేకథా గురునిచేఁ బ్రిబోధింపఁబడియు నరుగండు. అంత శాకల్యుండు గుణవంతుండును భాగవిత్తియు నగు ప్రచూడుండను మఱియొకశిష్యుం బంపుటయు నతండును బోయి మున్నుచన్న యిరువురంబోలె శాంతికంబు నిర్వర్తించి తజ్జలంబు స్తంభంబుపై సమంత్రికంబుగాఁ జల్లెనుగాని యది యెప్పటియట్ల నిలిచియుండె. పదంపడి పశ్చాత్తాపయుతుండగు ప్రభుండు స్వయంబుగనె బయలువెడలి యాజ్ఞవల్క్యునిచే మంత్రింపించుకొనుటకు శాకల్యసదనంబుం బ్రవేశించి యతనికి నతియొనర్చి ౭౭౮

కం॥ "నాయింటిశాంతికంబున కోయాచార్యా! మున్న వచ్చియుండిన శిష్యుల్
వే యనుపుమయ్య మాయక కాయంబారోగ్యయుతము కాఁ దగుతోడన్."

వ॥ అని ప్రార్థించుటయును శాకల్యుండు రాజు వినుచుండ యాజ్ఞవల్క్యుం గనుంగొని

ఆ॥ "యాజ్ఞవల్క్య! పుత్ర! ఆనర్తునింటికి శీఘ్రమేఁగు. మేను చెప్పినాఁడ.
శాంతికంబొనర్పఁ జని యానృపాలుండు శాంతిఁ గాఁగుఁడగుచు సౌఖ్యమందు."

వ॥ అని యాదేశించుటయును నతం డిట్లనియె. ౧౯౩

క॥ "నే నచ్చటికేఁగ గురూ! కాన ననుంగూర్చి చెప్పఁగఁ దగదుఁ గదా. ఆ
మానవనాథుఁడు నన్నవమానించినవాఁడు రాజ్యమత్తుండగుచున్" ౧౯౪

వ॥ అనినవిని యతండు కోపగించుకొని భర్త్సించుచు యాజ్ఞవల్క్యునితో నిట్లనియె.

ఆ॥ "ఒక్కయక్కరంబె యొసఁగనీ. అవ్వాని యప్పవీఁగ వెంత యుక్తమిడిన.
నాకడం బతించి నామాటవినవైతి గాన శాపమీయఁగలను నీకు" ౧౯౫

వ॥ అని యిట్లు వక్కాణించుటయును యాజ్ఞవల్క్యుండు ౧౯౬

ఆ॥ "న్యాయపథమువీడి నను శపియించుచు చో నిను శపించువాఁడ నేనుగూడ
గర్వభరమునూని కార్య మకార్యంబు నెఱుఁగ నట్టిగురుఁ దృజింపవలయు ౧౯౭

క॥ కోఱమాలిన పనులన్నియుఁ బురపుర కావింపుమనుచుఁ బోరాడుటచే
గురుఁడవుగావిఁక నాకీ. వరిగద నినువిడిచి యుపదేశనను నిప్పుడే ౧౯౮

ఆ॥ ఉన్న శిష్యులందఱొక్కొక్క రొకదినం బయ్యాజ్ఞులోన నుండవలయును.
ఈవు చెప్పవనిని నావంతు నాఁడు నేఁ బోతు. లేనిచోఁ ద్యజింపఁబోదు" ౧౯౯

వ॥ అనిధిక్కరించుటయును శాకల్యుం డిట్లనియె. ౨౦౦

చం॥ "పతిరెుుకచోటి కేగుటకు మానసమందుఁ దలంచ దేని నుం
దటఁ బదుదీరితంబులగు నాలుగు వేదము లంగము ల్పహా
త్వరితమ నావి నాకొసఁగి తద్ద మనంబర మేడ లేని నున్.
గురునకుఁ బంగనామమిడుసూళ్ళవు నీ విఁక నేటి కిచ్చటన్? ౨౦౧

ఆ॥ త్రావుమిపుడనీవు తత్తురికాముండమంత్రితాంబువులను మాన కిప్పు.
క్రిన్నఁ దన్మహాత్మ్యఁ గ్రక్కదు కడుపులోనున్న నాదువిద్య లన్నిగూడ"

వ॥ అనియిట్లు వారుత్రిచ్చి యతం డాథగ్వాణమంత్రంబులచే జలంబభిమంత్రించి యాజ్ఞవల్క్యునకుఁ గ్రక్కఁబోయుటయును నతండు దమ్యుదకంబు గ్రోలి యన్నంబుతోఁగూడ విద్యల నన్నింటిని వెళ్ళఁగ్రక్క మాసాధించిన చిత్తంబుతో విశ్వామిత్రవాగ్ధంబున కరిగి యట స్నానంబొనర్చి శుచియై యుపసంపలక్ష్మీ నాదిత్య విగ్రహంబులం బండ్రెండింటిఁ బ్రతిష్ఠించి పరిపూజించె. ౨౦౪

ద్వాదశాదిత్యుల యుత్పత్తి

సీ. ధాతయన్ పేరునఁ దనరెడిఁ బ్రథముండు. మిత్రుఁ డర్యముఁ డటుమీఁదివారు.
శక్రాహ్వయుండుదా సరిగ నాలవవాఁడు. వరుణాంశులు తరువాతివారు.
భగసంజ్ఞితుండు సప్తముఁడు. వివస్వంతుఁ డష్టముం. డవతలియతఁడు పూష.
దశముండు సవితయా. త్వష్ట యాఁవలివాఁడు. విష్ణునామకుఁ డటువెనుకవాఁడు.
ఇట్లు పండ్రెండువిధముల యినుల నిలిపి గంధపుష్పాదికంబులం గరముభక్తి
నోలిభజియించుటయుఁ బెద్దకాలమునకుఁ గ్రపైదుటనిల్చి యారవి యిట్లులనియె.

ఆ॥ "యాజ్ఞవల్క్య! యుష్మదర్చనమునఁ జేసి యగ్గలంపుఁ బ్రీతియయ్యె నాకు.
ఎదియొ భవదభీష్ట మిచ్చెదఁ జెప్పుమో మ్మించుకేని సంశయింపకుండ" ౯౦౬

వ॥ అనియిట్లుపలుకుటయు యాజ్ఞవల్క్యుండు ౯౦౭

కం॥ "గ్రహనాథ! నాపయి ననుగ్రహ ముద్భవమైనయెడలఁ గాదన కిపుడే
రహి నధ్యయనము సేయింపు మహాధ్యాపకుఁడవగుచుఁ బుత్రున కటులన్"

వ॥ అని కోరుకొనుటయు నాదిత్యుండిట్లనియె. ౯౦౯

ఆ॥ "చక్రవాళశిఖరిసందర్శనార్థమే ననుదినంబు మేరువును బ్రదక్షి
ణింపవలయుఁగాన నీచేతఁ జేయించు టెట్లు వేదపాఠ మేను విప్ర! ౯౧౦

ఉ॥ కావున నాదు తేజమున గ్రక్కున భస్మముగాకయుండున
ట్లీవు మదశ్వకర్ణమున నెంతయు సూక్ష్మపుటాకృతిన్ మహీ
దేవ! వసించుచుం జదువు తిన్నగ వేదము శాస్త్రమాదిగా.
ఏవఁచియించుమాట విని యీక్రియమాణము కట్టిపెట్టఁకన్" ౯౧౧

వ॥ అనియిట్లు సెలవిచ్చుటయు యాజ్ఞవల్క్యుండు వల్లెయని యశ్వకర్ణంబునం బ్రవే
శించి సాంగోపాంగంబుగను సపరిశిష్టంబుగను జతుర్వేదంబులం దన్ముఖంబునఁ
జదువుకొని సమాప్తంబుగా గురుదక్షిణఁ గోరుమన నాదిత్యుండు ౯౧౨

సీ॥ మొదటిదౌ ఋగ్వేదమున నున్న యటువంటి సూర్యసంబంధి సత్సూక్తములను
రెండవదౌ యజుర్వేదంబులోపల న్రాలుచుండెడి పావనంబులను
మూడవదగు బుధు ల్వాడుచుండినయట్టి చారుతరంబైన సామములను
నాలవామ్నాయంబునం దేజరిల్లుచు సురుతరంబైన కల్పోక్తములను

సలిపి వ్యాఖ్యానములను బ్రచారమునకుఁ దేవలయు నీవు భూమిలో ధీసమేత!
అస్మదగ్రింబునను వాని నన్నిటిని బఠింపు ద్విజులెల్ల స్వర్గంబుఁ గాంచఁగలరు.
తే॥ మఱియు స్వామిఁ దిభక్తి ధీమంతులగుచు వానికిని వ్యాఖ్యలిఖియించి వసుధపైఁ బ్ర
చారముం జేయువారలు సత్వరముగ ముక్తులగుదురు-నిజము మదుక్తి నమ్ము" ౧౧౪
వ॥ అని వచించుటయు నట్టి గురుదక్షిణ సూర్యున కర్పించి యాగుడఁ జమత్కారపురం
బునకరిగి శాకల్యు సమీపించి ౧౧౫
కం॥ "ధరణీసురవర! తొల్లిటి గురుఁడవు నాకీవు గానఁ గోరుకొనఁగదే
గురుదక్షిణ యర్పించెద నఱమర లేకుండ నెట్టిదైనను భక్తిన్. ౧౧౬
ఆ॥ చదువు చెప్పినతఁడు జనకుండు జననియు నగ్రజుండు విశుద్ధులైనవారు బ
రిత్యజింపఁదగదు-స్తుత్యులు వారు. పూజించుచుండవలయును నెందివారి. ౧౧౭
కం॥ సాంగోపాంగంబుగఁ జదువంగలిగితి వేదములను. వానిని సర్వం
బుం గూడఁ జెప్ప నేరిచితిం. గురుదక్షిణయు నిత్తు. తెలుపుము కోర్కెన్." ౧౧౮
వ॥ అని మనవి చేయుటయు శాకల్యుండిట్లనియె. ౧౧౯
ఆ॥ "ద్వాదశాత్మకళిత వేదరహస్యముల్ పాపనాశకములు పఠనఁజేయ.
వానఁ జెప్పుమయ్య వాని నన్నింటి నాకు. గురుదక్షిణగను గోరుకొంటి" ౧౨౦
వ॥ అనియిట్లు కోరుకొనుటయు యాజ్ఞవల్క్యుండను ౧౨౧
ఆ॥ "అయిన నరుగుమెంచు మస్మత్ప్రతిష్ఠితాదిత్యసవిధమునకు ద్విజవరేణ్య!
తన్మహాత్ములైన ద్వాదశాదిత్యుల యగ్రమున వచింతు నేఁ గ్రమముగ" ౧౨౨
వ॥ అనిపలికి సబ్రాహ్మణశిష్యుండగు శాకల్య స్వప్రతిష్ఠితాదిత్యసాన్నిధ్యంబునకుఁ
దోడ్కొనిపోయి తదగ్రమందు దతనికిఁ దనకు దని చెప్పిన సకల వేదాంత వ్యా
ఖ్యానంబులను వక్కాణించె. అట్లు చెప్పఁబడిన వేదాంతంబు లవగతంబు చేసి
కొని చతుశ్చరణసంభవులైన బ్రాహ్మణులు యాజ్ఞవల్క్య సంతోషపెట్టుచు
ఆ॥ అనఘ! నీదు కరుణ నవగత వేదవేదాంగుడైనవాఁగ మందలముగను.
కోరుకొనఁగదయ్య గురుదక్షిణను సమర్పింపఁగలము నీకుఁ బ్రియముతోడ"
వ॥ అని వాక్రుచ్చుటయు యాజ్ఞవల్క్యుం డిట్లనియె. ౧౨౫
ఆ॥ "అస్మదీయమైన యట్టి యీ పండ్రెండు సవితృవిగ్రహముల సమ్ముఖమున
వేదముల్పఠించు విప్రులీ మీ దయ స్వర్గమునకుఁ బ్రీతిఁ జనును గాక." ౧౨౬
క॥ బ్రహ్మవిచారణఁజేసెడి బ్రాహ్మణులకు జననమరణదక్షత వా త

ద్బ్రాహ్మపద మొదవుఁగా కో బ్రాహ్మణ్య! లోసంగుఁ డిదియె బలుదక్షిణగన్."
వ॥ అనియిట్లు కోరుటయు బ్రాహ్మణులు ౯౧౮
శా॥ "కలికాలంబున దౌస్థ్యభావసహితు ల్కాఁబోదురుర్వీసురుల్.
సలుపంజాలరు శ్రద్ధతోడ నెపుడున్ స్వాధ్యాయపాఠంబు వా.
గల వ్యాఖ్యానము లేమిచూడఁగలరిం? కట్లౌట వాక్ప్రవృ మం
దలి సారంబును దౌస్థ్యయుక్తులయియుం దా రెట్లో కీర్తింపఁగన్" ౯౧౯
వ॥ అనివచించుటయుం వెండియు యాజ్ఞవల్క్యుండిట్లనియె. ౯౨౦
ఆ॥ "అర్ఘలక్షణాఖ్యమగురథం యుంజంతి యనెడిప్రథమసూక్త మవ్విధమున
త్రిష్టుభాఖ్యమగుచు దీపించునటువంటి యాద్యమైనసూక్త మదెవిధమున ౯౨౧
క॥ చిత్రందేవానామను మిత్రప్రీతికరమగుచు మిగిలెడిసూక్తం
బా త్ర్యంగప్రియము పవిత్రంబగు హంసయనెడి పృథుసూక్తంబున్ ౯౨౨
ఆ॥ పావమానమనఁగఁ బ్రథితమౌ సూక్తంబు భక్తియుక్తులగుచుఁ బరమశ్రద్ధ
బహ్వృచుల్పఠింపఁ బరమపదమునకుం బోవఁగలరు భూమిదేవులార! ౯౨౩
ఆ॥ ఇనహితంబులైన యేకవింశతిసామములను శుచిత సామగులు పఠింప
మిత్రమండలంబు మెల్లన భేదించి యేగఁగలరు. చెప్ప నేమిగలదు? ౯౨౪
క॥ శ్రీరికాసంపుటమును భాస్కరకల్పం బట్లు శాంతికల్పముగూడన్
పరికీర్తించినఁ గలిగెడిఁ బరమపదం బల యథర్వపాఠకతతికిన్. ౯౨౫
ఆ॥ అజ్ఞులేని వచ్చి యాగ్రహాసరమున బిట్టుశ్రద్ధ జోతవెట్టిరేని
సప్తరాత్రికిల్బిషమునుండి విడువంగఁబడఁగలారుచూరె పాఱులార!" ౯౨౬

—♦ రత్నాదిత్యుని యుత్పత్తి ♦—

వ॥ అని యిట్టువచించుటయుఁ జతుశ్చరణబ్రాహ్మణు లందుల కంగీకరించిరి. యాజ్ఞవల్క్యుఁ డిట్లు ఖ్యాతింగాంచుటయు జనకుండు చనుదెంచి సర్వవేదాంతములును శ్రవణించె. రత్నాహ్వయుండగు రాజొకఁడు వచ్చి యాదిత్యమాహాత్మ్యం బవగతంబుచేసికొనినవాఁడై తనపేర నొక యాదిత్యుని సంస్థాపించె. అయ్యాదిత్యుఁ గూడ నాదిత్యవారంబున దర్శించిన సప్తరాత్రకృతపాతకంబు సంక్షయం బయ్యెడి. ఈయాదిత్యమాహాత్మ్యము విన్నవాని కశ్వమేధఫలంబు ప్రాప్తించు. సంక్రాంతినాఁ డయ్యాదిత్యవిగ్రహం బిచ్చియు మాహాత్మ్యమును వినియు నశ్వమేధ

—♦ పురాణశ్రవణమాహాత్మ్యము ♦—

యాగఫలంబు పొందుదురు. ఈపురాణమంతయుం దొల్లి బ్రహ్మపుత్రుఁడైన భృగువునకు బాహులేయుండు ప్రవచించియున్నవాఁడు. ఆభృగువువలన నంగిరసుండును నతనివలనఁ జ్యవనుండును నతనివలన ఋచీకుండును గ్రహించిరి. ఇట్లు పరంపరగాఁ ద్రిభువనంబుల వ్యాప్తంబైనయది. కుమారునిచేఁ బ్రథమోద్ధృతం బగు నీపురాణంబును సత్పురుషమధ్యంబున శ్రవణించిన సకలపాపవిమోచనంబును నాయురభివృద్ధియు నయ్యెడిని. ఈహాటకేశ్వర క్షేత్రమాహాత్మ్యమును విన్న

వాని పున్నియమ్ము వర్ణించుచున్న వారిధారలుంబోలె నాకాశమండలి నక్షత్రములమాడ్కి గంగలోని యిసుక రేణువులపగిది లెక్కింప నలవుపడదు. ధర్మ్యంబైన యీహాటకేశ్వర క్షేత్రమహాత్త్వగ్రంథమ్మును బ్రాహ్మణున కర్పించినఁ దద్గ్రంథస్థాక్షరసంఖ్యాకసంవత్సరంబులు స్వర్గస్థితి సంభవించెడు. దీనిపఠనంబుగాని శ్రవణంబుగాని కొన్నిదినంబు లాచరించిన సర్వార్థసిద్ధియు సంఘటిల్లెను. ౨౮

సీ॥ పుత్రార్థియైదీనిఁ బూర్తిగాఁజదువుచోఁ బుత్రవంతుండగు బొలుపుగాంచు.
ధనకాంక్షియైదీనిఁ దాఁ బఠియించుచోఁ ధనవంతుఁడై మహాఘనతఁ జెందు.
పతికాంక్షమై దీనిఁ బాఠంబు సేయుచోఁ బహుమనోహరుఁడైన పతిని బడయు.
చుట్టంబులంజూడ గట్టిగాఁ జదువుచోఁ జూచు దూరస్థులౌ చుట్టములను.
వేదవేత్తయగును విప్రుండు చదివిన. పట్టభద్రుఁడగును బార్థివుండు.
వైశ్యుఁడు లభించు వగధనధాన్యముల్. సుఖపడుం గరంబు శూద్రజనుఁడు.

వ॥ ఇద్దాని శ్రవణించి వాచకుం బూజించిన బ్రహ్మవిష్ణురుద్రులు మున్నగువారలు పూజింపఁ బడుదురు. ఒక్కయక్షరంబె వినిపింపనిండు. వాని కేమిచ్చియుఁగాని ఋణముతీర్చుకొనఁజాలరు.

సీ॥ అభిమతంబైనట్టి యావులనర్పించి చేతులుమోడ్చి పూజింపవలయు.
ఫలవంతమగునట్టి యిలను సమర్పించి ప్రీతిపూర్వముగ నర్పింపవలయు.
ఉత్తమంబైనట్టి హొన్ను నివేదించి దేవళ్ళఁబోలెఁ బ్రార్థింపవలయు.
వెలగల్గినటువంటి బలు వంసకములిచ్చి వినయంబునను గౌరవింపవలయు.
బహువిధంబులైన పక్వాన్నములు పెట్టి బాగుగాను దృప్తిపఱుపవలయు.
నిపుణుఁడైనయట్టి యుపదేష్ట నిబ్భంగిఁ గొలిచి శివపదంబు నొలయవలయు”

క॥ అనియిట్లు రోమహర్షణి ఘనశౌనకముఖ్య మౌనిగణమున కెలమిన్
వినిపించె నీపురాణం బనఘుఁడనవిధేయ ! శ్రీ పరాంకుశరాయా ! ౩౦

మ॥ సురభాషన్ మును పల్కు బ్రాహ్మణులకున్ సూతుండు వాక్రుచ్చె. నా
గరఖండం బది సర్వమాంధ్రమునఁ జక్కన్ వ్రాసి నేనిప్డు నీ
కెఱుఁగం జెప్పితి. నీవు నీదుసుతులెంతే శ్రద్ధ నీమిత్రులున్
చిరకాలంబు పఠించి కాంచుఁ డిఁక సుశ్రేయంబు భూమీధవా ! ౩౧

గద్య॥ ఇది శ్రీమజ్జగద్గురు గురు కరుణాకటాక్ష సంప్రాప్త కవితాసాహిత్యనిధాన
హారితసగోత్రోద్భవ లక్ష్మీనారాయణ పేరమాంబికా గర్భశుక్తిముక్తాయ
మాన సత్సభావిస్ఫూర్తావధానవిధాన జానపాటి పట్టాభిరామా
భిధాన సమాంధ్రీకృతంబగు స్కాందమహాపురాణాం
తర్గత నాగరఖండంబునందు సర్వము
దశమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ

—♦ తప్పొప్పుల పట్టిక ♦—

——:o:——

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
౧౩	౩	శద్ధ	శ్రద్ధ
౧౬	౧౭	సంకాన్తి	సంక్రాంతి
౨౧	౨౨	తగగు	తగదు
౨౬	౨	బూచిత	బూజిత
౨౮	౨౩	పిత	పితృ
౩౨	౬	మామ్రేడిక్	మామ్రేడిక్
	౨౮	కవ్యా	కన్యా
౩౮	౭	బ్రశేశించె	బ్రవేశించె
౪౫	౨౧	క్షాద్రి	క్షుద్ర
౫౬	౨౯	పేయ	సేయ
౬౦	౨౨	ఫైన	ఫేన
౬౧	౧౫	జన్మబు	జన్మంబు
౬౪	౧౫	నాలుగు	నాల్గు
౬౫	౪	దచ్రవణంబు	దచ్ఛ్రవణంబు
	౧౪	దనయా !	దనయ !
	౧౫	ప్రావస్త్యంబు	ప్రాశస్త్యంబు
౬౬	౨౭	సల్లక్షుంబులు	సల్లక్షణంబులు
౬౭	౧౧	పదుండాత్మ	పదుండ్రాత్మ
	౨౦	తే॥	ఆ॥
౭౬	౨౬	సహస్త్ర	సహస్ర
	౨౮	శ్రీపుల	శ్రీఫల
౮౩	౨౩	జ్ఞాతి	జాతి
౮౪	౨౨	మెల్ల	మెల
౯౯	౧	మద్	మత్
౧౦౪	౧౬	యెడయుక్	యెడలక్
౧౦౮	౪	తేకహూ	తేకహో
	౭	నజ్ఞాల	నజ్ఞావ
	౮	నది	నని
౧౦౯	౨౫	సకలేప్సిత	సకలేప్సిత
౧౧౬	౧	॥	సీ॥

పుట	పంక్తి	తప్పు	ఒప్పు

౧౧౬ పుటలో " అనుటయుగౌరి " అను ౩౦ వ పద్యము తరువాత,-

కం॥ అనవుడు షట్కృత్తిక 'లీ
స్తనంధయుని నీకొసంగి చాతుర్మాస్యా
వనజాప్తవారమున సుర
ధునిలోపలఁ దీర్థమాడఁ దోఁచెంచితిమేమ్'

అనుపద్యము చదువుకొనవలెను.

౧౨౨	౬	కుబుధు	కుజబుధు
	౨౯	తాన	దాన
౧౨౭	౪	మత్స్యశ్రీ	మత్స్యశ్రీ
౧౨౮	౩	డాతితేయు	డాదితేయు
౧౩౪	౨౮	హారింప	హారియింప
౧౩౫	౩౦	నర్హహాము	నర్హాము
౧౩౬	౯	గరంబుండ	గరంబుండు
౧౪౧	౪	దఱకు	దఱచు
	౨౪	కామహర్షణి	రామహర్షణి
౧౪౨	౩౦	కరగు	కరుగు
౧౫౫	౭	పూర్ద్వేశ	పూర్ద్వేశ
౧౫౬	౨౧	పూవ	పూవ
౧౬౦	౧౭	మహర్షిదులు	మహర్షిగ్నులు
	౨౧	నిష్పాద	కిష్పాద
౧౬౩	౨	ఁగనుట	నగుట
౧౬౪	౧౯	తదుత్సత	తదుత్సవ
	౨౧	పూవ	పూవ
౧౭౩	౮	యాదుడు	యూదుడు
౧౭౪	౯	యున్న	యన్న
౧౭౯	౧౫	హోమ	హేమ
	౨౮	హోమాది	హేమాది
౧౮౮	౨౮	మననుసరించి	మనుసరించి